నుంగొని పల్కిరిమ్ముగన్॥ ౫౦. క॥ కటకట యోముద్దియ నీ। కిటువలెఁ బెఱ
తలఁపు పూని యెకిమీనిఁ గలం। చుటదగునె గరితలకుఁ బెనిమిటి పలుకరయం
గఁ బ్రోతమినుకం ద్రు గదా॥ ౫౧. క॥ పున్నియపుఁ జేడియలకత। లెన్నఁ
డుఁ బొత్తములఁ బెద్దలెఱిఁగింపఁగము। న్విన్నావో లేదో పెనిమిటి। కన్నం
దెఱవలకు వేఱె కలరే వేల్పుల్॥ ౫౨. క॥ వగవఁబనిలేదు లేమికి। మొగినై
దువత్రా సుపదిలముగ నెపుడు మెడం। దగులుకొనియున్నఁ జాలు న్మగఁడే

* మూరుతమనియుంగలదు.

కదతోడవు ఘెల్లమగువల కెందున్॥ ౫౩. తే,గీ॥ వలవదెన్నఁడు నీక్లలోప
లమునుంగఁ। బలుదెఱంగులనుప్పిడు ల్సలుపవలదు। పున్నియపు నేలలకుని
చ్చఁబోవవలవ। దెపుడు పెనిమిటిపై బత్తియొసఁగు చెలికి॥ ౫౪. క॥ కావు
ననొడయనికంగద। గావింపక తలఁచుకొన్నకర్జంబెల్లన్। రీవింగొనసాగిం
పుము। పూవుంబోఁడి రొచలంబు పూనకయొలమిన్॥ ౫౫. క॥ ఆపాలమేపరి
సూడిపు। డీపుడమికి రాయుఁడగుచు నెసఁగినయెడల। న్నీపట్టియు దొరగాఁ
డే। చూపోపక కీడు దలఁపఁ జొప్పడు నెమదిన్॥ ౫౬. ఆ,వె॥ అనిన నలికికలికి
యహహ మేల్మిమాట। లీఁ తెలగుచుఁ జెవులనాఁటుకొనియె। నింకఁగానికఱ
దలేమియుఁ దెల్పక। చనుఁడటన్న బిగువు సడలి వారు. ౫౭॥ తే,గీ॥ వెల్లనై
యున్న నత్తెఱంగెల్ల నెఱిఁగి। రాచబిన్నలు సడలించి రఘువుకొలపు। సామి
వెలినారచీరలు జడలుదాల్చి। తపసిరూపూని యచటికిఁ దరలివచ్చి॥ ౫౮.
క॥ పినతల్లిం బొడగనిక। మ్మనిపలుకులనిట్టులనియె మము నేదఁగనో। పినతల్లీ
నీడెందం। బున నిటువలెలాఁతి తనము పూనఁగఁ జను నే॥ ౫౯. క॥ ఓయమ్మ
యిట్టులఱమఱ। సేయంగా నేల నీవు సెప్పిన చెయ్వుల్। ద్రోయంగా నేర్తుమె
యిఁక। నీయానతి[illegible]డవఁబో మునీయానసుమీ॥ ౬౦. తే,గీ॥ ఒనరఁదలిదం
డ్రులెలమితోఁ బనుపుమరఁట। తోడఁబుట్టువు పుడమికి దొరయగునఁట। పు
న్నియపునేలలోగిఁ గాంచఁబోవుటయఁట। మెలఁతమఱియింతకంటెను మే
లుగలదె॥ ౬౧. క॥ తలఁపఁగ జగమునఁగల వేల్పులు సంగడికాండ్రుఁ జుట్టము
లుమఱి సెప్పం। గలవారలెంద తేనియుఁ। దలిదండ్రుల కెనయొనర్పఁదగుదు
రెయెంచన్॥ ౬౨. తే,గీ॥ అట్లుగావున నిపుడు మీయానబత్తిఁ। దవిలియొన
రింతునని యెట్టఁదరలితనము। తల్లికడకేగి యత్తెఱంగెల్లఁ దెల్పి। యడుగులకు
మ్రొక్కుట్టయునాతి యతనిఁ జూచి॥ ౬౩. క॥ కటకట బిడ్డఁడ కోరిక। లటమ
టలై[illegible]నియెనిప్పుడద్దిఱతానె। కట్టిదలఁచినదయ్యంబో। కట్టిదలఁచునట
న్నమాటకడుబెడఁగగుచున్॥ ౬౪. క॥ పుడమిఁదనకన్నకొడుకున। కడుగుకొ
నియెఁగాక కైకయహహనినుంగా। ఱడవులకుఁ బనుపుమనుచు। న్నుడువఁ

గనెప్పగిదిఁ దనకు నోరాడె నొకో॥ ౬౫. తే, గీ॥ సవతితనమూని యిట్టులయ్యు
విడవలుక। నటులె తానును డెందంబు దిటము పఱుచు। కొనియఘోనిన్నుఁగా
నలకను పుకొనఁగఁ। దండ్రియే చందమున నఱదలఁ జెంజెపుమా॥ ౬౬. క॥ అజ్జో
టియు నొడయఁడు నీ। పజ్జం గనికరము మాలి పనిగొల్పినచో। నిజ్జాడ మీకుఁదగ
దని। యొజ్జయుఁ బ్రగ్గడలు నాడకుండిరె వారిన్॥ ౬౭. క॥ గడియయ యేఁ
డగు మునునిమ్। బొడగానక యుండు నెడలఁ బొలుపరి నీవి। న్నెడవాసి దవ్వు
చనుచోఁ। గొడుకా యిఁక నెట్లు తాళుకొనఁగలఁ జెపుమా॥ ౬౮. తే, గీ॥ అను
చునడలెడు తల్లి నూఱార్చి యంప। దొనలు విల్లును గయికొని చనఁదలంచు। నెడ
లనడ్డంబుగా వచ్చి పుడమికాన్పు। వలపుగులుకంగ మెల్ల నెపలికెనపుడు॥ ౬౯.
ఆ, వె॥ ఎమ్మెకాఁడయగ్గి యెలగాఁగఁ బెండిలి। యైన చెలి నిడించి యకట యొం
టి। నేగఁదగునె మీరలెఱుఁగని నడవడు। లింకఁ బుడమిఁగల వెయేర్పఱింప॥ ౭౦
తే, గీ॥ మేలుగలనాఁడు మురియుచు మెసవ నేర్చి। గొడవలౌద వెడఁ దఱిఁబో
వవిడువఁదగునె। తలఁపను సురులయొడయఁడై తనరు మగని। వెరవెఱింగిన
నాడెంపు వెలఁదుకలకు॥ ౭౧. చ॥ ఉడుగక బుత్తి ముత్తులిడనోపి యొడళ్లఱలే
కయుండఁగాఁ। గడునెదలోఁ దలంచుకొని గాటపు మక్కువఁ బ్రోదిసేయు
న। య్యొడయనిఁ బాసి యాగడపుటొజలఁ ద్రిమ్మరునట్టి గట్టువా। పడఁతుక
యొయ్యొడం దలఁకుఁ బాసిన వెంద్రుక గాదె యెన్నఁగన్॥ ౭౨. ఆ, వె॥ మగని
తోడ నేలమిఁదగిలి ముత్తైదువ। పోణిమిని గరంబు రాణఁ బొసఁగు। చున్న నాఁ
డెకాక యన్నులకట మీఁద। నెన్నఁడైన నెమ్మి యింతగలదె॥ ౭౩. ఆ, వె॥ అ
ట్టులగుటఁ జేసి యరగడియయుఁ దాళఁ। జాలనిన్నుఁ బాసి నేల తేఁడ। మాఱు
మాటలుడిగి కాఱియఁ బెట్టక। తోడుకొని కడంక తోడఁ జనుము॥ ౭౪. క॥ అ
నవుడు నబ్బల్లిదుఁడా। ననబోఁడులమిన్నఁ జూచి నగి యిట్లనియెన్। బెనుగాన
లఁబడి చెలులకుఁ। జనఁజను నే వెరవు మాలి చక్కెర బొమ్మా॥ ౭౫. క॥ నీగువా
రినెల్లఁ దలఁపక। మగువా మగవారి వెంట మచ్చికతో రాఁ। దగవా పగవాఁడ
నెనిమ్। దిగనాడి చనంగ లాఁతి తెఱఁగెన్నుదురే॥ ౭౬. సీ॥ చెలిమితోనా

డంగ జింకజూనలు గావు గద్దఱికొదమ సింగఁబోలు గాని। పలుకుచుఁ బలికింపఁ
జిలుక బారులు గావు దుగ మొగంబుల పుల్గు తెగలు గాని। వలపుతోఁ బెనుపఁజ
వాదిపిల్లలు గావు బలితంపుఁ బొగరు బెబ్బులులు గాని। కయిసేయఁ బువ్వుఁదీ
వియపందిరులు గావు పొదలు జొంపపు కాఱు పొదలు గాని - తే, గీ॥ గొండ్లిస
లుపంగననుఁగుఁ బూఁబోండ్లు గారు। తులువపాలయో గిరపుపాలంతుకలు గా
ని। గోలలెచ్చట గాటంపుఁ గోనలెచట। వలవదుడుగుము పయనంబు తలిరు
బోఁడి॥ ౭౭. క॥ వలనొదవని పనియగుటం। బలికితి రా వలవదనుచుఁ బరికింపఁ
గనో। యెలదీవె బోఁడి నిన్నుం। గలలోపలనైనఁ బాయఁగలనే చెపుమా॥ ౭౮.
క॥ అని యిట్టులెన్ని సెప్పిన। విననొల్లక కలువకంటి వెగటొదవఁగఁ బాల్కనఁ
దలఁకుచు వెంటం దోడ్కొని చనుటకు నాతఁడియ్యకొనియుండుటయున్॥ ౭౯.
తే, గీ॥ అత్తలకు మ్రొక్కి వారలయానతిఁ గొని। జానొదవఁ జెల్మి బోఁటులఁ
జాలఁ గూర్మి। తోడఁ గవుఁగిటఁ బెనచి యాతోడవుతోడవు। నెమ్మిఁ బెనిమిటిదఁ
రిఁ జేరి నిలుచు నెడను॥ ౮౦. క॥ లక్కుమనుఁడు సింగాణియు। నక్కజపుం
దొనలు పూనియరుదెంచి కడున్। మ్రొక్కులిడియున్న నాతని। మక్కువ కె
దలోన నలరి మఱియప్పి దవన్॥ ౮౧. తే, గీ॥ తమ్ముఁడును గేస్తురాలును దా
ను నగరు। వెడలి యమ్మేటిదమ పీటి నడిమిఁ ద్రోవఁ। జనుచునుండెడుచోఁ గనుం
గొనుచునుండి। యెల్ల వారలు దమలోన నిట్టులనిరి॥ ౮౨. క॥ ఇట్టినిగారపు
గొనముల। తిట్టలఁ గనికరము మాని తెంపొదవంగాఁ। *గట్టడవులకుం బనుపఁ
గఁ। గట్టాయమ్ముదుకఁ డెంత కట్టడి చెపుమా॥ ౮౩. క॥ తడవేఁడులయ్యెఁ ద
నకుం। గొడుకులు లేరనుచు ముందుగుందుచు నెనో। పడరాని పాట్లు వడియు
పు। డడవులకుం ద్రోచుకొనుట యరుదై తోఁచున్॥ ౮౪. క॥ తప్పకయాఁడు
దిగోరిన। మెప్పులకై వెడఁగుఁదనము మీఱఁగ నిటులీ। యొప్పుల కుప్పల విడుచు
ట। మ్ముప్పుం దఱినితని కే మొము దిమదిదప్పెన్॥ ౮౫. ఆ, వె॥ ఆలిమాటకొఱ
కు బేలయై కొడలిఁ। గొడుకుఁ బోవఁ ద్రోచుకొనియె నితని। కేటి మగతనంబిసీ

* నట్ట[illegible]

కడుఁగోదలేని। యట్టివాఁడేని రక అంతులేల॥ ౮౬. తే,గీ॥ అనుచుఁ గలఁగు
చు నెల్లరు నాడుకొనఁగ। బ్రోల్వెడలి వారలయ్యనఁ బోవుచుండి। రత్తెఱం
గెల్ల నాలించి యపుడు చాల్పు। టరదములఁ దోరదద్దయు నడలుకొనుచు॥ ౮౭.
శా॥ ఏడీ నా బలుమానికంబుల కొటారేడీ జగావన్నెకాఁ। డేడీ రక్కసినీరు
తాలుపులగా డ్పేడీ జగంబేలుతేఁ। డేడీ పేదలపాలి వేలుపుల చెట్టేడీ నిరాబా
ర్లమే। లేడీ వేఁడి వెలుంగు వంగడపు రేయేలిక్కంచు బిట్టేడ్చుచు౯॥ ౮౮. ఉ॥ రా
యనుఁ గాయనుం దొగల రాయనిఁ గేరు నిగారపుం గొటా। రాయను మేటి
నాఁడెపు దొరాయనుఁ గిన్కఁ జొనర్చెదేమి మే। రాయను నింత నీకుఁగన రా
యను దయ్యము పాఁడి దప్పెనా। రాయనుఁ గన్నవారు నగ రాయను నిప్పని మా
సు రాయను౯॥ ౮౯. ఉ॥ కాయను మేటి తప్పుకొఁడు కాయను నిద్దపు పూఁత
మావిమో। కాయనుఁ బంజరంపుఁ జిలు కాయను నబ్రపుసోయగంపుఁ బ్రో।
కాయనుఁ బల్కవేమియలు కాయను బంతము దీఱనోటుకై। కాయను నేర
యిట్లు దుడు కాయనుఁ బాయఁగఁ గోరి కాయను౯॥ ౯౦. క॥ అప్పా విప్పారె
డునగ। వొప్పారఁగఁ జూడ్కి పలుకవున్నాఁడవదే। చొప్పాతప్పా బంగరు। పు
ప్పాయి ప్పాటనింత కొఱకొఱమెప్పా॥ ౯౧. క॥ ఉద్దుకావిడకున్నదిమది।
పడు కామిడు కంగను ఱకపఱవంజను నే। కొడుకా నడు కానలకేటు। దుడుకా
నా పాలి పుడుకు దొడుకానీకు౯॥ ౯౨. నిరోష్ఠ్యసీసము॥ చలియిక్కదిండి
యం దెలతేనిజిగి చేగ సింగాణిఁ జెఱిచిన చేఁత కాఁడ। జడదారి నెలదండఁ జని
క్రచ్చఱగ యాలి రాకాసిఁ జెండిన రాచకంద। తలఁగనిక డగండ్లఁ దగిలి చట్టై
యున్న చాననేదిన నెఱజాణ రాయ। సీటార నెదిరిన నేలజే జేదంట తేజెల్లన
డఁచిన దిట్టలెంక - తే,గీ॥ తండ్రి నైనట్టి నాయానఁ దాఁటలేక। కడిఁది కాణా
చిరాసిరి యెడలఁ జేసి। హాళి గానలకరిగినయంద గాఁడ। తలఁగనిగ్గాంచ కేఁ
దాళఁగల నెయింక॥ ౯౩. క॥ కైకానీపూని నపని। కైకా కైకందినట్టి యనుఁ
గుం గొడుకి। కైకానలకేగెడు నిఁక। నేకడనీవంటి తులువలేరీ పుడమి౯॥ ౯౪.
క॥ నెయ్యపుఁగొడుకుల నిటు లెడ। నెయ్యాం... మిగులఁ జలముఁ జేకొనియెను

నేఁ। డయ్యా యొయ్యాకట్టడి బ। ల్దయ్యంబున కేమి యెగ్గు దలఁచితినో సుమిత్రీ॥ ౯౫.
తే,గీ॥ అంగదలకోర్చి సిరుల పైయాసవదలి। గరితతన మెల్ల జగములఁ గనఁబ
డంగ। మగని వెను వెంట నడవికిఁ దగిలి చనితె। తొడరి మముఁ జూడరో సియో పు
డమి కాన్ప॥ ౯౬. తే,గీ॥ కోడలా యింక బంగరు గోడ లేల। మేడ లేటికి రత
నంపు వాడ లేల। మాడలేటికి బలు రాచజాడ లేల। వాడలో నీవు డ్రిమ్మరనోడి
చనిన॥ ౯౭. తే,గీ॥ మకుర వలయిమ్మ వలఱేని మానికమ్మ। పసిఁడి కీల్బొమ్మ జ
గములపట్టు గొమ్మ। పొగడపూరెమ్మ వలపు గప్పురపు దిమ్మ। కాన వేలమ్మ యో
నేలకాన్పు గొమ్మ॥ ౯౮. తే,గీ॥ అనుచుఁ గడ లేని మక్కువ నఱచి యఱచి। సైఁ
పఁజాలక యా రాచచలి వెలుంగు। నేలఁ బడి సొమ్మవోయి జేజేల ప్రోలి। కే
గెనట రాముఁడును ద్రోవ నేగి యేగి॥ ౯౯. క॥ సుడివాలు దాల్పు నడుగునఁ। బో
డమి నపె న్వెల్లి దరసి పొలుపొందఁగన। క్కడ గుహుఁడని యెడు చెంచుల। యొ
డయనిఁ బొడగాంచి వాని యొద్దిక వలన౯॥ ౧౦౦. ఆ,వె॥ ఓడ యొక్క వైళ
మొప్పారనయ్యేటి। తేవుదాఁటి చెంచుతేనినచట। మిక్కటంపు నెనరు నె
క్కొనవీడ్కొని। మువురుగడఁక తోడ నవలఁ జనుచు॥ ౧౦౧. క॥ పనిమీఱ భ
రద్వాజుం। డను తపసులమిన్న యున్నయండకుఁ జని యా। యనయొసఁగెడు
పూజలు గై। కొని చయ్యనఁ జనిరి చిత్రకూటంబునకు౯॥ ౧౦౨. తే,గీ॥ మలల
తలకట్టు తపసుల మనికిపట్టు। నాఁడెముల గట్టు బలు రతనముల కొట్టు। రమణఁగ
న్పట్టు నయ్యబ్బరంపుఁ గట్టు। బిట్టెలమిఁ గూర్చె నా రాచపుట్టువులకు॥ ౧౦౩.
సీ॥ బలితంపు గండురా చిలుక పలుకులఁ బిల్చి కడిఁదిజక్కర నీళ్లఁ గాళ్లు గడి
గి। నిగ్గంపు నెత్తంపు గద్దియల్పవరించి వలినాలిగాడ్పు వీవనలు వైచి। కపురం
పు వెలిబూది గందవొడులు సల్లి కొమరు పూఁబొదచప్పరములు నుంచి। నలిమా
విపఁడ్ల పానకములఁ దగమాంచి నాడెంపు దుంపబోనములు వెట్టి - తే,గీ॥
క్రొత్త తలిరాకు జొంపంపు మెత్త లొసఁగి। మఱియుఁ బెక్కు దెఱంగుల నె
ఱినొసంగి। తెరవు బడలికలన్నియుఁ దీర్చి వారిఁ। దనిపె నెదనెన్న నమ్మున్న
తాల్పుమిన్న॥ ౧౦౪. తే,గీ॥ అట్టులమ్మెట్టు పైవిడిపట్టు సేసి। యుండి రంత

కము న్నయయోధ్యలోనఁ। బనియుప్రగ్గడలండఱు దాతయుంట । నున్నభర
తుఁ రప్పించి యొప్పమీఱ॥ ౧౦౫. క॥ మొదలి తెఱఁగెల్లఁ దెలిపిన । నదరిపడి
యతఁడు మిగుల నడలొందుచు బ।ల్లిదుఁడగు తన తండ్రికిఁ బెం। పొదవఁగఁ బె
ఱుగము చెయ్వులొనరించి వెసన్॥ ౧౦౬. ఆ,వె॥ మూఁకలెల్లఁ దన్నుఁ డాఁ
కొని కొలువంగ। నన్న యున్న తిప్పకరిగి యతని। యడుగుఁ దామరలకుఁ గడువ
డి నెరఁగి యుం। పెసఁగ నవ్వలంతి యిట్టులనియె॥ ౧౦౭. తే,గీ॥ తోండ్లరా
యఁడ మిగులఁ గాఱియలఁగుందె। తండ్రి వేలుపుప్రోలికిఁ దరలిచనియె। మీరలి
ట్టు గైకమాటకై యూరు వదలి। పోరి దినదవులకిపుడు వచ్చుటను జేసి॥ ౧౦౮.
ఆ,వె॥ ముసలివానిమాట ముద్దియమాటయు। నేటు చేసియేలు నేల వదలి। కట
కటా కడింది కాఱ్ఱెకంబులుగల । పొలము సొరఁగఁ దగునె పొలఁతిఁ గూడి॥
౧౦౯. క॥ అన్నాతియు నెడయఁడు నటు। లన్నారని నీవు గోనకొరుదెంచినచో।
నన్నా యన్నాడికయ। న్న న్నాయాఁగుకొనఁజోలునట్టిదె చెపుమా॥ ౧౧౦
క॥ పనినూఁగొలుచుచునుండెదఁ। గానియుఁకింబుడమియేలఁగా నొల్లనుసీ।
యానయని మ్రొక్కుటయున । మ్మానిసి తేఁడపుడు దండ్రిమడియుట కెద
లోన్॥ ౧౧౧. ఆ,వె॥ కలఁకమీఱ మిగులఁ గన్నీరునించుచుఁ। గొంత దడవు వా
గిలియంతఁజతన। మొనర నువులు నీళ్లు నోరెంపుఁగళ్లును । మొదలుగలుగు చె
య్వులదనఁ జేసి॥ ౧౧౨. క॥ అక్కైక కొడుకుఁగనుఁగొని। మక్కువతోఁ బలి
కె నీవు మగుడన్మాఁక। లిక్కికిఁ ఆసి రాఁగఁ బ్రోలికి। గ్రక్కునఁజని నేలవే
లుకనికిరమెసఁగన్॥ ౧౧౩. తే,గీ॥ తండ్రియానతి యింతయు దాఁటఁబోల। ద
డవిఁ బదునాలుగేఁడులు గడపి వత్తుఁ। బదిలము గనుండుమని తనపావలొసఁ
గి। సెలవుఁ బెట్టిన నతఁడె దనలరియపుడు॥ ౧౧౪. ఆ,వె॥ దండుతోడఁ గూడి
తరలి గొబ్బునఁ దమ। నేలకరిగి మొకలి ప్రోలు సొరక। మిత్తివేఁట కానితత్తడి
యూరనిం। పెసఁగనిలిచి పజల నేలుచుండె॥ ౧౧౫. క॥ అని నెఱ రోదవఁగని
టుల। య్యనియో రెపుదిండి దాసరయ్య దెలిపినన్ । వినిబోఁటియ చూలి యె
దలోఁ । దనివిసనక యవలికతయుఁ దమి నడుగుటయున్॥ ౧౧౬. చ॥ కదల

ని తేరు తేరుఁగడకానకపూనెడు నారి నారిపైఁ। బొదలెడుతూపుతూపు నె
ఱిఁ బ్రోదినమావులు మావుతిట్టకుం। గుదురగు తేరుపూన్పరియు గోమున
గ్రాలఁగ గట్టిదీటుచే । యెదిరిచిమూఁడుప్రోళ్ల తెగనేసిన ప్రగ్గడతి వేల్పు
రాయఁడా॥ ౧౧౭. క॥ తలమేరుఁజిలువ పేరును। బొలుపారు కడిందిసొరు
బూచులబారు।మ్మలయూరుఁబుడమి తేరును । గలిగిన నెఱవేల్పు మొనలకై
దువ తాల్పా॥ ౧౧౮. మణిగణనికరము॥ కలువలదొరకొఱగలతలవిరిగా।వ
లిమలలలినిలువఁగడఁగుబసఁగాఁ । గలుములచెలువమగఁడుగడుచెలిగా।
మలయుచుజగములమనుచునెడయఁడా॥ ౧౧౯॥

గద్యము.

ఇది శ్రీమదుమారమణ కరుణాకటాక్ష నిరీక్షణ సంలబ్ధసర
సకవితా సామ్రాజ్యధురంధర ఘనయశోబంధుర కౌండిన్యసగో
త్రపవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్ర బుధజన విధేయ
తిమ్మయనామధేయ ప్రణీతంబైన యచ్చతెలుఁగురామాయణ
మహాకావ్యమందయోధ్యాకాండము సర్వమేకాశ్వాసము॥

శ్రీరస్తు.

శ్రీహయగ్రీవాయనమః.

అచ్చతెలుఁగురామాయణము.

ఆరణ్యకాండము.

క॥ సిరులచెలిమగనియడుగునఁ । గరమఱుమగఁబొడమియుజ్జగంబులయందున్ । గరగరికనెఱపుజక్కర । విరిబోఁడిబొజుంగప్రాఁతవేల్పులగొంగా॥ తే,గీ॥ వినుముకతవేల్పుజడదారివిన్నచూలి। వేఁ ములనట్టుపుట్టువుమేటితపసిఁ। గాంచియిట్లనునంతనగ్గట్టుమీఁదఁ। దరలిరాగవులవలికిఁ దాఁటిచనుచు॥ ౨. తే,గీ॥ దారిలోనత్రియనుజడదారితేని। నెలవునకుఁ బోయియమ్మునబ్బలియుఁ బొసఁగు । పూజలెల్లనుగైకొనిపొసఁగనచటు। వెడలిదండకమనియెడునడవిదరసి॥ ౩. సీ॥ పులులువోఁడేండ్లుదుప్పులునుజివ్వంగులునెలుఁగులుఁబందులునేనుఁగులును । గురుపోతులేఁదులుగోఁతులుమనుపోతులెనుపోతులునుఓఁచులిల్లుదచ్చి । కాళ్లమెకంబులుఁగడతులుదుప్పులుఁగుందేళ్లునక్కలుఁగొండముచ్చు। లెక్కుడుమెకపుసూళ్లిరుదలద్రుడ్డుకానుపులుఁబిల్లులునడిదపుమెకములు— తే,గీ॥ మొదలుగాఁగలకాఱుమెకంబులకునెల్లఁ। దానకంబగునబ్బలుకానలోనఁ । జొచ్చివిచ్చలవిడిఁజనుచోవిరాధుఁ। డనెడురక్కసుఁడొకఁడుపెంపడరఁజేరి॥ ౪. క॥ అప్పడమికాన్పునెత్తుక। జిప్పనఁజదలునకునెగసితేసినకడఁకన్। గుప్పనఁజనుతఱినొడయఁడు। తప్పకయొకకోలవానితలఁదెగనేసెన్॥ ౫. ఆ,వె॥ పసితలఁకుచున్నయొలనాగవెఱపెల్లఁ। దీర్చిబుజ్జగించితెరవుపట్టి। చనుచునేలమినెమటశరభంగుఁడనుజడ। దారినొసఁగపూజనరఁగాంచి॥ ౬. ఆ,వె॥ మఱువకం

దుజోగితెఱవాయిమెకమున్న। చెంతకరిగియుగ్గిచేతవిండ్లు । గత్తులమ్ములుదూపుగములునుదద్దయుఁ। గొంచునంతఁజనిరిపంచవటికి॥ ౭. తే,గీ॥ చనివెరవుమీఱనొకయాకుఁజవికెయచట। నిలుపుకొనిపండ్లుదుంపలునెలమిఁదినుచు। నున్నచోనబ్బురంబొప్పనొక్కనాఁడు। సుప్పనకయనురక్కసజోటియొకతె॥ ౮. క॥ నీట్టొందవఁగనయ్యొడయని। చోటికిఁబఱతెంచివలపుసొంపెసలార। జ్జోటిపనుల్గోరినన। జ్జోటింగనిపాలసుదిండిసూడిట్లనియెన్॥ ౯. క॥ మగువామగువందగిలిన। మగవానింగోరుకొనుటమంచియెనీకు। న్దగువాఁడులక్ష్మణుండా। జగజెట్టింగోరికొనుముసరగనటన్నన్॥ ౧౦. ఆ,వె॥ సంతసించియతనిచెంతకట్టులువోవఁ। జేటగోళ్లబోఁటిబూటకంబు। దెలిసియవ్వలంతిదిటమొప్పఁగాదాని। ముక్కుసెవులునొకటఁజెక్కివైచె॥ ౧౧. సీ॥ వైచినఁగ్రొత్తగాఁబూచినమోదుగుకరణినత్తెఱవనెత్తురులఁదోఁగి । వానయునలుకయులోనఁబెనంగొనఖరుఁడుదూషణుఁడుత్రిశిరుఁడుననఁగఁ। బరఁగురేద్రిమ్మరిదొరలపాలికిఁబోయియత్తెఱంగెఱిఁగించియలమటింప। నాలంబునకుఁబదువాలుగువేలరక్కసులతోవాండ్రురాఘవునిమీఁదఁ— తే,గీ॥ దరలివచ్చిననవ్విలుదాల్పుగడిమి। నెదురుకొనిపెక్కునెఱదూపులేసియెల్ల। నల్లద్రావుడుమూఁకలద్రెళ్లఁజేసి। యగ్గరాసులపైనిబిట్టార్పుకొనుచు ॥ ౧౨. క॥ బలునారసములువఱపినఁ। దలఁకకయబ్బలియురుక్కుదళుకొత్తఁగని। ప్పులుగ్రక్కుడుబెడిదపుము। లుక్కులుదలుచుగనతనిమీఁదఁగురిసిరిమరలన్॥ ౧౩. క॥ అక్కఱణిఁబోరుటక్కరి । రక్కసగమికాంద్రుమువ్వురన్మానిసితేఁ। డొక్కొక్కకఱుకుటమ్మునఁ । జక్కంగానీకదలలుచిదిమెంగినుకన్॥ ౧౪. ఆ,వె॥ అట్లువాండ్రుమువ్వురడఁగిననడలుచు । సుప్పనాతిమిగులస్రుక్కిలంక। కరిగితోడఁబుట్టువగురావణునిఁగాంచి। తనతెఱంగుదెలియవినుచుటయును॥ ౧౫. క॥ కలఁకయునలుకయునెదలో। మొలవఁగనమ్మేటిసోఁకుమూఁకలతేఁడో। చెలియలనిన్నిటుచేసిన। పలువలతెఱఁగెల్లనేఱుపఱుపుమటన్నన్॥ ౧౬. ఆ,వె॥ అన్నెలంతవలికెనన్నని న్నెఱుఁగక। చేటుకొఱకు

నిట్లు చేసినట్టి। కూళ నేలతాల్పు కొమరుల తెఱఁగేమి। దెలుపవలయు నొక్క
పలుకు వినుము॥౧౭. క॥ ఆరాయని నెడఁబాయక। గారామున మేలఁగుచున్న
కన్నియ నెఱయు। య్యారం బెన్నిక సేయఁగ। నేరా కన్నియలయందు నె
ఱుఁగము సుమ్మీ॥౧౮. క॥ రక్కసి మగువలయందును। జక్కల చెలులందు వే
ల్పుచానలయందుం। బక్కి దొరకొలపునవలా। రొక్కమునం దైననట్టి రూపసి
గలదే॥౧౯. చ॥ నిలుకడ గన్నకార్మెఱుఁగు నిద్దపు పల్కులు నేర్చుకొన్న క్రొం।
దళుకు పసిండిబొమ్మ మెయిదాల్చి మెలంగెడు గుజ్జుమావి పే। ర్వలపలఁబడ్డ
మానికము వాడఁగ నేరని పూవుబంతి నాఁ। జిలుకల కొల్కి యబ్బురపు చెల్వ
మునందన రారు సారెకున్॥౨౦. సీ॥ తమ్మి కెంపులకు నెత్తావి గూర్చని తప్పచి
వురులు గార్కొనఁ జేయరవ్వ। కలికి మించులకు నిల్కడ యానియాఱడికడ
లి వెన్నకు మచ్చయిడిన యొగ్గు। జక్కవపులుఁగుల జత విప్పుకొదవుట్ట పెద్దలమ
లకలఁ బెట్టుజట్టు। మబ్బుల యవ్వయుటల్మాన్పని ఱూడిక తొగలఱాల్పగ లె
ల్లఁ ద్రోఁచువాఁడు- తే,గీ॥ మలపుకొనఁబోలు నలువ యత్తలిరుఁబోఁడి। మో
వియును గేలు నొడలును ముద్దుమోము। కులుకు గుబ్బలు నూగారు క్రొమ్ముడి
యును। దళుకు నును సోఁగ వెడఁద కన్నులును నొనర్చి॥౨౧. సీ॥ తాఁబేలు కడుపు
లోఁదల గ్రుక్కుకొని మెచ్చఁబో తెఱవ మీఁగాళ్లతో దినుసుగాక। బలు రాజ
సంపుఁబొట్టలు పీకెబారెఁబో ముద్దియ పిక్కలకు దీటుగాక। చెలువంపు టిసుకతి
ట్టలు మెత్తవడియెఁబో జోటి పిఱుందులదీటుగాక। పడగతాలుపు మోము ము
డుచుకయుండెఁబో జోటి నూగారుతో సాటిగాక - తే,గీ॥ తరఁగచాల్పులు వి
చ్చెఁబో తరతరంబ। చేడియలమిన్న తరులతో నీడుగాక। చిందములు వెల్లన
య్యెఁబో చిగురుటాకు। బోఁటి నాడెంపుకుత్తుక పురుడుగాక॥౨౨. ఆ,వె॥ కలి
కి కురులనిడుపు కన్నుల వెడలుపు। గుబ్బదోయి హెచ్చు గొనబుఁ గౌను। కొంచె
దనము పిఱుఁదు గొబ్బరును బొక్కిలి। లోఁతు నెన్న నెనగలుగుటయరిది॥౨౩.
తే,గీ॥ బిత్తరపు గుబ్బలేపునఁ బెరుగు నంచు। నెంచి మును నల్వ మొనలను నినుప
మొలలు। నించన వియంత నిలువక నెరయఁ బెరుగఁ। బోలుఁ తినెఱిఁగం చెలబి

గించఁబోలుఁ జుమ్మి॥౨౪. క॥ కన్నియలమిన్న తుఱుముం। దుల। కన్నరొ యుఱుమం
తలేసియగు సిద్ధంపుం। దిన్నియలు సాటి యగునని। యెన్నం గారాదు చువ్వె
దొచ్చో నైనన్॥౨౫. సీ॥ పాలతో నునుమగఱాలతో నలువ తేజీలతో బేడి
సమీలతోడ। వింఢ్లతోఁ గ్రొన్ననచెండ్లతో విసదారిపిండ్లతోఁ దమ్మిలేఁ
దూండ్లతోడ। లేళ్లతో మావిఱుపుళ్లతోఁ గోదమ తాఁబేళ్లతోఁ గారు మొగి
ళ్లతోడఁ। జవులతోఁ జెందొవపువులతో నసలు పుట్టువులతోఁ జిలుకఱూటువ
లతోడఁ- తే,గీ॥ దొడరుఁ జెలి నవ్వు పలుచాల్పు నడలు గన్ను। లును బొమలు గు
బ్బచన్నులారును బుజములు। చూపుఁ బెదవియు మీఁగాళ్లు సొబగు తుఱుము।
గోరు లడుగులు మొగముఁ బలుకులుఁ జెలంగి॥౨౬. ఉ॥ కన్నుల చెన్ను పెన్నె
ఱులకప్ప వెడందపిఱుందు ముద్దులేఁ। జన్నులనీటు ముత్తరుల సౌరు మిటాఱ
పుటారు తీరు గౌన్। సన్నము మోము గోము మెయి జాము నుబూని మెలంగుచు
న్నయ। య్యన్నులమిన్న నెన్నఁ దరమా పెఱమాటలు వేయు నేటికిన్॥ ౨౭.
తే,గీ॥ ముజ్జగంబులయందు నమ్ముద్దుగుమ్మ। కరయ నెన లేరు చెలులు నీయడు
గులాన। యహహ యోయన్న దాని సోయగము గన్న। సోలి జడదారులైన వి
రాలిగొనరె॥౨౮. క॥ అడవుల నిడుమలు గుడుచుచుఁ। గడుబడలి యుఁగడిఁది
సోయగము పూనెడు న। ప్పడఁతుక నగరుల నుండెడు। నెడఁబోడఁగను వారి
చూడిక్కెట్లుండునొకో॥౨౯. తే,గీ॥ అడవిఁ గూరలు దుంపలు గుడుచుచుం
డు। కూళమానిసి కమ్ముద్దరాలి నోలిఁ। దగులఁగట్టిన వేఱిఁడి తమ్మిచూలి। చె
య్వులకు నెద్ది యుఁకగుఱి సేయవచ్చు॥౩౦. క॥ వినఁబోల్పరాని సొగసుల। క
నియగు నమ్మెఱుఁగుబోఁడి కౌఁగిట నెపుడుం। బెనఁగొన నెనఁగూడని మగ। తన
మేటికి నింక ఱాచతనమేమిటికిన్॥౩౧. క॥ పొంగుచు మూఁడు జగంబులు। రం
గెసఁగఁగ నేలుచుండి వ్రాలని బలుదీ। వింగేరెడు నీకిపుడా। బంగరు దిటిపా
పచెలిమి పాటిలవలదే॥ ౩౨. తే,గీ॥ అనుచుఁ దెలిపిన డెందము నందు వలపు।
పెనఁగొనఁగ రక్కసుల ఱేఁడు పనిదలంచి। సరగ మారీచు నింటికిఁ జనిన నతఁ
డు। బత్తి నెఱపుచు నిట్లని పలికెనపుడు॥ ౩౩. క॥ రాయఁడ మారీచ టికి వేం।

చేకొనఁగఁ బనియేమి గల్గెఁ జెప్పవె నెఱుఁగం। జేయుము మఱి మాయా నటి। ద్రో
యక యొనరింతు వెరవు తోడుత ననిన౯॥ ౩౪. ఆ,వె॥ వానిఁ జూచి చెలిమి వఱ
లనత్తొలి వేల్పుఁ। ఱేఁడు పలికె విను ము వాఁడి మగఁడ। పంచవటికి రాచబంటు లి
ర్వురు నొక్క। యుగ్మలియును జేర్చియున్నవారు॥ ౩౫. క॥ అబ్బి త్తరి చెలువెం
తయు। నబ్బురముగ నిపుడు చెవుల నాలించుట చే। నబ్బురపు వలపు మదిలోఁ
ద్రబ్బికొని యొకింత సైఁపరాదయ్యెఁ జెలీ॥ ౩౬. ఉ॥ కావున నీవు బంగరు మె
కంబు తెఱంగున వేగ నేగి య। త్తీవియ బోఁడి క్రేవలను ద్రిమ్మరుచుండిన న
వ్వేలందికై। వావిరి నిన్నుఁ బట్టుకొన వచ్చిన రాయనిఁ గొంచు దవ్వుగాఁ
బోవుము నేను దానిఁ గొని పొల్పుగ లంకకు వత్తు నగ్మిలి౯॥ ౩౭. క॥ అనినన
గి వాఁడు పలికె౯। విను మానీకిట్టి కాని వెరవిడి కఱదల్। సను నే పెఱతె
ఱవలఁగై। కొనఁగోరెడు వాని బ్రతుకు కొంచెముగాదే॥ ౩౮. క॥ ము
న్నొక్క తపసి రాయని। జన్నము చెఱుపంగఁ బూని చను దెంచిన దో। నన్నె
లఱేఁడు ననుఁగఁడు। బన్నము వొందించె మరలఁ బఱవం జను నే॥ ౩౯. ఆ,వె॥ అ
నిన నులికి యతఁడు గనుఁగొనలను నిప్పు। లొలుక నలుకఁ జూచుచున్న చోనె।
ఱింగికొనుచు యేల తే పెదొ సంగులఁ। జెందఁగలవటంచు సెలవుఁ గాంచి॥ ౪౦.
క॥ బంగారు జింకయై పసఁ। బొంగారుచు నేగి పుడమి పుట్టువు మోఁ ల౯। సిం
గారము నెఱపిన డా। నిం గొని తెమ్మనుచు రాముని౦ జెలివనిచె౯॥ ౪౧. క॥ ప
నిచిన నయ్యెంతికిఁ ద। మ్ముని గావలియుని చివిల్లు ములుకులుఁ గొని మొ। ల్ల నెయ
మ్మెకము౦ బట్టెద। నని మానిసి ఱేఁడు దరియ నరుదెంచుటయు౯॥ ౪౨. సీ॥ ద
ట్టించి చంగున దాఁటి పేఱము వెట్టు నీడల నంతంత నిలిచి చూచుఁ। జేతికిచ్చిన
యట్ల చేరువ నలయించుఁ గదిసి పట్టఁగఁ బోవ బెదిరి యుఱుకుఁ। బొదలడ్డమైన
చోఁ బొడకట్టక యడంగు గడితంపు టడవుల నడుమఁ దూఱు। నొకచోట
డాఁగి వేఱొక చోటఁ గనఁబడుఁ దన నీడ దా నెక్కొని కలంగు - తే,గీ॥ బడలి యొ
కిసిఁడు తనుఁ గూడఁబడఁగ నోడి। తడయు నెడలను మగుడ ముందఱికి వచ్చు।
మచ్చికలు చేసి డాయుచో ఱెచ్చి పాఱుఁ। జెలఁగి యగ్గారడంపుఁ బసిండి జిం

క॥ ౪౩. తే,గీ॥ అట్టు ద్రిప్పుల బెట్టుచుఁ జెట్టు గట్లు। పొదలు గడ్డలు వసి దాఁ
టిపోవుచున్నఁ। బట్ట నొదవక కినిసి యబ్బల్లిదుండు। దివిరి యొక కోల నయ్యెట్టిఁ
క్రెళ్ల నేసె॥ ౪౪. ఆ,వె॥ ఏయ నేలఁ గూలు నెడలనో లక్ష్మణుఁ। డాయటం
చు మెకము గూయుటయును। వినికలంగి పుడమి విరిబోఁడి కూరిమి। కొన్న
ముద్దుమఱఁదిఁ గాంచి పలికె॥ ౪౫. క॥ ఓ లక్ష్మణుఁడా యను రొద। యాలిం
పంబడియె నిప్పుడడవిం జనుచో। నేలాటి చేటు వొందెనొ। వేళ మమ్మాయన్న
నరయ వెడలుమటన్న౯॥ ౪౬. క॥ నగి యతఁడు వదినెకనియె౯। మగువా
బెగడంగ నేల మా యన్నకుఁ జే। టగపడియె నేని జేజేల్। ముగురును గడ లేని
గోరముల పాల్గారే॥ ౪౭. చ॥ జగములు గ్రుంకవే నెలయుఁ జాయ మగం
డును దేటఁ దప్పరే। పగులదె నేల వేతలల పాము దలంకదె తిప్పలుర్ల వే। పగలి
రులెల్లెడం గవియఁ బర్వవె సంద్రములింకఁ బాఱవే। రగలదె నల్వ గ్రుడ్డుగ
మి రాముని కించుక కీడు గల్గిన౯॥ ౪౮. ఆ,వె॥ గోల యిట్టి కారుగొనలోని
నొంటి। డించి చనఁగఁ జను నె యించుకైన। నిడుమ కలుగ నేరదిపుడు మాయ
న్నకు। వింతకఱద లెల్ల విడువుమింక॥ ౪౯. తే,గీ॥ అనినఁ గనలుచు నయ్యెం
తి వినఁగరాని। మాటలాడిన నతఁడు వేమఱుఁ గలంగి। దయ్యశిఁక నేమి గా
వింపఁ దలఁచుకొనెనొ। కానిపని పూనెనీ వెఱ్ఱికలికి యనుచు॥ ౫౦. క॥ ఉల్ల
మున నలుఁ జూఁ జూపని। తల్లడమును నడుగుదోయి తడఁబడ విల్లు౯। బల్లెపు కోల
లు గైకొని। యల్లన పఱతెంచె నన్న యరిగిన త్రోవ౯॥ ౫౧. క॥ అంతట నె
దఁ గొదయొదవని। సంతసమునఁ బొంగి తలఁపు సాఁగెనటంచు౯। బంతి మొ
గంబుల రక్కసుఁ। డెంతయు వైళంబ తవలియే యుపడంగ౯॥ ౫౨. తే,గీ॥ పు
లికళౌ సమకక పాలబూది బూఁత। జడలుఁ బొత్తంబు రుద్రక్కసరులు కా
వి। పుట్టములు లాతమును జోగి పట్టి యయును। దసరనయ్యెంతిఁ జేరి దీవనలిడు
టయు॥ ౫౩. క॥ ఎలతీవ బోఁడి దద్దయు। నెలమిం జెయి దోయి మోడ్చి యొడ
లని బత్తిం। దలకుచునున్నం గనియ। త్తొలివేలుపు పెద్దయా పెతో నిట్లని
యె౯॥ ౫౪. క॥ పువ్వారుబోఁడి నీ పే। రెవ్వరు నీ తల్లి దండ్రులెవ్వారు మగం।

డెవ్వాఁడుమీప్రోలెయ్యది। యెవ్వఁడువునవొంటిఁదిరుగ నేటికిఁజెపుమా॥ ౫౫ తే,గీ॥ అనినఁదొయ్యలితన తెఱఁగతనితోడ। నంతయును జెప్పేపిదపనో యయ్యమీర। లెవ్వ రెందుండివచ్చితి రెఱుఁగఁబలుకుఁ। డనినఁజిఱునవ్వు నిగుడ నచ్చెనఁటివలికె॥ ౫౬. తే,గీ॥ ఇంతిమున్నీటినడుదీవియేలుఱేఁడ। నరయ రావణుఁడను పేరఁబరఁగువాఁడఁ। దుదయొఱుంగనికలుములఁబొదలుప్రోడఁ। జెలఁగిజగములుమూఁడును గెలిచినాఁడ॥ ౫౭. సీ॥ గిబ్బబాబాజోదుగుబ్బలి పెకలించిబంతికైవడి కేలఁబట్టినాఁడఁ। గడయేలికల నెల్లఁగడిమిమీఱఁగఁబట్టి యిడియూడిగములు సేయించినాఁడ। మేలువన్నియ పొట్టవేల్పుమిన్నచేఁగడలేని మెప్పులు గాంచినాఁడ। వేల్పురాయని ప్రోలవెలయునా ఱెపుటచ్చరల నెల్లఁదమిఁగొల్పికలసినాఁడఁ - తే,గీ॥ బలుఁగురాముద్దుగుమ్మలఁజిలువచెలులఁ। జదలుద్రిమ్మరుకొమ్మలజక్కిమోము। మెఱుఁగుఁబోఁడుల నెల్లను జెఱలుదెచ్చి। మానికపట్టుననఘసంబునునిచినాఁడ॥ ౫౮. సీ॥ వేల్పురాయఁడుబత్తి వెలయఁబుత్తెంచినపుడు సుమ్రాన్వలి త్రావిపూవుపెత్తు। లీఁదమేపరిసామి యిమ్ముగాఁబంచినమవ్వంపుబలుదమ్మిమానికములు। త్రాడుదాలుపుమిత్తదనమున నొసఁగిన క్రొత్తనుగ్గట్టాణిముత్తియంబు। లెప్డుతత్తడిజోదునుద్దికాఁడిడిన పెంపుబట్టునా డెపుజిల్గుపుట్టములును - తే,గీ॥ మఱియుఁదక్కినకడలఱేండ్లు అకమంచి। సేయుటకుఁబంచు నపరంజియూయొలలును। గద్దియలు మేలిసెజ్జలు పెద్దతొడవు। లెపుడు నాయింటఁగొదలేక యొనసియుండు॥ ౫౯. క॥ త్రుంపులగనివగునీవీ। సొంపెడలిన పేదమానుసుల వెంటఁగటా। దుంపలుగూరలునసలుచుఁ। గంపలఁబడితిరుగ నేలకైకొనుమమ్మున్॥ ౬౦. తే,గీ॥ అనుచుఁదనత్రొంటిరూపుచూపిననడంకి। యన్నతలమిన్నబెబ్బులిఁగన్నలేడి। జోటియుంబోలె నేలపైసొమ్మసిలినఁ। జూచి యబ్బేరజపురక్కసుండు వేగ॥ ౬౧. క॥ పొంగుచు నరదముపైఁబోల। తింగూరిమినునిచి వేల్పుతెరవునఁబఱచెం। బంగరుపిచ్చికఁగొంచున్। నింగికి సాళువపులుఁగు నెగయు తెఱఁగునన్॥ ౬౨. తే,గీ॥ అత్తెఱఁగునఁగొని పోవ్రసపు

డుగన్న। విచ్చికడలెల్లఁ జూచియమ్మచ్చెకంటి। యుఱకపలవింపఁదొడఁగెన యయ్యో యమ అంది। నేలపొమ్మంటిఁగొదలేనియొగ్గులాడి॥ ౬౩. క॥ కటకటయిపుడట్టోసమె। తటుకునఁదగులుకొనఁబోలుఁదప్పకయిఁక నే। చ్చటఁగలరువీనిఁదెరలిచి। దిటముగ ననుఁగాచుకొనఁగఁదివిరెడువారల్॥ ౬౪. ఆ,వె॥ కడలఱేఁడులార జడదారులార మెకంబులార గుబ్బకొన్నులార। చెట్టులార తోడఁబుట్టువులార పెన్గట్టులార నన్నుఁగావరయ్య॥ ౬౫. క॥ కల్లరితొలి వేలుపుఱేఁ। డల్లన చెఱవట్టుకొనుచు నరుగుచున్నాఁ। డెల్లదెఱంగుల నిపుడో। తల్లీ విడిపింపరాఁగద వెపంటచెలీ॥ ౬౬. తే,గీ॥ జనకుఁడను ఱేనిపట్టినిజాల్పు తేర్ల। ఱేనికోడల రాముని చాననిట్లు। రక్కసుని చేత ననదనై చిక్కువడితి। వేల్పుదొరలార కావరే వేగఁజేరి॥ ౬౭. తే,గీ॥ అనుచుఁబెక్కుదెఱంగుల నమ్మెలంత। మొఱయొనంగిన నాలించి నెఱిజటాయు। వనెడిపులుఁగులదొరయొక్కఁడడ్డుదాఁకి। సోఁకుమూఁకలయొకిమీనిఁజూచిపలికె॥ ౬౮. ఆ,వె॥ ఓరిదోసకారి యుడుగని క్రొవ్వునఁ। బెల్లుమీఱిజగముతల్లియైన। ప్రొద్దుకొలపుసామిముద్దియనిటు లేల। కొంచుఁబోయెదిపుడు గొంకులేక॥ ౬౯. క॥ తాతకుమనుమఁడవై పొల। మేతరి తెగలందు వాసిమీఱితనరుసీ। కీతెఱఁగు। గొమగకపెఱ। నాతిందమినిగుడఁదాఁకొనందగవగునే॥ ౭౦. క॥ వలదుముడికాఁడరాముని। కలికిండిగనాడిచనుము కాకుండినన। బ్బలుమగనితూపుటగ్గిం। దొలి వేలుపువంగడంబు దుంగెడుఁజుమ్మీ॥ ౭౧. క॥ అనియదలించుచు వడిఁబై। కొనియప్పాలసునితలలఁగొనబారెడుకుం। దనపుంబొమిడికములుపది। యునుదటుకున నేలఁగూలనురువడిఁదన్నెన్॥ ౭౨. ఉ॥ తన్నిననాతఁడల్లి శౌడిదమ్ముగ ముమ్మెనవాలువానిపైఁ। గ్రన్నన నేయనప్పులుఁగుఱాయఁడుముక్కునఁజక్కుసేసియా। మన్నియతేరియక్కజపుమావులఁగూల్చి కడంగుచున్నచోఁ। గన్నెఱఁజేసిచాలుపు మొగంబులరక్కసుఁడుక్కుమీఱఁగన్॥ ౭౩. క॥ పదివాఁడితూపులాపు। ల్గుదొరంగుఱఁజేసియేయగొబ్బున నవిపైఁ। బొమువంగనీక ఱెక్కలఁ। జదియంగా మోఁదె

బలిమిఁ బట్టఁదలఁకయతఁడుఁగ॥ ౭౪. తే,గీ॥ అట్టులెడలేక డిమిఁగయ్యంబొనర్చు
జడబ్రతుకుగూఁడు పుట్టువుసామి నీఁదఁ। గినిసి కైదువ కేలనందికించి రక్క
సుండు గాఁడ్లను తెక్కలు చెండి వైచె॥ ౭౫. ఆ,వె॥ వైచి నెమ్మితోడ వడిఁ జను
చున్నచోఁ। బుడమికాన్పు చీరకడ చెఱంగు। సిందితోడవు లెల్లఁ గొంచకముడి
చియా। పజ్జనున్న కొండపైని వైచె॥ ౭౬. తే,గీ॥ వేల్పుగొంగయుఁ గడలే
ని వేడ్కతోడ। నపుడె తన దివి కేగి నెయ్యమున నింటి। చెంతపూఁదోఁటలోన
నచ్చెలువ నునిచి। కఱకు రాకాసికొమ్మలఁ గాపువెట్టె॥ ౭౭. తే,గీ॥ అంతన
చ్చటన డవిలోన మ్మెకంబు। నొఁ జవపటియలు చేసి తిత్తొలిచి తెచ్చు। నెడలఁ
దోఁబుట్టువెదురైన నడలి రాముఁ। డతనిఁ గనుఁగొని కినుక నిట్లనుచుఁ బలి
కె॥ ౭౮. క॥ అక్కట బలితపుటడవిగ। మొక్కలమునఁ గోలను నిధి మోమో
డక నీ। విక్కడికి రాఁగ నేదలో। నక్కటికం బేల పొడమ దయ్యం జెపుమా॥ ౭౯.
క॥ తోడంబుట్టువ వనుచు। నా్నడెంబుగ నేదనుఁ జ్వాలనమ్మిక మీఱం। దోడిడివ
చ్చిననరా్వ్యా। చేడియ నిటు డించి రాఁగఁ జెల్లునె నీకుఁ॥ ౮౦. ఆ,వె॥ అనినఁ
దల్లడిల్లి యతఁ డిట్టులను నింత। కినుక యేల యన్న పిను మెకంబు। గూలుచున్న
యెడలనో లక్ష్మణుఁడ యుంచు। నఱచుటయు వెలంది యాలకించి॥ ౮౧.
తే,గీ॥ కళవళించుచు నెన్నిలాగులఁ దెలిపిన। మానవొల్లక కొఱగాని మాట
లాడ। పని చెనటు సేయక పన్నచోఁ బడఁ దియలుగు। జేయుటకు మీరలుగ నేమి
సేయువాఁడ॥ ౮౨. క॥ అనినుడి వినఁ దమ్ముని పైఁ। గినుక యెుకించుక యుమ
దినిగిల్గొల్పక గొ। బ్బున నేఁడాకుం జవికఁ। జని చెలిగనఁబడక యున్న స
డలినకడఁకగ ॥ ౮౩. క॥ సందులగొందులఁ బదుకుల। క్రిందులనయ్యా
కుటింటి క్రేవల నెల్లగ। సందడిగొని నెమకుచుఁ జెలి। నెందుఁబొ
డగానలేక యెంతయు వ్రంతగ॥ ౮౪. సీ॥ కటకటసైదోడ క్రాల్గంటి
కాత్మగంబుల చేతఁ బొలిసెనో యలుకఁ జేసి। కానలఁ దాఁగెనో కఱకు రక్క
సుల చేఁ జిక్కెనో లోయలఁ జేరుకొనెనో। పెనుజక్కరలయందు మునిఁగె
నో చిఱుతగుబ్బలు లెక్క మరల నోపకయడఁగెనొ। పొదలలో నీఁగెనో

క చెంతఁ దోయ్యలులతోఁ జేరికనాడఁ జనెనొ- తే,గీ॥ కానికనఁబడదయ్యెన
క్క లికి చంటి నుఱసి కొండ మురమ్మంచుఁ దెరవు వట్టి। నుట్టు వీడంగ నెడఁగ్రా
లు బెట్టి నంపు। వెతలఁ గుందుచుం బందవెదకికొనుచు॥ ౮౫. సీ॥ చానలతలమి
న్నఁగా నరుగడ గోరవంకలార తుటారిజింకలార। సోయగంబుల ప్రోకఁ జూ
డుగద నెమ్మి దాఁటులార పసాళి తేఁటులార। రతనంపు నియుందు రాముగ
దా చెంచుకిల్కలార వయారి పిల్కలార। పసిఁడి కీల్బొమ్మ మీ పజ్జనీఁగదుగ
దా కొంచలార కొలంకుటంచలార- తే,గీ॥ వన్నియలదొంతమీ చెంత నున్నదే
మొ। కన్నులలరారఁ జూపరే పొన్నలార। మిన్ను ముట్టినయేనిక గున్నలార। తి
న్నెలార నిరాబారిక న్నెలార॥ ౮౬. క॥ తోవలార కొదము జక్కవ। కవలా
రక డిందిసోయగపు దమ్మెకపూటువలార మీరిపుడు మా। నవలారతనం
బుఁ జూచినారే చెపుఁడా॥ ౮౭. సీ॥ మీకెంజివురుఁ బోలు మెఱుఁగు వాతె
రగలముగుదఁ గానరె మావిమోకలార। మీ క్రొన్ననలఁ బోలు మేఁ గొక్కలి
గలకొమ్మఁ గానరె పొన్నగున్నలార। మీ పండ్ల చెలువు పూను మేటి గుబ్బలుగల
చేడియఁ గానరే యీరాడెలార। మీ రాకంబుల గేరు మేలితొడల్గల గాన
రె లేయనంటులార॥ తే,గీ॥ మీయలరు రేకుగమిపోల్కి మిగులనలరు। చికిలిక్రొ
నగోళ్లు గలముద్దు చిగురుఁబోఁడి। తాఁ గతనమున నెచ్చోట డాఁగెనోక। నుంగా
న రెమీరు కమ్మగేదంగులార॥ ౮౮. తే,గీ॥ మొల్లపొదలార మీ తెలిమొగ్గ
చాల్పు। కరణి సొంపునఁ బొలుపల్వరుసఁ గలిగి। చెలఁగు నా డెంపు రాచకెం
జిగురుటాకు। బోఁడి నెందైనఁ బరికించి చూడరుగద॥ ౮౯. క॥ నడలం దొడలం
గుబ్బల। నడరఁ గని నోన్నటు పఱిచె నని డెందమునన్। గదునలుగక యేనుంగు
రొ। పడఁతుక తెఱఁగిప్పుడెఱుక పఱుపుము మాకున్॥ ౯౦. క॥ రంగున నెన్నడు
మునవి। న్నుంగే రెనటంచుఁ గినుక నూల్కొనగరిత। న్నిగ్రింగి తివాసక్కంబు
గ। సింగమ కలచంద మెల్లఁ జెపుమా సరగన్॥ ౯౧. క॥ ఇదె మాటికిఁ బెనఁగొ
నియెదు। గొదమాలిన వలపు తేఁటి కొదమా చెలిపై। నెదమానని యెఱపూను
చు। బొదమా పరికింతమ లకుఁ బొదమా టునకున్॥ ౯౨. క॥ పలుకులతియ్యఁ

వనంబున|నలువు౯నీతోడ నీడనం జాలినలేఁ | జిలుకలకొలికి నిజ్జూదితె । చిలు
కామాతోడ ముద్దుదిలుకం జెపుమా ॥ ౯౩. తే,గీ॥ అనుచుఁ దద్దయుఁ బలవించు
కొనుచు ముందఱ । వచ్చి నిలిచిన చోటికి వచ్చికొనుచుఁ । నొడరి యడిగిన దాని నే
యడిగికొనుచు । నంతకంతకు వెక్కసంబైన వెతల ॥ ౯౪. సీ॥ పురివిచ్చి నట్టువ
పుల్గులాడెడి చోటఁ బడఁతి వేనలి యంచుఁ బలుపు వెట్టుఁ । గవగూడి కొదమజ
క్కవలేగు చో నింతి పాలిండ్లని కేలఁ బట్టఁ దివురు । గుంపుగట్టుక గండుఁ గో
యిలల్గూయు చో నతివ యెలుంగని యాలకించుఁ । జెలరేఁగి రాయంచ చేరువ
న్మెలఁగు చోఁ గలికి నెన్నడలని కలువరించుఁ - తే,గీ॥ జిలుక బోదలు గిఱిగొనిప
లుకు చోటఁ । జెలువను నుఁబల్కులని తమిఁ జేరఁ బోవుఁ । దేఁటి దాఁటులు మొ
ఱయు చో బోఁటి జిలుఁగు । పాటలని చొక్కువలవంత ప్రబ్బికొనఁగ ॥ ౯౫.
ఉ॥ మాయనుఁ గుంజెలి న్నెదకుమాయను వొప్పతుటారి చిల్కలే | మాయను
గండుఁ దేఁటికొదమాయను నిద్దపు ముద్దుఁ జందమా । మాయనుఁ జుట్టుపుల్గు
తుటుమాయను గ్రద్దఱికారు దింకమా | మాయను నింక నొర్వఁ దరమాయను
నక్కటదయ్యమాయను౯ ॥ ౯౬. ఉ॥ పాయను నేర మేమి బలు పాయపు నాడె
పు ప్రోడ చపా | పాయనుఁ గుందనంపు మెఱుపాయనుఁ బూవిలుకాని వా
లుఁ... | పాయనుఁ బల్కవేమి విసుపాయనుఁ బంటవలంతి ముద్దుఁ గా । న్పా
యను నిట్టు లింత మఱపాయను నీకిది నేరుపాయను౯ ॥ ౯౭. క॥ అళుకేల లే
దు మది లో | బలుకా నలనడుమ డాఁగి పలుకవు మఱుపా | ములికి కలికీ చిలుకల |
కొలికీ చెలికిట్టియలుక గూడునె యెందు౯ ॥ ౯౮. క॥ వంతల పొంతలఁ బడిపలు |
వంతల గాసిలఁగఁ దగునె వలిగొజ్జఁగి పూ | బంతీ యింతీ సొగసుల । దొంతీ మ
ము నింతగలఁప దోసము గాదే ॥ ౯౯. క॥ వలదని యెన్ని దెఱంగుల | మలపిన వి
ననొల్లఁ బోకముక్కువతోఁ గా | నలకు న్నాతో వచ్చితి । వెలనాగ రొనిన్నుఁ
బాసి యుఁక నెటులోర్తు౯ ॥ ౧౦౦. తే,గీ॥ మెలఁత నిద్దంపుఁ బానుపు మీఁద
నలరు | రేకుసోఁకినఁ గందఁ బారెడు నలంతి । మేనుఁ దీఁగె యిబ్బలు కానల్లో
న | నొలిఁ ద్రిమ్మరు చో నెట్టులోర్చెఁ జెపుము ॥ ౧౦౧. సీ॥ ఆకుటిక్కలు నాడె మై

నమాఁడు పుల్లమ్మో ఱుంటిదుంపలు పిండివంటలయ్యో | నారచీరలు జిల్గునలువుఁ
బుట్టములయ్యెఁ బడుమ సెజ్జలు పూవుఁ బాన్పులయ్యె । వాఁకనీరులు దియ్యవ
లిపానకములయ్యెఁ బిగువు నేలలు పైఁడిజగిలులయ్యెఁ | బొలము డొంకలు మేలి
చలువపందిరులయ్యెఁ బూదిపూఁతలు దావిపూఁతలయ్యెఁ - తే,గీ॥ దిప్పలెల్ల
నుగప్రఁ దిప్పలయ్యెఁ । గాష్మికంబులు దలఁగని కాఁపులయ్యె | నిన్నుఁ దగఁ
గూడి యడవుల నున్నయపుడు । చానయొడఁ బాసి యుఁక నెట్లు సైఁచువాఁడ ॥
౧౦౨. తే,గీ॥ అనుచుఁ బెక్కు దెఱంగుల నపలుచున్న । యన్నఁ గన్గొని లక్ష్మ
ణుండని యెనహాహా | తెఱవకై యిట్లు చెల్లఁ బోదిటము దప్పి । యొఱలఁ దగున
య్యనీ వంటి యుఱియ దొరకు ॥ ౧౦౩. క॥ మగఁటిమి విడనాడియరో । నగు
వారలనెల్లఁ దలఁపునం బెట్టక పల్వగలం బొగలందగవా । జగమెల్లం బ్రో
సేయఁ జాలెడు నీకు౯ ॥ ౧౦౪. ఉ॥ ఉల్లమునందు నీకు వెఱపూనఁగ నేటికిఁ
దమ్మిచూలిబల్ । త్రుళ్లడఁగింతుఁ బంతమున దుంతహు మాయివజీరుఁ బట్టి
యే | పెల్లనడంతు వేలుపులనేఁచికలంతు జగంబులన్నియుం । గల్లడమం
దఁ జేతుఁ గద తామరకంటి నిజూపకుండినన్ ॥ ౧౦౫. ఉ॥ ఇంతకొ అంతయే
లవిను మేచిజగంబులు తాఱుమాఱుగా । వింతు నెప్రొష్టవేఁడియుడిగింతు
నెసంద్రములొక్కమాఱెయిం । కింతు నొనల్వ గ్రుడ్డులుడికింతు నొవేల్పు
ఁబట్టి బిట్టుదూ | లింతు నెకొండలెల్లఁ బెకలింతు నొనిక్క మెఱుంగఁ జేయ
వే ॥ ౧౦౬. క ॥ ఓ తోఁడనీకు మదివే । మాఱును గుందంగనేల మానని కి
నుకం । దేఱికను౦గొను చోమఱి । మాఱువడంగలరె యెట్టివా న్నిలై
న౯ ॥ ౧౦౭. తే,గీ॥ అనినఁ దమ్ముని పలుకుల కలరికొంత | దిటము గైకొని వేగన
చ్చటను దరలి । దక్కనపు నేలకెదురుగా దారివట్టి । యొార్మి వెలయంగఁ జని
చని యొక్కచోట ॥ ౧౦౮. క॥ స్రుక్కి తునింగిన కాళ్లను । తెక్కలు నై పడ్డ
పక్కి తేనింగని యే | రక్కసి బూటకి మోయుది । చక్కఁ డెవఁడనఁ చుదరి యోఁజ
నుచున్న తఱిఁ ॥ ౧౦౯. తే,గీ॥ పుడమి తేనిఁ గనుంగొని పుల్గురాయఁ । డని యొ
నోతం ద్రిమింతం డ్రికనుఁ గనరుణుఁ । డనఁ గఁ బరఁగిన గ్రుడ్డు కొన్పనేఁ

గూర్మిఁ బిడ్డఁడ జటాయువనియేడి పేరివాఁడ॥ ౧౧౦. క॥ విను మో దేవర రా
వణుఁ డను రక్కసతేఁడు సెనఁటి మైనీ పొలఁతిం। గొనిపోవఁగ వానిం బై। కొ
నియని యొనరింపనిట్టి గొడవలు సెందెన్॥ ౧౧౧. తే,గీ॥ పున్నెముల ప్రోవ
వా తొంటి పున్నియంబు। వలనవలనుగఁ గడు దొలిపలుకుఁ గొనలు। గాంచి
మించిన జడదారిగముల కైనఁ। గనఁబడఁగ రాక యుండు నిన్గంటి నేఁడు॥ ౧౧౨.
క॥ తలఁగెం గడితపు వోసము। లలరెం డెందంబు పున్నియంబుల కెల్లన్। నె
లవయ్యెఁ బుట్టువింకను। గలపని మఱియేమి గలదు కనికరపుగనీ॥ ౧౧౩॥ సర్వాల
ఘుసీసము॥ తొలిపలుకుఁ గొనలు దెలియు తపసి చలివెలుఁగులకు దొరకు చెలు
వులగని। తెలికడలి నిగరువలి కుడుపరి దొర పఱుపు పఱుని మరఁ గొఱలునుతి
య। మలవిలుతుఁ డనలు నలల యొడయఁడను బలియు రొగిఁ బొగడ నలరు
వలఁతి। పలుదెఱఁగులుగల పొలసుదినెడు గమిఁ గడిమి మయి నడఁచు కడింది
విరుద- తే,గీ॥ వలమురి సుడికయిదువ యుఁ బులుఁగు సిడము। పసిఁడి నును వలు
వ కలిమి పడఁతుకయును। గలుగు మగఁడగు నిను మదిఁ దలఁచినపుడె। విడిచి చ
నుఁగ దెబ్బుకొలలిడుమగములు॥ ౧౧౪. క॥ అని పొగడుచు నతఁడా సామిని
డెందమున నిబ్బత్తి మీఱఁగ నిడి చ। య్యన నొడలు విడిచి సంతస। మున నె
న్నఁడు జెడక యుండు పొలికిఁ జనియెన్॥ ౧౧౫. తే,గీ॥ అపుడు రాచూలి ద
ద్దయు నడలుకొనుచు। నప్పులుఁగు వంగడపు దొరకగ్గి పనులు। తొలిమినుకుజా
డ నెనరించి యలర నచట। వెడలి యరుగుచు నొక్కచో వెఱఁగు మీఱ॥ ౧౧౬.
క॥ తలలేని మెుపులను చే। తులు గ్రాలఁగ నడవిలోన దొరకిన మేతా। ల్పాల
నెల్లఁ బట్టి మ్రింగెడు। పొలమే పరి నొక్క నిక్కు పొదపినకిమ్మన్॥ ౧౧౭.
క॥ రెండు మొనవాఁడికోలల। రెండు బుజంబులను వాపి రింగూలి కడం।
గొండవలె నున్న యబ్బలు। మొండెపు రక్కసుని మేను మఱియలు చే
సెన్॥ ౧౧౮. క॥ చేసిన వాతఁడు తొల్లిటి। దోసంబులఁ బాసి మొగిల త్రో
వను జేజే। వేసంబు ననుగుచు రా। కాసుల దొర సన్నదారి క్రన్నఁ దెలి
పెన్॥ ౧౧౯. క॥ తెలిపినఁ జనుచో ముందఱ। వలనుగ నొక చెంచు తెఱవ పొర

లఁదనయిమ్ములకుం దోడ్కొని చనిదు। పలుబండులు చాలనొసఁగి పలితపు
టెలవిన్॥ ౧౨౦. క॥ ఒరిమికి యబ్బత్తి యన్మదిఁ। గరమలరఁగఁ బూజఁ జే
సెఁ గన్నియ యపుడా। గరువంపు టెఱదిదిండుల। నిరుసతపది నాల్లదొ
రల నేసిన దొరలన్॥ ౧౨౧. ఆ,వె॥ అట్లు పూజ చేసి యా లేమ రామునిఁ।
గాంచి పలికె వినుము కడిఁది మగఁడ। పంపయనెడు వాఁక పజ్జల ఋశ్యమూ।
కంబనంగ నొక్క గట్టు గలదు॥ ౧౨౨. తే,గీ॥ అందు సుగ్రీవుఁడను పేరి నలరు
నొక్క। చెట్టు ద్రిమ్మరి యొకమీఁదు సెలఁగుచుండు। వానితోఁ జెల్మి యొనరిం
చి చెడని నీదు। కర్జమెల్ల ను సనుకూఱఁగలదు సువ్వె॥ ౧౨౩. క॥ అని తెల్పి య
మ్మెలంతుక। పనిఁ బూని చిపంపఁ బంపపజ్జకు వారల్। సని యచటి చెట్లనీడల।
నొనరారఁగ మెలఁగుచుండిరోరిమి వెలయన్॥ ౧౨౪. తే,గీ॥ అనుచు జేజే
నిరాబారి యనువు మెఱయ। నెఱుఁగఁ జెప్పిన కత విని యొడువలంతి। యవలి
కతయును దెలుప వెయనుచు నతనిఁ। గడఁకతో వార మెల్లన యడుగటయు
ను॥ ౧౨౫. చ॥ తొలికడరాయఁ డగ్గియను దుంతసిడంబు మగఁడు సోఁకు
మాఁ। కలయొడయండు నీళ్లదొంగాడు పుజక్కలతేఁడుఁ జిల్కసామ్ముల
యెకిమీఁడు నాల్గుబుజముల్గల వేలుపుఁ దమ్మిచూలియుం। గొలువఁగ వెండి
కొండపయిఁ గూర్మి చెలంగుచు డిందిదయ్యవా॥ ౧౨౬. క॥ కోఱలపా ... ముఁగ
డితపు। చాఱల మప్పటియు సారె సారెకుఁ జెలువ। ల్మీఱెడు గ్రొంబువ్వును మి
న్నేఱును నెఱిఁ బూని వెలుఁగు నెక్కటి వేల్పా॥ ౧౨౭. తోటకము॥ పొలు
పొగుసగంటిమిఁ బూసజగం। బుల వేసఱు నేచుచుఁ బొంగెడుబ। ల్పాల
మేపరిబంటుల ప్రోల్లొకయొ। మ్మెతూపునఁ గూల్చిన మేల్పిరుదా॥ ౧౨౮.

గద్యము.

ఇది శ్రీమదుమారమణ కరుణాకటాక్ష నిరీక్షణ సంలబ్ధ సర
సకవితా సామ్రాజ్యధురంధర ఘనయశోబంధుర కౌండిన్యసగో
త్ర పవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్ర బుధజనవిధేయ
తిమ్మయనామధేయ ప్రణీతంబైన యచ్చతెలుఁగు రామాయణ
మహాకావ్యమందారణ్యకాండము సర్వమేకాశ్వాసము॥

శ్రీరస్తు.

శ్రీహయగ్రీవాయనమః.

అచ్చ తెలుఁగు రామాయణము.

కిష్కింధా కాండము.

క॥ సిరులనడుమునికిపట్టా । గరువపురక్కసులప్రోళ్లుగాల్చినదిట్టా। హరువుగొనమ్ములటిట్టా । పురుడెన్నఁగరాని వేలుపులతలకట్టా॥ తే,గీ॥ వినుము వాల్మీకిఁజూచియవ్వేల్పుతపసి। వల్లరాచందమామలప్పగిదిఁబంప। కడమెలంగఁగనద్దరిగట్టుమీఁద। నుండికన్గొనిప్రొద్దుకుఱ్ఱండుదలఁకి॥ ౨. క॥ వీరలు రాకొమరులొజడ। దారులొతూపులునువిండ్లుదాలిచియున్నా। రారయవాలికతంబున। నీయూపునవచ్చిరేమొయిపుడిచ్చటికిన్॥ ౩. ఉ॥ వీరలచందమెల్లసరవింబకింపకకానియింకలో। నోరిమిగల్లదంచునళుకొప్పఁగనాడిననాటించిపిన్గూరిమిమన్మఁడాసొబగుకుఱ్ఱకకోఁతులఱేనిఁజూచియే। నారసివత్తువారితెఱఁగంతయువింతదలంపనేటికిన్॥ ౪. తే,గీ॥ పున్నియపుమానుసులుగానియొన్నదోస। కారితీఱులువీరిలోఁగానఁబడవు। వంతయెంతయుఁబూనఁగావలవదిచట। నెలమితోనుండుమీవనిపలుకుటయును॥ ౫. క॥ సంతసిలియాతఁడాహను। మంతునకానతియొసంగిమదిలోమ్రొక్కులన్। వంతయెలర్పఁగనపుడే। మంతులతోఁగూడిచనియెమలయంబునకున్॥ ౬. ఆ,వె॥ అంతనీవఁచూలియమ్మన్నతోడులు। చెంతకరిగిబత్తిఁజేయిదోయి। మొగిచపలికెనరిదిమొనగాండ్రురారమీ। రెవ్వరిందుమెలఁగనేటికిటుల॥ ౭. క॥ అనివినిరాముతమ్ముఁడు। నెనరొందఁగనతనిఁజూచినేర్పునఁబలికెన్। వినుకొమ్మొకపుబలియుఁడు। గొనకొనిమాచందమెల్లఁగులుతెలిగింతున్॥ ౮. సీ॥

పుడమినయోధ్యయన్ప్రోలికేలికైనబంతితేరుఱేఁడపట్లమేము। తండ్రిపంపునబల్లిదపుఁగానలకువచ్చిమెలఁగుచోనీటఁమెలఁతనొకర్తు। చెనఁటిరక్కసుఁడెత్తుకొనిపోవవానిపైకైవలగొనివెనకుచువచ్చివచ్చి। చెంచుమిద్దియనోర్తుఁగాంచియతైఱఁగెల్లవినిపింపనయ్యింతివెరవుమీఱ- తే,గీ॥ మందిమెడకోనద్రిమ్మరినన్నెగాని। కతయెఱింగింపనాతనిఁగనుఁగొనంగ। దలఁచివచ్చితిమిచటికిఁబొలుపుమెఱయ। నతఁడురాముఁడులక్ష్మణుఁడండ్రునన్ను॥ ౯. తే,గీ॥ ఒనరనద్దొరచేఁగానిపనియొకింత। లేదుజగమునననితనికిలెంకనైనఁ। బ్రొద్దుకొమరునిపనియెల్లఁబొసఁగఁజేయు। నింకనీవెవ్వఁడవుమాకునెఱుఁగఁబలుకు॥ ౧౦. తే,గీ॥ అనినవాఁతడువల్లెనోయయ్యదిన్ను। దారిదారియనుఁగుఁగూనఁగోరికూర్మి। దనరఁగేసరియనుకోనమునికిపట్టు। కలికియంజనయనునదిగన్నవాఁడ॥ ౧౧. క॥ హనుమంతుండనుపేరం। దనరారెడువాఁడఁబచ్చతత్తడులవజీ। రునికొమరునికెంతయున। మ్మినబంటఁగడిందితేజుమీఱినవాఁడన్॥ ౧౨. క॥ అకొనద్రిమ్మరులదొ। యకజపుంజెలిమితోడననిచిననిపుడీ। చక్కికిమీతెఱఁగరయఁగ। నక్కఱఁబలితెంచినాఁడనయ్యావలంతీ॥ ౧౩. తే,గీ॥ లెక్కకెక్కువయగుమ్రానిటిక్కదొరలు। గలరుబలుజోదులాతనిఁగొలుచువార। లట్టిబలియుఁడుమీకుబంటెన్నొనేని। యరయనీరేడుజగములనడ్డుగలదె॥ ౧౪. తే,గీ॥ అట్లుగావునమీకిపుడతనితోడఁ। జెలిమిగావింపఁజెల్లువేంచేయుఁడనుచు। వారిఁదోడ్కొనియక్కఱువలియనుంగు। గొమరుఁడెలమిఋశ్యమూకమునకరిగి॥ ౧౫. తే,గీ॥ అచటవారినునిచియపుడెకోఁతులఱేని। సరసకేగితానుజన్నతెఱఁగు। విన్నవంబొనర్చిప్రేల్మిడినతనిన। ద్దొరలకడకువేడ్కఁదోడితెచ్చె॥ ౧౬. క॥ తెచ్చినతఁడాఱేఁడుల। కొచ్చెముగనరానిబత్తియొదవఁగమ్రొక్కుల్। చెచ్చెరనిడిరామునితో। మచ్చికవెలయంగఁదియ్యమాటలుపలికెన్॥ ౧౭. ఆ,వె॥ రాచవేల్పుఱేఁడమీచొక్కటపుహజ్జ। దొయిగంటివెఱఁగుదోఁపనిపుడు। దోలఁగెనెల్లచెడుగుదొసఁగులుగడగేని। పున్నియంబులెల్లఁబొదలె

మాకు॥ ౧౮. ఆ,వె॥ కడిఁది బిరుసని వెరాక మా త్రేఁగికఁ బోస్యగ నొంగుణా
కంప పూనఁగలఁడె। పుసమిపడఁ త్రేఁగ పస దాలుపు రాయు । డూఱ
గాకలాఁచియూని కలఁడె। ౧౯. తే,గీ॥ నలువపుమీఁఅంగ నమ్మిమీ నలువు రికి
నిఁ। వోడఁబుట్టువును గఁ జెల్మితోడఁ జూచి । కరము పెనుపొంపు సీకని రము
నెపపి। యుడుము లెడఁబాపికోరికి లిడుము నాకు॥ ౨౦. క॥ అనఘుండు నకర్క
సుఁడె స్తుత। వనుసప్పడు పుడమి ఱాన్పుజన నంబుగఁ గొం । గునను డి దిగట్టు
పై పై। సనతొం పవులు దెప్పటి చేసగొ సంగెన్॥ ౨౧. క॥ ఒసఁగిననపి గై
కొని వె। క సను సుస్నిగ్ధు దొరుఁగఁగళవళ ముసలో। నసు సుసుంను చుంగడి
తపు। దెసలఁబడికొని తవడికిఁ దెలి పదలిర్చన్॥ ౨౨. క॥ ముచ్చొప్పు కపురూపు
లుపూ। న్వెచ్చని జేజే యునుంగు నిసు గుంగనిలో। లొచ్చొప్పు యింతయు సొద
వని । మచ్చిన నవ్వాసి రాచ మానిసి పలికెన్॥ ౨౩. క॥ సాల ద్రిమ్మరి రా
యుఁడదిట। ములరఁ సిపగ తుపీఁచ వాడఁ దిపుడమికి। మ్ము నొడయునిఁ జేసెద
నినుఁ। దగఁ పున మాపాపటపమ్ము కలఁక కుమిం చెన్॥ ౨౪. క॥ అకొండ సూ
డు పట్టికి । సురుబు యొట్టులోన వెపప వ మొనగెన్। మా కెత్తి గింపుము
దిగ్గన। నీకగ్గ బెల్ల * బొదిచి నెడఁగఁ జేతున్॥ ౨౫. సీ॥ అని నాతఁడు వ
ల్క నగ్గ్యము న్మా చూపి యు నెడు రకర్క సుఁడొక్క డాము మీఱఁ। జే పొ
రొనరింప జీటిన నెన్నికను తొఁకగల కొనవాని కిబంటు। నను వోడు పిల్చుక
మొనసి యచ్చెన టి పైనగు గసిడ్డ త్తిఁ జూచి కరము వెఱచి । పఱచి వాఁడొక్క
గుబ్బలి పెను బొఱి ములోఁ దూఱిన నతఁడును దోనతూఱె - తే,గీ॥ పెక్క
లాగులఁ బై కొని పెనఁగుచున్న। సటి నెత్తురువఱద లై పఱచుటయును। బొల
సు మేపరి బొబ్బలు సెలఁగుటయును । జూచి యవ్వాలి మడసెనంచుం దలం
చి॥ ౨౬. క॥ కడు వడిఁ గలుఁగు మొగంబున। బడుకొక్క టి ద్రోచి వెనుక వ
నులాతని కే। గ్పడఁ జేసి వీడు సేరిన। గడకంబడ లెల్ల నన్నుఁ గనుఁగొని యొల
మిన్॥ ౨౭. తే,గీ॥ త్రిప్ప ద్రిమ్మరి నా వెల్ల దిపిరి ప్రోవు। నును చునొడయ నిఁ

* తెవిరి-పాఠాంతరము,

గావించి యును చు నంత। రక్కసుని ద్రుంచి మిక్కిలి యుక్కు మెఱయ। వచ్చి
నముఁ జూచి కిఫిసి యవ్వాలి వలికె ॥ ౨౮. ఆ,వె॥ ఓరిదొసకారి కూరిమి పై
దోడ। వను చనిన్ను నమ్మి యక టపగతు । తోడఁ బోరొనర్చఁ దొడఁగిన చోఁ గి
ను। రించి రాఁగఁజను నెకొంచు లేక॥ ౨౯. తే,గీ॥ అనుచు నాకూర్మి గేస్తురా
లైన రుమను। గొనిపుడమి యెల్లఁ గొని తఱిమినఁ గరంబు। దలఁకి యికొండ
పైఁ జేరి మెలఁగుచుండి। తిచటి కాతఁడు రాలేమి యెద నెఱింగి॥ ౩౦. చ॥ అన
ఫుడు నేల తేఁడు వెఱఁగందుచుఁ గోఁతుల తేఁడ మేటి తే । జనుజగమెంత
యుం గెలువఁ జొప్పడు లావు నగల్గు వాలికి । పెనుమల కెక్కరాము వినిపిం
పుము నిక్కము గానటన్నన। మ్మినుకులయిక్క కుఱ్ఱఁడె కిమీనిఁగ నుంగొని ప
ల్క వెండియున్॥ ౩౧. క॥ విను దేవర మును దుందుభి। యను రక్క సుఁడొకఁ
డు దుంతయై వేల్పులరా। యనికొమరునిఁ దనతో దుర। మునకుం బిలిచినఁ గడిం
ది మురితో నతఁడున్ ॥ ౩౨. ఉత్సాహ॥ అలుక మీఱ నప్పి సాళి యామ దుం
తరక్కసుం। దలఁకొకింత లేక కూడఁదఱిమి రెండు కొమ్ములుం । గఱియఁ బట్టి
యబ్బురంబుగాఁ గఁ గ్రిందఁ ద్రోచిరే । వెలుఁగు జోడు బిడ్డఁడే పీటికంచె
వ్రేల్మిడిన్॥ ౩౩. ఆ,వె॥ అని దిబలిమినొక్క యామడ నరవాని మొదలుద
న్నివై వనురిలి నల్ల। బొట్టులి వ్వెడఁదగట్టు పైఁబడినను। తంగుఁడ నెడు
తపసి కినిసి॥ ౩౪. క॥ ఇకొండ వాలి కెన్నఁడు । నెక్కఁగరాకుండ మేర యి
డెనటులాబల్ । రక్కసుని మేను జిమ్మెడు । నుక్క తని కెకాక పుడమి నొరుల
కుఁగల దే॥ ౩౫. తే,గీ॥ అనినరత నాల బొజ్జప్రోయాలి ముద్దు। పాప పెనిమిటి
తొగదాయ పట్టినపుడె। పలువ యెను పోతు పొలదిండి వడ్డ చోటి। కెలమితోఁ దో
డికొని చని బలిమి మెఱయ॥ ౩౬. క॥ కొదుకక యా రక్కసు మెయి। వొదలుచుఁ
దనను నుపుటజ్జ బొటమన వ్రేలన్। బదియామడ సనఁ జిమ్మిన । నెదనలరుచుఁ
గొమ్మ మెకపు టేలిక యనియెన్॥ ౩౭. తే,గీ॥ అయ్యముని వాలి వంకరలై
న తాటి। చెట్టులొక యేడు గొఁ గిటఁబట్టి యాకు । లెల్లఁ గోయు ను నీవవి యిప్పు
డొక్క। యమ్ము న నడంచు మను టయు నట్లయేసి॥ ౩౮. సీ॥ అడవి ద్రిమ్మరి తేఁడ

తడవేలకిష్కింధకరిగిమీయన్నతోదురమొనర్పు। చండుమున్నేమునీయం
డ నేపఱతెంచియస్త్రాళిఁబోనీకయుక్కడంచి। నినుదొరఁజేయుదుమని తేఁ
డువనిచిననతఁడట్లచనివాలిననికిఁబిలువఁ।గొఱకొఱతోడఁగ్రక్కునవాఁడు
వెడలిననిరువురుగదిసివావిరిఁబెనంగు- తే,గీ॥ నెడలఁదోడనచనివారి నేఱుప
ఱవ। రాకయుండినఁగొంకుచురాముఁడొక్క। యిక్కనూరకయున్నన
య్యీవముసూడు।పట్టిత్రెట్టులఁబడి వేగఁబాఱుతెంచి॥౩౯. క॥ఒడయనియ
డుగులఁబడికడు।నడలిననూరార్చిమరలనరుగుమటంచున్। మెడనొకపూ
లసరంబిడి।వడిననిచిననేగిపెనఁకువకుఁబిల్వటయున్॥ ౪౦. తే,గీ॥పొసఁగఁ
దోఁబుట్టువనుకూర్మివోవవిడిచి। బ్రతుకఁజాలకమిక్కిలిబంటువోలెఁ।దిరు
గనరుదెంచుటకువీనిఁదేర్తుననుచు। నొడలిచూపులయొడయనికొడుకువెడ
లి॥౪౧. క॥ఉడివోవనికొఱకొఱతోఁ।గడువడిఁబైఁగదసికడిమిఁగడలుకొనఁ
గబల్. । పిడుగునకెనయనఁదగుతన। పిడికిటనప్పాపిద్దకొడుకుపేరెదఁబొడి
చెన్॥౪౨. క॥ పొడిచిననిలువకపుడమిం।బడినెత్తురుగ్రక్కి లేచిపాయకయ
తఁడు।గ్గడుపరిపైబలితపులా। వడరఁగనొకమద్దివెఱికియార్చుచువైచెన్॥
౪౩. తే,గీ॥వైచుటయు వాలిమున్నెమ్మెనవాలువ్రాని। చీఁకటులగొంగకొడు
పైఁజలఁగివేయు।నతఁడుదానియడంగించియతనిమీఁదఁ। దొడరిక్రమ్మఱ
నొకపెద్దపడుకువైచె॥౪౪. సీ॥అటువలెవారుపేరలుకలిబ్బడిగాఁగఁదొడ
రియక్కజమొప్పఁదొడయుఁదొడయుఁ। బెనచుకపెనఁగుచుఁబిడికిళ్ళనడు
చుచుఁడాఁచుచుఁజఱుచుచుఁదఱిమిబొబ్బ।లిడుచుఁబెన్మ్రాఁకులఁబడుకుల
రువ్వుచుఁదోఁకలమోఁదుచుఁదొలఁగఁజనుచు।గోళ్ళఁబ్రచ్చుచుఁబండ్లగురు
కొనికఱచుచుమెడలునొక్కుచుఁదూలిపుడమిఁబడుచు- తే,గీ॥ బిట్టుపూచి
నబూరుగుచెట్టులట్లు। నెత్తురులఁదోఁగిపోరుచోనేలఓఁడు। వేఁడివేలుపుబిడ్డ
నివాఁడిచెడుట। తెలిసిసింగిణినొకదొడ్డచిలుకుగూర్చి॥౪౫. తే,గీ॥ వేయుగ
న్నులుగలబలువేల్పుకొడుకు।ఱొమ్ముగుఱిఁజేసియేయమెఱుంగులెల్ల। క
డలనింపుచునదిసనికాఁడుటయును। బుడమిపైఁద్రెళ్ళినీల్గెగొబ్బుననతం

డు॥౪౬. ఆ,వె॥అపుడుకోఁతితేనికమ్మానుసులఁఱేఁడు। రిక్కపేరిచెలినిద
క్క-నొసఁగి।కొమ్మమెకపుప్రోలికిమ్ముగానేలికఁ। జేసియనుపబత్తిచేనతం
డు॥౪౭. క॥తొడవులుమానికములువిడి।ముడియున్నాడెంపుఁబుట్టములుఁ
బ్రోవులుగా। నుడుగరలుదెచ్చియిడియ। య్యొడయనియడుగులకెరంగి
యొప్పగఁబలికెన్॥౪౮. ఆ,వె॥రాచరేవెలుంగనీచేతనిపుడెల్ల। గొడవలు
నుదొలంగిచెడనిమేలు।గలిగెమాకునిన్నుఁగొలిచినవారల। కొకటముత్తిబు
త్తులొదవుఁగదవె॥౪౯. క॥ వేలుపులకైనఁజిక్కని। వాలింబొరిగొంటివొ
క్కవాల్తూపుననీ। మ్రోలనిఁకనిలిచిమగఁటిమి। నాలముగావింపనెరులక
లవిమెపుడమిన్॥౫౦. క॥పదిమోములరక్కసునిఁక।సదమదమొనరించికొ
ఱలుసంతసమునన। మ్మిథిలదొరబోదఁజేకొని।యొదవెదలోదిటమువిడకు
మింతయుఁదంత్రీ॥౫౧. క॥వానతఱివచ్చెనిదిగో। మానుగనీవాల్గునెలలు
మక్కవమీఱన్।మానెలవుననుండితుదిం। జానుతెఱఁగరసిదండుసొగిం
పఁదగున్॥౫౨. క॥ కావుననావిన్నపమో।దేవరనీయెదనునిలిపి[illegible]ఁకువమీ
ఱం। గావించేయుఁడుగొబ్బున। నావుడురారిక్కఱేఁడునగుచుంబలి
కెన్॥౫౩. తే,గీ॥కోఁతిరాయఁడమాపయిఁగూర్మినిలిపి। వానతఱియెల్లన
గళులలోననుండుఁ।దపసిరూపులఁబ్రోళ్ళకుఁదవిలిరాఁగ। మాకుఁబొసఁగ
దుపొమ్ముమఱాకరమ్ము॥౫౪. క॥అనియతనికిసెలవిడితలఁ।పునఁబంటనెలం
తకానుపున్నిలిపివెతం।గనలుచుఁదమ్మునితోనొ।య్యనకూడుకమాల్యవంత
మున్మలకరిగెన్॥౫౫. తే,గీ॥అంతఁదనవట్టియగువాలినడఁగఁజేసె।నీకొమ
రుఁడంచువేల్పుమన్నీఁడుప్రొద్దు।నలమిమట్టడివేయించెననఁగమబ్బు। తెగ
లువడిఁబర్వెఁజుక్కలతెరవునందు॥౫౬. క॥తొలివేల్పుఱేనిసిరులిఁక।నిలు
వకచనునిట్టులంచునెఱిజగములకుం।దెలుపుతెఱంగుననఱిముఱి। మెలఁగెం
దెఱగంటిత్రోవమించుందుటుమ్ముల్ ॥ ౫౭. క ॥ పంటచెలియల్లునకుఁదె
ఱ। గంటిదొరల్పగతుగట్టిగాగెల్పుటకై। యొంటెఱఁగి యనుచువిం
డ్లన। వింటన్వేలుపులరాచవిండ్లుదనర్చెన్ ॥ ౫౮. ఆ,వె ॥ జగము

ఱేఁచుచాల్పు మొగములరక్కసుఁ । జిదిమివైచి నెయ్యమ్మొదవమమ్ముఁ।
బ్రోవుమనుచువేలుపులురామునిగుఱించి । మొఱలువెట్టిరనఁగనుఱుము
లమరె ॥ ౫౯. చ ॥ పొలకవణంపుతేని నిఁకఁ బూనఁగఁజాలనటంచు నేల
తో। య్యెలిగటివేల్పుపాజ్జఁబడియుంగదతోఁదనచందమంతయు౯ । బో
లుపుగవిన్నవించుకొనఁబోయెనొకోయనమబ్బుత్రోవకుం । బలుపుగఁగ్ర
మ్మిదుమ్మెగసిపోరెవఁడి౯సురగాడ్పుపెంపున౯ ॥ ౬౦. క॥ మొఱకుఁదనంబు
నఁబెఱచెలిఁ। జెఱఁగొనినీమనుమఁడుఱకఁ జెడఁబాల్పడెరూ। పఱియనినలు
వకుఁదెలుపఁగఁ। బఱచెననన్మింటనంచబారులుసనియె౯॥ ౬౧. తే,గీ॥ తన
యనుఁగుఁగూనచెఱనుంటడలఁదివెతల। దూలునేలపొలంతుకదూఁపయుకఁ
ప। మొగిలుకడవలజేజేలుముంచినించు । వలిచదలువాఁకనీరనవానలెసఁ
గె॥ ౬౨. తే,గీ॥ రక్కసునిఁదోఁకఁగట్టిసంద్రములనెల్ల ।ముంచువాలినిఁ
ద్రుంచితౌనంచువేల్పు। తెఱవలారాముమీఁదముత్తియపుఁబ్రాలు। గ
ఁకతోఁజల్లిరనవడగండ్లురాలె॥ ౬౩. చ॥ కలువలదాయవంగడపుగామి
డిచామనుదెచ్చినట్టిమొ। కల్లలపుపిసాళిరక్కసునిగట్టిగలోనిడుకొంటివిం
కరా। నలకడిమింగలంచుఁగదనిన్నను చుందమతేనికేర్పడం। దెలుపఁగనే
నైసాఁబఱచెఁదెల్లగనేఱులు నీటివామిక౯॥ ౬౪. తే,గీ॥ ఎఱచిమేపరినెత్తు
రుటేఱులట్లు।పఱచుననితెల్పువడుపునవఱదలెసఁగె। వానినంజుడుముఱియ
లివ్వరుసఁబుడమిఁ । బొరలునంచనజేవురుపురువులడరె॥ ౬౫, సీ॥ గా
టంపువలినాలిగాడ్పులూర్పులుగాఁగ నిండారువఱదకన్నీరుగాఁగఁ । గొ
మరొందు తెలినుర్వులుమియుకల్లలుగాఁగ నెఱయసల్లిరాడునెఱులుగాఁ
గ। మొగలిపూపొదలుమోమునఁజేర్పచీరగాఁబూరిమోసులుగసుల్పొ
డుపుగాఁగఁ । జిమ్మటరొదలుగాసిలియుస్సురనుటగా నలరునెమలికూఁ
తలార్పులుగను - తే,గీ॥ గడిఁదివేలుపురాచదాపుడుపురువులు। రాలురవ
ణంపునుఁగెంపుటాలుగాఁగ । నేలప్రియురాలుదసముద్దుచూలిఁదలఁచి।
తెఱపిగనరానివంతలఁగొఱవికొఱలె ॥ ౬౬. సీ ॥ చిలువదిండులకుఁజె

చ్చెరవాటమిమీఱెవానకోయిలలసిర్వట్టుదిఱేఁ। దెరవరిగములపైవరుఁ
కుగైదువన్నాఱెఁబొటిఁబొటి నేఱులుపొరలిపాఱె । నడవులలోనెల్లగడి
తంపుఁజిచ్చాఱెమీఁదటిడిగ్గియల్మిగులనూరెఁ। గొదకొనిరాయంచపదువు
నింగికేఁబారెమొల్లంపుటెండలపెల్లుదిఱెఁ- తే,గీ॥ గాటుమంతలవంతలుక
డకుఁజాఱె । గుజ్జఁబెట్టుకపులుఁగులుగూళ్లుదూఱెఁ।వేదగేస్తులకొంపలు
చిట్టుగారెఁ।బజలవెట్టలువడినింకఁబాఱెనపుడు॥ ౬౭. తే,గీ॥ అంతనవ్వా
నతరువాతియదనుదోఁపఁ। బంటపూబోఁడితనముద్దుపట్టికొఱకుఁ।బలువ
గలఁగుందమేనెల్లఁబచ్చవాఱె । ననఁగఁబరువంపుఁబైరులుగొనబుమీ
ఱె॥ ౬౮. సీ॥ కప్పుకుత్తుకపుల్గుగములపెల్లుదొలంగెఁదెలిమొగుల్పదలనే
ర్తెఱఁజెలంగెఁ । గొలఁకులఁదామరల్గలువలునలరారెగిబ్బపోతులుదద్ద
యుబ్బిపాఱె । నలువబాబాపిండునులివులెంతయుహెచ్చెఁబాలమూపాం
తలఱెల్లుపూయఁజొచ్చెఁ।బొదలెల్లఁగారొకసిపారిఁబొరిఁబచరించెఁబ్రా
ల్నిగ్గువరిచేలపసలుమించె - తే,గీ॥ రొంపులెడవాసెనేఱులకింపుదీఱె।
జగములుప్పొంగెరేలెల్లమిగులఁదేట । వెన్నెలలుగాసెఁగన్నులవిల్తుఁడ
య్యె। నిదురమేల్కాంచెఁగడలినయ్యెడనునంచు ॥ ౬౯. తే, ॥ముగుదనె
డఁబాసివంతలఁబొగలుచున్న।రాగవునిమీఁదదండెత్తసాగెననుచుఁ। జిలు
కతుటుములఁదోలఁజొచ్చిరిచెలంగి । పొలముకాపరికాఁపులేఁడలిరుబోం
డ్లు॥ ౭౦. తే,గీ॥ అపుడుకోఁతులఱేఁడువాయనికడంక । నారెకులచేతవ
డిఁగప్పులనిలిచియెల్ల । కోనద్రిమ్మరిమూఁకలఁగూడఁబెట్టి ।రీవిమెఱయం
గబూరవట్లించితరలి॥ ౭౧. క॥ అఱిముఱినప్పొల్లెముదను । గిఱిగొనిలో
లువంగనరిగికెరలెడుబత్తి౯।ముఱియుచునడుగులకెరఁగిన। నఱకడఁబెట్టు
కొనిరాముఁడాతనికనియె౯ ॥ ౭౨. ఆ,వె॥ జగమువిందుకందజాగేమిటి
కిఁగ్రొమ్మె । ఱుంగుబోఁడినింకదోయుకొఱకు । దంటలైనపోటుబంటులఁ
గొందఱి। నేర్చిపనిచిజాడమొఱుఁగవలయు॥ ౭౩. తే,గీ॥ తెఱవయున్నట్టి
తెఱఁగెల్లఁదెలిసిపిదప । ధురముగావింపఁబగరపైనరుగవలయు। సనిన

వల్లెయనుచు నాతఁడక్కడింది । మగనిఁగనుఁగొని యింపొందు మరలననియె॥ ౭౪. క॥ తేఁడులరాయఁడవినుమి। వ్వాఁడిమగల్గయ్యమునకువచ్చినచోన। వ్వేఁడిమికన్దొరనైనన్ । బోఁడిమితో గెలుచుటకును బోలుదురు సుమీ॥ ౭౫. తే,గీ॥ పుడమివీరికిఁ జొరరాని యెడలు లేవు। మీఱి నిక్కపు జగమైనఁ దూఱివాలు। గంటిచందంబు దెలిసి రాఁగలరు మీరు। సెలవొసంగిననంచుఁ జెచ్చెరనతండు॥ ౭౬. సీ॥ కరువలికొమరుఁడంగదుఁడు గవాక్షుండు నలుఁడు నీలుఁడు శతవలి గజుండు। గవయుండు మైందుండు గంధమాదనుఁడు ధూమ్రుండును బావకాక్షుండు వాల। పాశుండు తారుండు పనసుండు వేగదర్శియు వినతుఁడు గేసరియు సుషేణుఁ। డెలుఁగులయొకిమిఁడు వృషభుండు గిరిభేదనుఁడు కుముదుఁడు శరభుఁడును మొదలు — తే,గీ॥ గలుగు నాడెపు మొనగాండ్రఁగదియఁబిలిచి। కడఁకతో మీర లేగి యిప్పుడమి నెల్ల। కడలుసుట్టలఁ బ్రోల్లఁగా డవులందు। దీవులందును జెలిజాడ దెలిసిరండు॥ ౭౭. క॥ మీమీలావులు నెఱపుచు। వేమఱుఁ జొరరానిచోట్ల వెదకికడంకన్ । జాము తెఱఁగరసి గొబ్బున। సేమంబున రండటంచు సెలవొనరించెన్॥ ౭౮. తే,గీ॥ అపుడు రాచూలి జింకవార్పువజీరు। గారవపుఁబట్టి నెయ్యునఁ జేరఁబిలిచి। త్త్రేలియుంగర మొసఁగి కూరిమిదలిర్ప। నవ్వలంతినిఁజూచి యిట్లనుచుఁబలికె॥ ౭౯. క॥ కోఁతితొగవిందమాకుం। బ్రాఁతగదొరకినయనుంగుబంటవసుటన్। లోఁతెఱఁగియుంగరంబా। గోతికినిమ్మనుచుఁ గోరుకొంటిమినిన్నన్॥ ౮౦. క॥ ఓడకలంకకుఁజనియ। వ్వీడెల్లను వెదకి యందు వెలఁదుక్కఁగనియి। వ్వాడెంపు రవణమిడియా। చేడియ తలమానికంబుఁ జేకొనిరమ్మా॥ ౮౧. చ॥ అనవుడు నాతఁడుక్కదనరారఁగనిట్లను నేలతాల్పు యి। ప్పనిఁదలఁబూనికక్కసునిపాటెము వాటెముఁ జొచ్చి చేడియం। గనుగొనియుంగరంబొసఁగి క్రన్ననవాదలమానికంబు గై। కొనిపఱతెంతు వెండియును గోఁతిదొరల్గని సంతసిల్లఁగన్॥ ౮౨. చ॥ తెఱవనుఁ జూపకున్నఁ దొలి దేవర ప్రేవులు ప్రోవులైవడన్। బెఱికెదనొదలల్లలఁ గఁబెట్టెదఁ జుట్టులు వట్టి నేలపైఁ। జిఱజిఱఁ

ద్రిప్పికొట్టి ఘొయిఁజిప్పిలి నెత్తురులుబ్బిపాఱఁగా। జఱజఱనీడ్చివైచెదనె సంగడొసంగుల నెల్లముంచెదన్॥ ౮౩. చ॥ తొవలయనుంగుఁబ్రొద్దునె కతూకునమ్రింగుమవేల్పుమూఁకలం। దవిలికలంతునజ్జమునిదామరచూలి నిగ్రొవ్వడంతుఁడేఁ। కువమెఱయంగరక్కసుని గుండియలెల్లను జింతు నేలయుం। దివియును వ్రక్కలింతుఁగద దేవరయానతియింత గల్గినన్॥ ౮౪. క॥ రాకలువతేఁడ గట్టిగ। మీకడకుజగంబులెల్ల మేలసిపొగడన్ । రాకాసుల దొరఁదెచ్చెదఁ। గాకుండిన లంకవెఱికి కడిమిం దెత్తున్॥ ౮౫. ఆ,వె॥ అనిన సంతసిల్లి యద్దొరయెంతయు। గారవించి యనుపఁగట్ల సూడు। కొడుకుకొడుకుఁబుట్టకూడు మేపరితేఁడుఁ। దోడుగాఁగ నెలమితోడఁజనియె॥ ౮౬. క॥ మిగిలినచెట్టుం ద్రిమ్మరి। జగబంటులు నందునందుఁ జనిరటు వలెన। మ్మొగిలుపగవానికూనయు। నొగిఁగొందఱఁగూడి యరుగుచుండెదు నెడలన్॥ ౮౭. తే,గీ॥ అలర సంపాతియనియెడు పులుఁగు రాయఁ। డొకఁడు బలువేల్పురా మెట్టు నెద్దవారిఁ। గాంచి యారైదు మెడలరక్కసునిదీవి। కేరుపడఁ బ్రోవ మొఱఁగించి యేగుటయును॥ ౮౮. క॥ అక్కొమ్మమెకపుజోదులు। విక్కుచునక్కొండమెక్కి విరిచేనియలం। జొక్కటపుఁదియ్యపండులఁ। జక్కర తెలినీళ్లనలపు సడలించితగన్॥ ౮౯. తే,గీ॥ మ్రుచ్చుఁదనమున రాకొమ్మఁదెచ్చినట్టి। యుఱియరక్కసుఁడిదె డాఁగియున్నవాఁడు। రండను చుఁదమ్ము నెలమిఁ జేరంగఁబిలుచు। కరణిఁగడు మ్రోయునీర్వామిఁగాంచిరెదుట॥ ౯౦. ఆ,వె॥ కాంచి యబ్బురంబుగదురనీమున్నీరు। దాఁటిచనఁగనేరితరమటంచుఁ। గొంకుమీఱగాడ్పుకొమరునిఁగన్గొని। వలఁతితనము వెలయఁ బలికిరపుడు॥ ౯౧. క॥ వినుమనుమఁడమానుడువులు। వినుమనువుదలిర్ప నీవు వేలోండుతలం। పుసనుండి ననీరతనపు। గనియిందిఁక నొకఁడు దాఁటఁగలఁడే చెపుమా॥ ౯౨. క॥ పిల్లారి జియ్య తేజునఁ। దెల్లంబుగ జింకమావు దేవరకతనన్। బెల్లడరారఁగఁబుట్టిన। బల్లిదుఁడవు నీకు గడ్డుపనులుంగలవే॥ ౯౩. ఆ,వె॥ పిన్ననాఁడె జగములెన్నన బ్రమ్ముమీ। రెడు కడంకతోడ రేఁగుఁబంటి। బగిదినిరుల

గొంగఁబట్టుక మ్రింగిన। ప్రోడవింక నిన్నుఁబొగడ నేల॥ ౯౪. క॥ ముందటిబం
టవటంచున్। డెందంబునఁగూర్మి నివ్వటిల్లఁగ నపుడే। కుందనపుటుంగరము
తేఁ। డిందటిలోనిన్నెపిలిచియిచ్చెనొ లేదో॥ ౯౫. క॥ కావున నేలికకర్జము।
గావింపఁగఁబూని కొంకఁ గాఁదగదింకన్। లావడరఁగడలి దాఁటుము। వేవే
గఁ దెఱవఁజూచి వెండియు రమ్మా॥ ౯౬. ఆ, వె॥ అనుడు వారిఁజూచి యతఁ
డిట్టులనియెనో। కొఱముసామలారకొఱఁతలేని। యేపుతోడఁజెలఁగి
యిపుడమీయానతి। దాఁటఁబోక కడలి దాఁటువాఁడ॥ ౯౭. ఆ, వె॥ దాఁ
టిలంకఁజొచ్చిబోఁటియున్న తెఱంగుఁ। గాంచిమగిడివత్తుఁగాకయున్నఁ।
జెఱుఁగుపొలసుదిండి యొడయనిచటికిఁ। గడిమిమీఱనంటఁగట్టి తెత్తు॥ ౯౮.
క॥ తెచ్చెనెడలనడ్డంబై। వచ్చినరాయంచవారువపుదొరనైనం।
గ్రచ్చఱనిడుమలఁబెట్టెద। నిచ్చలునిప్పుడమిలోననించెదనసముల్॥ ౯౯.
ఆ, వె॥ అనుచుజగములెల్ల నడఁపఁగడంగెడు। జమునికరణిఁబొంగిచదలు
మూలిఁ। డిల్లఁదిరాముసజ్జదామరనెడలోన। నిలుపుకొనిదిటంబునివ్వటిలఁ
గ॥ ౧౦౦. ఆ, వె॥ అడుగులూనఁద్రొక్కి మెడయుఁజేతులుసాఁచి। తోఁక
యూఁచి మేనువీఁకఁబెంచి। చెవులునిక్కఁజేసి దివ్వనఁజుక్కల। దారిఁకెగసి
కడలిదాఁటెవేగ॥ ౧౦౧. క॥ దాఁటుటయుఁగొండగొపురుటు। బీటలువా
ఱెంగడిందిబీతునజేజే। దాటువడంకంబారెను। గాటపుఁబవ్వేరలమొగిలు
గడలకుఁబాఱెన్॥ ౧౦౨. ఆ, వె॥ అపుడుమింటవేల్పులాతనిదిటమెల్ల। నరయు
కొఱకుసురసయనెడువేల్పు। పడఁతిఁబనుపనదియుఁగడునబ్బురపురూపుఁ।
దాల్చియెదుటనడ్డుదాఁకుటయును॥ ౧౦౩. క॥ నఱజుమెయివ్వానియాఁద। బ్బ
ఱపొలఁతుకలోనఁదూఱిపరువడి వెలికిన్। బఱచితటాలునదానిం। బఱియలు
గావించియొలమిబరఁగంజనియెన్॥ ౧౦౪. క॥ చనియామోఁలసువేలం।
బనుగుబ్బలియెక్కనప్పుడాతనికర్జం। బునకుందొడసుచందం। బున వేఁడి
వెలుంగుగ్రుంకఁబోయెన్గడలిన్॥ ౧౦౫. క॥ అనినాఁదుఁడెఱిఁగించిన। వి
నియవ్వాల్మీకిమిగులవేడుకతోడన్। దనరుచునవ్వలికతయున్। వినిపింపు

మటంచునతని వేడుకొనుటయున్॥ ౧౦౬. చ॥ పొడలవెడందదుప్పటియుఁబు
న్కలపేరుల్ఁగాడ్పుదిండిబ। ల్గాడవులుమిన్కటందియలుఁదొరపుక్రొ
న్నెలపువ్వువిన్నక్రొ। మ్ముడియునుజింకపిల్లయునుమున్మెనవాలునుబూ
దిపూఁతయు। న్నెడనలుపెద్దవారువముమిక్కిలికన్నునుగల్గుదేవరా॥ ౧౦౭
క॥ మిత్తియుఁబితరులతేఁడు। న్మత్తిలితిరుగంగఁజూచినలిఁబొగరడఁగన్।
మొత్తినతెలిగిత్తరవాల్। తత్తడినెఱరౌతనల్లలలదొరఁతాతా॥ ౧౦౮.
మాలిని॥ జగములయొకిమీఁడాజాలువావింటివాఁడా। తిగకొటికలగొం
గాదిట్టజేజేభొజుంగా। పొగడికగనువేల్పాపూపజాబిల్లిదాల్పా। సొగసు
లనెఱదంటాజోగిబొర్నెముపంటా॥ ౧౦౯.

గద్యము.

ఇది శ్రీమదుమారమణ కరుణాకటాక్ష నిరీక్షణ సంలబ్ధసరసకవితా సామ్రాజ్యధురంధర ఘనయశోబంధుర కౌండిన్యసగోత్రపవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్ర బుధజనవిధేయ తిమ్మయనామధేయ ప్రణీతంబైన యచ్చతెలుఁగురామాయణ మహాకావ్యంబునందుఁగిష్కింధాకాండముసర్వమేకాశ్వాసము॥

శ్రీరస్తు.

శ్రీహయగ్రీవాయనమః.

అచ్చ తెలుఁగు రామాయణము.

సుందరకాండము.

క॥ సిరులఁబరఁగించిబత్తుల । నిరవగుకనికరముతోడ నేలుచు నెపుడుం । దొరమీఱినదొరయనఁదగి । విరివిగజగ మేదుమెట్టువిలుబలుదిట్టా ॥ ౧. తే,గీ॥ అలకెంపుముకుర్మిఁగయ్యంపుదిండి । తపసికన్నాకుకతవినుతపసిఁ జూచి। యింబట్టులను గాడ్పుచూలియిట్లివము సూడు। గ్రుంకునంతకునొదిగియ కొఱఁడియున్న॥ ౨. క॥ అంతటఁగడలందెల్లఁగొ। ఱంతయొకింతయును లేక ఱంపిల్లెనిరుల్ । పంతపురక్కసిమూఁకల। ఱంతులుడిగె నెలమిగనిరిఱంకువెలందుల్ ॥ ౩. ఆ,వె॥ అపుడుకోఁతిమిన్నయసదురూపునఁజని। ప్రోలిచాగకానిమ్మూలగవను। దూఱియచటఁగాంచె మాఱటమిత్తిమో। యనఁగఁబరఁగు లంకిణినిజెలంగి॥ ౪. ఆ,వె॥ కాంచిదీనినిపుడు ద్రుంచినఁ బ్రోలివా। రెఱఁగి చేరవచ్చి రేనికర్జ। మెల్లఁదప్పుమరలనేగుచోఁదునిమెద। ననితలంచిసరగనవనికరిగె॥ ౫. క॥ అరిగెడుచోనీతఁడు నెఱి। నరయనెడన్వెలుఁగువలయునని జేజేల్వా। విరిఁబట్టుదివ్విటీయనఁ। దిరముగరేతేఁడుదూర్పు దెసఁగన్పట్టెన్ ॥ ౬. తే,గీ॥ అట్లుజాబిల్లి దనకుజోడై వెలుంగ। బొలుపుదళుకొత్తమెల్ల వేప్రోలుసొచ్చి। యొతులుదన్నెవ్వరెఱుఁగకయుండునటులఁ। గలయనెల్లెడఁబరికింపఁగాఁదొడంగి॥ ౭. సీ॥ ఇరవులురోసిదేవరగుళ్లు నెమకియుప్పరిగలువెదకిచప్పరములరసి। మోసలల్లడవిలోముంగిళ్లుగనుఁగొనిగొఱడులువరికించికొట్లుగాంచి। మండసంబులుదేవిమాడువుల్వెడగనికొత్తడంబులు

చూచికోటకవఁకు। లారసిబలితంపుతేరులుగాలించికొలఁకులుతోఁటలుగలయూఁబెట్టి- తే,గీ॥ యాటపట్టులుచొరరానిచోటులెల్లఁ। దేటతెల్లంబుగాఁగనీతెఱవనెందుఁ। బొడగనఁగలేకకడుడెందమునఁగలంక। నిగుడఁబొలదింతియొకమీఁనినగరుసేరె॥ ౮. సీ॥ పసిఁడిగోడలుపుల్గుపచ్చతోరణములుగొప్పక్రొన్నెలతాలయుప్పరిగలు। మగఱాలుదాపినపగడంపుగంబముత్తెఱగంటిరాచఱాతీనియలును। బిల్లికకఱరతనంపుపెద్దమందసములుప్రొద్దుకల్లాడెంపుమిద్దియలును। జెఱువంపుముత్తెంపుచలువచప్పరములువలుదనెత్తమ్మికెంపులతలుపులు- తే,గీ॥ మఱియువెలలేనిముత్తిగమానికముల। యెందలంబులునువ్యాలలరథములును। గవనికట్టులుఁబెండియల్గద్దియలును। బారఁజూచుచుసరగలోపలికిఁదూఱె॥ ౯. తే,గీ॥ తూఱియొనలేనిసొగసులమీఱుచున్న। జాళువామేడగన్గొనిసంతసమున। డాయఁజనియందుమేలికడానిచీని। పనులనలరొందునొకపూలపాన్పునందు॥ ౧౦. సీ॥ చెఱగొన్నముగుదజేజేపొలంతులలంతినిదురలతోనజ్జలొదిగియొత్త। మొనసియీరైదుక్రొమ్ముడుఁజాగపుచెట్లపూవుటెత్తులుక్రొత్తతావులీన। నొడలిమేల్ద్రవణంపుటొఱపుమానికములుమలయుదివ్వెలలతోమాఱ్వెలుంగఁ। దివిరివేల్పులమీఁదరవరల్నిగుడించువడువునమూర్పులుగడలుకొనఁగ- తే,గీ॥ బుడమిపుట్టువునెదలోననిడిమరల్ప। రానివలవంతసెకలఁగరంగిబయల। మఱచినిదురించురక్కసిమన్నెగానిఁ। జూచితనలోననిట్లనుచుందలంచె॥ ౧౧. ఉ॥ అద్దిఱపీనిఁవియ్యనొయ్యారముదిట్టతనంబుచేవయుం। దద్దయునబ్బురంబెదకుదార్కొనఁజేయఁదొడంగెనిట్టిబ। ల్గ్రిద్దఱికాఁడువాఁడినిజగంబులుగెల్చుటయేమివింతమే। ల్బుద్ధియొకింతలేకచెడిపోవఁదలంచెడుగాకయిత్తఱిన్ ॥ ౧౨. క॥ తూరీవికినీనేర్మికి। మేటితనంబునకుఁజాలమేలిగొనంబే। నాఁటుకొనియున్ననీతఁడు। సేటెన్నఁడులేనిసిరులఁజెన్నారుగదా॥ ౧౩. క॥ తెలుఁగెఱుఁగకరామునితో। గుఱుతుగఁబగగూడఁబెట్టుకొనికొలమెల్లం। జెఱుచుకొనెఁగాకయీతం। డుఱఁడుగదాపూని [illegible] ॥ ౧౪. క॥ అ

నిమొదలో నెన్నుచు మెల్లన నాతని సెజ్జపజ్జలకుఁ జని యొకమూ। టున నిలిచి
కోఁతిదొర తన। కనుదోయికి నబ్బురంబుగ డలుకొనంగన్॥ ౧౫. సీ॥ ఎడ
సిన ఱలుఁగు పయ్యెదతోడ ముడివిడి నేలజీరాడు పెన్నెఱులతోడఁ। గరఁగి నె
మ్మొగమెల్లఁ బెరయు గస్తురితోడఁ దొలఁగిన చెవియాకుదోయితోడ। నుదు
గకనినుచు నిట్టూర్పుగాడ్పులతోడ జాఱిన నెఱిబన్నసరముతోడఁ। జెదరి పా
పట చేర్పుకట్టుతోఁ బొడిపొడియైన మేపూఁతతోడ - తే,గీ॥ మగని పి
మ్మట నెమ్మేను మఱచి నిదురఁ। జెందు మందోదరిని జూచి చెలువకిపుడు। చె
డు తెఱంగులుఁ గడుఁ గనఁబడఁ దొడంగె। నంచుఁ దలయూచి చయ్యన నచటు
దరలి॥ ౧౬. తే,గీ॥ పొలసు మేపరి తేనితోఁ బుట్టువులును। గొడుకులును నె
మ్మినుండు తెంకులకుఁ బోయి। వెలఁదిన చ్చోట్లు లందెల్ల వెదకి వాండ్రు। పెం
పుగన్గొని మొదలోన బిట్టు సోలి॥ ౧౭. క॥ మఱియుం బేరగు రక్కసి। నెఱజో
దుల కాపురంపు నెలవులయందుం। జెఱసాలలందుఁ జెలిబ। ల్మెఱు నారసి కనఁ
గలేక మదిఁ దలఁకెలయన్॥ ౧౮. చ॥ కటకట రాచ రే వెలుఁగు కర్జము పూని
కడిందిచేవతో। నిటకరుదెంచి బోఁటి నిపుడెందును గానక కోతిఱేని చెం।
గటికిఁ కనారకేమరలఁ గాఁ బఱతెంచిన నెల్లవారుఁబి। మ్మట నగరే మగంటి
మి యిమాట నిజంబును గోలుపోవదే॥ ౧౯. తే,గీ॥ లెక్క కెక్కు వయగు కోఁ
తి లెంకలెల్లఁ। గనుఁగొనఁగ నేల తేఁడు నన్గదియఁ బిలిచి। పడఁతి కిమ్మని యుం
గరంబిడుట కేటులఁ। బని యొనర్పక క్రమ్మఱఁ జనఁగఁ బోలు॥ ౨౦. ఆ,వె॥ తు
లువ రక్కసుండు దొంగిలి తెచ్చువో। మడఁతి బీతు గుడిచి మడిసెనొక్కొ।
కానఁగాన రానికడదాఁ చెనొక్కొయి। చ్చోనఁటి యింక నేమి సేయువాఁ
డ॥ ౨౧. చ॥ వెలఁది నిజూపు మంచు తొలి వేలుపురాయని యెమ్ములో
క్కటం। గులగులగా నడంతునొ రగులొక్కనఁ జేతు నెముజ్జగంబులున్। మిల
మిల లాడు చుందవిలి మింట వెలుంగెడు రిక్కలన్నియుం। జలజల రాలఁదన్ను
దునొ సంద్రములుమ్మడి నింకఁ జేతునో॥ ౨౨. క॥ కొండలు పిండియొనర్తు నొ।
గండెసఁగఁ గనులు వ్రాల్చి తునావే। చెందుదునొ గుదియ తాలుపు।

కండలు గుండియలు వేల్పు గమి నొంపుదునో॥ ౨౩. క॥ అనియి త్తెఱఁగున
డెందం। బునఁ దలఁపుచుఁ గొమ్మ మెకపుపోటరి యత్తా। పునఁ దరలి మెల్లమెల్ల
న। చనియొక చోమిగుల సంతసమునైవాఁడున్॥ ౨౪. సీ॥ మారేళ్లు నేరేళ్లు
మావులు రావులు పనసలు గొజ్జంగులనఁటులిప్ప। లీడెలు సంపంగులిరువుడు
ల్పొగడలు దబ్బలు ప్రబ్బలు త్రాళ్లు మేళ్లు। గోఁగులు రేఁగులు క్రోవులు మోవు
లు మద్దులు నిమ్మలు లొద్దుగులును। గలుగొట్లు పొన్నలు కడిమిలు వెలగలు గో
రంటలు సిరికల్నారికెడము- తే,గీ॥ లందుగులు గేదఁగులు వట్టిలిందుగులును।
మోదుగులు దాసనంబులు మొదలుగలుగు। మ్రాఁకులను నిక్క యగుచు వేమ
ఱుఁ జెలంగు। చున్న నాడెందు పూఁదోఁటయొకటిఁ గనియె॥ ౨౫. క॥ కనిత
ప్పటడుగులిడుచుం। జని మెల్లనెయ్యందుఁ దూఱి జతనంబుగ నిం। తిని నెమకు
చు మ్రోలంజ। కన్ని బంగరు మేడ యొకటిఁ గనుఁగొని సరగన్॥ ౨౬. క॥ అ
మ్మేడ చివరకెంతయు। నెమ్మదితో నెక్కి కడలు నెమకుచుఁ జెట్టుం। ద్రిమ్మరి తె
లిడాలు మెకం। బిమ్ముగ నొక మ్రాని క్రింద నెనసినకడఁకన్॥ ౨౭. సీ॥ కట్టిన
నెఱమాపు గడితంపు పట్టంబు సెన్నమీ ఱెడు నారచీరగాఁగఁ। గలయంగ
నంటలు గట్టి మాపున వ్రేలు నిడుద పెన్నెఱులు కెంజడలుగాఁగఁ। బుడమిపై
నిచ్చలుఁ బొరలుచో నొదవిన బూడిద మే పూఁత బూదిగాఁగ। నిదుర యుఁ
గుడుపును వదలి యుండుట యెల్లఁ దరలక యొనరించు తపసు గాఁగ - తే,గీ॥ వా
నలకు నెండలకుఁ గరువలికి వలికి। నైఁచి డెందంబు తన పాలిసామియందె। ని
లుపుకొని కేరు జోగిజాబిలి తెఱఁగునఁ। బొనరు నొక రాచతలిరాకుబోఁడిఁ
జూచె॥ ౨౮. తే,గీ॥ పెల్లుగిఱిగొన్న బావురు పిల్లిగముల। చేతఁ జిక్కనయా
టరాచిలుక వోలెఁ। జెడుగు పొలదిండి పడఁతుల నడుమ నున్న। యన్నెలంతు
కనటఁ జూచి మిన్నుముట్టి॥ ౨౯. ఆ,వె॥ పడఁతి చందమెల్లఁ బరికింపఁబంట
పై। దలియనుంగు పట్టిపలెనెతోఁచు। చున్నదనుచు మేడ గ్రన్న నడిగి యాపై।
గూరుచున్న మ్రానికొనకుఁ బ్రాఁకె॥ ౩౦. తే,గీ॥ ప్రాఁకి యమ్మేటి యిరు
గుడు మ్రాఁకు చివురు। జొంపములలోన స్రుచికి యజ్జోటి సారె। సారెకును

రామరామయ న్పేరు నుడువ। నానర నాలించి సీతయంచును జెలంగి॥ ౩౧
క॥ ఈపున్నియంపుఁ జెలికే। యూపునఁ దననిక్కు వంపు రూపేరుపడం। జూపు
దుఁబైదలి తోనిఁక। నీవట్టు నమాటలాడ నెట్లోనఁగూడున్॥ ౩౨. తే,గీ॥ అని
తలంచుచునున్న చోనంతలోనె। మున్నుకానుపు సోగసెల్ల మదిని నిలిపి। రక్క
సుల తేఁడుమిగుల విరాళిఁ దేలి। తాల్మియెల్లను బ్రిలితత్తరముతోడ॥ ౩౩.
సీ॥ చలువగొజ్జఁగి నీటజలకంబులాడి జిల్గుమణుంగు గొనబు పుట్టములుగట్టి। వి
నుమ్రాని పరువంపు విరిదండ లెదనించి కలయ నెమ్మెయిఁ గమ్మకలవ మలఁది।
వెలమించు రతనంపు గిలుకు పావలు మెట్టి కేలజాబిలినవ్వు వాలుపట్టి। మొ
సలివాపోఁగులింపె సఁగ వీనులఁబెట్టి తలలహొంబొమిడి కల్లనరనల్లి।
తే,గీ॥ గొలుసులుంగరములు మురుంగులును బతక। ములును దాళీల్లు నేవళం
బులును గండ। పెండెరంబులు మొదలగు పెద్దతొడవు। లెల్ల బలితంపు సింగార
మెలయఁబూని॥ ౩౪. సీ॥ అచ్చరవిరిబోఁడులాలపట్టములూనవిను టెంకిచె
లులువీవనలు వైవఁ। బాఁపచానలు దమ్మ పడగలు సేకొనఁ బక్కికొమ్మలు బరా
బరులొనర్పఁ। దెలిగంటి గాణల తెఱవలెల్లను బాడఁదొలి వేల్పుబోండ్లు కై
దువలు దాల్ప। జక్కులపొలఁతులిచ్చల దివ్వటీల్పట్టఁ దత్తడి మోరపైదలులు
వొగడ- తే,గీ॥ మఱియుఁ దక్కిన వేలుపు మచ్చెకంటు। లూడిగిపు చెయ్వులొన
రింపనీడు లేని। రీపిఁ బోదలుచుఁ జెలువంపు పూవుదోఁట। కేపు దళుకొత్తగొ
బ్బున నేఁగుదెంచె॥ ౩౫. ఆ,వె॥ పసుదెంచి సొగసు లేర్పడ నమ్మన్ను। చూలి మ్రో
లనిలిచి సొరిదిఁ బలికె। వాలుగంటి నట్టి బేలవై నీవిట్లు। వెతలఁ గుందఁదగునె వె
రవు మాలి॥ ౩౬. క॥ ఇమ్మేటి సోయగంబున। కిమ్మేలిమి గారవమునకిప్పగిదిన
యో। నెమ్మదిఁ బెరయక ముద్దుల। గుమ్మా బలితంబు దెసలఁ గుందుట మే
లే॥ ౩౭. క॥ క్రొన్ననబోఁడి రోదిటము గు। జన్నియ మైకొని మెఱుంగు జవ్వన మె
ల్లన్। మిన్నక కోనంగా చిన। వెన్నల గాఁ జేయఁదగునె వేఁడి వగుచున్॥ ౩౮
క॥ అలములు దుంపలు నములుచుఁ। బొలములఁ బడి తిరుగు రాచపురువులపైని।
చ్చలముగఁ దలఁపిడియకటా। చలమున నిటులుంట ప్రోడజాడ యె నీకున్॥ ౩౯

క॥ తెలివానా దెపుటచ్చర। తెఱవలకున్ లేని మేల్గదియ వచ్చు నెడం। జెలు
చుకొనఁగూడదిపుడీ। కలిటితనంబుడిగి నెమ్మిఁగైకొనుననున్॥ ౪౦. సీ॥ మల
గొంగయలరు టెత్తులు గట్టి యిడుచుండు దంటమోముల సామి వంటసేయు।
గవని హాకిలినిచ్చఁగాచుచుండు జముండు వాలు మోచుకయుండు మూలతేఁ
డు। త్రాడుదాలుపు మేలిరతనముల్గొని తెచ్చుగందవాల్గొ సఁగు నాకసముకు
జ్జి। బచ్చయి వెచ్చంబులిచ్చు రొక్కపుదొర దళవాయియైకొల్చు చలువతా
ల్పు- తే,గీ॥ తమ్మిపూఁజూలి మ్రోలఁబొత్తమ్ము విప్పి। చదువుచుండుఁ గరంబు
హెచ్చరి తోడ। నిట్టివాఁ దొడ్డతనమెద నెన్నికొనక। గోలయూరక చెడిపోవ నే
లచెపుమ॥ ౪౧. సీ॥ అడవులనిడుమలు గుడుచుచుఁ దిరుగు రాగవుఁడింకనిచ
టికే కరణి వచ్చు। వచ్చియచ్చెరువు గావిచ్చల విడిఁ బొంగిపాటెడు కడలి నేప
గిది దాఁటు। దాఁటిగాటపునల్ల ద్రావుడు పాఁజులఁ గొఱలు నిద్దీవియే నెఱిని
జొచ్చుఁ। జొచ్చి యొచ్చెము లేక హెచ్చు ననదరు నాతోడఁ గడంగి యేజాడ నె
దురు- తే,గీ॥ నెదిరిపఱవక దురమున నెట్లు నిలుచు। నిలిచియే చందమున నన్ను
నెమ్మిఁ గెలుచు। గెలువఁగాఁ బోలదిఁకఁ జెఱతలఁపు లుడిగి। తీవబోఁడి రోకోరి
కల్దీర్పుమిపుడు॥ ౪౨. తే,గీ॥ కోఁతులను గొండ ముచ్చులఁ గూడఁబెట్టు। కొని
పుడమి తేఁడు మాతోడ మొనయఁ గలఁడె। వట్టి యడియాసలన్నియుఁ గట్టిపె
ట్టి। పైదలి రొ యింక మేల్పట్టుఁ బట్టుకొనుము॥ ౪౩. తే,గీ॥ కొదమ బెబ్బులి నేడి
కలెదురఁ గలవె। దొడ్డ సింగంబు నేనుఁగు ద్దాడరఁ గలవె। పిల్లితో నింటి యెలు
కలు పెనఁగఁ గలవె। కలన నా మ్రోల మానుసుల్నిలువఁ గలరె॥ ౪౪. క॥ ప్ర
న్నని జాణఁడు లేఁడిఁక। వెన్నవలెం గరఁగి మదికి వేడుకలాదవన్। సన్నక సు
న్నంగవయక। మున్నటి కలఁబోవఁదగునె ముసుదలకెందున్॥ ౪౫. ఆ,వె॥ అని
న మోము వంచియవ్వేలందుక యొక। పూరిపుడక కేలఁబూని వానిఁ। గూర్చి
పలికె నోరి కూళ రక్కసుఁడయి। కొక్కఱతక ఱదలేటికొఱకు వినర॥ ౪౬.
క॥ ఊకేకి దినేల తేఁడులఁ। డక్కునఁగను బ్రాపి నన్నిటకుఁ దెచ్చినయ। త్తైక
లికాఁడవు నీకీ। దిక్కనిమగతనము దెల్పసిబ్బితి గాదే॥ ౪౭. క॥ ఎల్లజగంబుల

లోపల। బల్లిదుఁడగు రాగవుండు వరికింపంగాఁ। జెల్లంబో నీ కెంతయు। నెల్లి
దమైతోఁ జెనింక నేమియనఁ జనుఁ॥౪౮. క॥ అల నేల తేని బెడిదపు। టలుగు
లు నీ లంకముంచి యరుదుగ నీచే। తులు దలలు దునుము చోని। మ్ముల నాతని లావు
నీవు పొడగనెము గదా॥౪౯. క॥ మఱకుఱ వేలుపు తెఱవలఁ। జెఱవట్టిన యటు
లె తెలివి చెడి రాముని తో। నుఱకపగ దెచ్చుకొంటివి। కొఱవిం దల గ్రోఁకుకొ
నఁగఁ గోరెదు కరణి॥౫౦. తే,గీ॥ పొట్ట క్రొవ్వున నిప్పుడప్పుడమి తేని। కడి
మి యెఱిఁగియు నెఱుఁగవు గాక నీవు। పాలివాండ్రొకపదు వాల్గు వేలకాళ్ల।
పొలసుమేపరులతని చేఁ బాలిసిచనరె॥౫౧. క॥ గరితలఁ బలుమఱుఁ గలఁచుచు।
గరువము మెఱయంగ నీవు గంటిమిని వే। కరమరుదుగఁ గొనియాడెద। సిరి
యుం బ్రతుకెల్ల సరగఁ జెడుఁ గద చెనఁటీ॥ తే,గీ॥ మిడుత గడితంపు టెరగలిమీఁ
దనుఱికి। పొలయు తెఱఁగున నా తేని దిలుకుటగ్గి। కగ్గమై నీవు దిగ్గన గ్రుగ్గెదు
అకఁ। దలుపతనమున నిపుడింత త్రుళ్ల నేల॥౫౩. క॥ సిరిమగఁడు జడలసికదే।
వరయు॥ రాయంచ వారువపు జోదును జె। చ్చెర నడ్డగింపఁ బూనిన। దరము
న రాగవుఁడు నిన్నుఁ దునిమెడుఁ జుమ్మీ॥౫౪. తే,గీ॥ అనుచు నింతయు సరకు
సేయక నెలంత। దూలఁ బలికిన రక్కసదొర కడింది। కినుక నిగుడంగ నెడుపు
దప్పిన పిసాళి। నాగుఁబామును బోలుచు నపుడు గఱచి॥౫౫. క॥ అద్దిఱయోఁడు
దిగాయని। తద్దయుఁ గనికరము సేయఁదలఁచిన నెంతో। గ్రద్దఱిమై ప్రేలె
దుని। మ్ముద్దియ యిఁకఁ దేర్పకున్న మోసము గాదే॥౫౬. సీ॥ నిడుదవెన్నుగ
యాళితోడవుల దొరయుండు గుండు గండెసఁగఁగఁ బెండుసేసి। తెలిగూడు
కానుపు తేజీవజీరు చేవిప్పగాఁ గొదలేని మెప్పులందిమగమానికపు వాలు జగ
బంటు నగరునఁ గొఱలేని సిరి యెల్లఁ గొల్లవెట్టి। రూఢి నెన్నికగన్న నాడెంపు
తెఱగంటి చిగురాకుబోఁడులఁ జెఱలు దెచ్చి- తే,గీ॥ యెపుడు నిరుసతజగముల
నెదురు లేక। మిక్కుటంబైన తేజున మెఱయు నన్నుఁ। జులుకఁ బలుకుచునున్న
దిక్కలికి యిపుడు। చెండుఁ గండాడి రూపఱఁ జేతు ననును॥౫౭. క॥ తివిరి కర
వాలు సేకొని। యవఱవలెసఁగంగ నత్తెఱవ పైఁ జనుచోఁ। దివజడల రేటు ద్రి

మ్మని। పువుబోఁడి యొకర్తు నెయ్యమున నడ్డంబై॥౫౮. క॥ దేవర నీ విపుడలుకఁ
గఁగ। నీ వెలఁదుక బేసికంటి యొకి మీఁడొ జముండో। వేల్పు తేఁడో నెత్తురు। ద్రా
వుడుగమికాఁడొ నీళ్లరాయఁడొ చెపుమా॥౫౯. తే,గీ॥ బమ్మ కొలమునఁ బు
ట్టిన బల్లిదుఁడవు। చదువులన్నియు నెఱిఁగిన జాణవెల్ల। కడలు గెలిచిన నెఱ
మొనగాఁడవిట్లు। తెఱవపై నీవు కైదువు వెఱుకఁ జనునె॥౬౦. క॥ తాలిమి
పూనుము కోఱకోఱ। చాలింపుము కోఱఁత గొనము సడలింపుము వే। వేలిం
బుంజే జేనవ। లాలుండఁగ నీకు నిప్పెలందుక గొఱయే॥౬౧. తరల॥ అనుచున
ప్పలియొర్పు పుట్టఁగ నాడుచోఁ దనుఁ జాలన। చ్చెనఁటి రక్కసి తేఁడు వల్కి
నచిన్నమాటల కెడ్డలోఁ। గనలి పంటవలంతి గాదిలి కాన్పు పెద్దయెలుంగుతో।
మొనసి యామని గండుఁగోయిల మ్రోఁగు చాడ్పున నేడిచెన్॥౬౨. తే,గీ॥ ప
ద్పటలు చూచి తెఱగంటియిగురుబోండ్లు। చిలువబోఁటులు జక్కలచెలులుఁ
బలుఁగు। చేడియలు నేడ్చిరప్పడచ్చెట్టుమీఁద। నుండి రిక్కలత్రోవ మన్మండు
గినిసి॥౬౩. ఆ,వె॥ తోడరిపీనినిపుడె తునుము దునో కాక। మన్ను కాన్పుఁ జూచ
మాటలాడి। మరలిపోవునపుడు నుడియింతునో యంచుఁ। దత్తరమున మదినిద
లఁచుచుండె॥౬౪. క॥ మసలక నాకిప్పోలఁతిం। బొసఁగింపుఁడు కాక యున్నఁ
బొరిగొనుఁడని రక్కసిచెలులను నిచి రావణుఁ। డు సని యొఁ బసనగరునకుఁ
గడుఁ గాసిబ్బితితోఁ॥౬౫. తే,గీ॥ అంత నా రేయి ద్రిమ్మరియలరుబోఁడులల
సి యందందనిదురించునపుడు త్రిజట। చెడుగు కలఁ గాంచి రావణు చేటువారి।
కెల్ల నెఱిఁగించి మక్కువ మెదదలిర్ప॥౬౬. తే,గీ॥ పొలఁతి గములార యింక
నిప్పుడమి కాన్పు। నేఁపవలదంచుఁ గనుమూయ నెడ యొఱంగి। చెట్టులో మండి
కరువలి పట్టిమిగుల। నెలమి నారాచవాల్గంటి కిట్టులనియె॥౬౭. తే,గీ॥ పడఁతి
నీ తేని కూరిమి బంటనతఁడు। దమ్ముఁడును దాను మాల్యవంతమ్మునందుఁ। ద
మ్ము వలగొని కోఁతి మొత్తమ్ములెల్ల। నోలిఁ గొలువంగ నెమ్మది నున్నవాఁ
డు॥౬౮. క॥ ఓ చానయాన వాలుగ। నా చే నీయుంగరంబు నలువుగ నీకా। రా
చూలి పనిచె నిదిగో। చూచుకొనుమటంచు నెలమిఁ జూపించుటయున్॥౬౯.

తే,గీ॥ దెండమిగురొత్తనమ్మైచుందనంపు। టుంగరము దనమగని చేయుంగరంబు। గానెఱింగియు నమ్మక వానిఁ జూచి। యన్నుతలమానికం జెట్టులనుచుఁ బలికె॥ ౭౦. తే,గీ॥ అన్నమే ప్రొద్దుఁ డక్కఁరులగు కడింది। పొలసుదిండుల చేతి చెట్టలఁ గలంగు। చున్న కతమున నెకిమీని యుంగరంబు। గన్గొనియు లోన నమ్మిక గలుగ దిపుడు॥ ౭౧. తే.గీ॥ ఎవ్వఁడవు నీవు నీకుఁ బేరెద్దియొల్లు। పుడమి తేనికి నీకును బొందు బెరసె। నద్దొరల రూపు లెట్టి విందనుచు నపుడు। సామి ననుఁ గూర్చి నీతోడ నేమి పలికె॥ ౭౨. క॥ ఏకరణిఁ గడలి దాఁటితి। నీకడ కేపగిదిఁ ద్రోవ యెఱిఁగితి వెల్లి। రాకాసుల మొఱఁగితి వికఁ। నీ కల తెఱఁగెల్ల మాకు నిక్కము చెపుమా॥ ౭౩. క॥ అనవుడు నతఁ డప్పొలఁతిం। గనుఁగొని యిట్లనుచుఁ దెల్పఁ గడఁగెం దల్లీ। విను మేఁ జలినట్టు కతం। బున నంజనయ నెడు చెలికిఁ బుట్టిన వాఁడన్॥ ౭౪. క॥ హనుమంతుఁడ నెడు పేరం। దనరారెడు వాఁడఁ దొవలఱాయ యనుఁగు బిడ్డనికిం గడు నెయ్యుఁడ నీ। పెనిమిటికిం గూర్చునట్టి బిరుదు మగండన్॥ ౭౫. సీ॥ అమ్మ నిన్నీ రేయి ద్రిమ్మరి యెకిమీఁడు గొనివచ్చె నెడనిల్ల గొంగ కొమరుఁ। డిమ్ముగా ఋశ్యమూకమ్ము నగట్టుపై మముఁ గూడి మెలఁగుచో నమర నీవు। రవణముల్ దివిచి చీర చెఱంగుతోఁ గట్టి వైచిన నవి దాఁచి వగపు మీఱ, రాముఁడుఁ దమ్ముఁడు రమణ నిన్వెదకుచు నచటికే తెంచిన నతఁడు వారి - తే,గీ॥ తోడ నెయ్యంబొనర్చి యత్తొడవు లిడిన। మిగుల నలరొంది దొరవాని వగతుఁడైన। వాలిఁ దెగటార్చి వాఁడేలు నేలకెల్ల। నొడయనిగఁ జేసి నెమ్మది యొదవనిచె॥ ౭౬. క॥ ఆ కోఁతుల దొర దనుఁ బలు। మూఁకలతోఁ గొలువనుండి ముద్దియ రోయా। రాకొమరుఁడు నిన్వెదకుట। కై కొండఱు బంట్ల నేర్చి యనిపెడు నెడలన్॥ ౭౭. క॥ రంగుగ నా చేతికెనియ్యుఁ గరమిడి సెలవు వెట్టను పొంగుచును। ప్వంగడలి దాఁటి వచ్చితి। నుం గాంచితి నిచట వేడ్క నూల్కొనఁ బడఁతీ॥ ౭౮. క॥ బల్లిదపుఁ గోఁతి మూఁకలు। పెల్లుగఁ దనుఁ గొల్వ నీదు పెనిమిటి యిదిగో। నెల్లి ట నేఁటనిచటికిఁ। దల్లీ యరుదెంచు నింకఁ దలఁకకు మెదలో॥ ౭౯. తే,గీ॥ ఎద్దియొర దిండిమన్నియ యిపుడు వచ్చి। నిన్నుఁ

గఱకు ఱలుకుచున్న యెడలఁ। జానయిచ్చోట్టు పైనుండి వాని దునుమఁ దొల్లఁ దిమ్మరలి తె నీకుఁ గీడెలయు ననుచు॥ ౮౦. ఉ॥ కల్లరి రక్కసుండు నినుఁ గైకొని వచ్చిన గోలె బల్లిదం। బెల్లను దూలిపోట యొక యేఁడు గఁ ద్రోయుచు నబ్బురంపు బల్। తల్లడమూని తిండియును దప్పియు నిద్దుర యుం దొఱంగి తేఁ। డుల్ల ముదర్ధ నీపయి నెయుంచి కలంగుఁజు మీ పొలంతుకా॥ ౮౧. తే,గీ॥ తడవు లేదిదె దండుతోఁ దరలి వచ్చి। కడలి వడి దాఁటి రక్కసు నడఁచి నిన్ను। మరలఁ గైకొందు నమ్మ లింపకుమటంచుఁ। దెలుపుమని పల్కె నతఁడు గ్రొందలిరుబోఁడి॥ ౮౨. సీ॥ మొలకనవ్వుల వాఁడు తలుకారు తొలుకారు బలుకార్మొగుల గేరుపోలుపు వాఁడు। నిడుద చేతుల వాఁడు నిద్దంపుటద్దంపు నున్దంపు నెఱిచెక్క జోటి వాఁడు। వెడఁద కన్నుల వాఁడు విప్పారి యొప్పారు గొప్ప నెన్నుదురుచే నొప్పు వాఁడు। పఱపు పేరెద వాఁడు పరువంపు గరువంపు నెలనోని నెవ్వోము గలుగు వాఁడు- తే,గీ॥ కేల సింగాణి విల్లూని గ్రాలు వాఁడు। కుఱుచ మెడ వాఁడు సోగ పెన్నెఱుల వాఁడు। వలఁతియగు వాఁడు ముజ్జగంబులును వేలచు। సోయగము వాఁడు సువ్వె నీ రాయఁ డింతి॥ ౮౩. తే,గీ॥ అరయ నిన్నెఱుంగుల నలరు వాఁడు। సూవె నీ ముద్దుల మఱంది తీవబోఁడి। యనిన నెద నమ్మి సంతసం బెనయ నతని। గారవించుచుఁ బడఁతి యుంగరము గొని యె॥ ౮౪. క॥ [illegible]నికన్నుల నద్దుచు। నక్కునఁ జేర్చుచుఁ దలను మోపుకొనుచున్నది లోఁ। బెనిమిటిఁ జూచిన కంటిం। దనరారి యొకింతవడి కతనికిట్లనియెన్॥ ౮౫. తే,గీ॥ అన్న గాదిలి మట్టుకువగుచు తేని। నెమ్మి యొఱిఁగించి యుసురులు నిలిపినట్టి। నిన్నొకింత యునగ్గింప నేరనింకఁ। బుడమి నెమ రెందులను లేక తడవు మనుము॥ ౮౬. క॥ గుబ్బలి ద్రిమ్మరి సిం[illegible]। దబ్బర రక్కసుఁడు నన్నొదవఁ బల్కుటయున్। దబ్బున వింటివిగ దయిది। గొబ్బున నీవరిగి దొరకుఁ గుఱుతుగఁ జెపుమా॥ ౮౭. తే,గీ॥ వలదనంగను వెంటఁ గానలకు వచ్చి। యింత పుట్టించె ననికిన్క యిడకు మనుము। తన షెలందుక నొరులకప్పనము సేసి। యూరకుండిన మగఁటిమి యొదవదనుము॥ ౮౮. తే,గీ॥ అరుదు మీఱిన బల్లిదుండనుచుఁ దనకుఁ। దవిలి మాతండ్రియి

ఱుటలాఁదలఁపుమనుము। కోరి పెండిలియాడినకోలముచెలిని। విడువఁజనద
నితగవిన్నవింపవయ్య॥ ౮౯. చ॥ కడుననుఁగన్నతల్లి కైనగానలరాముని
దండ్రిమాటుగా। నుడుగనిబత్తితోఁగొలుచుచుండెడుతన్ను వెడంగుబూ
నికా। అడవులలోపలం గఱుకులాడినదోసపుపంటయంతయున్ । గుడి
చితినంచు నామఱఁదికుఱ్ఱకు నిక్కమెఱుంగఁబల్కుమా ॥ ౯౦. క॥ ఆ
మాటమదినిబెట్టక । నామీఁదంగనికరంబు నాఁటుకొలుపుచున్ । వేమె
నలుదెద్విరక్కసి । గామిడినడఁపుమనియతనికడఁగడుఁజెపుమా ॥ ౯౧
తే,గీ॥ అనిననతఁడట్ల చేసెదనమ్మయిఁక । రిత్తచేతులదొరకడకేత్తెఱఁగొ
న । మరలిచనఁజనునీతలమానికమ్ము । నెమ్మియలరారనానవాలిమ్మన
ను॥ ౯౨. ఆ,వె॥ అనిననన్నెలంతయన్ననీనిక్కపు । రూపుఁజూచికానిఱ
డినికట్టి। డిందిమానికంబు డెందంబులోనిన్న। నచ్చిగారవమునవిచ్చఁబన
ప॥ ౯౩. తే,గీ॥ అనిననతఁడల్లెమొనరింపనలరియెలరు। బోఁడితలమానిక
ముగొబ్బునఁ నాసంగి। వీడుకొల్పినమ్రొక్కియవ్విన్నచూలి। కొమరుఁడచో
టువెలువడికొమరుమెఱయ॥ ౯౪. సీ॥ బావులుగలఁచిచప్పరములువడి
ద్రోచిపేరైనమ్రాఁకులుపెల్లగించి । పూవుగుత్తులుద్రెంచిపులుఁగులఁ
దరించిపండ్లురాలిచిపొదరిండ్లుసదిపి। తేనె తెరల్ రేఁచితీవియల్ నుగ్గాడిక
డలుగోడలుఁబాడుచేసి । యాటతిప్పలుద్రచ్చిపాటబండులుగూల్చికట్టి
వలన్నియుగాళ్ళుచేసి - తే,గీ॥ తోఁటకావలిరక్కసిదాఁటునొక్క। మా
మెనిమిదివేలనుమడియఁజేసి। యడరుచున్నఁగనుంగొనిపుడమికాన్పు। చే
తగాపున్నపొలదిండిచెలువుపఱచి ॥ ౯౫. తే,గీ॥ రక్కసులతేనిఁబోడఁగ
మ్రొక్కులోసఁగి। వెఱఁగుగన్పట్టనిట్లనివిన్నవించి। రేమిచెప్పుదుమెకిపి
డఘుప్పుడొక్క। కోఁతియొందుండియోరాచగొంతిఁజేరి ॥ ౯౬. తే,గీ॥ వ
తనంబున నేమేమొమాటలాడి । కడిమిఁబూదోఁటమెల్లనుగాల్లుసేసి। ఁ
చటఁగావలియున్న గయాళిప్రాఁత । వేల్పుమూఁకలనెనిమిదివేలఁద
మె॥ ౯౭. క॥ తునిమిమొన లేనికడిమిం। దనరారుచునున్నవాఁడతనిఁదే

కనుం । గొనననలవిగాదువేల్పుల। కునరక్కసివంగడంపుక్రొన్నెలయన
ఘా॥ ౯౮. తే,గీ॥ మండిపడియాతఁడాకోఁతిఁగండడంచి। వేగరండనియె
నిమిదివేలపోలసు । దిండిబంటులఁబనిచినఁదివిరివార । లీఁదకొమరునిప
యినవికేసుటయును ॥ ౯౯. క॥ ఆరక్కసిమూఁకలఁగని । పేరిమిమెయి
వెంచిగాడ్పుబిడ్డఁడనికిఁబోం। గారునెడఁబచ్చమావుల। తేరివజీరుండుదూ
ర్పుదెసఁగన్పట్టెన్ ॥ ౧౦౦. సీ॥ అప్పుడాజగజెట్టియారేయిద్రిమ్మరిదండు
పై నెవ్వడిఁదాఁకియార్చి। తోఁకతోఁజుట్టిపదువురమూఁడువురనుబట్టితోరన
పుఁగంబమునఁగొట్టి । మూపులువీఁపులుమోఁకలుబోరలు కాళ్లుచేతులుమ
త్తుకలునుదలలు । పిక్కలుడొక్కలుజక్కుగాఁజెండాడియందఱిజముఁ బ్రో
లికనిచివై చి- తే.గీ॥ మొలితోరనమెక్కియామునఁజెలంగు। చున్నఁబోలి
యకచిక్కనయుఱియబంట్లు । పఱచితాలివేల్పుతేనికత్తెఱఁగుదెలుప। న
దరిపడివాఁడుకొఱకొఱ మొదవికొనఁగ॥ ౧౦౧. తే,గీ॥ మున్నటి నెప్పు
శార్దూలముఖునినశ్మ । వత్తుమఱిపింగళాక్షునివక్రనాసు। దీర్ఘజిహ్వు
నిఁబిలిచియాదిట్టకోఁతిఁ। దునియలుగఁజేసిసరగరండనుచుఁబనిచె॥ ౧౦౨.
క॥ పనిచిననవ్వేళమగ। ల్పనిబిట్టుగఁబొదవియంపజడివానయొన। ర్చినసతఁ
డయ్యంపఱయెల్లనుదోఁకంబాయఁద్రోదిలావెలయంగన్ ॥ ౧౦౩. సీ॥ పో
నీకతఱిమిఱాబోరరక్కసుఱొమ్ము బెడితంపుపిడికిటఁబొడిచిచంపి। వాత
ముక్కునసల్లవఱదలుబ్బఁగఁదాఁచివెసవంకముక్కుతోల్వేల్పుఁజెండి। మొ
గితోరనపుఁగంబమునఁగొట్టిబెబ్బులిమోముఁ రేద్రిమ్మరిముఱియడంచి। తోఁ
కతోఁజుట్టివేవీఁకమింటికివైచినిడునాల్కపొలదిండిఁబుడమిఁగెడపి- తే,గీ॥
వ్రేలిమిడిఁగ్రుచ్చకన్నులవేల్పుసూడు। జిదిమివైచినప్రాగ్గకచిక్కయున్న। బి
రుదులొకకొందఱేతెంచివరుసమెఱల। నల్లద్రావుడుదొరకువిన్నపమొన
ర్పు॥ ౧౦౪. ఆ,వె॥ కనలిప్రగడకొమరులనుశతజిహ్వుని। స్తనితహస్తుశూలదం
ష్ట్రు రక్తరోమువ్యాఘ్రుకబళు కుధిరాక్షునతనిపై। ననియెనర్పుఁడనుచుఁ
బనుచుటయును॥ ౧౦౫. క॥ మాఱెందులేనికడిమి। న్మీఱుచునరదంబులెక్కి

నెఱమొనగాండ్రయ్యాఱుసరుఁబోదలి తాఁకినఁ బాఱిచనక క్రొమ్మెక
పుబంటుకడంకన్ ॥ ౧౦౬. తే,గీ ॥ తోఁకయల్లార్చి కేవునఁగూఁకఁబెట్టి।
తోరనముడిగ్గి పోరికిఁదొడరు నెడలఁ । గఱుకుటమ్ములవాండ్రు మేఁగాఁడ
నేసి।బిట్టునొప్పింపఁగిని సియాజెట్టి బిరుదు॥ ౧౦౭. సీ॥ అరదంబులన్నియు
నఱవఱల్గా మోఁదిమావుపిండులసదమదము చేసి । చేగల మెకముల్ఁజెం
డుబెండొనరించి కాలరిపాఁజుల నేలఁజమిరిఁ। గొడుగులుపడగలుఁబోడిపొ
డిగా వించిదొనలునుదూపులుఁదునిమి వైచి।కైదువుల్ విండ్లునుగత్తళంబు
లుపేల్చి బూరలుఁదుదుములుబుగ్గిఁగలిపి – తే,గీ॥ చివ్వపట్టెల్లనల్లయుఁ
గ్రొవ్వుమెదడుఁ।బోలసుఁ బ్రేవులు నెముకలుఁబూఁటియగముఁలు। నిండుకొ
ల్పినఱవఱవల్ నిగుడనగ్గ । రాసురాకాసు లతనిఁజేరంగడాసి ॥ ౧౦౮.
తే,గీ॥,కొండపైఁబెల్లుజడివాన గురియుకరణి। బెట్టిదపుతూపు లేసినబెగడ
కతఁడు । పేర్మినొక్కొక్కరునిఁబట్టి పిడుగులట్లు।నడరుపిడికిడిపోటులఁబుడ
మిఁగూల్చె॥ ౧౦౯. తే,గీ॥ అత్తెఱంగెల్లఁగనిపఱువెత్తికొంద। ఱేఁగిచిఱిం
డులురావణు నెదుటఁజేరి। యనిరి దేవర వినుకోఁతియబ్బురముగ।రక్కసుల
బూదియై యింద వ్రాలినదిగ॥ ౧౧౦. క॥ అఱిముఱి నెఱిమొనగాండ్రే।
డ్తెఱమురమ్మునకరిగి కడుఁగడిందిగనిపుడం । దఱునొక్కయమ్మ డింబో ।
ల్పటిరబ్బలుకోఁతిబారి కగ్గంబగుచున్ ॥ ౧౧౧. తే,గీ ॥ అనినవిని నెయ్యి
సోఁకినయగ్గి వోలె।మండిపడి వాఁడపుడు జంబుమాలినను ప। నక్కడిఁదిజో
దువడిఁజనియు కుఱ్ఱ మెఱయ।గట్టుద్రిమ్మరి తలకట్టుఁజుట్టుముట్టి॥౧౧౨.క॥క
ఱుకుమొనవాఁడిములుకులు।వఱపిన నగ్గాలియనుఁగుఁబాపఁడుమదిఁ జో।వె
ఱచటు వకయొక పెనుమ్రా। న్పెఱికి వెసన్వాని తేరు నేలం గూల్చెన్॥ ౧౧౩.
ఆ,వె॥ కూల్చియామ్ము లేనుఁగులగుఱ్ఱములమూఁక । నెల్లఁబోలియఁజేసి
యెసఁగుచున్న। నలిగివాఁడుగేలనడిదంబుగొని గాడ్పు। పట్టిఁబట్టినొసలు
బిట్టునఱికె॥ ౧౧౪. చ ॥ నఱికినసోలియయ్యెడవినట్టుజగా మొనగాండ్ర
మిన్నయు।క్క ఱికయొకింత సేపునకుఁ గ్రమ్మఱఁదెప్పిఱియప్పసాళిపై। ను

ఱికి చలంబుమీఱఁదలయూఁడఁగమొత్తెను వానిఁ ద్రియే। వెఱఁగుఁదలిర్పఁబు
చ్చుకొని వేల్పులునింగి చెలంగియార్వఁగన్॥౧౧౫. ఆ,వె ॥ అటులుజంబు
మాలిదిట మంతయునుమాలి।సరగఁబోరఁగూలిజముని ప్రోలి। కేగినట్టిజోలి
యెఱిఁగి మేపరులోలిఁ। దెలుపనవుడు గఱచిదీవితేఁడు॥౧౧౬. తే,గీ॥అతఁడు
డనుపేరుగలదనయునుఁగుఁగొడుకుఁ। బిలిచియాకోఁతితలకోసి బీరమొద
వఁ।దోరనపుఁగంబమునఁగట్టి పేరువాడి।మరలిరమ్మని సెలవిడ్డఁగరముచెలఁ
గి॥౧౧౭. క॥ వాఁడొకతేరెక్కి కడున్ । వాఁడిమెయింజని మెఱుంగువా
ల్నారసముల్ । పోఁడిమినిగోఁతిపయి । న్మాఁడుపమల్వెక్కసముగనొనే
యుటయున్॥౧౧౮. సీ॥మబ్బుతో పరికూనగొబ్బునవానిసింగాణిముత్తుని
యలుగానడంప । వేఱొండువిల్గొనితూఱిప్రాఁజేజేలతేనిప్రేముడిపట్టి
తేచిబల్క।డంకనచ్చెట్టుబిడారుబొబ్బమెకంబుపైనగ్గలంబుగఁబాఱవాఁ
డి। యమ్ములనినుపనయ్యనుమఁడుతోఁకచేనవిమొల్లనుగ్గాడియార్చియొ
క్క – తే,గీ॥తాడిమ్రానుకుక్కిఁ మీఱంగనూడఁబెఱికి। యుక్కువాళంపురక్క
సుఁడెక్కుకొన్న।యరదమప్పవఱలొనరింపనలిగివాఁడు। వానిసెన్నొసలు
ఱకనెవ్వంగనేసె॥౧౧౯. తే,గీ ॥ ఏయుటయుబిట్టుసోలియయ్యెవమునూ
డు।కొలపురారిక్కదొరబంటుగొంతవడికిఁ। దెలిసిబిగిరొప్పనప్పలదిండి
మిన్న।ఱొమ్ముపిడికిటఁబొడిచినసొమ్మసిల్లె॥౧౨౦. క ॥ సొమ్మసిలిసరగఁదె
ప్పిఱి।యమ్మేటిమగండుగుదియనయ్యనుమని పైన్।ఱొమ్మువగిలింప వాతఁ
డు।గ్రమ్మఱనగ్గదియనతనిఁగడువడిమోఁదెన్॥౧౨౧. తే,గీ ॥ మోఁదుట
యువాఁడువాల్గొని మొనసికోఁతి।తొడలునెవ్వఁగనడిచినఁదొనయొగసి।ప
ట్టుకొని నేలపైఁబడఁగొట్టి గాలి।పట్టియారక్కసునిజముపట్టుఁజేర్చె॥౧౨౨.
తే,గీ॥అంతమడియకమిగిలియున్నట్టిసోఁకు। బంట్లుపదిమత్తుకలతేనిపాలి
కేగి।మిక్కుటంబుగఁబాముల మేఁతబుమత।మగతనంబెల్లఁబలుమఱుఁబొగ
డియనిరి॥౧౨౩. సీ॥శార్దూలముఖుఁడీల్గై స్తనితహస్తుఁడు సెల్లెదీర్ఘజిహ్వుఁ
డుగడతేఱిపోయె । శూలదంష్ట్రుఁడు మ్రగ్గఁగూలెఁ బింగళనేత్రుఁడశ్మవ

ఘూఁకుఁడు డెగటార్చె రక్త। రోముఁడు మెయివీడె రుధిరాక్షుఁడును వ్యాఘ్రముకబ
ళుండునక్కుండుఁగంతుఁగొనిరి । జంబుమాలియడఁగె శతజిహ్వుఁడును వ
క్త్రవాసుండునుసురులఁబాసిచనిరి- తే,గీ॥ మఱియు నెనిమిదివేలు గ్రద్దఱివ
జీర్లు వడిరి ప్రాఁదోఁట కావలిబానసీంద్రు। సాలఁజచ్చిరి నేఁడునీ మ్రోల నే
మి। దెలుపుదము సామియాకోఁతి తెఱఁగు మేము॥ ౧౨౪. చ॥ అనవినిసోఁకు
నాయఁడెదనల్కయును మ్మలికంబు నబ్బురం। బునుగదురంగనక్కుఁదలపోసి
కడుంబలవించియద్దిఱా । మును పెపుడున్ వ్వ్రణంగననిముచ్చటవుట్టెను గాక
కోఁతులెం। దును బాలదిండిపోటరులదున్నుటగంటిమె తప్పిజాఱియుర్॥ ౧౨౫.
ఆ,వె॥ తలఁపఁదఱియునిపుడు దాలుమాలయ్యెఁగాఁ। బోలు నేమి సేయఁబో
లుదీని। కనుచు నుత్తలంబు పెనఁగొనదురటిల్లు। నెడలనింద్రజితుఁడు నేగుదెం
చి॥ ౧౨౬. క॥ అప్పాజగములుమూఁడును। విప్పారెడు కడిమి గెలిచి వెలసిన
నీపీ। చొప్పుననొకకోఁతికి నై। తప్పక పలుమఱుఁగల్గంగఁదగ వే చెపుమా॥ ౧౨౭.
క॥ ఉమ్మలికయుడిగి తద్దయు। నెమ్మదితోనుండుమిపుడు నీచెంతకుబీర। మ్మొ
దవఁగనగ్గట్టుం। ద్రిమ్మరి మొనగానిఁబట్టి తెచ్చెద నేలమిర్॥ ౧౨౮. క॥ అని
యరదమెక్కి యుక్కునఁ। జని తెమ్మెర కూననంపజడి వానలమునం। చిననఫి
యూతఁ ఘనద్నోఁకం । దునిమి మలలు చెట్టు లేసెఁదొడరియతనిపైర్॥ ౧౨౯.
తే,గీ॥ దానికలిగినల్ల ద్రావుడు మేల్బంతి । తోనమరలి వాలుఁదూపు లేసె।
నవియుఁదునిమివాని యరదంబుమావుల । గాలిబుడుతనుగ్గుగా నొన
ర్చె॥ ౧౩౦. తే,గీ॥ అట్లొనర్చినరక్కసుండతనికడిమి। కబ్రపడికొన్నినెఱ
తూపులడరియేయ । నవియొకింతయుఁగాఁడక యావలఁజనియె। నప్పుడమ్మ
బ్బురొదసోఁకుడలుకనిగుడ॥ ౧౩౧. తే,గీ ॥ బమ్మయమ్మొప్ప యుజ్జగబంటు
మీఁద। వైవనది సంపఁజాలక వానిఁగుదియఁ । గట్టి వైచిన మెల్లనపట్టి వైచి।
తంత్రికడని ల్పెనగ్గట్టు దాయసూడు ॥ ౧౩౨. క ॥ నిలిపిననమ్మల ద్రిమ్మరి
తలకట్టుం జూచినల్ల ద్రావుడు కన్నా। కలుకయును లుకును మదిలో। నెలయఁ
గగన్బొను లుముడిచియిట్లని పలికెర్॥ ౧౩౩. ఆ.వె ॥ ఓరికోఁతి కూళతొ

క్కుంతయును మదిఁ। గొంకులేక నీరుకప్పదాఁటె । గడుసుపొలసుదిండిగము
లుండునిద్దీవి। కెట్లు చేరి నాఁడవెఱుకమాలి॥ ౧౩౪. తే,గీ ॥ అరయజగముల
రావణుఁడనెడు పేరు। విన్నగుండియలవియుఁబోవేలుపులకు। నహహ నీడెం
దమున నించుకైన జంకు। దవులకున్నది దేమిచందంబొకాని॥ ౧౩౫. క॥ ఎవ్వ
నిపంపున వచ్చితి। వెవ్వఁడు నీపేరు కర్జమెయ్యది నీకె। ట్లివ్విడు సొరఁగనిమ్మె
యిఁ। గ్రొవ్వెల్లనడంతునింకఁ గొబ్బునఁజెపుమా॥ ౧౩౬. తే,గీ॥ అనినవినిగా
లియచ్చెనఁటిసోఁకు। కొలముదేవరఁగసుఁగొని పలికె మరల। నోరిటక్కరిశా
నయి యొయ్యజలేని। కటదలేటికి వినుర నిక్కముగ నిపుడు॥ ౧౩౭. క॥ మానుగ
జగముల యావడి। మానుపఁగాఁగోరిపుడమి మడఁతుకకై వి। న్నాణికపువంగ
డంబున। రానెలయై పొడమినట్టి రాముని బంటన్॥ ౧౩౮. క॥ వినుసుగ్రీవుఁడనం
బరఁగినకోఁతులమన్నెగానికిన్నెయ్యుఁడగా । ద్నునకుంగాదిలి కొమరుఁ
డు। హనుమంతుఁడనంగఁజేర్మినలరినవాఁడన్॥ ౧౩౯. క॥ కావరమ్మున నారా
యని। దేవేరినిన్నివుపట్టి తెచ్చిన వెనుకఁ। గావలసి కడలిదాఁటి। ద్దీవికిగం డెసఁ
గనరుగుదెంచినవాఁడన్॥ ౧౪౦. క॥ ఇమ్ముగనీ ప్రోలంతయుఁ। ద్రిమ్మరి ప్రాఁ
దోఁటలోనఁ జెల్లంబుగరా। కొమ్మఁగని మాటలాడి క। రమ్మెలమిన్ తేనికడ
కుఁ గ్రమ్మఱిచనుచున్॥ ౧౪౧. తే,గీ॥ కెరలి నారాక నీకెఱిఁగింపఁగోరి। మేలి
ప్రాఁదోఁటమెల్లనుగూలఁద్రోచి । మొనసియనిలోననక్షుండు మొదలుగఁ
లుగు। రక్కసులనెల్ల పెక్కండ్రనుక్కడించి॥ ౧౪౨ ఆ,వె॥ నిన్నుఁజూచి కూ
ర్మి నివ్వటిల్లఁగఁగొన్ని । బుద్ధులెఱుఁగఁజెప్పి బుజ్జగింపఁ। దలఁచిపట్టువడితిఁ
దప్పక నామాట। దిటముచేసి బ్రతుకు తెరవుగనుము॥ ౧౪౩. చ॥ జగములతల్లి
యై పుడమిజవ్వనిగాదిలిపట్టియైనయి। మ్ముగుదలమిన్నఁదెచ్చితివి మోసమె
ఱుంగక నీకు నెవ్వరుం । దగదిదియంచుఁదెల్పఁగలదంటలు గల్గమిఁజేసియిట్టి
కీడగపడెనింకనైన విడనాడక రాముని ప్రాపుఁజేరుమీ॥ ౧౪౪. క॥ చెన్నగు
రతనాపు దొడవులు। ఘనన్నగమన్నుంబడం తిముద్దులపట్టిన్। మిన్నకయుడుగ
రయిషుమీ। చెన్నఁటితనముడిగి తాచ సింగంబునకున్॥ ౧౪౫. క॥ అక్కటిక

పుగనియుగున। వ్యోక్కటి రాచందమామ నెలమిఁ గొలిచియా। రక్క సిపంగ
డమంతయుఁ। దక్కించుకొనంగఁ జూడుటకు డిగియుఁ కే ణా॥౧౪౬. తే,గీ॥ చు
ట్టలనుఁగులుబంట్లు తోఁబుట్టువులును । గొడుకు లేనుఁగులరదము ల్గుఱ్ఱములు
ను। నలరు నాతే నితూపుటింగలము నంచు । వ్రగ్గిపోవక మున్నె వేమలఁ పు
కొనుము॥౧౪౭. క॥ ఇప్పని సేయకమసలినఁ। గప్పమొడవలంతివచ్చి కాదనని
న్నుం। చప్పునఁ బొరిగొను రాముఁడు। దప్పకు నా మాటవినుము తలఁచులికే
లా॥౧౪౮. క॥ నలువకొలంబునఁ బుట్టిన। బలియుండవు తొలిపలుకులు బరికిం
చినమే। ల్వాలఁతి విసికిటు పెఱచెలిఁ । దెలివిమొకింతయును లేక తేఁదగవగు
నే॥౧౪౯. ఆ,వె అనినఁ గినిసి వాఁడుహనుమంతుతోడని। ట్లనియె నోరి వె
డఁగ వినురయిట్లు। వెఱపు మాలి యొక్క చిఱుతమానిసి నినా। యెదుటఁ గొం
డఁ జేసియె న్నెదిపుడు॥౧౫౦. మ॥ జముఁడో వేల్పుల ఱేఁడో నీళ్లదొరయో చా
గంపు రాయండొ వి । న్కొమరుండో సదారి తాల్పరియొ సోకుంబెద్దయో
గాడ్పుచు। ట్టమొ మున్నీటియనుంగుపట్టిమగఁడో డంబారనాతోడనా । ల
ముగావింపఁ దొడంగియుక్కఱకనిల్పన్దుల్వమాద్రిమ్మురీ॥౧౫౧. తే,గీ॥ తొ
డరియెడలేని మూఁకలతోడఁ గూడఁ । గట్టువిలుకాఁడు గొలువున్న మెట్టునె
త్తి। నట్టివాతోడఁ బోరాడు టెట్టు వొసఁగుఁ। బేదమానుసులకుఁ గోఁతి పిందు
లకును॥౧౫౨. క॥ కొండలయందుం జేరుక। పండులుగాయలును నమలి బ్రతి
కెడుమీకుఁ ణా। దండులు గూడుకమానిసి। పిండుల పైనడువ నెట్టి తెంపాదవెనా
కో॥౧౫౩. తే,గీ॥ అడవిదుంపలె కానిసంబడములొసఁగఁ। గానుపీసంబు చే
త నెక్కడను లేక। మగువగోల్పోయి కడునిడుములఁ గలంగు। నలఁతి వొరఁ గొ
ల్వఁగడఁగు వెంగలులుగలరె॥౧౫౪. క॥ కడయొడగంపలఁ దఱమెదానం। జు
డుదిండులు నిమ్ముమనుపఁ జూతు తెపోరం। గుడిమ్రింగెడువానికిలో। నడరె
డు వేల్పు ట్రవడియమగుఁ గదతలఁపణా॥౧౫౫. తే,గీ॥ అనిన విని తొలివేల్పు
రాయనికిఁ జెట్టు। నట్టు మొనగాఁడు వెండియు నిట్టులనియె। నహహ చెడుగో
రుకొనుచు వానికరయ నొరుల। పలుకు సెవులకుఁ గొఱవియైపరఁగకున్నె॥౧౫౬

సీ॥ నినుఁ దోఁకఁ జుట్టి మున్నీటఁ బల్మఱు ముంచి పడిచిన వాలినుక్కడఁగఁ జే
సె। నీవొకింతయుఁ గేలనెగయ నెత్తఁగలేక వినుసిక యెకిమీని విల్లుమనిమె। ని
ను గెల్పుకొనిపోఁడినొన రెడువేయిచేతుల ఱేఁ గెడపిన బలియు గెలిచె। నీచు
ట్టలగు ఖరుని దూషణుని దిగతలలరాకాసిని బిలుకుమార్చె - తే,గీ॥ నీమపం
పున నిట్టి మై నెఱి నిజన్న। కూళ తొలివేల్పు నెక్కోలఁ గూల నేసె। నట్టి రాము
నియందు నీయంచుఁ గలుగు। దొడ్డు కొంచెంబు లెంచుమా త్రుళ్లు సడలి॥౧౫౭
తే,గీ॥ మిత్తితలదన్ను సుదె తాల్పు మీసలూడఁ। బెఱికి విసదారి రాయని బెదరఁ
దోలి। గట్లు వెకలించి సంద్రము ల్గలఁపఁ జాలు। కోఁతిబిందములా రాముఁ గొలు
చుఁ జుమ్మి॥౧౫౮. క॥ నీ పేరు సెప్పినప్పుడె। యాపోటరులెల్ల నలుకలఱిముఱిఁ
బెరయం। జూపోపక బల్లిద్దులు। లైపలికెడు తెఱఁగుఁ జెప్పనచ్చెరువుగ
దా॥౧౫౯. తే,గీ॥ [illegible] రాకాసి నోరబోములదరఁ బండ్లు। గొఱుకు కొంచును
గన్నుల నెఱుపుమీఱ। వీని నిటుడాయఁ బిల్చినఁ బూని వేయు। చందములఁ ద్రె
లుచు న్నాఁడు జంకుమాలి॥౧౬౦. క॥ కావున నంకం గొంకక। నీ వెడఁగుం గొ
మ్మ మెక ము నిపుడ డలొపవం। దావిమలచక్కరాయని। తావునకనుపుఁడని
బంట్లఁ దగఁ బనికొలిపెణా॥౧౬౧. తే,గీ॥ అత్తఱి విభీషణుఁడు డాసియన్న
యిట్లు। తెగువ తోఁచ పనులూని తిరుగుబంటు। లేమియాడినవాడు దురింతె
కాని। తప్పుగాఁ గొని చంపింపఁదగదు సుమ్మి॥౧౬౨. తే,గీ॥ కాకయుంచుక కినుక
కలోఁ గలిగెనేని। కొంత వెత పెట్టి విడుచుట గూడుననిన। నట్ల కాకని యొప్పన
గ్గట్ల సూడు। పగతుఁడబ్బంట్లఁ గనుఁగొని నగుచుఁ బలికె॥౧౬౩. క॥ ఈమడు
కు కోఁతిఁ గొనిచని। మీదిట్టతనంబు లెల్ల మెఱయఁగ నిపుడొఁ । గాదనక తోఁకఁ
గాలిచ్చి। వీనిం దోలను ద్రిప్పి విడువుడు కడఁకణా॥౧౬౪. తే,గీ॥ అనుడు రక్క
సులతనిఁ దోడ్కొని తోలంగ। నేగి మ్రోఁకులుపగ్గము లెన్నియేని। గూర్చి బిగఁ
గట్టి తద్దయు వార్చుకొనుచుఁ। దప్పెటలు మ్రోయఁ బ్రోలెల్లఁ ద్రిప్పి మఱి
యు॥౧౬౫. తే,గీ॥ పుట్టములు దిట్టముగఁ గూడఁ బెట్టి నేయి। నూనియలముంచి
యవి తోఁకపైని జుట్టి। నిప్పుకలువెట్టి రవులింపఁ గొప్ప తెరవు। జాణ మంటలు వె

దచల్లఁ జాగెమిగుల॥ ౧౬౬. తే,గీ॥ అపుడుగొండెటుసోఁకుఁదొయ్యాలులుమ
శ్రీ। చాలుపేరింటిరాచప్రోయాలికడకు। నేగియత్తెఱఁగంతయునెఱుఁగఁ
జెప్ప। నమ్మెలంతుకతద్దయు నుమ్మలించి ॥ ౧౬౭. క ॥ ఆకట్టటయుసురుల
విందగు । నికొక్కఁతులమిన్నకిప్పు డిట్టిదొసంగుల్ । డెకట్టలిదయ్యం
బింతయున । కట్టటికము లేక యిట్లుహత్తించెనొకో ॥ ౧౬౮. తే,గీ ॥ అ
నుచుఁజేదోయిమోడ్చిరామా యంటరాని । వేల్పనీసంగడీఁడగు విన్న
చూలి । కనుఁగుఁగొడుకగుకోఁతికన్నాకునందు । నుడుకుచూపకచల్లనై
యుండుమయ్య॥ ౧౬౯. ఆ,వె॥ అనుచు వేడుకొనినహనుమంతునకుఁగడు
నగ్గిచల్లనయ్యెనాతఁడంతఁ। గడఁకఁబ్రాఁతమినుకునుడువులుగొడగినఁగ
డిఁదివిమాఱబమ్మకట్లువీడె॥ ౧౭౦. క॥ వీడినఁదద్దయు నేత్తెఱ । తోడన్నేయి
వెంచుతులువతొలివేలుపులం। గాడుపడఁదఱిమియార్చుచు । గాడుపుచూ
ల్వీడుసొచ్చెగాటపుకినుకన్॥ ౧౭౧. సీ॥ మేడలురవులించి మాడువుల్గా
ల్చిపెన్గారచ్చకొట్టంబులంజిచ్చునించి । చప్పరంబులుసూఁడిచవికలుమసి
చేసితత్తడినెలవులుదగులవైచి। విడిముడిపట్టులుప్రేలిమిగావించిమల్లెసా
లలుబిట్టుమండఁజేసి । లోనగల్లెల్లఁబెల్లుగనగ్గికెరచేసినెఱిమించుసరకుల
న్నియునుమాడ్చి- తే,గీ॥ గట్టువిలుకాఁడుదిగప్రోళ్లుగాల్చుతెఱఁగు । దోఁప
రాకాసివీడెల్లదుమ్ముచేసి। కడలిఁజిచ్చార్చుకొనినేలకాన్పుకడకు। మరలిత
నచందమంతయునరయఁజెప్పి॥ ౧౭౨. క॥ ఇదెసీరాయనిఁదెచ్చెద। నెవను
మ్మలికంబుమానిమెలనాగరొనె। మ్మదినుండుమింకననిచే। యిదోయిమొగి
డించి జోహారులిడిచను నెడలన్ ॥ ౧౭౩. తే,గీ ॥ వేగలంకిణియసెడుత్తా
ల్వేల్పుపడఁతి। త్రోవకడ్డంబుగావచ్చితొడరదాని। నొకట్టప్రుస్సునఁగెడపి
లావొప్పఁగడలి। మగుడఁజంగునదాఁటియజ్జగముగండు॥ ౧౭౪. తే,గీ॥ అచ
టనెలుఁగులమొకిమీఁదునంగదుండు । మొదలుగలిగినతమవారలెమరువ
చ్చి। కౌఁగిళులఁగూర్పఁదాఁజన్నకర్జమెల్లఁ । దెల్లముగవారికెలమితోఁదెలి
యఁజెప్పి॥ ౧౭౫. తే,గీ॥ గారుదానునుసతవారువములజోము। గొడుకువి

ల్చినపెనుదేనెకోనకరిగి। పండ్లుగాయలిగుళ్లమంపలును దేనె। యలుఁదనివిదీ
ఱఁజూఱఁగానారగించి॥ ౧౭౬. క॥ అచ్చోటఁదరలియందఱు। విచ్చలవిడిన
రిగిరాచవెన్నెలతేనియ। మచ్చికఁబొడగనియడుగుల। కొచ్చెముగనరానిబ
త్తినొరఁగినపిదపన్ ॥ ౧౭౭. ఆ,వె ॥ మొగిలువిప్పుసురటిముద్దులపట్టిదా।
నరిగినేలకాన్పునరసివచ్చు । టెలమిఁదెలిపియూపె తలమానికమురాగ
వునకొనంగుటయు మివులఁజెలంగి॥ ౧౭౮. తే,గీ॥ అతనికౌఁగిటఁగదియిం
చివెతలుడించి। పుడమితేఁడుల్లమునఁదద్దపొంగుచుండె । ననుచునారదుఁ
డెఱిఁగింపనవలికతయుఁ। దెలుపుమనిపుట్టఁబుట్టువుపలుకుటయును॥ ౧౭౯.
చ ॥ నలువయువెన్నుఁడగ్గిచలినట్టునుగట్టులసూడుఁబ్రోద్దురే । వెలుఁగు
నుసీళ్లదేవరయు విన్నును నేలయుఁ బైఁడిరాయఁడు । న్మలలునుసంద్ర
ముల్మొదలనందగునిజ్జగమెల్లనీవయై । వెలుఁగుచునుండు వేలుపుల వేలుప
ముమ్మెనవాలుదాలుపా ॥ ౧౮౦. క ॥ ఎనలేనిగొనబుకాఁడా । పెను
మినుకుందెగలువొగడుపేరిమివాఁడా। చెనఁటిపొలదిండ్లసూడా । కను
వినుకులరాచసూడిగంబులతేఁడా॥ ౧౮౧. తోటకమువృత్తము ॥ పెను
బాములపున్కలపేరులతో । మ్మునవ్రేలఁగఁగేలనుముమ్మెనవాల్। గొన
బాగఁగనొదలఁగ్రొన్నెలయున్। మినువాఁక[illegible]ఁగల్గినమేల్చిరుదా॥ ౧౮౨

గద్యము.

ఇది శ్రీమదుమారమణకరుణాకటాక్షనిరీక్షణసంలబ్ధసరసకవితాసామ్రాజ్యధురంధరఘనయశోబంధుర కౌండిన్యసగోత్రపవిత్రకూచిమంచిగంగనామాత్యపుత్త్ర బుధజనవిధేయతిమ్మయనామధేయప్రణీతంబైనయచ్చతెలుఁగురామాయణ మహాకావ్యంబునందుసుందరకాండంబుసర్వమేకాశ్వాసము॥

శ్రీరస్తు.

శ్రీహయగ్రీవాయనమః.

అచ్చతెలుఁగు రామాయణము.

యుద్ధకాండము.

క॥ సిరిగొఱలువరుసతేరుల। దొరబిడ్డని పాలఁగలిగి మురమున గెలుపుల్। వెరయించియతని చేవా। విరిబూజలుగొన్న మేటి వేల్పులమిన్నా॥౧. సీ॥ వి
నుమబ్బాఱియకానుపునకుఁగయ్యపుదిండిజడదారియిట్లనినుడి. వెనట్లు। గా
డుపుచూలిలంకకు నేగ క్రమ్మఱఁబఱతెంచితాఁబంటపడఁతినిసుప్పు। జూచుట
యును రక్కసులరాయఁడున్నచందంబునుమఱి వానితమ్ముఁడోయి। తెఱఁ
గునుబంట్లయే డ్తెఱయును మూఁకలపెల్లును బ్రెగ్గడపిండుపెంపు - తే,గీ॥ ప్రో
లికోవియునారాచబొబ్బ వొకము। తోడనెఱిఁగింపఁగడఁక నా ప్రోడతేఁడు।
కొలఁది మీఱినపోటరికొమ్మ [illegible]కపు। వెల్లువలుగూడియప్పుడె వేగఁదరలి॥౨.
తే,గీ॥ మీలుగప్పలు దాఁబేళ్లు గాలిదిండ్లు। మొసలు లెండ్రులు నెగడులుమొ
దలుగలుగు। నీరుదిమ్మరిపదువులు నెఱయఁబెరయఁ। బొనరుమున్నీరు సేరియ
బ్బురముమీఱ॥౩. తే,గీ॥ అద్దరినిదండు విడియించి తద్దఁజెలఁగు। చున్న
చోనంతలంకలో నెన్నరాని। రీవిఁబేరోలగంబుండి రావణుండు। గడకదై
వారననుఁగుఁబ్రెగ్గడలఁబలికె॥౪. ఉ॥ ప్రెగ్గడలార నాపలుకు ప్రేముడి
తోడవినుండు వేల్పులన్। బెగ్గిలఁదోలియక్కజపు పేర్మికలిర్పఁగ ముజ్జగం
బులన్। స్రుగ్గగ రీవి నేలుచుఁగరంబు చెలంగుచునుంటిగా నిము। నెగ్గొడవ
ల్గనుంగొననొకించుక చేటొనగూడెనియ్యెడన్॥౫. ఆ,వె॥ ఒక్కకోఁతిసే
గిస్రుక్కకపెక్కండ్రు రక్కసులనుబట్టియుక్కడంచి। చనియెనింక నేమియ

నఁబోలుఁదఱితాలు। మాలుగాఁదొడంగెమదిఁదలంప॥౬. తే,గీ॥ కడలి
కోఁతులకొకతోఁటకాల్వయయ్యెఁ। బెంపలరులంకయొకపేదకొంపయ
య్యెఁ। బొలసుమేపరులొకచిలుపురువులైరి। యహహదయ్యంబునకునేమి
యనఁగఁబోలు॥౭. తే,గీ॥ అక్కజంబైనతపసునకలరిమున్ను। నలువకోరిక
లొసఁగెడునాఁడుమేయి। తాలుపులనెల్లగెల్వనట్లొసఁగెనడిగి। కోఁతులను
మానుసులఁగెల్వఁగోరనైతి॥౮. క॥ అటులగుటఁజేసియిపుడొక్కటఁగోఁ
తులుమానుసులునుగయ్యమునకునె। క్కటిమగటిమితోవచ్చిరి। కటకటయిఁ
కనెద్దివెరవు క్రన్ననఁజెప్పుఁడా॥౯. మ॥ అనినారక్కసిపెద్దలిట్టులనిరా
హా వేల్పురాహూడయేం। మనుమున్నాడనీదపలుక్కలిపు డెంతోనెవ్వగం బ
లుకఁగాఁ[illegible]జనునే పూనిజగంబులెల్లనెఱిపోచఁగెల్చిగాటంపు టుక్కు
నఁజెన్నారెడునీకుమానుసులెలుంగుల్ గోఁతులుం బెద్దయే॥౧౦. తే,గీ॥ చె
ల్లఁబోతోఁడనీయట్టిబల్లిదునకుఁ। గడిమిదిగఁద్రోఁచితద్దయుఁగన్నవిన్న। వా
రలెల్లనునగఁగనివ్వరుసఁగొఱఁత। మాటవాత్రువ్వఁదగునె యుస్మలికపూ
స॥౧౧. తే,గీ॥ జమునికంటెను జేజేలసామికంటె। జంటమోముల వేలుపుకం
టెనీళ్ల। తేనికంటెను లిబ్బుల తేనికంటె। మేటియేరాగవుఁడు నిన్నుమీఱిపో
ర॥౧౨. ఉ॥ అంచహుమాయిజోదు నల[illegible]రఁగఁజేసికడిందికోరిక।
ల్గాంచివెడందదక్కసికొలఁబునకెల్లనుమేలుబంతివై। మంచపుకోడుతా
లుపరిమనిక్క బిడారపుమెట్టు నెంతయుం। గొంచక యొత్తినట్టి నినుఁగోఁతులు
గీతులుగెల్వఁజాలునే॥౧౩॥ ఆ,వె॥ అదియుఁగాకమన్ను నెదిరించిపోర జే।
జేలకైనబలిమిసాలకుండు। మానుసులునుజెట్టుమనికివజీవులు। నెంతవారు
కలననెదిరింపలేవ॥౧౪. ఉ॥ కొండలుపిండిసేతుమొ మొగుత్తెరువొక్కట
మ్రింగివైతుమో। గండలరారఁజిల్వగమికానిఁగలంతుమొ యెల్లవేలుపుం।
బిండులఁబట్టికాఱియలఁబెట్టుదుమో వెసమిత్తిగుండియల్। చెండుదు
మోజగంబులకుఁ జేటొదవింతుమొ దీవిరాయఁడా॥౧౫. క॥ పంతమునఁ
బ్రొద్దుపసయుడి। గింతుమొసతమొసలిపట్లఁగెనుకనిగుడనిం। కింతుమొజము

నినడంతు మొఱఁగొంకయుఁ గాదనక మాకుఁ గొబ్బునఁ జెపుమా॥ ౧౬. క॥ అను నెడ విభీషణుఁడు మెల్లనయిరుచె వంచ యొదలలరక్కసిరా యనిఁ జూచి యిట్టులని యెం దనపలుకులవలఁ దితనముదనరారంగన్॥ ౧౭. తే,గీ॥ అన్న యాపోటరుల మాటలాలకించి వీటికెల్లను జేటుఁ గావింపఁబోకు రాచజేజేలతోఁడగు రాగవునకు నెలఁతనొప్పించి సిరులెల్ల నిలుపుకొనుము॥ ౧౮. తే,గీ॥ మొదలివెన్నుఁడు పంటలముగుదగోడవ యుడుపుకొఱకిర్లగొంగవంగడమునందు రాముఁడై పుట్టె లిబ్బులచామ సీతయై పొడమె వేలుపులు గోఁతులైరి సుమ్ము॥ ౧౯. క॥ మలసూడగ్గియుజముఁడును బొలదిండియుఁ ద్రాడుదాలుపుం గాడ్పును బక్కలయొకిమీఁడును లేఁ గ్రొన్నెలతాల్పును గారు పోరనీ వెదిరింపన్॥ ౨౦. క॥ కలికపుమానిసియని నీ తలఁపుననిపుడల్ల నేలతాలుపుమిన్నం జులుకఁగఁ జూచెదవతనిన్ గెలువఁగనీవంటి వారికిం దరముగునే॥ ౨౧. సీ॥ జడదారి వెనువెంటఁ జనుచుఁ డక్కరిసోఁకుటెలవాగ నొకకోల బిలుకుమార్చె నేబల్లిదులు త్రెళ్ళెఁడెత్తనోపని గట్టువిలుకానిసింగాణి విఱిచివైచె బలురాచమిన్నపొఁజులవిట్టు సెలవి నగం ద్రగొడ్డలితాల్పుగండడంచెఁ బెనుగానలో నేలబిత్తరి కానుపుఁగొనియేగుచెడువేల్పుఁ గొంగఁ జిదిమె – తే,గీ॥ పూని చౌవంచ[?]ల్లుబకోనలోన ఖరుఁడు మొదలగు మేటిరక్కసులఁ గెడపె నెడలిచూపులఱొడయనిఁ గొడుకుఁ గూల్చె నహహ రాముని మగతనంబరుదుగాదె॥ ౨౨. తే,గీ॥ తగరు బలితపుఁ గొండతోఁ దాఁకునట్లు దోమ బలుహజ్జమొకముతోఁ దొడరునట్లు నీవు రారిక్కఱేనిపైఁ బోవుటెల్ల వలదు జతగానిసూడు నాపలుకు వినుము॥ ౨౩. ఆ,వె॥ ఒక్కఱోఁతిసేరి యుక్కునసీదుప్రో లెల్లఁ గాల్పి మేటి మెఱిచి దిండి బంట్లదునిమివైచు పెట్టనీటాటోటు తనపుపెద్ద లెందుఁ జనిరి చెపుము॥ ౨౪. క॥ అనినవిని యతనినేమియు నన నొల్లక సోఁకుటోడయఁడలుక మెయిం గ్రొవ్వునలేచి కొలువు వీడ్కొని తనలో నగరునకుఁ జని మొఁదత్తరమెసఁగన్॥ ౨౫. తే,గీ॥ అంత నమ్మలు నాఁడెదసంతసంబు గదుర నన్నకడకుఁ గుంభకర్ణుఁ డెమ్మెఁ జనినతోడ నచని విభీషణుఁ

డుఱిత్తి నన్నలకు నిర్వ్వరకు మ్రొక్కియున్నయెడల॥ ౨౬. తే,గీ॥ వారిఁ దద్దయు నర్మిలి గారవించి బంతిమోములదొర తనబంతిఁ గుడువఁ బెట్టి పీడెంబు లిడి యొకనట్టునందు నెమ్మిఁ గూర్చున్నచోఁ బినతమ్ముఁడనియె॥ ౨౭. క॥ పెద్దవు నీవెఱుఁగనిపని యెద్దియు లేదైన నొక్కఁ డేఁ దెల్పెదనీ విద్దెసఁ గినుక యొనర్పక గ్రద్దన రావేల్పుఱేనికలికి న్విడుమా॥ ౨౮. క॥ పంతము మెఱయఁగ రాచపపంతి న్విడలేక యక్కటా యొకటఁ గొలం బంతయుఁ జెఱుపఁగఁ జూచెద వెంతయు మేల్గొనము ఫ్రానకేమి యనఁ జనున్॥ ౨౯. ఆ,వె॥ తూఁడుదిండిమావుదొరవంగడంబునఁ బుట్టి ప్రాఁతమిన్కుఱిట్టులరసి పొలసుదిండికొలపుతలకట్టవై పెఱ తెఱవఁ గొనుట నీకు నెఱతనంబె॥ ౩౦. క॥ ఈడొదవనికప్పు[?]మిటు ల్లూడదు నావిన్నపంబు గుఱుతుగ వినుమా కీడు తెఱంగులు మిగులం జూడంబడుచున్నవిపుడు సోఁకుడురాయా॥ ౩౧. తే,గీ॥ కడలయొకిమీం ద్రగెలి దినగరుపమూని యిపుడు జన్నంపుఁ గాపరి నెదుర్కఁ దివిరె దవాహా యాతనిలావు గోరంతయైన నెలియరాదుగదా నీకుఁ దలఁపునందు॥ ౩౨. ఆ,వె॥ పుడమిఱేని తోడఁ దొడరనీలావేమి ఖరునికంటె నల్లగట్లసూడు కొడుకకంటెఁ గండ్రగొడ్డలితాలుపు నేలవేల్పుకంటె నెఱయె చెపుమ॥ ౩౩. ఆ,వె॥ వేయు నేలవినుము వేగ నేలపొలంతి పట్టిఁ గొన్కఁ బెట్టి బత్తిమీఱ మ్రొక్కులొసఁగి రాచరిక్కలయొకిమీని మఱుఁగుఁ జేరి చెడక మనుట మేలు॥ ౩౪. తే,గీ॥ అనినఁ దద్దయుఁ గిన్కతో నవుడు గఱచి యెఱచి మేపరి దొరకన్నులెఱ్ఱఁ జేసి కొలువులోపలి వారెల్ల నలుకుపూని జలదరింపంగ నవ్విభీషణునిఁ జూచి॥ ౩౫. సీ॥ ఓరి తమ్ముఁడ వయ్యునోడక దొంగచేతికిఁ ద్రాళ్ళొసంగినట్టూనియుంటి వారలమేల్కొల్పువడువునఁ బగవారిఁ గూడుకనా ప్రోలఁ గొంకు లేక మాటికి నొక పేదమానిసి నెన్నుచుఁ జీకున కెంతయుఁ జేవ యిడుచుఁ గానిరోజలుఁ దెల్పఁ గడఁగితివిపుడు నీయెదలో నిటకెల్ల నెఱుఁగఁబడియె – తే,గీ॥ నహహ నీవంటి కూళను కడఁచియింక వంగడంబెల్లఁ బాగొనర్పంగ జనున టంచు నడిదంబు వెఱికి ద్రెయంగఁ జనిన నడ్డుకొని

సోఁకువోరకు ప్రహస్తుఁడనిరే॥౩౬. క॥ ఒడయఁడతోఁబుట్టువునిటు। లడిద
ముఁగొని ప్రేయఁబోవెదకటా మఱదిరొ। కుఱుకినుకఁబూనుకొనియా। ఱ
డిఁజెంచుటనీకుమేత్తెఱంగెతలంపఁ॥౩౭. తే,గీ॥ ఇతనిపలుకులునీచెవికింపు
గాక। యుండుఁగాకేమి విననియట్లుండుటొప్పఁ। గాక తెగఁజూడఁదగునె
యిక్కడిఁదిమగఁడు। ఖేసిసిరులేలమురు వేలలిబ్బులేల॥౩౮. క॥ అని మఱలిం
చినరక్కసి। మొనగాఁడొకయింతడెందమునఁదాలిమిఁగై। కొనియుండెఁ
గుంభకర్ణుఁడు। దనమనికికిఁజనియెనిదురతమిమీఱంగ॥౩౯. తే,గీ॥ అప్పుడ్డు
సరమమగండెవనలుకనిగుడ। గట్లమారుతుపగతునిఁగాంచిపలికె। సహహా
యిపుడన్నమదిలోననడలుప్రాని। నీకుమేల్బుద్ధిగఱపుటనేరమొదవె॥౪౦.
తే,గీ॥ కనికరంబుననీచేటుగాంచనోడి। తొడరిమేల్బుద్ధిఁజెప్పినమ్రుంపఁ
జూచె। దగ్గిఁబడఁబోవుపొట్టియనమరఁబట్టి। మనుపఁబూన్వానిఁగుట్టకమానఁ
గలదె॥౪౧. క॥ మలద్రిమ్మరిగమితోరా। నెలసంద్రముదాఁటివచ్చినీకు
త్తుకచా। ల్నెలవునవుడైననెదలోఁ। దలఁపుము నామాటనల్లద్రావుడుతేఁ
డా॥౪౨. క॥ గట్టులవలెనీకొడుకులుఁ। జుట్టలుమొనగాండ్రు రాచచుక్కల
దొరపె। న్దట్టపుటలుగులఁబెనఁకువ। పట్టునఁబడునప్పుడైనఁబరికింపుమె
దఁ॥౪౩. తే,గీ॥ మేరమీఱినబలొక్కన్నమెకపుబంట్లు। మూఁగినీపూవుబోం
డ్లక్రొమ్ముడులువట్టి। యక్కజంబుగనీడ్చుచున్నప్పుడైన। నీవునాబుద్ధితలఁ
పుననిలుపుకొనుము॥౪౪. తే,గీ॥ పుడమిపుట్టువుఁగ్రమ్మఱవిడువలేక। మస
లెదవుగానియాపెరక్కసికొలంబు। మ్రింగవచ్చినమాఱటమిత్తియనుచు।
నరయనేరవునిన్నెమియందునింక॥౪౫. సీ॥ అనుటయునేయిసోఁకినగోడ్డు
చెలికానిమాడిక్కనెంతేనియుమండిపడుచు। లేచిజేజేలసూడునక్రొవ్వు
నఁగెరలుచునతనినుంకించితాఁచు। టయుసొమ్మసిలియబ్బలియుఁడువే తెప్పి
ఱివినరానినుడువులువేనవేలు। గొదుగకయాడినఁగొఱకొఱతోఁగుండవీ
నులబల్త్రొలివేల్పుమిన్న - తే,గీ॥ యన్నదనమునిక్కపట్టునకరిగెనవ్వి। భీషణుఁ
డుతల్లికడకేగిబిట్టువగచి। యన్నచేసినపనియెల్లవిన్నవించి। యాపెయాన

తిఁగైకొనియపుడెకదలి॥౪౬. క॥ నలువురుబంట్లుం దానును। వలనుగఁజని
వేఁడివెలుఁగుపంగడపుంజా। బిలిఁగాంచిదవ్వులనెసా। గిలఁబడియిట్లనియె
మొక్కుగేల్గవతోడఁ॥౪౭. సీ॥ జగములమెకిమీఁడజతలేనిమొనగాఁడక
ఱుకుసోఁకుడుసూడకావుకావు। జోగులవెలియావసోయగంబులప్రోవకని
కరంబులతావకావుకావు। మేటివేల్పులవేల్పమేల్గానంబులచాల్పకడిఁదిసిం
గిణితాల్పకావుకావు। ప్రోడలతలకట్టపున్నియంబులకొట్టకయ్యంపుపెను
దిట్టకావుకావు - తే,గీ॥ వరుసతేరులమన్నినివంగడంబు। కరమువెల
యింపఁదగునయ్యకావుకావు। గట్టుద్రిమ్మరితేనిఁజే వట్టిగొడవ। గము
లువాపినబలియుఁడకావుకావు॥౪౮. క॥ కావరపురక్కసుఁడుచేతు।
ద్రోవంబడఁదన్నివెడలఁ ద్రోయించుటచే। నీవేదరియనివచ్చితిఁ। గా
వుమునన్నిపుడు రాచకలువలతేఁడా॥౪౯. ఆ,వె॥ అనుచువేఁడుకొ
నినవిని రాగవుఁడుప్రొద్దు। చూలినెమ్మొగంబు చూచిపలికెఁ। గావుకా
వుమంచు నేవురు రక్కసు। లుఱక చేరవచ్చుచున్నవారు॥౫౦.
ఆ,వె॥ వారిచందమెల్ల నారసిరాఁదగు। వారిఁబనుపుమిపుడె కోరిమ
ఱవు। సేరుకొనెడువారిఁజేపట్టఁజనుఁగదా। వెరవెఱుంగుమేటిదొరల
కెల్ల॥౫౧. క॥ అనవుడుఁగోఁతులదొరచ। య్యనఁగొం[illegible]బంట్లనటులెయ
నిపినవారల్। చనిరక్కసిరాయనిత। మ్మునిఁబొడగనిమాటలాడిమఱుపద
లిర్పఁ॥౫౨. ఉ॥ క్రమ్మఱవచ్చియత్తెఱఁగుకల్వలదాయయనుంగుఁబ
ట్టితో। నిమ్ముగవిన్నవింపనతఁడేలికముందటనిల్చికేలుగెం। దమ్ములదోయిలిం
చుకొనితద్దయునేర్పునఁబల్కెరాచమె। త్తమ్ములమిన్ననీవిపుడుదప్పకనా
నుడువాల్కించుపుమా॥౫౩. తే,గీ॥ చాల్పుమోములచెడుగుతొవ్వేల్పుతే
ని। తమ్ముఁడువిభీషణుండనఁదనరునాతఁ। డన్నచేనొప్పివడియిందునిన్నుఁ
గొలువఁ। గోరియరుదెంచినాఁడఁటగొంకులేక॥౫౪. తే,గీ॥ దాయతోఁ
బుట్టుకటవేల్పుదాయకొలపు। పెద్దయఁటమెయిదాలుపుపిండువులను। మె
ఱుఁటుక్కరియఁటవాఁడుమిమ్ముఁగొలువ। వచ్చెతెఱఁగేమొపరికింపవల

యుండి॥ ౫౫. ఉ॥ అనునెడఁ గోనదిమ్మరిగ యాళులు గొందఱు డాసి పలికిరో। గోనముల ప్రోకలారయ దిగోపఁ జేతికి వచ్చినప్పుడే। పనిసవరింపఁ జెల్లుఁ బెఱపలుకులిఁ కేటికిఁ బంపువెట్టుఁడ। చ్చెనఁటులఁ బట్టికీటడఁచి చెప్పెర వచ్చెదము క్కుమీఱఁగన్॥ ౫౬. ఉ॥ కల్లలకెల్ల నిక్కులనఁగాఁ దగు నంజుడు దిండి కూళలి। ల్లెల్ల దెఱంగులందవిలి యే ద్రైఁ దిమ్మరుచుండు వాండ్రు మీ। రుల్లమునందు నమ్ముకొని యూరక చెల్మి యొనర్పఁ జూచుటల్। సెల్లదటన్న రాకొదమసింగము వారలఁ జూచి యిట్లనున్॥ ౫౭. ఆ,వె॥ వినుఁడు కొమ్మ మెకపు మొనగాఁడులార లో। సళుకు పూని కావుమను చు మఱువుఁ। దూఱినట్టి వారిఁ ద్రోచిపుచ్చుట నేల। తాల్పు జాబిలులకుఁ దగదుసుండి॥ ౫౮. తే,గీ॥ వేలుపులగొంగ సైదోడు వెనుకఁ దూఱి। కావుమని వేడుకొనెడిచోఁ గడఁక నితని। మనుపుట కూళపాలదిండి మన్నెగాని। పెనుపుఁ జేవయుఁ దేజుఁ గైకొనుటసుండి॥ ౫౯. క॥ కావున మీరా రాన్నెత్తురు। ద్రావుడు వంగడపుఁ గడలి తామర దాయ। న్వే వేగఁ దెండు నేఁడ। ద్దీవికి దొరఁ జేసి యనుతుఁ దిరమొప్పారన్॥ ౬౦. క॥ అనుటయు మల దిమ్మరిరా। యనిపంపున బంట్లు గొందఱర్మిలిఁ జనిగొ। బ్బున రక్కసి మిన్నందో। డ్కొని తెచ్చిన వచ్చి యూతఁడు గడుం బత్తిక॥ ౬౧. తే,గీ॥ రాచముక్కంటి యడుగుల ప్రాలి పెక్కు। చందములఁ గొనియాడి యా సామికిట్టు। లని యెనో వేల్పనలువలో నైన వేల్పు। దొరలు గనలేని నీ హజ్జ దోయి గంటి॥ ౬౨. క॥ తులువలు గొందఱు నిన్నదిఁ। దలఁపరు నెఱదంట లెల్లఁ దమి నీ యడుగుల్। గలమునఁ బుట్టువు మున్నీ। రలరఁగ దరి ముట్టఁగడతు రన్నిటి తేఁడా॥ ౬౩. రగడ॥ సిరియుఁ బంటవలంతి యుం దమిఁ జేరి చేరికనడుగు లొత్తఁగఁ। బొరిఁ బొరి న్వెలమఃద్దు మోమునఁ బూపనవ్వులు మొలక లెత్తఁగ। జెలువెసంగఁ బయింగడాని పసిండి దుప్పటి తళుకులీనఁగ। దలను రతనపు బొమిడికము తొగదాయతో బలువాదు పూనఁగ। వెడఁద తామర కెంపు లోమ్మున వేమఱుం గొనబారి ప్రేలఁగ। గుడుసు వాలును జిందము న్పైను గుదియ దమ్మి యఱఁ గేలఁ గ్రాలఁగ। తొలు మొగు

త్తెగ దెగడు నెమ్మెయి తోరపుం జిగి కడలఁ గప్పఁగ। వలపు గులుకుచు నొసలిపై పిడు వాలు కస్తురి రేక యొప్పఁగ। మొసలి వాసును బోఁగు రంగులు మురువుఁ జెక్కులపై మెలంగఁగఁ। బొసఁగఁ జేతుల పాఁప మేపుడు పులుఁగు కల్మురువుల్ సెలంగఁగఁ। బాలసంద్రములోన నిద్దపు పడగదాలుపు రాచసెజ్జను। వేలుపుం జడదారి పాటలు వించుఁ బండుకయుండి బోజ్జను। జగములన్నియు నినిచి నెమ్మిని సాకుచుండుక డిందివేలుప। చిగురుకై దువు జోదుతోనెనఁ జేయఁ బోలెన్నటి మేను తాలుప। పంటపై దలి కొఱకుజే జేన్బలసి వేఁడినఁ జాల్పు తేరుల। పంటగిమునఁ బుట్టి సోఁకుఁ బుదలిరు బోఁడినడంచి పోరుల। పేచ్చు మీఱిన పంచి జబ్బల యొఱచి బోనపు బంటు దేఱిచి। మెచ్చుగా జడదారి యాదల విఱిన్న జన్నము నిండఁ గూరిచి। చట్టుదొయ్యలిఁ జేసి బూచుల సామి విల్లును వాడి సోరుల। తిట్టయగు చాల్పేరి నాడెపుఁ దెఱవఁ గైకొని రాచబారుండ। గడిమిఁ దిగ సత మాఱులడఁచి నగండ్రుగొడ్డలి తాల్పుఁ బైకొని। కడిఁదిలా విదియంచు నెల్లరుగాంచి మెచ్చఁగ గెల్పుసేకొని। యప్పయానతి పూని కానల కరిగి తపసుల వెఱపుదీఱిచి। సుప్పనాతిని ముక్కు సెవులును సోరిఁది గోసి గొఱఁతఁ జేరిచి। ఖరుని పీఁచమడంచి కల్ల మెకంబు నొక్క వెడందతూపున। మఱియ లోనరి చిపక్కి తేనికి ముత్తిసతముగ నొసఁగియే పు వాలిఁ ద్రెళ్లఁగ నేసి సత వార్ధ్వముల దేవర పట్టిఁ గూరిమి। నేలిడాఁటులనరుగు మెకముల నేర్పి కూర్పుక వచ్చి పేరిమిఁ। బొలసు మేపరి తేని నడఁపఁగఁ బూని చెలఁగెడు రాచరేనుఁగ। యెలసి నీ నెఱగొనములన్నియు నెన్న నేరితరంబు జానుగ। మీను తాఁ బేల్పుం దిమానిసి మెకము గిడ్డయు నేలవేల్పును। గోనదిమ్మరి మూఁకఁ గూరుచున్న నీవును తాడితాల్పును। మ్రానిలోఁ బొడకట్టు దిట్టయు మావు నెక్కు జగాము గండును। లోను గాఁ బలురూపులూని వెలుంగు దయ్యము వేల్పు పిండును। నిక్కువంబుగ నిన్నుఁ బేరొకని వేరరని పెనుమినుకులాడఁగఁ। జక్కగా మముఁ బోఁటులెట్టుగఁ జాలుదురొకనియాడి చూడఁగఁ। బ్రొంత మినుకు కొనల్గ ముంగొని బల్మిఁ బుట్టువు కట్టుల నడిచి। రోఁత కాపురమునకు వే

సరిరొక్కమెత్తికడంకఁ జూచి। చెలఁగి గాటపు తెలివి దిచ్చుటఁ జెయ్యివూ
టువు లెల్ల ప్రేలిచి । యలరిలోపలి దాయలను వెసవాఱువురో మొదలంటఁ
గూలిచి । కనుఁగొనంబడు నెల్ల జగమును గల్ల యని డెందమున నెంచుచు। నె
నసి దిటమగు లోని చూపున నెప్పుడుం దనుఁ దా నెఱాంచుచుఁ । దివిరి యొద్ది
యుఁ గోరఁ బోవక తివగ్గొ నమ్ములు సెందనీయక। తవిలి యొన్నఁడు నేనినిమ్మె
యి తాలుపులకును గీడు సేయక। పుడమి పైఁ దనయందు నెల్లెడఁ బున్నియపు
చందము లెవ్వామిగ। నడరనడ రెడు జోగి చేరువ నండఁ బాయక యుండు సామి
గ । కడలి పుడమియు నాకసంబును గట్టు జెట్లును నీరువాములు । గడలి వె
న్నయు వేఁడి వేలుపు గాడ్పు నగ్గియు నెల్ల గాములుఁ। జిలువ రాయఁడు ప్రొద్దు
చూలియు జింక తాల్పును వేల్పు పెద్దయు । వెలిహుమాయి వజీరుఁడుం గరి
వేల్పు నీవె యటంచుఁ దద్దయు । నెలమిఁ దలఁపున నిల్పి సారెకు నెంతు నర్మిలి న
న్నుఁ బ్రోవుము । పలు దొసంగుల వాపి తూళల శూలఁ జిక్కఁగనీక కావు
ము॥ ౬౪. తే,గీ॥ అనుచుఁ బొగడినఁ దద్దయు నలరి రాచ । యంచ మున్నీటి
నీరు దెప్పించి యపుడె। పైఁ జిలికించి దీవికి ఱేనిఁ జేసి। యతనిన ఱలేని నెయ్యు
మొప్పారఁ జూచి॥ ౬౫. క॥ పొలమే పరివంగడపుం। దెలిడాలు మెకంబనె
మ్మదినీ దీవింగల పెద్దలె తెఱఁగును మూఁ। కలకొలఁది యు నేర్పఱించి క్రన్న
నఁ జెపుమా॥ ౬౬. తే,గీ॥ అనుడు రాచూలి కతఁడిట్టులనియెఁ దండ్రి । తె
లియ నాలింపు మిపుడు మా దీవిలోని । వేల్పు గొంగల తెఱఁగును జాల్పుత
లల । రక్కసునిదిట మెఱఁగింతు నిక్కవముగ ॥ ౬౭. తే,గీ ॥ నలువ
నలరించి కొలఁది యొనర్పరాని । మెప్పు లెన్నేనిఁ జేకొని మేటియగుచు । జ
గములన్నియు గెలిచిన జగమగండు । రావణుం డొప్పు నెన లేని తవిటోఁడు॥ ౬౮.
క ॥ జన్నంపు దిండిదొరలన్ । మున్నటికంబాఱఁదోలి ముజ్జగములు చే। కొ
న్న నెఱబిరుదు రావణు । కన్నంబలి యుండు కుంభకర్ణుఁడు దనరున్॥ ౬౯.
చ॥ తునుమగ రాని జోళ్లు నొక తూరియు వమ్మయి పోని తూపులున్। మిను విసు
వున్నడిందెగడి మీటెడి మావుఁ లొజ్జగా నిబ । ల్గొనలను దొడ్డసింగిణులు

దూకొని వెన్కఁ రాని బీరమున్। బొనరఁగ పేల్పుగొంగ త్రొలి బొట్టెఁ గు యిం
ద్రజితుండు దాఁ బిలున్॥ ౭౦. సీ॥ రాయఁడ వినుమతి కాయుండు మొదలగు
వాలు మగల్ పెక్కు వేలు రక్కసుల తేనికొడుకుల జ్జోదు లొక్కొక్కడు వేన
వేల్గాఱె సి వేలబంట్లఁ । గూడు కప్రోలి బలొక్కటలేదును గాచుకొని యేమ
ఱక వేఁడిమిని జెలఁగు। చుందు రాతనికి నెయ్యుఁడు దళవాయియునై ప్రహ
స్తుండను నట్టి జెట్టి- తే,గీ॥ బిరుదు రాణించు మఱియుఁ బెక్కు దురమునందు। వా
సి మీఱిన ప్రోడ రాకాసిబంటు। లక్క జంబుగ లెక్కలక్కెక్కు వగుచుఁ। గ్రిక్కి
ఱిసి యుందు రెన లేని యుక్కు మెఱయ॥ ౭౧. తే,గీ॥ అట్టి బల్మికి సోఁకు రాయఁ
డు నీవు। డంతిఁ జెఱఁగొని యుని చెనేనెంత మంచి। బుద్ధిఁ జెప్పిన వినక యబ్బుర
పుకినుకఁ। గెరలి వడిఁ దన్ని వెడల నూకించె నిందు॥ ౭౨. ఆ,వె॥ అనుడుఁ గినుక ని
గుడ నప్పుడె యొకి మీఁదు। దండు తోడఁ గడలి దరియ నరిగి। కట్టఁ గట్టఁ దివుకు పట్టు
నఁ జెలఁగ య। న్నీరుకుప్ప పొంగి నింగి ముట్టె॥ ౭౩. క॥ అటులుప్పొంగినఁ గని
నాఁ। గటిచాల్పే రింటివాలుగంటి మగఁడు మి। క్కుటముగు కొఱకొ ఱతోడన్।
దటుకున నవిల్లొని లకోరిదగఁ బూనుటయున్॥ ౭౪. క॥ గడగడవడఁకుచు మున్నీ। ర
డ రెడు నెమ్మేను దాల్చి యన్నెఱ జేజే। యడుగుల పైనొరఁగెం దన। యడుగస
లును జిప్ప ప్రోవునై కనఁబడఁగన్॥ ౭౫. ఆ,వె॥ అట్టులొరఁగి లేచి యమ్మగర
తనంబు। మ్రోలనిల్చి కేలుమోడ్చి పలికె। నప్పుయింతకినుక యొప్పునే మముఁ
బోఁటి। పలుచఁదనపు వారిపట్ల మీకు॥ ౭౬. క॥ సుడివడి యడలుచు బన్నము। లె
డపూపక పొడమువంత తెలియఁగఁగడులో। నుడుకుచునుండెడి వారల। మెడ
దొరలకుఁగిని యఁబోలు నే యొకిమీఁడా॥ ౭౭. క॥ మలద్రిమ్మరి మూఁకలతో।
వలన్నుగ [illegible]దుఁదరలి వచ్చుట గని లో। నలరి చెలంగితిఁ గాకెదఁ । డలఁతు నె
మీకొక్క కీడు తపసుల వింతా॥ ౭౮. సీ॥ కల్లరి జింక రక్కసియు సురులగొం
గకలు వలదాయ వంగడపుఁ దొడవ। చాల్పుబండుల మన్నతాల్పు తొల్బిడ్డఁడ
చెట్టు ద్రిమ్మరి తేండ్ల పట్టుగొమ్మ। పొలదిండి పిండు చిల్వ లపుల్గు రాయఁడ చా
లు పేరింటి ప్రోయాలిమగఁడ। నేలకొన్న నఁ చోఁడి నెయ్యంపుటల్లుఁడ చట్టు

గట్టలుమెట్టుమెట్టువాఁడ. తే,గీ॥ కడిఁదిజడదారిజన్నంపుకాపుకాఁడు। ఇంక
వెనరొప్పమాతప్పులెల్లఁ జైఁచి। గట్లుచెట్లును దెప్పించి కట్టగట్టి। వేగిరమదాఁ
టిచెడుతొలివేల్పుఁబోదువు॥ ౭౯. క॥ అనిచెప్పియేల్లరాయఁడు। మునుపటి
తూపూనియుండె మురియుచు దొరయున్|దనములికిదృశ్యగుల్మం। బనిమడు
వుపఖున్నిగుడ్చియటయ్యింకించెన్॥ ౮౦. ఆ,వె॥ అంతప్రొద్దుచూలియానతిఁ
గడలకుఁ। దరులమోరమెకపుదాఁటులేగి। గట్లుచెట్లుదెచ్చికడలిపైవైచి
న।నవిమునింగిపోయెనబ్బురముగ॥ ౮౧. తే,గీ॥ మునిఁగిపోవుటఁగని డెందము
ననోకింత|సందియంబూనుచోరాచచందమామ। కడకుఁ గ్రమ్మఱవచ్చిజ
క్కరలతేఁడు। వెరవుకై వారనిట్లనివిన్నవించె॥ ౮౨. క॥ ఎకిమీఁడా విను రా
వణు|నకుఁ జెల్లెలు సంగమేలొనర్పుచుఁదనలో| నొకరెండుమేటిమీలే।రి
కిఁజిక్కకనిచ్చనిచ్చ దిమ్మరుచుంటున్॥ ౮౩. క॥ ఆచేఁపలిపుడు మీరల్।వై
చినమలలెల్ల మ్రింగివైచెఁజుమీ మా। రాచల్వ తేఁడ పదిలుఁడ। వైచెచ్చె
రనడవఁగట్టనంపుమునలున్॥ ౮౪. చ॥ అనవుడు నేలతేఁడు వెఱగందుచు
నప్పుడె కట్టఁగట్టఁబె।ల్లుననలుఁబూన్చి కోఁతులనెలుంగలగొండలు దెండటం
చుఁబం। పిననెగివారలందఱును బెల్లుగనంబడఁ గ్రేళ్లు దాఁటుచున్|జనికడ
లెల్లఁ గ్రమ్మఁ గొనిచట్టలుబిట్టుపెకల్చి వ్రేల్మిడిన్॥ ౮౫. తే,గీ॥ ప్రొద్దునిసు
వును గాడుపుబొట్టియఁడును। వేల్పురాయనిమనుమఁడు వెనుకచూపు। మె
కపుతేఁడును మొదలగు మేటిమగలు। గ్రొత్తలాగొప్పపెనుగట్టులెత్తుకొని
రి॥ ౮౬. తే,గీ॥ మఱియుఁదక్కనమ్రాను ద్రిమ్మరికడింది। మగలుదమతమపే
ర్మికిఁదగినకొలఁది। గట్లుచెట్లును గొని తెచ్చి కడలియందు। వైచుచుండిరిఱౌ
కిమీఁదుసూచిమెచ్చ॥ ౮౭. తే,గీ॥ అత్తెఱంగుననమలమనిక్కమత్తములు
గ।డంకదైవారఁ జెట్లుగొండలును దెచ్చి।వైవనాలుగునాళ్లకవ్వలఁ దిమైన।
నలుఁడు గడలికినిండారనడవఁగట్టె॥ ౮౮. ఉ॥ కట్టుటకుబ్బి రాచనెలగాముల
రాయనిపట్టిఁజూచిమీ। చెట్టుబిడారపుందొరలఁ జెచ్చెరమూఁకలతోడఁగూ
డియు।క్కట్టపయిన్నెఱిన్నడవఁగాఁబనికొల్పుముపేర్మినానతం। డట్టుతె

పౌఁజులంబిలిచియానతియిచ్చినఁబొంగి వ్రేల్మిడిన్॥ ౮౯. సీ॥ కోయటియా
ర్పుచుఁగుప్పించిదాఁటుచు నేలలువాడుచునీలలిడుచు। మెరములువైచుచు
మింటికినెగయుచుఁజప్పటల్ఫఱచుచుఁగుప్పవడుచు| నెండొరుఁగడచుచును
ఉవులుసూపుచుఁబాతరలాడుచుఁ బఱువుగొనుచు। నీటిపైనుఱుకుచునే
టుగానీఁదుచుఁ గ్రమ్మఱనడవకుదొమ్మిఁజనుచు. తే,గీ॥ బుడమియియానినవ
డుపునెడయొకింత। లేకయేకడఁజూచినలెక్కసేయ।రాక తేఁకువనక్కోఁ
తిమూఁకయెలమి। నడచిబడిబడిమున్నీరుగడచుచుండె॥ ౯౦. తే,గీ॥ అంత
కోఁతులదొరతనచెంతరాఁగ| నంగదునిమీఁదఁదమ్ముఁడువాకసంబు। కూ
ర్మిమనుమనిపైఁదానుబేర్మి నెక్క।పుడమికాపరిమేల్బంతిగడలిదాఁటె॥ ౯౧.
ఆ,వె॥ దాఁటిమున్నెపోయిదరిడిగ్గియున్నమూఁక। కలువిభీషణుండుఁగలసి
కొలువ। వేగఁదరలిదొరసువేలంబుచేరువ। పుడమిఁజొట్టుమట్టికడఁకనుం
డె॥ ౯౨. సీ॥ అటువలెసుండుటద్ధిటముగా వేగులవారలవలన రావణుఁడె
ఱింగి। కోటలుకొమ్మలుకొత్తడమ్ములుపెద్దగవఁకులునరవళ్లుగట్టిపఱిచి। కొ
డుకులదొరల ప్రెగ్గడలబందుగులనెంటరులఁ దీర్పరులదట్టముగఁగూర్చి| లె
క్కకెక్కువలగురక్కసిమూఁకలబరవసంబొనరించి పద్దెఱఁగుల. తే,గీ॥ హె
చ్చరికఁజేసివీటనెల్లెడలఁగాపు। లిడిదురంబున కేడ్తెఱఁగడఁగుచుండె। నం
తమూఁకలతో రాముఁడచటఁదరలి। లంకపైఁబోరికరిగెఁ జలంబుమెఱ
య॥ ౯౩. ఆ,వె॥ అరిగి బంట్లకెల్ల నానతియిడ వారు। గట్లు చెట్లుఁబూనికడఁ
గిరనికి।విండ్లుఁగైదువులును వెసఁబూనిరాకాసి| దొరలు వారితోడఁదొడరి
రడరి॥ ౯౪. తే,గీ॥ అపుడుకనికరములగనిమైనరాముఁ। డంగదుని డాయఁ
బిల్చినీవక్కసు|రక్కసులతేనికడకేగి యొక్కమాట| గట్టిగాఁ జెప్పిరమ్మ
నియిట్టులనియె॥ ౯౫. క॥ ముచ్చుతనంబున సీతం। దెచ్చితివిఁకనైన మేలు
తెఱఁగూనుకనీ।వచ్చి గురుబోఁడిఁ గ్రమ్మఱ।నిచ్చి కొలంబెల్లఁ బ్రోదియిడుకొ
నుమయమీ॥ ౯౬. క॥ మూఁకలుచుట్టలుకొడుకులుఁ। జాకుండు తెఱంగుఁగ
నుముసరగనటంచున్।డాకొనియెఱిఁగింపుమటు।ల్గాకుండిన మఱమొనర్పఁ

గారవమ్మునమీ॥ ౯౭. ఆ,వె॥ అనినవేల్పుతేనియనుమఁడుఁగుల్లములోనఁ। బొం
గియపుడెతరలినింగినరిగి। పొలసుదిండిమిన్నగొలువున్నబలుపేహజా। రంబు
లోననిలిచెడంబువిూఱ॥ ౯౮. చ॥ నిలిచినఁజూచిరక్కసులునివ్వెఱయా
నుచుబొబ్బరించుచు। న్వేలవెలఁబోవుచుంగడలునింగియుఁజూచుచునొర
మున్నలా। వెలయఁగలంకఁగాల్చితమునేఁదినకోఁతియెనేఁడు గ్రమ్మఱం।
గలనికివచ్చెనంచునుబికాపికలైపఱతెంచిరందఱుఁ॥ ౯౯. ఆ,వె॥ అట్లుప
ఱచువారిఁబొల్లెముగామఱ। లించిపోఁకుఁడేఁడుగొంచుగాని। కినుకతో
డనతనిఁ గనుఁగొనిబొమముడు। లదరనిట్టులనుచు నుదరిపలికె॥ ౧౦౦.
ఉ॥ ఓరివెడంగు ప్రాన్మనికియొంటరికానతలంపుమాలియి। ట్లూరకబల్లిదం
పుఁబొలమోరెపుమూఁకలలోనికెట్టుగాఁ। జేరితివెవ్వఁడంపెనినుఁజేడ్ప
డఁజేయఁదలంచియింకనీ। యూరునుబేరుఁజెప్పకొనుమున్నటులన్నియు
నంతనయ్యెడిఁ॥ ౧౦౧. క॥ మొన్ననొకకోఁతియొక్కటి। మున్నఱికన్వచ్చి
తోఁకమొదలికిముట్టఁ। మిన్నకకాల్పించుకమఱి। సన్నకసన్నందొలంగిచ
నియెంజుమ్మీ॥ ౧౦౨. క॥ అన్మాటనీవుసెవులఁది। రమ్ముగవిన్నావొలేదొర
క్కసిబంటు। గ్రమ్మకొనివానిఁజేసిన। యమ్ములుచపనుల్దలంపనచ్చెరువుగ
దా॥ ౧౦౩. ఆ,వె॥ అనినవానిఁజూచియంగదుఁడిట్లని। పలికెనించుకైనన
లుకులేక। యోరిబెరసుపొలసుటోరెంపుతేఁడనా। పలుకువినురవింతతలఁ
పుమాని॥ ౧౦౪. క॥ నినుఁబెక్కేఁడులుచెఱనుని। చినయ్యర్జునుని వేయుచే
తులువరుసం। దునిమినబలియునిగడును। కున్నఁగెలిచిన నేలతేనికూరిమి
బంటఁ॥ ౧౦౫. ఆ,వె॥ నిన్నుఁదోఁకఁజుట్టిమున్నీటఁబలుమఱు। ముంచికనిక
రంబుమించిమరల। విడిచినట్టి వానికొడుకనంగదుఁడను। వాఁడు ఱేఁడుపను
పవచ్చినాఁడ॥ ౧౦౬. క॥ మారాయఁడుననునీపై। కూరిమిచేబుద్ధిదెలుపు
కొఱకైపనిచెఁ। నేరుపరివగుచుఁదద్దయుఁ। జేరికవెలయంగనతనిఁజేరి బ్ర
తుకుమీ॥ ౧౦౭. చ॥ మొఱకుఁదనంబుపూనిజగముల్వలుచందములంగలం
చియే। ద్దెఱఁదెఱగంటిముద్దియలఁదెచ్చికడిందిగఁ బ్రోలనందఱం। జెఱ

యిడినట్లకాదలఁచిచేటొనగూడునటన్నమాటలో। నెఱుఁగకనేలఘాన్పుని
టులేటికిదెచ్చితివీవువెంగలీ॥ ౧౦౮. తే,గీ॥ జగములకునెల్లఁదల్లియైపొగ
డుగన్న। మన్నుకాన్పునునీవునుగన్నతల్లి। కైవడినిజూచుకొనవలెఁగాకయి
ట్లు। తమినిజెఱవట్టియునుచుటతగవెచెపుమ॥ ౧౦౯. క॥ పసుఁగులున్గుఱ్ఱము
లు। న్నానికములుమేలిపుందనపుఁదొడవులునా। ఱేనికిఁబన్నగసీతం। గానుక
యిడిబ్రతుకుమట్లుగాకున్నయెడఁ॥ ౧౧౦. క॥ నాడెంపుంబోటరివై। పేడె
త్తకమొగిసిరాచబెబ్బులితోఁబో। రాడుమువేలుపులందఱుఁ। జూడఁగవాల
మునఁనిలిచిప్రక్కనికడిమిఁ॥ ౧౧౧. తే,గీ॥ ఇసుక ప్రోవులుఁజుక్కలునెన్నవ
చ్చుఁ। గానిమాఱేనికడనున్నకోనమున్కి। బంట్లలెక్కింపఁబొసఁగదబ్బలియు
రింక। నిమ్ముఁగనుఁగొన్నబొందితోనిల్వనీరు॥ ౧౧౨. తే,గీ॥ మొన్ననీలంకఁ
గాలిచినట్టికోఁతి। మిన్నయును నేను వారిలోసన్నగాండ్ర। మనుచునిటువం
టికొఱగానిపనులకనుచుఁ। జుమ్మమునిర్వ్వరను ఱేఁడుపోఁకుఱేఁడ॥ ౧౧౩
క॥ వెంగలివైరాపొలఁతిం। దొంగిలితెచ్చితివిచేటుద్రోవనయోనీ। వంగడ
మద్దొరములుకుల। యింగలమునఁబడకమున్నెయిదుమిఁకనైనన్॥ ౧౧౪.
క॥ చెడుగుఁదనంబునఁబలుమఱుఁ। గడయొడయలఁదఱమినట్లుగాదాఱే
నిం। దొడరికడతేరవాతని। కడిమియొకింతైననీకుఁగనరాదుగదా॥ ౧౧౫.
ఆ,వె॥ పునుకతొల్పువిల్లుదునిమెఁదాటకఁజంపె। ఖరునిఁదేర్చెవాలిఁగడపఁ
బనిచెఁ। గల్లజింకఁజిదిమెగండ్రగొడ్డలితాల్పు। గరువమడఁచెనతనికడిమియ
సదె॥ ౧౧౬. తే,గీ॥ అనుడునంజుడుదిండిరాయండువాని। కిట్టులనిపల్కె వి
నరోరిచెట్టునట్టు। మెకపుముడికాఁడరాముని మేటితనము। సెప్పెదవు వేనవే
లునాకుఁజెవులినిండి॥ ౧౧౭. ఆ,వె॥ రాముఁడేమివేల్పురాయనికంటెను। జ
మునికంటెనీళ్లసామికంటె। మఱియుఁబేరుకలుగునుఱియతేద్రిమ్మరి। దొర
లకంటెబల్లిదుండెచెపుమ॥ ౧౧౮. చ॥ చివికినవిల్లుద్రుంచుటయుఁజేడియ
నొంచుటయుఁ నెసుళ్లనె। క్కువచలమారఁజంపుటయుఁగోఁతినిజింకనుగీట
డంచుటల్। తవిలివెడంగు ప్రాఁబుడమిదుయ్యముగెల్పుటయుందిటంబు

గా। నిద్ధియొకబంటు చెయ్వలెనిదె నెన్నఁద వేమనియంమని నిన్నుఁ గన్॥ ౧౧౯.
ఆ, వె॥ ఓరికోఁచ బంటయొక్కఁడంచు కేనియు। మగతనంబు లేక పగతుఁ జేరి। కొ
లుచుచుండి వాలి కొడుకు నంచితువలెఁ। జెప్పకొనఁగ నీకు సిగ్గుగాదె॥ ౧౨౦.
తే, గీ॥ కొలఁది మీఱిన మగఁటిమిఁ గొఱలు వాలి। యెదుటఁ జోరలేక వడిఁ బాం
చియేసినట్టి। కూళనొక బంటుగా నెన్ని కొలిచెదింకఁ। దొలఁగిచను కొల్వ మఱి
యెందు దొరలు లేరె॥ ౧౨౧. క॥ జగములు వొగడఁగ నెగడిన। జగబంటు కొమ
రుఁడవయ్యు జతనమునఁగటా। పగదీఱుపనోపవు నీ। మగతన మేమిటికిఁ దులు
వమాఱ ద్రిమ్మరిగా॥ ౧౨౨. సీ॥ అన్నయ నక్కనికరం బెన్నక మీతండ్రి నడఁ
గించి యతఁడేలు పుడమి యెల్లఁ। దలఁగక కైకొన్న తులువను బినతండ్రి యని
డెందమున నమ్మియతని చెంత। మగరాచతనము నీ తగు దనంచు మెలం గెదక
టయిదచకయైనన అదలఁపక। పడుచువాఁడవు నిన్నుఁ బొడగన్న నా మదిగడి
తంపుటక్కటికంబు వొడమె - తే, గీ॥ నహహ యింకనైనఁ జెడిపోక యదనె
ఱింగి। నమ్ముఁ గొలువుము సుగ్రీవు మడపి నీకుఁ। గొండ ద్రిమ్మరి నాఁడొనగూ
డఁ జేతు। నిపుడు వలసిన సొమ్మెల్ల నెలమి నిడుదు॥ ౧౨౩. ఆ, వె॥ అనినఁ జుక్క
పేరిన నబోఁడి కూరిమి। కొమరుఁడలిగి యోరి కూళ కాన। కానికదలింక మా
నుర నీ పాలి। దయ్యము ఱక చెఱుపఁ దలఁచినాఁడు॥ ౧౨౪. సీ॥ అనిపల్కి క్ర
మ్మఱఁ జనఁ జూచుచో వీవి తేఁడు జోదులఁ గన్ని ఱిపియదల్చు। టయు వారల
కోఁతిపయిరుల యొకిమీనిఁ బొదవిపల్లెఱఁగులఁ బోరనాతఁ। డందఱిఁ జింద
ఱవందఱగా మోఁదికొందఱిఁ జిదిమి సోఁకుడుల సామి। గొలువున్నబలు మేడ
గూలఁ దన్నికడిందినింగిన రిగి రాముని నెఱియడుగు - తే, గీ॥ దామరలఁ జేరి చా
లుపు తలలతులువ। తెఱఁగెఱింగింపసీరైదు తేర్ల తేని। కొమరుఁ డప్పన్నిలంక
పైఁ గొమ్మ మెకము। పొఁజు నప్పడె వడిలగ్గఁ బట్టఁ బనిచె॥ ౧౨౫. క॥ పనిదినఁ జని
యొక్కమ్మడిఁ। బెనఁకువతమిఁ గోనమునికి బిందంబులు కే। వునవార్చి కోట లె
క్కినఁ। గనుఁగొని రక్కసులు వారిఁ గదిసిరి కడఁకన్॥ ౧౨౬. చ॥ కదిసి వెడం
దబల్లెములఁ గైదువుల న్గజముదాళ్ల వంకుల। న్గదియల నీటెలన్సురెలఁ గోల

లగొడ్డళులం బోరింబోరి। నైదడను బున్కలెమ్ములను నెత్తుకనం జూడు క్రొ
వ్వ్రేపులన్। బ్రిదిలిక డిందిగాఁ బుడమిఁ బేర్గొన మోఁదిరి కోఁతిబంటు
లన్॥ ౧౨౭. ఉ॥ హారును గట్లుఁ జెట్లుఁ గొని వార్వము లేనుఁగులందలం
బులుం। దేరులు బొండిలంబులును తేటగు కైదువులున్ సిడంబులున్। బే
రగు కాళ్ళెల్లులును బిట్టుగఁ దుత్తుమురై పడంగడున్। బోరొనరించియ
క్కజపు బొంపునఁ గూల్చిరి ప్రాఁతవేల్పులన్॥ ౧౨౮. సీ॥ అపుడింద్ర
జిత్తుతో నంగదుఁడు ను బ్రహస్తునితోడ సుగ్రీవుఁడును నికుంభు। తో నీలుఁడు
ను గుంభుతో ధూమ్రుఁడును నరాంతకునితోఁ బనసుఁడు తపనుతోడ। నలుఁ
డును జంభుతో లలి వేగదర్శియు సారణుతోడ వృషభుఁడు జంబు। మాలితో గా
డుపు మాలియు మకరాక్షుతోడు తజాంబవంతుఁడు ను త్రిశిరు - తే, గీ॥ తోడ
శరభుఁడకంపనుతోడ కుముదుఁ। డును మహోదరుతోడ నేటుగను సేణుఁ।
డును విరూపాక్షుతోడ రాముని యనుంగు। తోడఁ బుట్టువునే తైత్రఁ దొడర
మఱియు॥ ౧౨౯. తే, గీ॥ పేరుగలజోదులొండొరుల్దారసిల్లి। మిక్కటంబుగ
నార్పులు మిన్నుముట్ట। బిట్టుగనలుచుఁ దరలక పెనఁగఁ దొడఁగి। రయ్యెడలఁ
గోఁతిదొరలు గయ్యంబునందు॥ ౧౩౦. చ॥ కఱచియుఁ గాళ్లఁ దాఁచియును
గట్టులు చెట్లులు బిట్టువైచియుం। జఱచియు గ్రుద్దియుం బిగువు సళ్లకతోఁక
లఁ జుట్టికొట్టియున్। మఱిమఱి యామునేనుఁగుల మావుల లొట్టియలంగ
డిందిగా। నుఱుము యొనరించి హెచ్చరిక నూల్కొనదేరులు పిండిసేయు
చున్॥ ౧౩౧. క॥ క్రమ్ముకొని సోఁకుజోదుల। నెమ్మెనులు పగిలి మెదడు నెత్తు
రు క్రొవ్వున్। దుమ్ములు గండలు దొరుఁగఁగ। నిమ్ములఁ జెలరేఁగి మోఁది రేచిన
కడిమిన్॥ ౧౩౨. క॥ మోఁదిన నప్పొలబోనవు। జోదులు వెండియును వాఁడి
సురియలు చెలం। గైదువుల నారసంబులఁ। బాదుకొనికలంచి యోటు
పఱచిరి వారిన్॥ ౧౩౩. తే, గీ॥ అత్తెఱంగున నిరువాగు నందుఁ గలుగు।
జోదులును బంట్లు దారొండొని ప్రక్కలేని। బలిమిఁ బోరొనరింపుచు గె
లుపు తలఁపు। నంతకంతకు నగ్గలంబగుచు నిగుడ॥ ౧౩౪ సీ॥ మో

కలుబోరలుమూపులువీఁపులు గౌనులువీనులు కాళ్లువ్రేళ్లు । చేతులువా
తులుచెక్కులు ముక్కులుప్రక్కలుపిక్కలుబరులుదరులు । పొట్టలుచట్టలు
బొమ్మలుదమ్ములు మోవులుప్రేవులుమొలలుదలలు । గుండెలుగండలు
గోళ్లునుగీళ్లునుదొడలును మెడలుతుత్తుమురుగాఁగ- తే,గీ॥ హత్తుకొని మొ
త్తులాడిపెన్నెత్తుగొలుకఁ।జూచువారలకెంతయుసొబగుమీఱ। బూరుగు
లపోలికఁబోలిచిరపోరునేల । బూదిగములును బందులుఁ బొదలియా
డ॥ ౧౩౫. తే,గీ॥ అంతఁబడమటికడలినీరారుమేను। లూను దేవరగ్రుంకిన
నుబ్బిరేయి। ద్రిమ్మరులునెట్టుద్రిమ్మరితెగలఁబొదివి।పలుదెఱంగులనొంప
నబ్బలియురలిగి॥ ౧౩౬. ఉ॥కొందఱనేలతోఁజదియఁగొట్టియుఁగొందఱఁ
గూలమొట్టియుం।గొందఱిబొండుగుల్వగులగ్రుద్ధియుఁగొందఱినోళ్లువ్రచ్చి
యుఁ దా।గొందఱిఁదోఁకత్రొక్కిఱియఁగుత్తుకలందవిలించిలాగియుం। జిం
దఱవంధ్రమైపడఁగజివ్వకడన్మడియించిరంతటన్॥౧౩౭. తే,గీ॥అందుఁబొలి
యకచిక్కియున్నట్టిసోఁకు।దొరలతోఁగూడియింద్రజితుండుదీవి। కరిగిగా
డుపుసంగడీఁడలరనొక్క।దండిప్రేలిమియొనరింపదానివలన॥౧౩౮. క॥అ
క్కజపువిండ్లుగైదువు । లెక్కుడుమెకములును దేరులెల్లులుములుకు । లై
క్కములుదొనలుబేరులు । జక్కితెగలుబొడముటయు వెసంగొని యని
కిన్॥ ౧౩౯॥ తే,గీ॥మరలనరుదెంచిమిన్నంటిమబ్బుతెగల।నడుమనెవ్వా
రికినిగనఁబడకయుండి । రాగవునిదండుపైవాఁడురవళినంప । వానగురి
యింపవారలొర్వకకలంగి॥ ౧౪౦. ఆ,వె ॥ పొదలదూఱువారుఁబుట్టల
దూఱున। నీఁగువారుఁబఱువులెత్తువారుఁ।ద్రెళ్లువారుఁబొబ్బరించువారు
ను నేలఁ।బొరలువారునైరిపొంపుదరిగి॥ ౧౪౧. తే,గీ॥ అట్టులేచక్కఁగుం
దెడుచెట్టునట్టు।మెకపుబంటులఁగనియడల్మిఱరాచ। పచ్చగన్నులమెకము
రావణునితోడఁ । బుట్టువునుడాయఁబిల్చితానిట్టులనియె॥౧౪౨. క॥ జగ
ములునెడిపోవుతఱి।నెమ్మొగులతెగల్మింటదట్టముగఁగ్రమ్మకవా। నగుఁదియు
చందమునఁజి। ఱుకగముల్గుఱినెడినదేమిగోరముచెపుమా॥౧౪౩. ఉత్సా

హ॥ అనిననాతఁడిట్టులనియెనయ్యవినుముసోఁకురా । యనియనుంగుగొ
మరుఁడగ్గినలరఁజేసిమేటితే । గ్లునుగడిందియేనుఁగులును లొట్టియలును
మావులుం । దొనలువిండ్లునతనికతన దొరకినం జెలంగుచున్ ॥ ౧౪౪.
మత్తకోకిల॥ నీరుతాలుపుచాల్పులోపల నెమ్మిఁదూఱిమెఱుంగువాల్ । నా
రసంబులుదండుపైజతనంబుగాఁబఱగించుచే। వారికెంగనరాకయుక్కున
వ్రాలిక్రాలుచునున్నవాఁ । డారయంగడుబల్లిదుండితఁడన్నినేలలరా
యఁడా॥౧౪౫. పంచచామరము॥అనంగొఱంతలేనికిన్కనక్కడిందిజోదు
గ్రన్ననంబెడంగువింటవాలునారసంబులూనియే। పునంజెలంగినింగిమొ
ల్లుఁ బొల్పరంగడంగియే । సినన్ లకోరియొక్కపైనఁజెందదయ్యెవాని
పైన్॥ ౧౪౬. తే,గీ॥ అంచులకుఁజాలసందియంబందితొఁడు।వీనిఁదెగటా
ర్పదండనివేగగఱఁడు । వృషభుఁడంగదుఁడీఁదయర్మిలినినుంగు । నలుఁడు
మొదలగుబలియురఁబిలిచిపనిచె॥ ౧౪౭. క॥ పనిచిననబ్బిరుదుమగలు। వ్వాను
తెరువుననెగసియుద్ధవిడిఁజనుచోన । చ్చెనఁటితొలివేల్పుగడుఁబె। ల్లునఁ
బైపైఁజికిలివాల్మలుమలునిగుడ్చెన్॥ ౧౪౮. భుజంగప్రయాతము॥ నిగు
డ్చంజొరన్లేకనేర్చేదియవ్వా । ల్మగల్ గ్రమ్మఱవ్వ్రాలిమత్తేనిమెట్టున్।
జిగుర్లొంతగానిల్పిచేడ్పాటులన్బి। ట్టుగాఁగుందుచోఁ సోఁకుఁడున్దల్వయా
లోన్॥ ౧౪౯. తోటకము॥ కొంచకనాల్కలుగోయుచుమంటల్।నించు
చునింగియునేలయునెల్లన్ । ముంచుకబుస్సనమ్రోఁగుచువాఁడి।న్మించిన
పాములమేల్పిలుకేసెన్ ॥ ౧౫౦. తే,గీ ॥ ఏయుటయుఁబాఁపగములుపె
క్కేసియగుచుఁ। గ్రమ్మిరామునినాతనితమ్ముగుఱ్ఱ। నెల్లమూఁకలబిగఁబట్టి
యుడినకుడమిఁ।ద్రెళ్లియందఱునొగిసొమ్మసిల్లిరపుడు॥ ౧౫౧. ఆ,వె॥ప
గయడంగెనంచుమిగులడెందములోన।నలరివేల్పురాచగెలుపుకాఁడు। దీవి
కేగిగెలుపుతెఱఁగెల్లఁదండ్రికిఁ।దెలియఁజెప్పెమొలమినెలయఁజేసె॥౧౫౨.
క ॥ అంతనచ్చటరాముఁడుగొంతవడికిఁ । గన్నుగవవిచ్చితోఁబుట్టువు
న్నతెఱఁగుఁ । జూచితద్దయువనటలస్రుక్కుచున్న । యెడలనాతేనిచెం

తమఁగడిఁదివిమీఁద ॥ ౧౫౩. సీ ॥ విన్నగేళ్లౌజాలి వెలఁదినీర్నిని బినవసిఁ
డిజారీచెంబుపసపాసంగ । మేపూఁత వెలిబూదిమిసిమి యంటి వెలుంగు
నిద్దంపుటలఁతిజన్నిదములసర । నునుగోళ్ల తెలిచాయనెనసి తళ్కులు గు
ల్కు పటికంపుసరములు బాళిమీఁదఁ । బూపతామరవిందుఁబోల్పనీడై త
గుగడితంపునిడుదకెంజడలువజల – తే,గీ ॥ వానకొనతఱిమబ్బుచేర్వల
నుదెగడు । మేననాఁడెంపుటిత్తితోల్జానెసంగ । నోరజగములయెకిమీని
పేరుసారె । గొణుగుచును వచ్చె జగడంపుఁగూటితపసి ॥ ౧౫౪. తే,గీ॥ వ
చ్చియవ్వేఁడి వేలుపువంగడంపు । నేలమొలత్రాటినిండుకుంజేటితాల్పు।
మ్రోలనిల్పి కరంబు ప్రేముడిదలిర్ప । వెరవుతోఁబలెకెఁ గేలుదామరలు
మొగిచి॥ ౧౫౫. కమలవిలసితము॥ జగములయొడయఁడచదువులుమూఁ
డుఁ—। దగిలినకడఁకవొదలనిను జేజేల్ । మునుగరికి మొదలగు ముదుకఁడవం
చుఁ । బొగడెడుఁగదగొనబుగఁబలువారుఁ॥ ౧౫౬. స్వాగతము॥ మే
రలేనిపలుమేనులుఁబేరుల్ । సారెఁబూను నెఱజాణలమిన్నం। గోరినిచ్చలు
నుగొల్తురునిన్నుం।దోరమైనమదితోజడదాగుల్ ॥౧౫౭. స్రగ్విణి ॥ చీమ
లుందోమలుం జెట్టులుంగట్టులుం। బాములుంబుల్గులుంబందులుంజేఁపలుం।
గాములున్వేల్పులుంగల్గు మేతాల్పులు । న్వేమఱుంబల్లిదా నీవెకా నెన్న
దీఁ॥౧౫౮. తే,గీ॥ వాసిదయ్యాలనీవెవెయ్యేసియైన । తలలుఁ జేతులుఁగ
న్నులజ్జలునుగలిగి। యలరలాడి తెడుమగవాఁడవగుచు నేల। యల్లనాగుదు
వనిమిన్కులెన్నఁగడవె॥ ౧౫౯. తే,గీ॥తలఁపనివ్వరిముంటిచందమునమి
గులఁ। గొంచెమై కప్పమొగులలో మించుఁదీవ। పోల్కిమెఱయుచుఁబెచ్చనై
పొలుచుతేజు। నీవకదనిక్కముగ మేటి నేలతేఁడ ॥ ౧౬౦. దండకము॥ అరిది
బిరుదానీవు రాయంచతేజీవజీరుండవై చుట్టు వాల్దాల్పవై మెట్టు విన్వేల్ప
వై తీవితోముజ్జగంబెల్లఁబుట్టించుచుం బ్రోచుచుం ద్రుంచుచున్ నీవె జాబిల్లి
వై ప్రొద్దవై యుద్దిగా రేవగళ్లన్నెఱిం జేయుచుం దుంత పెక్కేంబు రా
యండవై పున్నియంబుల్గొలల్నిచ్చలుం బందిమెక్కింపుచుం దూర్పునాడే

లుమనీఁడవై వానచేఁబంటలొందింపుచున్ వంట నెమ్మోములన్దంటవై వం
టకర్జంబు సాగించుచున్ వెండియున్ జేయఁగాఁ గల్గుకర్జంబు లెన్నైన నఁబ
త్రూపులుంబూని కావించుచున్ మాటికిన్ బూటకంబారఁబే రాటలన్బొల్తు
వంచోరినీమాట ప్రాఁబాసవాత్మేటు లేర్పాటుగాఁ జాటఁగాఁ దేటగావీ
నులన్నాఁటియేనాఁటికిం బాయదో సామినీకీఁదలాపగ్గి నెమ్మోము రేరాయ
డుం బ్రొద్దుఁగన్నుల్ మొగుల్త్రోవ నాడెంపుమేన్వేల్పు ప్రోలట్టి క్రింద
మ్మిపూనట్టుకట్టుంచు డెందంబు జేజేల్పుజంబుల్ నిరాబారులున్వేం ద్రుక
ల్నల్వయాల్నాల్క ప్రాఁబల్కుచాత్తల్లికీల్గంటు ప్రాఁబల్కు లూర్పుం
గముల్సంద్రముల్బొజ్జమున్నజ్జ కెందామరల్వేల్పువెజ్జుల్పులుంమల్కడల్వీ
నులై యొప్పనీచొప్పగావింపఁగా నన్నియున్నీవయైయుందు వొండెద్దియు
న్నీవుగాకున్నదె చొప్పటులన్ లేదుగా పాముగా బమ్మ గుఱ్ఱంగ ముల్నీమె
యున్మేడిపంట్లుంబలెం బ్రోవులై యుండుఁబోతం ద్రినీ వెప్పుడుం మల్వలం
గాల్పఁగా సాదులం బ్రోదిగావింపఁగాఁ గోరి వేవేలవేసంబు లెంతేనియు
న్వేడబంబొప్పఁగాఁబూని రాణింతు వెట్లన్న మున్మీను మేనూని మున్నీరు
సొత్తెంచి పెన్మిన్కుచాత్తైకలింజక్కఁజక్కాడి నెత్తమ్మి పూఁజూలిను
బ్బింపవా ప్రాఁత జేజేలు దేజారఁగాఁ జేరి వేజాడలం జిడ్డు నీర్వామివేత
ర్పుచోమేటితాఁబేటిమేయి త్తినువ్వంపుకవ్వంపుగట్టూని వేల్పుంగ మింగా
వవా దేవరా క్రొవ్విమన్నఁతయుంగొంచుబల్పాఁపరాయిక్కకుం బ్రాఁకు
బంగారపుంగంటి రేద్రిమ్మరిం జన్నపుంబందివై చెందివైళంబ వాల్గొమ్ము
నంగ్రుమ్మవా గిట్టిగాఁగన్నతోల్బొట్టెని జట్టియుట్టట్టుగా బిట్టుదట్టింపుచుం
జెట్టల్కఁగొట్టుబల్గట్టు వారక్కసున్వేకసంబైన పేరుక్కుతోనుక్కగంబం
బునంబట్టిపట్టి పవాపొట్టవై నేల మూఁడజ్జలే వేడి వేజగంబాగి చాగంపు
తొల్వేలుపుం గ్రిందికిన్మట్టవా మెండు నిండార జామదగ్న్యుండవై గం
డ్రగొడ్డంటముయ్యేడుమాన్లేదిగయ్యాళిరాపిండులం జెండు బెండాడవా
సేవరాయిప్పుడిచ్చాలుపున్ గుత్తుకల్గల్గ ప్రాఁ వేలుపుంగూలుపంగోరి యూ

రై దుముండ్లెక్కు రాకల్వసంగాతికిం గూనవై పుట్టి యున్నాఁడవీవిట్టులోఁ దె
ల్వియొక్కింతయున్లేక ప్రక్కంగనిం కేలనీజక్కనై యుక్కునం గేరునప్ప
క్కారికన్ తేఁనిండలంపంగ గజ్జంబు లెన్నేనియుంజక్కనై సాగుఁ బో
మ్మంచు నెయ్యంబుతోఁ దెల్పి జేజేని రాబారియొందేనియుం బోవరాచూలి
దానప్పుడాగూడుకాన్పుం దొరం గూర్మి డెందంబున న్నిల్పుడున్ ॥ ౧౬౧.
చ॥ గడితపుటెక్కుగాడ్పులజగంబులగప్పడి తాలుమాలుగాఁ| గడలిగము
లక్కడుం దోణఁకికట్టడికట్టలు దాఁటి పాఱఁగాఁ| బుడమి గలంగ వేదలలుపూ
నెడు పాముదలంకి పాఱఁగాఁ| దడయక వచ్చె వేలుపులదారికి పాముల వేఁట
కాఁడొగిన్॥ ౧౬౨. క॥ వచ్చినఁ బోడగాంచి పెనల్ ।విచ్చుకొనిక డుందలంకి
విసదారిగము| ల్విచ్చన్మొగ్గయి కడలకు| విచ్చలవిడిఁ బఱచెఁ గట్లు వీడెం బజ
ఱున్॥ ౧౬౩. ఆ,వె॥ అపుడు పుల్గురాయఁడర్మిలిఁ బుడమికి| డిగ్గి నేలఱేని డెం
దమలరఁ| జేసి మరల మింటఁ జెచ్చెరఁ బఱతెంచె| నెలమితోడ మూఁక లెల్లఁ
బొదలె॥ ౧౬౪. ఆ,వె॥ అంతఁ బోడపు దిప్ప నెంతయుఁ గడఁకతో| జక్కదాయ
పడగసామి యబ్బ| వోడముటయును భాంగి యడవిద్రిమ్మరి జోదు| లార్పు లె
సఁగలంకకరిగిరనికి॥ ౧౬౫. క॥ అరిగినఁ గని వేగులవా| రరుదారఁగదీవి ఱేని
యండకుఁ జని వా| విరిన త్రైఱఁగెఱఁగించినఁ| గరము వగంబొందెనతఁడు కళ
వళ మొదవన్॥ ౧౬౬. ఆ,వె॥ ప్రగడపిండు నెల్లఁ బిగిపించి వింటిరే| యిట్టిక
డిఁది మీఱ రలింద్రజిత్తు| చేతి చిలువ త్రాళ్లఁ జెయువేది పాలసిన| కోఁతిబంట్లు
మరలఁగూడిరనికి॥ ౧౬౭. సీ॥ అనిపల్కి ధూమ్రాక్షుఁడను వానిదురమునక
నిచిననతఁడు లావడర మూఁక| లేనుఁగుల్గుఱ్ఱములెడపక తోడరానక్కజంబు
గఁ బైఁడియరదమెక్కి | యడవిద్రిమ్మరుల పైనడచిననిరువాగు వారును దా
ర్తొని వాఁడిమీఱఁ| బోరాడు నెడ నేచి పోలదిండి బంటులు కొండద్రిమ్మరి బం
ట్లనండగొనఁగ- తే,గీ॥ బల్లెములఁ గ్రుమ్మి నూవులుఁ బఱపి నఱికి | యేనుఁగు
లఁ దోలి మట్టించియును పగుదెల| మోఁది నెఱఁకులు వాలుటమ్ములఁ బగిల్చి| బి
ట్టు నొప్పింప నజ్జగజెట్టులలరి॥ ౧౬౮. లయగ్రాహి॥ గట్టులును జట్టులును జె

ట్టులును బట్టుకొని నెట్టుకొనిరక్కసులఁ జుట్టుముట్టుకొని బొమ్మల్ | మట్ట్రియును
దోఁకలను గట్టియును మాఱ్మోడలు పెట్టియును దట్టముగ గట్టిపగ మీఱన్| బొ
ట్టలును జట్టలును బిట్టువగిలించి పలు చెట్టలను నొంచి జముపట్టునకుఁ బోవన్| బె
ట్టిదపు నేనుఁగుల లొట్టియల దట్టువల దెట్టువలఁ గొట్టుటయుఁ గట్టలుకతో
డన్॥ ౧౬౯. క॥ నలుపుగల తావరుకన్నుల| పొలమేపరి కొమ్మ మొక పుపోటరు
లపయిన్| జెలఁగి యరదంబు వఱపుచుఁ| జలమున నెదిరించి యంపజడి మొన
రించెన్॥ ౧౭౦. క॥ ఒనరింపఁ బిచ్చలింపక| మునుకొని యయ్యడవిమనికి మొన
గాండ్రతనిం| జెనసి పెనుగట్టుఁ జెట్టును| బెనుపొదవఁ గరువ్వటయును బెగడక
వాఁడున్॥ ౧౭౧ తే,గీ॥ తేరువడిఁ జొన్పియుఁ కఁగడ తేరుఁడనుచు| వాఁడి తూ
పులు దఱుచుగా వారిమీఁద| వేయుటయు ప్రక్కకొల్తల సేయలేక| పఱవఁ
జూచినఁ గని గాడ్పుపట్టి గినిసి॥ ౧౭౨. తే,గీ॥ ఉఱువుమీఱంగ మావిమ్రాను
కటి వెఱికి| రక్కసుని పై వడెదరక యుక్కుతునియ| బలిమిమైనది యొక దొడ్డ
పాఱవాతి| తూపునఁ గడంగి నడుమ నెతునియవైచె॥ ౧౭౩. ఆ,వె॥ వైచుట
యును జింకవార్వపు జోమబి| డ్డండు వెండియును గడంగి వాని | తేరు గడపు
వాఁడు దేరును గుఱ్ఱము| ల్చదియనొక్క పెద్దచట్టువైచె॥ ౧౭౪. క॥ అటులనర
దంబువోయిన| దిటము సెడక పుడమికుఱికి దిగ్గననయ్యో | కట్టిజోదొక పెను
బడియం| దటుకునన కోఁతిమిన్న తలనోనడిచెన్॥ ౧౭౫. తే,గీ॥ అందులకుఁ
చాల నెదలోననలుక పూని | జబ్బలుబ్బంగ నక్కోఁతి బొబ్బ మొకము | కొం
డకొన తునక వేగ నొక్కటి వగిల్చి | వాని తలమీఁదఁ జదియంగ వైచి చం
పె॥ ౧౭౬. తే,గీ॥ అట్లు ధూమ్రాక్షుఁడని నీల్గినట్టి తెఱఁగు| సోఁకురాయఁ
డు వినిక్రొద్దసోలి తెలిసి| వడిన కంపనుఁడని యెడు వానిఁ బిలిచి| యచ్చెనంటులఁ
దునిమిరమ్మనుచుఁ బలికె॥ ౧౭౭. క॥ పనిచిననతఁ డెన్నిక మీఱ| తిన పాఁజులఁ
గూడుకొని నెత్తుదురమునకున్| జననచ్చోట్టుం ద్రిమ్మరి | మొనగాఁడులు
తాలవాన మొగిఁ గుర్రియుటయున్॥ ౧౭౮. క॥ మిక్కుటపు గుకొఱకొఱన|
యక్కిక్కుఁ డరదంబు వఱపియురువడిఁ దూపు| ల్పెక్కు నిగుడ్పుచు మూఁక

లనొక్కటఁ బురికొల్పవారలుకుఁ దలిర్పఁగ॥ ౧౭౯. సీ॥ తేరులువఱపియే
ద్గులఁ దూపులడరించి వడిగలమావులవైచి నటికి । యాముతేనుఁగులఁ బా
యకడీకొలిపి ప్రగ్గఁ బ్రోక్కించియును పెక్కు ప్రుఙ్గనడిచి। వంకులజముదా
ళ్లవాల్బల్లెములఁ గ్రుమ్మిపయికొని పెద్దయాటియలఁ బొడిచి। గండ్రగొడ్డం
డ్లనుకఁ జెండు బెండాడి మొనలకైదువుల బొమ్ములువగిల్చి – తే,గీ॥ మి
గులనొప్పింపఁగనలి వ్రాన్కెపుబిరుదు । లొక్క మొగివాండ్రఁ బోనీక చి
క్కఁ బట్టి। పొడిచియడిచియుఁ దాఁచియుఁ బుడమివైచి। పట్టి గ్రుద్దియుఁ గఱ
చియు నడపిరపుడు॥ ౧౮౦. ఆ,వె॥ గండుమీఱ నయ్యకంపనుఁ డతిముతిఁ। మూ
పులేసికోఁతిదొరలఁ గలఁచి। కనుపుగొట్టుచున్నఁ గనుఁగొని జగముల। యుసు
రుకందులోననులుకు నిగుడ॥ ౧౮౧. ఆ,వె॥ మోలకద్దియొక్కటి ముఱిఁబెకలిం
చియు మ్మొట్టిసోఁకుజోదుమీఁద వైచి। సదమదంబు చేసికొదుకక సింగపు। రౌద
యొనర్చె మూఁకలాదటఁ బొగడ॥ ౧౮౨. క॥ అంతట నప్పనియీరే। న్గాంతు
తలఁగయాళి వేల్పుగొంగవినిమదిం। బంతముని గుడఁగ నెంతయు। వంతను
బొకాయు ననికి వడిఁ బుచ్చుటయుఁ గా॥ ౧౮౩. సీ॥ బలుహజ్జమెపుడాఁటులు
పెలుకఁ దట్టపుటాము నీరున నేలయసలుగొనఁగ। దత్తడి డెక్కు గ్రుద్దలి వ్రక్క
లింతల నెగసిన దుమ్ము మిన్నెల్లఁ గప్ప । మెండుమీ ఱెడుబండికండుల మొఱ
పునఁ జిలువలయొకిమీఁదు దలలు ముడువ। గాలరిపోఁజు వెక్కు సపుటార్పులఁ
జంటచవువంచ కడలును జెవుడుపడఁగ– తే,గీ॥ కలుకుబడిదంపు బెడిదంపు మె
ఱుఁగుగములు। మిగులఁ జూపఱ చూడ్కి మిఱ్ఱెట్లుగొలుప। బొసఁగఁ బదినూ
ఱ్లతత్తడులు వ్రానికట్టి। పసిఁడి తేరెక్కి పోరికి బయలు వెడలె॥ ౧౮౪. ఆ,వె॥ వె
డలికోఁతి తుటుమ దొడరిన బిఱబిఱ । రెండుమొనలు బెరసి గండుమెఱ
యఁ। బోరుచున్నయెడలఁ బొలదిండి పోటరు। లడవి నెలవుబంట్లఁ గడిమినల
మి॥ ౧౮౫. చ॥ ములుకులుసిమ్మియుంగుదెలమోఁదియు నీటెలఁ గ్రుమ్మిక
త్తులం। జెలవియుమావులం బఱపి చెండియు మోములు గాల్లుడొక్కలుం। ద
లలును జేతులుం దొడలెదల్మెడలుం బరులుం బిఱుందలు । న్నలి యొనరించి

క్రొమ్మెకడునంజుడునల్లయు నుర్లఁ జేసినఁ॥ ౧౮౬. ఆ,వె॥ ఇవము సూడు
కొలపు టెకిమిగానిబంటుల । కఁ జపుమగతనంబు గడలుకొనఁగ। నార్చి తేని
కెలమిఁ గూర్చుచుఁ దూఱియా । సోఁకుమూఁకనెల్లఁ జుట్టుముట్టి॥ ౧౮౭.
ఆ,వె॥ తేరితోడఁ దేరు తేజితోఁ జేజియే । నుంగుతోడ నేన్గు ద్రుంగఁగొ
ట్టి । బంట్లఁ బల్దిఱఁగులఁ బరిమార్చి వైచినఁ । జూచి దొడ్డయొడలిసోఁకుడ
లిగి ॥ ౧౮౮. చ॥ అగదయుఁ దోలివింటగొనయంబు దవిల్చి మెఱుంగుటమ్ము
ల । బ్బిగమున గఁబూన్చి యయ్యుఱియుబంటుల నిద్దపు మేనులెల్ల వా । పిరిన
లియంగనేసి గొడివెల్ బెరయించినసైఁపనోపక । బ్బిరుమమగల్ వడిం
బఱవు వెట్టఁ దొడంగిన నంగదుండొగిఁ ॥ ౧౮౯. క॥ నిలుఁడు నిలుఁడను
చువారలఁ। బొలుపుగఁ *బెనఁకువకుమగుడఁ బురికొల్పుచున । త్తులువతొ
లి వేల్పుఁ బైకొని। బలితపు వ్రానొక్కటి మీఁదఁ బడవైచుటయుఁ॥ ౧౯౦. క॥
నొప్పివడి వాఁడు దద్దయు। నుప్పరమున ద్రవంగనార్చి యొకవాలుం దూ। పప్పా
లము ద్రిమ్మరి పయి। నుప్పున నడరింప సొమ్మగొనియుండు నెడఁ॥ ౧౯౧ సీ॥ గు
బ్బలి ద్రిమ్మరుల్గొంకలు సెట్టులుఁ బఱుకులుఁ బూనియగ్గదుసునల్ల । ద్రాపు
డుబిరుసు పైఁబోవ నాతఁడు శతవళినై దుములుకులంబనసు నేడు । తూపు
ల వృషభుని దొమ్మిదిదిలు లనలిగ వాయుసనూజుని వారసములఁ । గ్రోధనునీ
రైదుకోలలఁ బృథునిమూఁడమ్ముల గజు బదియాఱుపదుల॥ తే,గీ॥ బలులకోరు
లఁ దక్కినపాలమునకెక్కి। బంట్లనొక్కొక చిలుకునఁ బడలువడఁగఁ। జేసియా
ర్చిననంత జేజేలతేని । యనుఁగుమనుమఁడు దెప్పిఱికినుకతోడ ॥ ౧౯౨.
క॥ మాపిడిచెట్టొక్కటి పెఁ। ల్లావడరఁగఁ బెఱికియాచెనఁటియరదము। న్మా
వులు నెల్లను నుమ్ములై। పోవఁగవైచిన నతండు వాలివొనిబిగిఁ॥ ౧౯౩. చ॥ పు
డమికిదాఁటిబల్లు దియఁబుచ్చుకనెవ్వడిఁ దారబోద పైఁ। గడఁగిన వాతఁడున్న
దియఁగైకొని పైకొనె నట్టు విర్వ్వరుఁ। జెడనికడంకతోఁ గొదమసింగముల
ట్ల నెఱర్చి బోరలు । న్దొడలును వీఁపులుం దలలు నొవ్వఁగ డించిని మోఁదుఱా

* పెనకువ – పాఠాంతరము.

డుచు ॥ ౧౯౪. సీ ॥ విడిచుచుం బట్టుచుం బొడుచుచు నడచుచుం దన్ను
చు గ్రుద్దుచు దాఁటుకొనుచు । నెగయుచు మొగియుచు నేలఁ ద్రెళ్లుచుఁ గ్రిందు
మీఁదై పెనంగుచుఁ బాదుకొనుచు । నార్చుచుఁ బేర్చి వాడి యదలింపుచుఁ
గడంక నెఱపుచు బుజములు సఱుచుకొనుచు ॥ నీసడింపుచుఁ గన్నులెఱ్ఱఁ జేయు
చు బుసకొట్టుచుఁ బకపక బిట్టు నగుచు - తే,గీ ॥ నెత్తురును దుమ్ము మేనుల
హత్తుకొనఁగఁ । బెక్కు దెఱఁగులఁ బోరుచో నుక్కు మెఱసి । వాలికొడుకుఁడు
పిడికిట వాని నెత్తి । బీటలుగ గ్రుద్ది పడవైచి బిలుకుమార్చె ॥ ౧౯౫. క ॥ అత్త
ఱి నీల్గక చిక్కిన । నెత్తురు ద్రావు మలవలన నెవ్వఁడిఁ జాల్పున్ । గుత్తుకలర
క్కసుఁడు విని । మెత్తం బాటూని లోనమిగుల నడలుచున్ ॥ ౧౯౬. క ॥ నే
త్రంబు మెఱయ నపుడె ప్ర । హస్తుని రావించి బలియుఁడా యిపుడె దలఁగ
స్తి పిడఁబుడమి కానుపు । గేస్తుంగీటడఁచి రమ్మి గనినీవనుడున్ ॥ ౧౯౭. సీ ॥ వి
ను చూలి తేజీలఁ జెనయు మావులతోడ మొగిలు చెన్నొరయు నేనుఁగులతోడ ।
గట్లతో నుద్దియై క్రాలు తేరులతోడ బలిమి సూపెడు పోటుబంట్లతోడ । ముజ్జ
గంబు వడంక మ్రోఁగు బేరులతోడఁ గొమరారు బిరుదు టెక్కెములతోడఁ ।
జొంపంపు తెలి ముత్తియంపు గొడుగులతోడఁ దులకించు చికిలి కైదువులతోడ-
తే,గీ ॥ మేలి రతనంపుఁ బనిపల్లకీలతోడఁ । దోరమగు పైఁడి కాళెలతోడఁ బరుల ।
మొకపు మెకముల పై హెచ్చరికల వెడలె । నప్పుడిరు దెగ మూఁకలు నని కిఁ దొ
డరి ॥ ౧౯౮. చ ॥ విలుకులగట్లఁ గైదువులఁ జెట్టులఁ ద్రుళ్ల నెడల్లు నజ్జుగాఁ । ద
లకొని మొత్తులాడి బెడిదమ్ముగ నెత్తురు లేఱులై చనం । జలమునఁ బోరుచో
మలహాజారపు జోదులు సోఁకుమూఁకలన్ । బొలుపఱఁ జేసి యాజమున ప్రో
లికిఁ గావలియున్న తత్తఱిన్ ॥ ౧౯౯. సీ ॥ అలుక తోడఁ బ్రహస్తుఁడక్కొలజ
డిగురి యించి పౌఁజుల నెల్ల నెంచుచున్నఁ । గనుఁగొని నీలుఁడక్కఱ ముకురక్క
సువిల్లు దేరును మావులఁ దేరు నడపు । వానిని నొక తాడి మ్రానఁ జదిపినఁ బు
డమికిఁ దాఁటియప్పాలసు దిండి । తూపుల నా బిరుదు నొసలు నొప్పింపఁగ నలియ
కొక్కఁ లిసింగంబు బెద్ద- తే,గీ ॥ పడుకొకటి దెచ్చి నడునెత్తి పగుల వైచి । వానిఁ

బోర్కార్చి నెమ్మది వఱల బూది । గముల కామెత్తఁ గొనసఁగెనక్క సమ్మెసంగి । రా
వణుఁడు దద్దఱిలి బీరమ్ము హెచ్చ ॥ ౨౦౦. క ॥ పడవాళ్లఁ బిలిచి మూకల । న
డిదురమున కేగు దేరవలెనని నేమం । బడర నెఱిఁగింపు డనిపది । కడల ద్రువఁగ
బేరి త్రేయఁగాఁ జేయుటయున్ ॥ ౨౦౧. ఆ,వె ॥ తేరులందలములు దేజీలు నే
నుఁగు । లొమ్మొదలుగలుగు వానిమూఁకలెసెలర్ప । నెక్కి యుక్క జముగరక్క
సి నెఱజోదు । లెలమిఁ జేరి మ్రోలనిలిచి రంత ॥ ౨౦౨. సీ ॥ వెలలేని రతనంపు
బలుదొడవులు వెట్టి తోరంపు చికిలి కైదువులు గట్టి । పొసఁగ నొదలల సొబు
న్నెబు మిడి కమ్ములఁ బూని డాకాల గండపెండరము మర్చి । తళతళ మెఱయుపు
త్తడిపుట్టములు దాల్చి కేలము మ్మొనవాలు గీలుకొల్పి । కమ్మకస్తురి సిరిగం
దంబు మెయిఁ బూసి యర వేల్పు మ్రానుప్వు లెత్తులుని చి- తే,గీ ॥ పసిఁడి బెత్తు
లవాం డ్రిరు దెసలఁ గ్రమ్మి । హెచ్చరికల బరాబరులెనసి సేయ । పొడపు గుబ్బలి
పై ప్రొద్దుగడఁకి నెక్కు । కరణి నవ్వేలుపుల గొంగ యరదమెక్కె ॥ ౨౦౩. సీ ॥ జ
గములదిగులనిచ్చలపు మేలిమి గట్టుకుజ్ఞ వేల్పులతల గుండు గండ । ప్రావే
ల్పు మన్నిఁడ బమ్మదేవర మెప్పనెలతాల్పు కొండ పూఁనిన బలియుఁడ । జేజేల
దొరపాలి చిచ్చఱపిడుగ వెగ్గలపు దురంబుల గెలుపుకాఁడ । గడిఁది వాల్మగఁ
డ బంగరు దీవి రాయఁడ డక్కరి యొకిమీంద్ర ముక్కు గొయ్య!- తే,గీ ॥ గొనబు
టచ్చరన నబొండ్ల నను పుకాఁడ । కడమ యొదవని రీవుల నడరు ఱేఁడ । గెలుపునె
లువుమటంచు నగ్గించు బిరుదు । పద్యములు బట్లు సదువుచు బలసి చనఁగ ॥ ౨౦౪.
సీ ॥ బేరులు డోళ్లు తప్పెటలు కాళెలు పిల్లగ్రోవులు తుడుములు ఱీవి మెఱయఁ । బ
డగలు ముత్యాల గొడుగులు జల్లులు నాలవట్టములు సొంపారి మెఱయఁ । బసిఁ
డి పక్కెరల గాబాలు మానికపు జౌడోలీల మేనుంగులొలిఁ జెలఁగ । విచ్చుకై
దువులు బల్విండ్లు నీటియలూనియారుచుఁ బోటుబంట్లు గలింపఁ- తే,గీ ॥ బుడ
మిపతి యబువాఱ నల్లడలు నద్రువఁ । బెనుదుమారంబు మిన్నెల్ల బిట్టు గప్ప ।
జగములడఁగింపఁగడఁగెడు జముని మాడ్కిఁ । బొంపు రాణింపవడి నాలమ్ము
నకుఁ దరలె ॥ ౨౦౫. తే,గీ ॥ తరలి కాచూలిదంపు పైఁదారసిల్లి । మూఁక నొం

సెకవిఁడియుం జిపీఁకఁడానే| యూసియొనర్పఁగఁదొడఁగిననడవిగీము| బంట్లు
మ్రాఁకులఁ బడుకులఁ బట్టుకొనుచు ॥ ౨౦౬. క॥ దురమునకు మొనయుట
యునతఁ డరుదుగ వాల్ములు కులేసి యందఱఁ గ్రొన్నెత్తురజొత్తిల్లం జేయు
చు| నరదమువడిఁ జొన్పితఁ బిమియార్చుచు రాఁగన్॥ ౨౦౭. చ॥ కనుఁగొని
ప్రొద్దుకుఱ్ఱఁడలుక న్మలయొక్కటి రెండు చేతులం| గొనికడలన్నియుంబగులఁ
గూఁకలు వెట్టుచు వానిమీఁదఁగు| ప్పిననవి నుగ్గుగాఁ బసిఁడిపింజల మర్చిన తూ
పుతిట్టలం| దునిమిపిసాళిరక్కసుఁడు తోడనె వేల్పులు పిచ్చలింపఁగన్॥ ౨౦౮.
ఆ,వె॥ బొమ్మగాఁడి పాఱినమ్ముల నేసిన| సొమ్మవోయి మేటి కొమ్మ మొకపు|
బిదురు రాగి జుట్టుపిట్ట తాలుపువాలు| గోలఁగొంచ గట్టువోలె వ్రాలె॥ ౨౦౯.
సీ॥ వ్రాలినఁ జూచి గవయుఁడు గవాక్షుఁడు జ్యోతిర్ముఖుఁడు సుదంష్ట్రుఁడు
నలుండును| గజుఁడును వృషభుండును గనలుచు నొక్కటఁ బెను మొట్టులతని పైమొ
నసివైవ| నడుమ నే వాఁడవి వెడఁద వాతిలకోరిగుంపునఁ దునిమియెద్దురినొ
క్కొక్క| చిలుకునవడి సొమ్మసిలఁ జేసి తోడనే మూఁకలనెల్ల చీకాకుపడఁగఁ-
తే,గీ॥ మాఱనేసినఁ గాసిలి పాఱె వాగ| లురువడిని వ్రాలి రాముని యుపు సే
రి| బొబ్బరించిన నళుకెల్లఁ బోవఁ బలికి| యపుడు రాచూలి సరగ విల్లందికొను
డు॥ ౨౧౦. క॥ అన్నకు మున్నగ బలితపు| మిన్నటికిన్ లక్ష్మణుండు మొగిఁదొ
డిజేజే| మిన్నపయినడరుచోఁగని| విన్నమనుచుఁ డగ్గఱిన్ ద్రోచి వెసదానేది
రేన్॥ ౨౧౧. ఆ,వె॥ ఎదిరి తేఁకమీఁది కేఁగసినచందనేపు వాఁడు వ్రేయనొచ్చి
వాఁడి సెడక| మరలి వానినడిచి మంటికి దాఁటిన| వేల్పుగొంగసోలె వేల్పుల
లర॥ ౨౧౨. తే,గీ॥ సోలి మెల్లనె తెలిసి యాసోఁకుఱేఁడు| కోఁతితాయని
బిడికిట గ్రుద్దుటయును| బొలసు మేపరులాగ్వనప్పోటుకాఁడు| వడఁకెఁ దిగఁ
ద్రోచిసయ్యనపుడ మివ్రాలె॥ ౨౧౩. తే,గీ॥ అంతనీలుని పైఁబడి యల్లజో
దు| తేరువోనిచ్చి బలువాలు నారసములు| నిసుపనవియొద్దుకొని వానినెత్తి
తోడవు| మానికములూడ నవ్వాఁడిమగఁడు డాఁచె॥ ౨౧౪. క॥ తాఁచిన మో
మెఱవాఱఁగఁ| జూచుచు నింగలపుములికిసోఁకుడుమున్నీఁ| డా చెట్టుం ద్రిమ్మ

రి పై| వైచిన నొడలెల్లఁ గమరిపడి సొమ్మసిలెన్॥ ౨౧౫. తే,గీ॥ అట్టులొంతఁడు
పడినబిట్టార్చుకొనుచుఁ| చేరు లక్ష్మణు పైఁ దోలి దీవిరాయఁ| డేడు వెడిదంపు
వాల్తూపులేయ నతఁడు| మెఱుఁగుటమ్ములనవిదోననటికవైచి॥ ౨౧౬. క॥ త
ఱుచగు చుంబింజపింజయుఁ| గఱచుకమిడుఁగురులు సెదరఁగడు మిడుతల
చా| ల్తెఱఁగుననడరెడు చిలుకులు| గిఱిగొనఁ బఱపుటయు వాఁడు గిజగిజప
డుచున్॥ ౨౧౭. తే,గీ॥ మున్ను నెత్తమ్మిచూలి చేఁగొన్నయట్టి| సత్తియను
తూపు నిగుడింప సరగ బొమ్మ| దూఱుటయు సొమ్మసిలి రాముతోడఁబుట్టు|
వొఱఁగెఁ బుడమికిఁ గోఁతులు వెఱచిపఱవ॥ ౨౧౮. క॥ అత్తెఱఁగున సైదోడ
ని| నత్తమిలినఁ జూచి రాముఁడలుకనిగుడఁగా| నత్తొలి వేలుపుగలువల| మిత్తు
రుడా కొనికడంకమీఱఁగఁ బలికెన్॥ ౨౧౯. ఆ,వె॥ ఓరి రవళి కాఁడ యోడక
మిగులనా| కెగ్గు చేసితింక నెందుఁ దూఱఁ| గలవు నలువ వచ్చి కావఁ బూనినని
న్నుఁ| జుడిఁగిపోవనీక మడఁపువాఁడ॥ ౨౨౦. తే,గీ॥ అనినఁ దద్దయున్నలికి యొ
రైమతలల| రక్కసుఁడు రాగవుని కష్టు జక్కియైన| గాలికొమరుని పైఁ బెక్కు
వాలుతూపు| లేసె నేసినఁ గినిసియవ్వాసితేఁడు॥ ౨౨౧. సీ॥ బలితంపు క్రొ
వ్వాఁడిములుకులు సింగాణిఁ గూరిచి యరి సెవి కొనకులాగి| పొలదిండి తేని
మావులు దేరు గైదువులరదంబు సాగింపునతఁడు సిడము| గత్తలంబును త్రు
గ్గఁగా నేసి వెండియుఁ బిడుగుల కెనయైన వెడఁద తూపు| కొని బొమ్మవగు
లించి కొంకఁ జేసి కడంక నరచంద మాను వాలమ్ము వఱపి- తే,గీ॥ బొమిడికం
బులు పదియును బుడమిఁ గూల్చి| బన్నమొందింప బెగడి యప్పాలసుండు| వే
ఱొకని తేరి పైఁబడి పాఱితనదు| దీవిసొచ్చెను రాకాసి తెగలు వొగుల॥ ౨౨౨.
తే,గీ॥ ఇంత రాముఁడు దనమొనయందు సొమ్మ| సిలిన జోదుల మందుల వలన
మనుపు| కొని చెలఁగుచుండె వేల్పులగొంగ యటులఁ| బాటిచనిదీవిఁ గొలు
వుండి పంతమెలయ॥ ౨౨౩. క॥ మానిసిదిండులఁ గనుఁగొని| పూనికతోఁ గడ
వ చెవుల పోటరి నిపుడే| వేనిదుర దెలిపి పోరికి| లేనెత్తుఁడటంచు నర్మిలింబనుచు
టయున్॥ ౨౨౪. క॥ అటిముటి వారలు సనిమే| నెఱుఁగక నిద్దురలనూర్పు టేఁ

డలుగొఱలఁ గుఱువెట్టుచుఁ గొండవలె। న్వెఱఁగొప్పఁగనున్నకుండపీనుల
జోదుల్॥ ౨౨౫. క॥ కనుఁగొని పలుదెఱఁగుల దా। గొని లేపఁగ నంతఁడు గుము
రుకొని పెన్మలలాగున నెదురలక యుండినబో। రనబూరలు వేరుఁబును గరంబు చె
లంగన్॥ ౨౨౬. తే,గీ॥ గొల్లు గాఁగూఁకలిడుచు గగ్గోలు సేసి। లేవకుండిన వి
సికియాతెంకలినుప। ద్రుఘ్ఘ సుదియలఁ బిడికిళ్ల రోఁకళులను। మొత్తి బలితం
పుఁజెట్లపై నెత్తిన ఱియు॥ ౨౨౭. క॥ కఱవియుఁ జఱవియుఁ గారుల। నిఱికి
యు గుట్టములనాము ఱేనుంగులఁ బైఁ। బఱపియుఁ దాఁచియు మీసలు। వెఱికి
యు నూనియలఁ గాఁచి బిట్టు చిలికియున్॥ ౨౨౮. ఆ,వె॥ మేలుకొలుపుచున్న
మెల్ల నేయించుక। పొరలి చిన్ననల్లి పొడిచెనంచు। లేచి కూరుచుండి తెంకలఁ
జూచి మీ। రేమి వచ్చినారలిచటికనుడు॥ ౨౨౯. క॥ వారందఱుదరిఁ జేరి జో
హారులు గావించి ఱేని యానతి యెల్లం। బేరిమిని దెలిపి సంతస। మారఁగన
మ్మేటి మగని కాఁకలిదీరన్॥ ౨౩౦. తే,గీ॥ మేరమీఱిన గొఱియల మేకగము
లఁ। గొఱియపోతుల నఱికి ప్రోగులుగనిడ్డ। వెగ్గలపు పచ్చినంజుళ్లు వెట్టి సీల్లు।
దోరహత్తుగ నిడఁగడు పార మెసఁగి॥ ౨౩౧. ఆ,వె॥ అపుడెతరలి యాతఁడన్న
కడకు వచ్చి। మ్రొక్కు విడినఁ జూచి పెక్కు చంద। ములఁ బొసంగ నాడి పొల
దిండిరాయఁడు। పోటుఁగానిఁ గయ్యమునకుఁ బనిచె॥ ౨౩౨. చ॥ పని చినజంగ
సాఁచి యొకసారి యెకోటలు దాఁటి యేడ్తెఱం। జనుటయు వానిఁ జూచి పెను
సత్తియొ మిత్తియొ వచ్చెనంచు మ్రా। న్మనికివజీరులెల్ల నిడుమల్బెరయన్వ
డిఁబాఱి బాగుగా। వినురతనంపు వంగడపు వెన్నెలరాయని మబ్బు సేరి
నన్॥ ౨౩౩. తే,గీ॥ ఓడకుఁడటంచు నయ్యేకిమీఁదు వారి। సుగుడఁ బోరికిఁ బు
రికొల్పు మగతనంబు। మెఱయఁ గెంగేలవిలుగొని వఱలుచుండె। నప్పు డారక్క
సుని నోలమాసగొనక॥ ౨౩౪. తే,గీ॥ కొదమ బెబ్బులి వేలేటి పసువుమీఁద।
దాడి వెడలు తెఱంగున నెదురుల మోర। మేకపు బంటులపైఁ బేర్మి మీఱ మొనల।
వాలు ద్రిప్పుచు నడరిన వాండ్రు బెగడి॥ ౨౩౫. క॥ బలుగాలిఁ దూలు మబ్బు
తెఁగల చాడ్పునఁ బఱచుచున్నఁ గనుఁగొని యోహో। నిలుఁడు నిలుండను

చు న్వేల్పులదొర మనుమండు మరలఁ బురికొల్పుటయున్॥ ౨౩౬. ఉ॥ అని
కింగొల్లలఁ జేయ వార్నడచుచో నకుంభకర్ణుండు దా। కొనికై ముమ్మొన
కైదువన్మెఱసులున్ గ్రొవ్వుంగళాసంబులు। న్బునుకల్ నంజుడుఁ బ్రేవుల తె
మ్ములు నరంబుల్గుండెలు న్బొక్కులై। తనరన్నెత్తురు లేఱులై పఱవ మ్రుందం
జేసి పెల్లార్చుచున్॥ ౨౩౭. తే,గీ॥ ఒక్క వ్రేటున నూళ్లు వేలోలిఁ గూల। వ్రే
యుచును గాళ్లఁ జమరుచు వాయి దెఱచి। మ్రింగుచును గౌఁగిటను బిగియంగ
నొత్తి। నలియఁ జేయుచునున్న బిట్టలుకతోడ॥ ౨౩౮. క॥ చలినట్టుపట్టి బలుగు
బ్బలి యొక్కటి దెచ్చి వానిపై వ్రేయుఁడున। త్తులువ మొనవాలు చేన। బ్బలి
యుని యెదపొడిచి సొమ్మపాలుగఁ జేసెన్॥ ౨౩౯. సీ॥ అది చూచి నీలుఁడు గొ
డుకక యొక పెద్దగుల వానిపై వ్రేయనలిగి నూఱు। తునియలై పడ దాని దూ
కొని పిడికిట నాతండు వొడిచిననపుడె మఱియు। ఋషభుఁడు గవాక్షుండు శరభుఁ
డు నలుఁడును గంధమాదనుఁడును గడఁగి గొప్ప। పడుకులు మ్రాఁకులు నెడప
కవైచి నొప్పించినదలఁకక బ్బిరుసుమగఁడు - తే,గీ॥ వారి నేవురి సొమ్మవో వం
గఁబొడిచి। చూడ్కి కగపడ్డ కోఁతుల జుఱుఁగనీక। మ్రింగఁజాగినఁ దద్దయు మి
డికిపవలు। సేయు వేలుపుపట్టియచ్చెనఁటిఁ బొదివి॥ ౨౪౦. క॥ గుబ్బలి కొమ్మ
క్కటిగడు। నిబ్బరమునఁ బెఱికి యాతని న్వైచిన వాఁ। డుబ్బు సెడ కమల ద్రి
మ్మరి। బెబ్బులిపై మొనల వాలు పేర్మిన్వైచెన్॥ ౨౪౧. తే,గీ॥ వైవఁగా దుప్పు
కుట్టుఁడవ్వాలు నడుమఁ। బట్టుకొనికిన్క మ్రోఁకాలఁ బెట్టి విఱిచె। నంచులకుఁ
జాలరక్కసుఁడలిగి తమ్మి। నంటుకొమరుని సొమ్మ గొనంగ నడిచె॥ ౨౪౨.
ఆ,వె॥ అడిచియతని మూపునందిడుకొని దివి। కరుగుచున్న మంచియ త్తికొమ్మ।
మెకపు మిన్న దెలిసి మెల్లన వానివీ। నులును ముక్కు గొఱికి యెలమినరిగె॥ ౨౪౩
క॥ అరిగినఁ గనుఁగొని రక్కసుఁ। డరుదందుచు మేను రోసి యప్పుడె యనికిన్।
మరలి యొకయినుప ద్రుద్దునఁ। బరిగొని యకోఁన తెంకి బంట్లఁ జదుము
చున్॥ ౨౪౪. సీ॥ కడఁకమై వేనూఱి కెడపు బొండము లట్లఁ బెట్టిదంబుగఁ దలల్ప్రి
ల్చుకొనుచుఁ। దులకించు నించు గోలల తెఱంగున సంతసము మీఱఁ జేతులు

నములుఁ గొనుచుఁ దియ్యని క్రొవ్విరి తేనియచాటు నగొదకొని నెత్తురుల్గ్రోలుకొనుచు । బలితంపుజున్నుబిళ్లల చందమునఁ గ్రొవ్వు మెదడును నోరూరఁ ద్రెంగి కొనుచు- తే,గీ॥ మొనసి తనవారు బెఱవారు ననితలంపక । యబ్బురంబుగఁ దనకగ్గమైన వారి। నేచి పత్తుకబోఁటియ లోవైచికొనుచు। మ్రాఱుచటలేని కడిమిఁ ద్రిమ్మరుచునుండె॥ ౨౪౫. తే,గీ॥ అపుడు రాముఁడు వానిపై నడరి వింటి। నారి మొఱయించి కటుకు వాల్నారసములు । పెక్కు వఱపినఁ దలఁకక బ్బిరుదు గేల । ద్రుడ్డుద్రిప్పుచు రాచచందురునిఁ దొడరె ॥ ౨౪౬. చ॥ తొడరిన వెండియుం గినుక తో నెకిమీఁదు మెఱుంగుటమ్ములఁ గ్గడు సరి సోఁకు మిన్నమెయి గాఁడఁగ నేసిన నొచ్చియుం జలం । బడరఁగ నాతఁ డొత్తుకొని యార్చుచు రాఁగని గాడ్పుతూపు నే । వ్వడిఁ బఱగించి చేయి దెగవైచెఁ గడింది గరాముఁ డత్తఱిన్॥ ౨౪౭. సీ॥ తెగవ్రేయఁ వాఁడెద్దఁ బోగలి రెండవ చేత నొక మ్రానుగొని వచ్చుచున్నఁ జూచి । గాఁచూలి వేలుపు రాచిలుక నిగిడించి యా చెయ్యి దెగవైచి యపుడె సామి। నెలముల్కి దోయి నిచ్చలముగాఁ బఱగించి కాళ్లు రెండును ద్రుంచి కలువ దాయ । కూనతూపేసి బల్లుజ్జ లిచివరతోడి నుసైనయప్పొలదిండి మేలు- తే,గీ॥ బంటియావలపుడమిపైఁ బడఁగ నేసె । నేయుటయు రక్కసులు గొందరేగి వరుస। మత్తుకలరేఁ ద్రిమ్మ రిక త్తెఱంగు। గదిసి విసపింపగుండియ ల్పెదరి యతఁడు॥ ౨౪౮. తే,గీ॥ పలు దెఱంగులఁ జైదోడు బంటుతనము । లెన్నుకొని నేలఁ బొరలుచు నేడ్చి యేడ్చి। సొమ్మసిలి కొంతవడికిది టమ్ము మెఱయ । దెలిసి కూర్చుండి తద్దయుఁ జలమెలర్ప॥ ౨౪౯. సీ ॥ దేవాంతకుండును ద్రిశిరుండు నతికాయుఁడును నరాంతకుఁడు నాఁదనరు కూర్మి । పట్లకుఁదగ మహోపార్శ్వమహోదరుఁ దోడిడియనికిఁ బోఁదోలుటయును। వారలా ఱుగురును మేరమీఱిన మూఁకతోఁ జనికోఁతులఁ దొడరు నెడల । నిరు దెఱంగుల దండు బెరసి యుక్కున వ్రేటులాడుచోఁ జెలరేఁగి యడవి ద్రిమ్మ - తే,గీ॥ రులుగడిందిగ రేద్రిమ్మరులను జుట్టు। ముట్టి పలుచందములఁ బడఁగొట్టి శక్కి। నంపు రాయని వీఁడు నకంపి వైవఁ। జూచి

యమ్మేటిరాకాసిజోదులలిగి॥ ౨౫౦. ఆ,వె॥ కైదువుల ద్రుడ్లఁ దూపులఁ గడఁగినటికి । మోఁది గ్రుచ్చియుఁ బలుచందములఁ గలంగఁ । జేసి మూఁకలఁ జీకాఁకు సేయుచున్నఁ। గాంచి యత్తఱి నెనలేని కడిమితోడ॥ ౨౫౧ సీ॥ తెమ్మెరకుఱ్ఱఁడు త్రిశిరు దేవాంతకు నతికాయునినిదారయనుఁగు గొమరుఁడును మహోదరు నీలుఁడును వృషభుఁడు మహోపార్శ్వునిఁ దొడరి గుబ్బలులఁ జెట్లుఁ। బడుకులుఁ దఱుచుగాఁ బైవ్రేయ వాంఱ్రవిదప్పించుకొని బంటుతనము వెలయ । ద్రుడ్లనీటియలఁ గైదువులఁ దూపుల సురియల జముదాడుల నక్కఱంది- తే,గీ॥ చెట్టు ద్రిమ్మరి జోదులఁ బిట్టు నొప్పి। వెట్టుటయు వారలా సోఁకు జెట్టిమగల । దిట్టలై పట్టుకొని పడఁగొట్టి జముని । పట్టునకుఁ బంధిరిరువాగు పజఱువొగడ॥ ౨౫౨. తే,గీ ॥ అప్పుడతికాయుఁడలుకతోఁ దిప్పద్రిమ్మరులఁ బటాపంచలుగఁ దోలి బలిమి మీఱఁ। బంతితేరుల మొకిమీని పట్టి దరియ। నరద మొగిఁ జొన్పియ తనికిట్లను చుఁ బలికె॥ ౨౫౩. ఆ,వె॥ రాచబిరుదవేల్పురాయని కైనన్। గదిసి పోర నలవిగాక యుండుఁ। గోఁతిమూఁకఁ గూడ్పుకొనివచ్చి నీ బోఁటి। సన్నగాఁడు లెమరఁ జాలు టెట్లు॥ ౨౫౪. సీ॥ చివికిన ప్రాఁత విల్సిల్చుటయును బొలదిండి క్రొన్ననబోఁడిఁ జెండుటయును । లేడి నేయుటయుఁ జెల్మి యొనర్పఁ జేరిన చెలిముక్కు సెవులును జిదుముటయును। జాణికినుసురులు రావించుటయు డాఁగి కోఁతి నొక్కమ్మునఁ గూల్చుటయును। మునిమి చేలావెల్లఁ గొదపడ్డ ఖరుని ద్రుంచుటయు నీళ్లకు నడ్డువోయుటయును- తే,గీ॥ మగతనంబులు గాఁగ నీమదిఁ దలంచు। కొనికరంబును దిక్కుమిక్కుటపు సూఁడు। దెచ్చుకొంటివి గదచెడు తెఱఁగువాని। యకట నీకింక నెందువోన గుఁ జెనంటి॥ ౨౫౫. తే,గీ॥ బలిమి భరతుఁడు మును ప్రోలు వెడలఁ ద్రోయ। నడవులకుఁ జేరి యాలి గోల్పడితివిందుఁ। గాయగసరులు దిని బ్రతుకక గయాళి । పొలసుదిండులతోఁ బగపూనఁ జనునె ॥ ౨౫౬. ఆ,వె ॥ నలువకైనఁ గన్గొనఁగ రాని టక్కరి। వగుచు జోగి తెగలయందె డాఁగి। కొలముగొనము రూపుగలుగక యుండు నీ। కిట్టి రాచచిన్నెలేల యిపుడు॥ ౨౫౭. క॥ మాతండ్రికి

తనమానిసి | వైతివి గాఁపూని పేరునంతకుమును నీ | కేతఱిఁగలదు జగం
బున | నీతెఱఁగెవ్వండెఱుంగు నిక్కము సెపుమా॥ ౨౫౮. క॥ నీ
వారమనుచు నమ్మిక | తోవాలెము గొలుచు వారిదోసఁగులఁ బాలం | బో
విడిచి నిరాబారులఁ | గావించు చెనంటి వీవె కద పరికింపన్ ॥ ౨౫౯.
సీ॥ కడలి సొచ్చిన కొండయడుగున డాఁగిన నేలలోఁ దూఱిన నెఱియఁ గడచి|
వేసమూనినటుక వెలయఁజేసాపినఁ బుడమి రొమ్మల్ల నుడిగ్గ విడిచి చనిన| నడవు
లఁ జేరిన విడువక నాఁగలి పట్టిన ద్రామాని లోపల నిఱికినఁ | దట్టువ నెక్కినఁ దద్దయు
వీఁగిన మఱియు బ్రూఁపులవఱలుచున్న- తే,గీ॥ దలఁపు నీయందె నిలిపి నిచ్చ
లును వెదకు | చుండుఁగాక జుఱింగిని న్నెందునైనఁ | బోవనిత్తునె వినుము నా
పొంతనింక | సాగ నేరవు సుమ్ము నీయాగడములు ॥ ౨౬౦. తే,గీ॥ ఆనిన రా
ముఁడు వానిపైనలిగి యోరి | పాలసుఁడ కానయూరక బవరమునకుఁ | నొడరు
దువు గాక కక్షదురి త్తనుడువు లేల | యనుచు వీల్గొనఁ ఱిమ్మ యుండద్దుదగిలి॥ ౨౬౧
క॥ ఆసోఁకుజోదుఁ బైకొని | రోసంబున వింటి నారి మ్రోయించి కడు | న్వాసి
లకోరులు బడిబడి | నేసి కలంచుటయు వాఁడు హెచ్చఁగుకినుకన్ ॥ ౨౬౨
తే,గీ॥ పెక్కునెఱతూపులా రాచ బిరుదు మీఁద | వ్రేయ నతఁడవియరతా
గవిందు ములికి | కములఁదును మాడివైచినఁ గనలి రక్క | సుండు వెండియుఁగ
ఱకు తూపొండు సిమ్మె ॥ ౨౬౩. సీ ॥ చిమ్మిన నకోల యిమ్ముల జని పెను
ఱొమ్ము గాఁడుటయు రాతమ్మిదాయ | తమ్ముఁడొకించుక సొమ్మవోయి కరం
బును మ్మలించుచు లేచి యు మ్మెఱుంగు | టమ్ముగ్రొన్నెత్తురు ల్నెమ్మెయిఁ బో
రిఁబోరిఁ గ్రమ్మఁగఁ బెఱికి బీరమ్ము మెఱయ | తెమ్మెర తెలిబిలుక నెమ్మదినా
రేయి ద్రిమ్మరి బొబ్బ మెకమ్ము పైఁది- తే,గీ॥ రమ్ముగా నేయ వాఁడుగన్బొమ్మ
లదర | ఘుమ్మరపుటలుక తోఁజిల్వ సొమ్ము ములికి | గ్రమ్మ అనిగుడ్సనత్తూపు లె
మ్మె నాక | సమ్మునందంటి పెనఁ గెజగంబు బెగడ॥ ౨౬౪. తే,గీ॥ అత్తెఱంగు
నఁ బెనఁగి యయ్యమ్ముదోయి | బూదిమై రాలుటయు సోఁకు జోదు గుదియ|
తాల్పు తూపేసె నేసన దాని సపుడె | రాకొమరుఁడీఁద తూపేసి క్రమ్మఱిం

చె॥ ౨౬౫. క॥ మఱియుఁ జలంబున నిరువురు | గుఱి రొమ్ముప్పొఁగఁ బెక్కువాలు
గోలలు పైపైఁ | బఱపుచు నేత్తెఱఁ బోరెడు | తఱి నెదలోఁగినిసి రాముతమ్ముఁ
డుగడిమిన్ ॥ ౨౬౬. సీ॥ నలువతూపఁ బోసి బలిమి మైన ద్దోసకారి రక్కసు
మేలి గొనిమీఁద | నేసిన నదిమంట లెగయుచు మిడుఁగురులెసదర నొక్కుమ్మ
డిఁగఁ దియవచ్చు | చున్నఁగన్గొని వాఁడు గ్రన్ననఁ దూలద్రుడ్డులఁ బటువుకైదు
వుల నడిద | ములమరల్చినఁ బోక మొనసి నాడెంపు బొమిడికము తోఁగూడఁ
బుడమిఁబడఁగ- తే,గీ॥ వానిఁగలఁ ద్రుంచెఁ ద్రుంచినఁ గోసమునికి | విరుదులం
దఱు బొబ్బలు పెట్టుకొనుచు | జెలఁగి యాడిరి మింటఁ జేజేలు రాచ | పట్టిఁ ద
ద్దయు నగ్గించి పల్కిరంత॥ ౨౬౭. తే,గీ॥ కలనఁ బొలియక చిక్కన పాలసుదిం
డి | బంట్లు గొందఱు నెవ్వడిఁ బఱవిదీవి | తేనికి తెఱఁగెఱఁగింప మానరాని |
వ్రంతఁ గొడుకులఁ దలఁచి లోవగచు చుండె॥ ౨౬౮. ఆ,వె ॥ అప్పుడింద్రజి
తుఁడు నబ్బడెందములోన | వగవుమాంచి యగ్గివలన బమ్మ | తూపుఁ గాంచి
సరగదురమునకరుదెంచి | చదలనంటికోఁతి పదువుఁ గూల్చె॥ ౨౬౯. క॥ బలు
ములుకు లేసి కాళ్లుం | దలలుం జేతులును దొడలు నడుములు బెను తిట్టలు గాఁ
దున్ముచుఁ బలువురఁ | బొలియించి కడిందిలా వువోడమగ మఱియున్ ॥ ౨౭౦
సీ॥ క్రొవ్వాఁడి చికిలి ములుకులు పెంటఁ దోడిగి జ్యోతిర్ముఖునాఱిటద్వివిదు
మూఁట | నెలుఁగుల దొరఁబదియేనింట నలునినీరైదింట వేల్పురాయఁడి మను
మనిఁ | బ్రొద్దుచూలిని వృషభుని నీలుగజు ముప్పదేసింటఁ బనసుని నెనిమిదింట |
మైందు నేడిట గంధమాదను రెండుతొమ్మిదులఁ దక్కిన కొమ్మ మెకపు బంట్ల -
తే,గీ॥ సెల్లనొండొంట నేలపైఁ ద్రెళ్ల నేసి | నలువతూపున రాచజాబిలులఁ
దద్ద | సొమ్మఁగనఁ జేసి బిట్టార్పె నెమ్మితోడ | లంకకరుదెంచి తండ్రి కెలమి
యొనర్చె॥ ౨౭౧. తే,గీ॥ అప్పడెలుఁగుల రాయని యానతిఁగొని | గాడ్పుకొ
మరుఁడు మందుల గట్టు దెచ్చి | కోఁతిమూఁకలమని పెరాకొదమసింగ | ము
లును పేజాముగా సొమ్మ దెలిసిరంత॥ ౨౭౨. క॥ చెయ్వులపాకి రిపుఱ్ఱఁడు |
సెయిదోయి మొగిడ్చి రాచసింగము తోడన్ | దయివారు వేడ్క నిట్టుల | నిఱు

మల ద్రిమ్మరికోలఁపు నెలలరారఁ॥ ౨౭౩. చ॥ ఒడయఁడ నాదు విన్నప
ములొప్పుగ నిప్పుడెవందలంపు మీ। తడయక కుంభకర్ణుఁడు మొద్దల నాడెపు
జోదులందఱు। మడియుటఁ జేసి రావణుఁడు మార్కొని యింక దురంబొన
ర్పఁగా। వెడలఁడు లంకఁ గాల్పుటకు వేపను పందగు కోఁతిమూఁకలన్॥ ౨౭౪
ఆ,వె॥ అనిన నట్ల సేయుమని రాముఁ డానతి। యిడిన వేఁడి వేల్పుకొడుకు ప్రొద్దు
గ్రుంకనిచ్చి యొల్లకొమ్మ మెకంబులఁ। గడిఁది మీఱ లంకఁ గాల్పనంపె॥ ౨౭౫
ఉ॥ అంచిన వారలొక్క మొగి నార్పుల నెల్లకడల్ వడంకఁగాఁ। గొంచక చేతు
లంగొఱవి కోలలు పట్టుక యేగి వేపటా। పంచలు గాఁగఁ బెన్నవని పట్టులఁ గా
వలియున్న వాండ్రఁ బో। డంచిక లంక ప్రోలు తగడంకఁ దలిర్పఁగఁ జొచ్చి
వేఁడిమిన్॥ ౨౭౬. క॥ అగపడ్డ రేయి ద్రిమ్మరి। తెగలం బోసీక పట్టి తెగ
టార్పుచును। జగములకుం దిగులొదవఁగ। నొగి నెక్కుడు మెఱుపుగొం
గ యుఱిపులొసఁగుచున్॥ ౨౭౭. తే,గీ॥ పొడవాడలఁ గ్రమ్ముక మేడ
లందు। మోసలలయందును గ్రాణములనుమిద్దె। టెంక్లఁ జవికలయందె
ల్లనింగలంపు। కొఱవులడరించి వెసరవుల్ కొల్పుటయును॥ ౨౭౮.
క॥ పొగయుచు మంటలు సదలున। కెగయఁగమిడుఁగురులు సెదర నేర్తైఱన
పుడా। దుగ మొగముల వేల్పాగు। బ్బగదరికొని కాల్పఁ దొడఁగెఁ బ్రోలెల్లె
డలన్॥ ౨౭౯. సీ॥ కొలుచులు మానికంబులు మంచిగందములొక్కకలుజమ
రులు గుందనంబు। వెండియుఁ గై దువుపిండులు పల్లకీలందలమ్ములు పేడియ
ల్పంచువాలు। గద్దియలుయ్యెలల్ని ద్దియల్మేడలు చప్పరంబులు మొగసాలలిం
డ్లు। తలుపులు గవనికట్టులు తెలెల్చెంబులు పక్కెరల్తొడవులు జక్కినెలవు-
తే,గీ॥ లేనుఁగులపట్లు మొదలగు నెల్లవియును। మొగినిసతనాలుకలు సాఁచి
రగులఁగొనుచు। దంటమోముల దేవరదనివిదీఱ। బుసలుకొని మెక్కెఁ దద్ద
యబ్బురము గాఁగ॥ ౨౮౦. సీ॥ అప్పుడుగడలేని యలజడిఁ బడి తలల్విడి యా
డవడిఁ బర్వులిడెడు వారు। క్రూనలము దుసల్లఁగా నకనెమకుచు నగ్గికగ్గంబ
యి ముగ్గు వారలిఁక నేమి సేయుద మెక్కడి కేగుద మనిచాలవగపుతో నడలు

వారు। ముంగిళ్లసందుల మూలలఁ గొందుల నెడలేక మంటల నెనయువారు-
తే,గీ॥ పొగయ సెగలును దమ్ము వేపొదివికొనిన। దట్టమగు చిచ్చులోపలఁ దెట్టు
వలుగ। గ్రెల్లువారును రావణుఁ దిట్టువారు। నగుచు రక్కసులిడుమల నడలిరొ
కట॥ ౨౮౧. ఆ,వె॥ అట్లు ప్రోలు గాల్చి యడవిద్రిమ్మరులెల్లఁ। గోటగవనులందుఁ
గూడి పోఁడు। మగని నెచటఁ గన్న మడియించుచున్నచో। జంటపదిబుజము
లబంటు గినిసి॥ ౨౮౨. తే,గీ॥ కుంభకర్ణుని కొడుకులఁ గుంభుఁడును ని। కుంభుఁడ
నువాండ్రఁ బిలిచి యాకోఁతి పదువు। దునిమి రండని పనుప నత్తులువ తొంటి। వే
ల్పుగొమరులు మగఁటిమి విప్పమీఱ॥ ౨౮౩. క॥ మీసలు దువ్వుచును డగని।
రోసంబునఁ దేరులెక్కి ప్రోడలయి నరా। కాసివజీరులు గొందఱి। బాసటఁ గొ
నినడ్డైఱఁగుల పొఁజులు గొలువన్॥ ౨౮౪. క॥ ఓలిమెయిఁ దెల్లడాలు మె।
కాలిట్టులమీఁదనడరు కైవడినపుడే। యాలమునకుఁ జనుటయుఁ దొలి। వేలు
పులకోఁతిగముల వెసఁగనికినుకన్॥ ౨౮౫. ఆ,వె॥ ఓరికోఁతిమూకలారకా
ఱడవులఁ। దూఱి కాయగసరు లేఱుక తిని। బ్రదుక లేక రాచగుదియతోఁ బో
ర్తొనిపొలసు దిండ్ల నెదిరిపోరఁ దగునె॥ ౨౮౬. ఆ,వె॥ అలినప్పగించి నంతటఁ
బోకమి। మ్మప్పగింపఁ దెచ్చె నఱదలంచి। రాచవాని నమ్మరాదను మాటమీ। రె
ఱుఁగరై తిరింక నేమి గలదు॥ ౨౮౭. సీ॥ చివచివనెగఁ బ్రాఁకఁ జెఱుత మ్రాఁ
కులు గావు పొగరు సేనుఁగుగున్న తెగలుగాని। కూడియాడుకొనంగ లేడి
కూనలు గావు వడిగల మేటి తత్తడులుగాని। చెలఁగి గంతులిడంగఁ బొలముగు
ట్టలు గావు తలరుపుత్తడియరదములు గాని। యుఱికి డాఁటులుగొన నూటవా
గులు గావు కఱకునంజుడు దిండిగములు గాని- తే,గీ॥ పొదవి యాలింపఁ బులుఁ
గును గ్రొద్దులుగావు। కడిఁది సింగాణి బెడఁగు చప్పుడులు గాని। కోఁతులెచ్చ
టజగడంపు చేఁతలెచట। పగ్గెలటు పెట్టితిన్నఁగఁ బాఱి చనుఁడు॥ ౨౮౮. సీ॥ అ
నిపలికి కేవున నార్చియొక్కుమ్మడిఁ గదలి రొండొరు మీఱి పొదఁడు పొదఁ
డు। బలిమి మైఁ బొదువుఁడు పట్టుఁడు కొట్టుఁడం చేర్తైఱఁ దొడరి యరొయ్యఱచి
దిండ్లు। సబిడీల వంకుల జముదాళ్ల తోఁ జేవ ద్రుడ్డుల బటువు కై దువుల నడిద।

ములఁగల్లెములనీటియలసెలగత్తులగుదియలఁదూపులగొడ్డళులను-తే,గీ॥జెం
డుబెండాడికండలుగుండియలును। గ్రొవ్వునెత్తురుమెదడుప్రేగులునఱ్ఱ
మ్ము|లెమ్ములును నేలఁబొరలంగఁగొమ్మమెకపు। పిండునెంచిరి జేజేలు బెగ
డిపఱవ॥ ౨౮౯. ఉ॥ అప్పుడుతిప్పద్రిమ్మరిగయాళులుసెట్టులుగట్టుఁజట్టు
లుం|గుప్పలుగాఁగరువ్వియునుగ్రుద్దియుఁదాఁచియుగోళ్లవ్రచ్చియుం। డె
ప్పరమైనయుక్కలఁగడిందిగరక్కసిబంట్లనెక్కనిఁ।దప్పిచనంగనీకగుదె
తాలుప్రోలికిఁదోలిరోలిగన్॥ ౨౯౦. క॥మరియుఁబ్రజంఘునిఁగ్రోధను।
నురుమాడెన్వాలికొడుకునూల్కనికడిమిన్। వెరవొప్పశోణితాక్షునిఁ।
బరిమార్చెన్ద్వివిదుఁడెల్లపాఁజులువొగడన్॥ ౨౯౧. ఆ,వె॥అట్టులడరుచు
న్నచెట్టుద్రిమ్మరులపైఁ।గినిసికుంభుఁడనికిమొనసిపెద్ద। కొండవంటివింట
గొనయిమెక్కించిన।ల్గడలునఱ్ఱువబొబ్బయిడికడంగి॥ ౨౯౨. క॥గాలికవ
ణంపుమేపుడు।చాలుపులంబోలితరకసంబుననొఱపూ। న్మైలియపరంజిపిం
జల।వాలారుందూపులుఱకవామిగనేసెన్॥ ౨౯౩. క॥ పయుటగనుఁగొని
ద్వివిదుఁడు।పాయనిరోసముననెక్కపడుకావేల్పుం। దాయపయింబడ
వైచుట।కైయెత్తినవాఁడుదోనెయదిదునుమాడెన్॥ ౨౯౪. క॥ తునుమా
డియొక్క నెఱతూ।పుననాతనిబోరయుచ్చిపోనేసినఁగ్ర। న్ననసేలనెరఁ
గెనటులూరఁ।గినఁదోఁబుట్టువునుజూచికినుకదలిర్పన్॥ ౨౯౫. తే,గీ॥ మైం
దుఁడురువడియొకపెద్దమ్రాఁకువెఱికి। పొలసుమేపరినేయనప్పొటుకాఁ
డు। నెయ్యిసోఁకినగాడుపునెయ్యునట్లు| మండియొకకోలనాతనిఁబండఁబె
ట్టె॥ ౨౯౬. క॥మామలపాటుగనుంగొని| తామదిలోఁగుందిగట్లద్ధాయకొ
మరుఁడెం।తోమగఁటిమినెదురుడువాఁ। డామెసఁగఁగఁబలుఁజలుకులనా
తనినెంచెన్॥ ౨౯౭. తే,గీ॥అంతఁగొందఱుకోఁతిబంట్లత్తెఱంగు। రాముక
డకేగితెలుపనారాచమిన్న। మోరతెల్పుమెకపుతేఁడుమొదలుగల్గు। బల్లి
దులనేర్చిపోరికిఁబనుపుటయును॥ ౨౯౮. క॥మ్రాఁకులుఁబడుకులుఁగైకొని।
వీఁకంజనివారుమిగులవెఱఁగొప్పఁగడుం।గూఁకలొసఁగుచుమనతనిన్। దాఁ

కిననబ్బిరుదుమగఁడుదరలనికడిమిన్॥ ౨౯౯. తే,గీ॥ వారినందఱిబెడిదంపు
వాఁడివార।సములనోనేసితఱిమినజగముకన్ను। కొమరుఁడాకుంభకర్ణుని
కొడుకుఁదొడిరి।మలలుఁజెట్లులుఁబడుకులుఁజెలఁగివైచె॥ ౩౦౦. తే,గీ॥ వై
చుటయువాఁడునడుమనవానినెల్లఁ। దునిమివేండ్రంపుమొనవాఁడితూ
పుగములు।కోఁతిరాయనిపైఁబెల్లుగురియనతఁడు। వానిసింగాణిముఱియ
లుగానెనర్చె॥ ౩౦౧. సీ॥అందములకలిగివాఁడరదంబుడిగివడిఁబఱతెంచిసు
గ్రీవుఁబట్టుకొనిన। నిరువురునపుడామఏనుఁగుగున్నలపోలికఁదారొక్కని
పొంపుగదుర| నడుగులతాఁకునఁబుడమిగ్రక్కదలనార్పులఁదమ్మికానుపు
గ్రుళ్లువగుల। గడితంపుదుమ్మునఁగడలిపట్టుగలంగనూర్పులమొగులజాలొ
దిగిపఱవ-తే,గీ॥బలుదెఱంగులఁబోరుచోఁగలువదాయ।పట్టియారక్కసు
నిజిక్కఁబట్టిఱొమ్ము।మట్టిపిడికిటఁబొడిచిననిట్టునట్టు। గదలనేరకయొసురు
లువదలిచనియె॥ ౩౦౨. క॥ఆంతనికుంభుండెంతయుఁ।బంతంబుననిసుపకట్లబ
ల్గుదియఁగడున్।వింతగఁద్రిప్పుకొనుచుహనుఁ। మంతునెదిరియతనిబోరమ
సలకమోఁదెన్॥ ౩౦౩. ఆ,వె॥ మోఁదుటయునుగాడ్పుగాదిలిక్కజ్జని। య
ద్దిసోఁకిగుదియముక్కలయ్యె। నపుడుసోఁకుబంటునలమిపట్టుకనల్ల। గ్ర
క్కఁబొడిచెనడరియుక్కజోదు॥ ౩౦౪. చ॥ పొడిచినమొగ్గియప్పాలసుబో
నపుమేటిమగండుబీరమే। ర్పడవడిలేచికోఁతిదొరఁబట్టుకబిట్టుగలంపనా
తఁడ।గ్గడుసరిరక్కసుంబొదివిశౌలునుగేలుఁగదల్పనీకబ। ల్విడిఁబడఁద్రో
చిత్రొక్కిసరవిందలద్రుంచెఁజలంబెలర్పఁగన్॥ ౩౦౫. క॥అయ్యెడఁగొం
డఱురక్కసు। లొయ్యనపఱతెంచిసోఁకుటొడయనిఁగనియ। క్కయ్యంపు
తెఱఁగుసెప్పిన।నయ్యకిమీఁదుఱకయడలియాఱనికినుకన్॥ ౩౦౬. తే,గీ॥ఖ
రునికొడుకైనమకరాక్షుఁగదియఁబిలిచి| నీవునీమూఁకతోఁగూడిరేవినేగి।
నేఁడురాచూలులనుగోన నెలవుబంట్లఁ। జెనసివైళంబ రూపఱఁజేసిర
మ్ము॥ ౩౦౭. క॥అనిపనిచినమూఁకలతోఁ। బనివినియజ్జోదుకోఁతిపాఁజుల
పైడా। కొనికినుకనిగుడఁదూపుల। పెనుజడియొనరింపవారుఁబెంపలరా

రణ్॥ ౩౦౮. తే,గీ॥ కోలఁదిమిఱినమ్రాఁకులుమలలుఁ బాలుఁ। బూనియడిచినరక్కసపోటరులును । గైదువులువిండ్లుగైకొనికదిసిరట్టు । తిరుదెఱంగులమూఁకలు నేలమిఁబెరసి॥ ౩౦౯. క॥ మేనులు నలినలిగాఁగం। బీనుఁగుపెంటలుగఁగడిమిఁ బెనఁగెడు నెడన। కోక్కనబిడారపుబంటులు। మానక రాకాసి తెగలమడియించుటయుఁ॥ ౩౧౦. సీ॥ కన్నులనిప్పుకల్ గ్రమ్ముచు మువ్వన్నెమెకమిల్లఁగదియుపోలికల మొసలి । కన్నులరాకాసి మిన్నకోనమెకంపుగుంపులదార్కొనియంపవాన । గురిసియీటెలఁ గ్రుచ్చి గుదియలమోఁదియడిదములగొడ్డండ్లఁ జదియనఱికి। సురియలఁ బొడిచి నజ్జుగనొడళ్లెల్లను జెండాడి చీకాఁకుచేసి కలఁచి- తే,గీ॥ బారిసమరిననిలువక పారివార। లివముమేపరికొలపుజక్కవలసూఁడు। మఱువు సేరిరి సేరినమఱకమొఱకు । రక్కసుఁడుడో నెయరిగిసీ రాముఁడొడరి॥ ౩౧౧. క॥ నెఱజోదవనుచు నినుఁబ। ల్మఱుబిరుదులు సెప్పుకొండ్రుమఱి నేఁడెందుఁ । బఱివకనిల్చి దురంబున । గుఱుతుగనీలావునూపుకొను మెకమీఁడా ॥ ౩౧౨. క॥ కుఱుకుఱుతోలివేల్పులఁగొం । దఱిఁగూలిచి నిక్కెదేమొ తాటోటనినుం । బిఱుతీక పట్టుకొనిరూ । పఱఁజేసెదఁ దండ్రినాఁటిపగదీఱంగఁ ॥ ౩౧౩. సీ॥ టక్కరివై పొంచి నిక్కుచు నెకకోలఁగూల ద్రేయఁగనల్ల వాలిగాఁడు । మగఁటిమి సూపి నెమ్మది గెల్పుచేకొన వేఱెఁడిముది నేల వేల్పుగాఁడు । దవ్వనఁబొడచూపి తటుకునఁ బుడమిపైఁ ద్రెళ్లింప రాకాసి తెఱవగాఁడు । వెఱపొకింతయు లేక దఱిమిపేఁచ మడఁపఁబోటెఱుంగని జింకపోతు గాఁడు। తే,గీ॥ ఖరుఁడుగాఁడు విరాధుండుగాఁడు వట్టి। నోరుమాలినయాకబంధుండుగాఁడు । వీఁడుమకరాక్షుఁ డిపుడు నీ వాఁడియెల్ల । మలిపపాలుసఱఁజేయువాల్మగఁడుసుమ్ము॥ ౩౧౪. ఆ,వె ॥ అనుచుఁ బెక్కుతూపులడరించి వెండియుఁ। గొలఁదిమించువాఁడిములుకులేయ । రాగవుండుపులుఁగుశాయఁడుముక్కునఁ । బాఁపగములఁ దునుముపగిదిఁ దునిమె॥ ౩౧౫. క॥ తునిమిననత్తొలి వేలుపు । మొనగాఁడగ్గలపుకిన్కములుకుల పెనుమం। చొన

రింపఘాచతామర । యనుఁగమ్ముం జేయుగములనదివిరియించెన్॥ ౩౧౬. సీ॥ విరియించియొక దొడ్డవెడఁదచిల్కనవానిసింగాణిఁదునియలుచేసి తైయెద। తూపులనరదంబుతోలువానినడంచి యన్నియెములుకులనబ్బురముగఁ । దేరునుమావులఁ దెగటార్చి మఱియును నెఱఁగీలునో నేయ నేయిదోరయు। నగ్గిచాడ్పునమండియరదంబుడిగివాఁడు మొక్కలంబుగడాసి మొనలవాలు- తే,గీ॥ వైవనది నేలతాల్పుగల్వలయనుంగు। మూఁడు నెఱనారసములవమ్ముగనొనర్చె। నంతరక్కసుఁడెకిమీనినలమిపట్టి । బిగియొలర్పఁగఁ బిడికిటబిట్టువొడిచె॥ ౩౧౭. క॥ పొడిచినఁ దద్దయుఁ గొఱకొఱ । యొడరఁగరాచందమామయగ్గిములికినె । వ్వడిఁబూనియేయఁబుడమిన్ । బడియత్తొలివేల్పుమేలుబంతియడంగెన్॥ ౩౧౮. క॥ కలనమకరాక్షుఁడట్టుల। నిలిగినచందంబుసోఁకుసేలికతోడన్ । బోలదిండులుగొందఱుసని । తెలిపినఁగడుసడలియతఁడుదిటమునననంతన్ ॥ ౩౧౯. తే,గీ॥ వేల్పురాగెల్పుకానిరావించియుందుఁ । బేరుగలజోదులందఱుఁ బోరఁగూలి। రింకనీవేగిదురమున నెల్లకోఁతి । దొరలరాచూలులనుజంపిసరగరమ్ము ॥ ౩౨౦. క॥ అనిపలికి నెయ్యమునన। క్కునఁజేరిచి యనికివీడుకొల్పిననతఁడా। తనికిన్ మ్రొక్కియుమిహికుం । దనపుందేరెక్కియుక్కుదళుకొత్తంగన్ ॥ ౩౨౧. సీ॥ కేల్గలమెకములగీపెట్టుటలును మావులసకిలింతలగ్గలపుదేర్ల । రొదలుకాలరులయార్పులు వాయిదంబుల మ్రోఁతలునొక్కటై ముజ్జగంబు । బెగడింపనలుగులబెడిదంపుమెఱుఁగులు విను ద్రిమ్మరులచూడ్కి వెనుకకొత్త। బలుదుమారము సంద్రముల నెల్ల నింకింపఁబడగగాడ్పులు మబ్బుఁబొఱఁదఱుముఁ - తే,గీ॥ దేజడర నేగియొకచెంత తేరుడిగ్గి । పొలసుమేపరిగములుతన్బొదివిచుట్టు । దట్టముగఁగాచుకొనఁగనెంతయుఁగడంక । నచటదిగమూలలేర్పడనరుగునిలిపి ॥ ౩౨౨. సీ॥ కడిఁదిగాఁబెతరులపుడమినగ్గిరవుల్చితొవరుఁబుట్టములఁ గెంబువులఁ దాల్చి। కుదురొప్పఁబుఱియపైఁగూర్పుండిమూనిసి నెత్తురునంజుడు నేయినువ్వు । లానాలుపాలుసేలగుతాడిపుడక

లనేఁమినాలవతొలిపలుకునుడువు । లోలిమైఁగొడగుచు వ్రేలుచుటయు
సంచుఁగల్లరిసత్తియొకర్తువొడమి- తే,గీ॥ పసిగొలుపుమంచినిలిచినఁగని
చెలంగి । దానితోఁగూడరిక్కలదారికేగి । కారుమబ్బులుజడివానగడఁగి
కురియు । పగిదినంపటుకోఁతులపైనిఁగురిసె. ౩౨౩॥ చ॥ కురిసినఁబ్రోవు
లైపుడమిఁగూలెడువారుగ్గొఱంతలేనిపో । టరితనమేదియీఱములడాగె
డువారునెడల్లఁప్రస్సిన । త్తురులమునుంగువారసముదూలి పొరింబొరిఁ
బొఱువారువా। విరిఁబలవించువారునయివేఁగిరితద్దయుఁగొండ్రిమ్మరు
ల్॥ ౩౨౪. క॥ మిడుతలగడితముతొలుకరి। పిడుగులబెడిదంబుచిలువపిం
డులవడియుఁ । జడివానపెల్లునదరఁగఁ। గడుఁబడలఁగఁజేసెకోఁతిగమి
నత్త్రాపుల్॥ ౩౨౫. తే,గీ॥ అపుడుపనసుఁడునీలుఁడునంగదుండు । గజుఁ
డునలుఁడుగవాక్షుండుగాడ్పుకొడుకు । గంధమాదనుఁడెలుఁగులగామి
డియును । మొదలుగలజెట్టిమగలునెమ్మదిఁజెలంగి॥ ౩౨౬. తే,గీ ॥ మల
లు వ్రాఁకులుఁబడుకులుబలిమిఁబెఱికి । నింగిమొల్లనుగప్పకొనంగవైచి।
గారడపురక్కసునినెందుఁగానకుండ । రంతవాఁడవినరగవ్రయ్యలుగనే
సి॥ ౩౨౭. క ॥ వారలమీఁదనుబెడిదపు । నారసములుపెక్కువఱపినజ్జు
గఁజేయఁ । బీరముసెడిరాచకొలపుఁ । బైరులయెకిమీనిమఱువుపట్టితలఁ
కుచుఁ॥ ౩౨౮. తే,గీ॥అపుడురాముఁడుసోఁకుదయ్యంబువలనఁ । బొలసు
మేపరితెఱఁగెల్లఁదెలిసికొండ । నత్తమిలుమేటిదేవర యమ్ముదొడిగి।
యేయుటయుసత్తిరూపఱిపోయెమింట॥ ౩౨౯. ఆ,వె॥పోవఁదడవుస్రుక్కి
రావణుతొలిపట్టి। తేరితోడఁబుడమిఁద్రెళ్లినిబ్బ। రంబుపొదుకొల్పిరాచూ
లిబంటులఁ । గనుపుగొట్టుకొనుచుఁగడఁగిమఱియు॥ ౩౩౦. తే,గీ॥ గంధ
మాదనుమైందునిగవయుద్వివిదు । నలునినీలునిశతవలిగలఁచెరెండు। తొ
మ్మిదులునేడుపంద్రెండుబమ్ములెక్క।తొమ్మిదియునైదుమూఁడునుదూపు
లేసి॥ ౩౩౧. సీ॥ అత్తఱివానిపైనంగదుండొకపెనుపడుకునుగేసరికడిమి
మ్రాను। సంపాతితాడియుశరభుఁడుదన్నెయునలుఁడుమత్తియునెఱుఁగు

లమొడయఁడుకోఁతులదొరయుబలాక్కండుబదక్కినబంటులెల్లనుజెట్లు
పడుఘగములు । తొలివేల్పుతేన్నిసైదోడుప్రుద్ధునులక్ష్మణుఁడు మూఁడు
తూఁపులునూఱువార - తే,గీ సమలురాముఁడునదరింపసరగవాని। వె
ల్లనుఖముగనేసియాబల్లిదుండు। వారినందఱిఁబెక్కుక్రొవ్వాఁడిములి
కి । మొత్తములచేతఁదద్దయు మొక్కపఱిచి॥ ౩౩౨. క॥ మరలినికుంభి
శకుంజని । తిరముగనందంటరానిదేవరయలరన్ । విరివిగవ్రేలిమియొ
క్కటి । కరమరుదుగనేమమూనికావించుతఱిన్॥ ౩౩౩. తె,గీ॥ముజ్జగం
బులనప్పాగముంచుకొనినఁ।గనుఁగొనివిభీషణుఁడురాచకలువతేనిఁ। జేరి
దేవరవినుమింద్రజిత్తుఁడిపుడు । వ్రేల్మియొక్కటినెమ్మిఁగావింపఁదొడఁ
గె॥ ౩౩౪. క॥ అదినిండెనేనివానిం । బదపడిముక్కంటియైనబవరంబున
నెమ్మదిగెలువఁజాలకుండెడు । నదిగావునవ్రేల్మిసెరుపనంపుముమూఁ
కన్, ౩౩౫. తే,గీ॥ అనుచుఁదెల్పినరాగవుండపుడెకూర్మి । తోడఁబుట్టు
వుఁబాఁజులతోడఁగూర్చి। వానిఁదెగటార్చిరమ్మనివాలుతూపు। గములపె
క్కిడియనిచినఁగదలియరిగి॥ ౩౩౬. తే,గీ ॥ రక్కసుఁడువ్రేల్మియొనరిం
చుచక్కిదరియు । నెడలనచ్చటఁగాపున్నయెఱచిదిండి । మూఁకలాకోన
ద్రిమ్మరిమూఁకతోడ। నెదురుకొనుటయునిరువాగుగదిసియపుడు॥ ౩౩౭.
క ॥ పెల్లుగనడుచుచుఁబొడుచుచుఁ । గొల్లగఁగూఁకలిడుకొనుచు గుది
యలనురెలన్।బల్లెముఁలఁజెట్లఁబడుకుల।నల్లవోరలిపొఱఁబోరొనర్చిరికడి
మిన్॥౩౩౮. క ॥అత్తఱిసబ్బలిద్రిమ్మరి । మొత్తంబులుసోఁకుమూఁకమొ
నలనునెల్ల । స్రుత్తుమురుసేసిమగఁటిమి।హత్తుకొనఁగజమునివీటికనిచె న్వే
గన్॥౩౩౯ ఆ,వె॥అనిచిసోఁకుతేనియనుఁగుమేపుట్టువుఁ।బొదివికొనినవాఁ
డునుదరిలేచి। వ్రేల్మిపోవఁబెట్టివ్రేల్మిడిఁదేరెక్కి । కడిఁదిమగతనంబుగడలు
కొనఁగ॥ ౩౪౦. సీ॥ప్రోల్లుగూల్పఁగడంగుపునుకదాలుపుమాడ్కిజగమడం
పఁగఁబూనుజమునికరణి। నుసిరికమ్రానిపైనెరఁగెడుపిడుగులట్లడవిపైఁ
బేర్చుకారగ్గిపగిదిఁ । జింకలపైదాడిసేయుబెబ్బులిపోల్కిననదోఁటఁబెర

యుక్తినాట్పునోజ।తమ్మికొల్కనుజొచ్చుకొమ్మ లేనుఁగుఁదీవిఁబాములఁద్రో
ల్చుక్రొ-సామిజాడ- తే,గీ॥ కోఁతిమూఁకలమీఁదఁదాఁకొనికడంకఁ। సుత్తుకలు
ద్రెంచిచేతులుగోసితొడలు। నఱికిచట్టలుచీఱికండలు పెకల్చి। బొజ్జలువగి
ల్చి మేనులునజ్జుసేసి॥ ౩౮౧. ఆ,వె॥ పాఱఁదఱిమిరాచపట్టిపైనరదంబు।వ
ఱపిత ఱుచుమిాఱఁగఱుక్కునార। సములఱొమ్ము గాఁడిచనవేయుటయునా
తఁ।డలుకతోడ వానినడ్డగించి॥ ౩౮౨. తే,గీ॥ వేఁడి వేల్పునకెనయగువాఁ
డిమువ్వుర। యొకటిసింగాణిఁగూర్చియేయుడుఁగడింది।మిాఱనదివానిపె
న్బోరదూఱిచనిన।నల్లతోఁదోఁగికడుసొమ్మసిల్లి తెలిసి॥ ౩౮౩. మ॥ కెరలం
బాఱెడుకినుకఁగన్గ ఱకడుం గెంపారఁబెంపారున। బ్బురపుంబీరముతో వె
డంద నెఱతూపుల్సింగిణింగూర్చివా।విరినార్పుల్నిగుడంగ రాకొమరుపై వే
చిమ్మినొప్పింపన।ద్దొరయుం గ్రమ్మఱవానినెంచెబలు వాల్తూపుల్మెయింగ్రు
చ్చుచున్॥ ౩౮౪. క॥ చేవయుబీరముఁదేజును। లావునుగొఱకొఱయునిచ్చ
లంపుఁజలంబున్। తేవయు నెనగానిరువురు। గావించిరిపోరు వేల్పుగముల
గ్గింపన్॥ ౩౮౫. మ॥ తొలిజేజేగమికాఁడుసిమ్ము మోనవాల్తూపుల్వడిన్రాచ
రే। వెలుఁగున్ గ్రచ్చునతండుద్రేయుములుకుల్ వేగ్రచ్చురేద్రిమ్మరిన్।
జులుకన్రక్కసుఁడేయు చిల్కు లెడఁద్రుంచు న్రాముతోఁబుట్టువా। బలి
యుండేయు మెఱుంగుటమ్ములసమొప్పంద్రుంచువాఁడుమ్మడిన్॥ ౩౮౬.
తే,గీ॥ నిలుచుటయువంగుటయుఁదొనఁజిలుకుదివ్విచి। తొడుగుటయు నేయు
టయుఁగనఁబడఁగరాక। చూపఱకునెల్లనచ్చెరువైవరఁగఁగ। విండ్లన్రొఁ
తలనార్పులవిన్నవగుల॥ ౩౮౭. ఆ,వె॥ కడలియాకసంబుపుడమియుఁదఱుచ
గ।నంపవెల్లిపొదువఁబొంపుమీఱి।యంధకుండుకొండయల్లుఁడుదార్కొని।
యడరునట్లుద్రేటులాడు నెడల॥ ౩౮౮. మ॥ కదలెంబంటవలంతిమిన్నదరెఁ
జుక్కల్ రాలె జేజేగముల్। బెదరెన్సంద్రములింకెముజ్జగములుంబిట్టూ
గెనేనుంగులె। న్మిదియన్గ్రొగ్గెఁగడల్వడంకె నెల్లయున్మిన్నానికంబుం
గడం। కదిగంద్రావిరిపాఱరాయఁడుదలంగంబాఱెనప్పోరునన్॥ ౩౮౯.

మ॥ అపుడానంజుడుదిండరాచకొమరుండద్రంపుబీరంబుదే। టపడన్వేఁ
డివెలుంగువంగడపుప్రోడన్దాఁకిపెల్లార్చి వే। లుపుమూఁకల్బెగడొందిపర్వ
లిడవాల్తూపుల్మెయిన్నింపగా। టపురోసంబుననక్కడిందిదొరబిడ్డండుక్క
ఱాణింపఁగన్॥ ౩౯౦. సీ॥ అరచందమామతూపడరించివిలుద్రుంచియొక
కోల నెదనెత్తురురుల నేసి। తీవంచములుకులమావుల నొప్పించియైదుచిల్కు
లసిడంబవయఁజేసి। మఱియొక్కయమ్మునగుఱిమీఱనరదంబుదోల్వాని
తలఁద్రుంచితొడరిబొబ్బ। యిడుటయువాఁడు నేర్పడరారఁడానె తేర్నడ
పుకొంచుఁగడంగివెడఁదనార- తే,గీ॥ సమ్మెలాతనిమెయిగ్రుచ్చిసరవినొ
క్క। వాఁడితూపువిభీషణుఁగాఁడనేసి। గాలికొమరునిఁబెక్కంటఁదూలపు
చ్చి। నలువగ్రుడ్డుపనంటులువలుగ నార్చె॥ ౩౯౧. క॥ ఆర్చినఁగనిరాకొమ
రుఁడు। పేర్చినరోసమున నైదు పెనుదూపులరిం। గూర్చితొలివేల్పుబోర
యి। యేర్చినిగుడ్చుటయు నాతఁడేపఱిసోలెన్॥ ౩౯౨. ఆ,వె॥ సోలియపుడె
తెలిసిసోఁకుజోడెంతయు। నులికిగాడ్పుదిండిములికివైవ। రాచమిన్నపుల్గు
రాతూపువఱగించి। తోనెచెలఁగిదానిఁదుమురుచేసె॥ ౩౯౩. క॥ వేలుపు
లగొంగవలదెస। యేలికతూపేయరాచయేనుఁగుసతతే। జీలవజీర్మెపుట్టు
వు। కోలవడింబఱిపియాలకోరియఁద్రుంచెన్॥ ౩౯౪. తే,గీ॥ అత్తెఱంగున
నిరువురుహత్తిగెలుపు। తలఁపులంతంత కెక్కువై తనరికడిమిఁ। బోరుచోనే
లతాలుపుబొబ్బమెకము। ఫేటిరాకాసియేనుఁగుమీఁదఁగినిసి॥ ౩౯౫. సీ॥ మ
లదాయమొసఁగినబలితంపువాల్తూపు వెసదొనవెడలించి వింటఁదొడిగి।
తెగనిండఁదిగిచియేడ్తెఱనల్లద్రావుడు తలకట్టుపైఁజూడ్కి నిలిపిరాముఁ।
డెపుడునుగడుఁబున్నియపుకొటారంబేనియతనిదే వేరిసీతముగడింది। గరి
తయయేనిజగంబులకిదిమేలుపనియేనియిమ్ములిక్క వఱచిచెనఁటి- తే,గీ॥ పాల
సుమేపరిగమికానిఁబొలియఁజేయు। గాతఁడునివై వనదిబెట్టుగ్రాలుకొను
చు। వేయుచీఁకటిగొంగలవెలుఁగుగలిగి। నెమ్మిఁజనివానితలద్రుంచి నేలఁ
గూల్చె॥ ౩౯౬. తే,గీ॥ అపుడురాచూలిపై వేల్పులలరువాన। గురిసియగ్గించి

చేరుటకరము మొఱయఁ| జేసిరచ్చరలాడిరి చెలఁగి మింట| దెసలు వదరుచును
దద్దయఁ దేజఁ గాంచె॥ ౩౫౭. క॥ ఆలక్ష్మణుఁడును రాముని| పాలికి వడి నేగి
మ్రొక్కి బవరము చందం| బోలి నెఱిఁగింప నద్దొర| వేలాగున నతని మెచ్చి చే
ర్కొలఁ బొదలెన్॥ ౩౫౮. తే,గీ॥ అంతనక్కడ దివిరి రాయనికిఁ గొంద|ఱఱచి
మేపరి పోటరులిం ద్రజిత్తుఁ| డీల్గి చనిన తెఱంగెల్ల నెఱుఁగఁ జేయ| నాతఁడ
మ్మాటవిని గుండెలవిసి చెదర॥ ౩౫౯. తే,గీ॥ పిడుగు వడ్డ తెఱంగునఁ బుడ
మిఁ ద్రెళ్లి| సొమ్మగొని కొంతవడికి లోనుమ్మలికల| వెచ్చనూర్పుచుఁ దెప్పిఱి
వెల్లివిరియ| వేఁడి కన్నీరు గొనగోళ్ల దోఁడుకొనుచు॥ ౩౬౦. ఆ,వె॥ మిక్కు
టంపుఁ జాలిఁ బెక్కు దెఱంగుల| వెక్కి వెక్కి యేడ్చి ప్రొక్కి సొక్కి| పొలసుదిం
డి తీర్పరులు బుజ్జగింపన| తండు గొంతదిట మెదంగు దిర్చి॥ ౩౬౧. క॥ తేరులు
చేగల మెకములు| వారువములు కాలరులును వావిరి గొలువన్| బేరులు బూర
లుగ్రాళిలు| బోరుకలఁగ నపుడెతరలి పోరికిఁ జనియెన్॥ ౩౬౨. క॥ చనిరా
మునిమూఁకలఁ బై| కొని మెకముల తేఁదు లేడి గుంపుల పైఁ డా| కొని బారి
సమరు తెఱఁగున| మునుకొని పోనీక పొదివి మోఁదఁ దొడంగెన్॥ ౩౬౩.
వ॥ మఱియు నెరయవిరియుచుం గెరలి పొరలు నబ్బురంపు కొఱకొఱలం గొ
ఱలి మొఱలవఱలు కఱకు చుఱుకుటడిదంబులు వెఱికి యుఱికినటికి నెఱఁకు
లుఱుకఁ జుఱుకలరం గిఱికొల్పుచు గెలుపుబలుపులిగురొత్త హత్తి మొత్తం
బుల గ్రొత్తసెల గత్తిమొత్తంబులం దుత్తుమురుగా మొత్తి నెత్తురులం జొ
త్తిలం జేయుచుఁ బాయని పేరమ్మున గ్రుమ్మి క్రొమ్మెఱుంగుటమ్ము లుమ్మడి
బొమ్మలురులం జిమ్మి యుమ్ముల సొమ్మగొన నెనర్పుచుఁ బేర్చి యార్చి బిగ్గ
న వేర్చు కార్చిచ్చు వడువున నడరి తొడలు మెడలు నడుములు బొడ్డులుగ
బెడిదంపు టినుప బడియలఁ బడలు వడ నడుచుచు నిండారు గంధు మెందుకొన
నండగొనక దిండు కలగండ గొడ్డండ్ల గుండెల కండలు గొండలుగఁ జెండుకొం
డాడుచు మిటారంపు కట్టారులం బటాలు పటాలనఁ దుటారంబడర నడిచి
హుటాహుటిం బటావంచలుగఁ దఱుముచు మేటిపోటరితనంబు వాటిల

సూటిగ నీటిఱియలు నాఁటుకొల్పి యసురులెడలఁ బోటుచుఁ బట్టుగు చుట్టువా
ఱ్ఱెట్టులం బొట్టలుఁ జట్టలు బిట్టువగిల్చి యుట్టట్టు సేయుచు వీఁకం దోకొని
బోఁకులఁ జేగరొఁకలి తాఁకులఁ గాఁక దీఱఁ జదిపి ప్రోకలు వెట్టుచు వంకుల
గొంకులేని బింకంబులింకించుచు బల్లెంబుల నుల్లంబులు జల్లని యొల్లంబో
వ మొల్లంబగు పెల్లు సూపి త్రెళ్లింపుచు సురియల గొఱియలం బలె నిఱియ
నెఱియఁ బఱియలుగ గ్రుమ్ముచు మారి మసంగిన తెఱంగునం బారిసమరి
రొక్కడండానయై యొకొక్క మెఱుంగుటమ్మునఁ బెక్కండ్రను క్క
ఱించి వేలు వేఱ గంధమాదనునై దుకోలల ద్వివిదు నాఱు నారసంబుల వి
నతు నేడు చిలుకుల మైందుఁ డేఁబవంచ గిట్టల గజునెనిమిది లకోరులఁ గుము
దునైదమ్ముల శరభునెనుబదేను తూపుల నంగదు నెనిమిది బల్లెంబుల హ
నుమంతు నిరువది గఱికట్టియల గవాక్షుం బది ములుకుల నొప్పించి సన్నిధిన
ములు మోదుగుల చందంబు నొందించె నందుఁ గాళ్లుదెగి త్రెళ్లువారును
బొట్టలురిలి గిట్టువారును తొడలు విఱిగి యడలువారును చేతులు నలిగి బీతు
లుగొను వారును జబ్బలువడి బొబ్బరించు వారును గుత్తుకలు దెగి యత్తమి
ల్లువారును ఱొమ్ములు నొచ్చి సొమ్మసిలువారును బరులు వ్రస్సి యొఱలు
వారును నడుములు వోయి యిడుమలఁ గుడుచువారును విఱిగి సురుగువా
రును వ్రేఁగిలోఁగువారును గందికుందువారును వ్రాలి కూలువారును
వెఱచి పఱచువారునునై పలుదోసంగుల నేసంగుచుండిరప్పుడు॥ ౩౬౪.
క॥ వెలుఁగుల రాయని కొడుకొక| మలగొని యమ్మేటి సోఁకుమన్నియపై
ని| మ్ముల జనుచో నెఱమగఁటిమి| యలర విరూపాక్షుఁడతని కడ్డముదాఁ
కెన్॥ ౩౬౫. తే,గీ॥ తాఁకి బెడిదంపు ములుకులు దఱుచ నింప| నక్కడిఁదిజో
దు దానవి లెక్కగొనక| వాని తేరును మావులఁ బోనడంచి| యడరుటయు
బాఁడు జంగునఁ బుడమికుఱికి॥ ౩౬౬. ఆ,వె॥ కోఁతితేనిఁ బొదివి కొనినపుడె
రువురుఁ| జెనసి జెట్టిపోరు సేయుచున్న| తొగలఱాయ కందు దూఱియార
క్కసు| బోరయవయఁ బొడిచి పాలియఁ జేసె॥ ౩౬౭. ఆ,వె॥ వానితోడఁ బు

ట్టువై నయ్యన్నత్రుఁడ । కొట్టమ్మ మెకపుమిన్న గ్రమ్మి పెక్కు। చందముల్లపు రంబునలిపిన వాతఁడు। ద్దోసకారి నటులె తునిమివైచె॥ ౩౬౮. క॥ వైచిన తెఱఁగును పార్శ్వుఁడు। నూచికడుంగినిసి కోఁతిజోదుల పైఁబె। న్పూచివలెఁ దోడరనంగదుఁ। డేచినబీరమున వాని నెదిరించివడిన్॥ ౩౬౯. సీ॥ కొండరాయి కట్టిపై చిగుర్జుము ద్దేరునును ఱుముగాఁ జేసిననుఱక వాఁడు । పదితూపులం గదుపైనేసి మూఁడింట వేఁడి వేలుపుకట్టవాఁడి సెఱిచి। మొగిగవాయుని వైదుములుకుల నొప్పించి యార్చిన వేల్పుగాయని మనుమఁడు। గినుకతో నొక ప్రుద్ధుగొని వాని ఱొమ్ముపగిల్చిన సోలి వేగిర మె తెలిసి - తే,గీ॥ వాఁడు గ్రమ్మఱఁగొట్టుడు వాలికొడుకు। బోరవ్రేసిన నులికియప్పోటు కాఁడు। పొలసు మేపరిఁబిడికిటఁబూని పొడువ। నల్లగ్రుక్కుచు నేలపైఁ ద్రెళ్ళియార్లె॥ ౩౭౦. తే,గీ॥ అట్లు మొనగాం డ్రుముగురు నీఱగుటఁజూచి । యక్కజంబుగ రావణుఁడనవిమనికి । మెకపుబంటుల పైఁబగమీఱ నడ్డేరు। పఱపితతిమినవారలు వెఱచిపఱచి ॥ ౩౭౧. క॥ ఒడయనిదరిఁ జేరిననతఁ । డడరెడు నెయ్యమునవారి యలుకుడుపుచునె । వ్వడివిలుగైకొని యానం । జుడు మేపరి కొలపుమేటి జోదు నెదిర్చెన్॥ ౩౭౨. క॥ ఎదిరించి కడలుఁబుడమియుఁ । జదలుఁ బొదువునట్టులంప జడినించుటయున్ । బెదరక వాఁడును వేఁడిమి । గదురగ మొనవాఁడితూపుగములు నిగిడ్చెన్ ॥ ౩౭౩. క॥ మంటలు మిడుఁగురులెగయఁగ। మంటంగలపజకుబీతు మాటికి నిడుచున్ । మింటం బర్వెను రాముని। వింటం బఱగించు వాఁడి వెడఁదలకోరుల్ ॥ ౩౭౪. క॥ రక్కసులతేని తూపులఁ । జక్కాడున్ రాగవుండు సరగున మరలన్ । జక్కాడు తామతూపుల । రక్కసిగమి కాఁడు నబ్బురంబలరారన్॥ ౩౭౫. మ॥ విలునేర్పుల్పవరంపు వేడ్కలుగడున్ వ్పారు బీరంబులున్। బలుముల్లికలు గెల్పుకోర్కులసముల్పంతంబులుం జోకమైఁ । దలరం బంటవలంతియల్లుఁడును బ్రౌఁడయ్యంపుమేల్పంతియున్। బలుచందంబులఁ బోరిరచ్చెరువు దోపం బేర్మితోనత్తఱిన్॥ ౩౭౬. క॥ జేవురుకొండల పగిదిం। బూవుల బూరు

గుల చందమున నెత్తురుల। న్వావిరిఁదోఁగి పెనఁగిరి। రావణుఁడును రాగవుఁడుదిరంబగు కడిమిన్॥ ౩౭౭. తే,గీ॥ అట్లు నెఱజోదులిర్వురు నడరి పెక్కు। కడిఁది తూపులఁ బోరాడు నెడల సోఁకు। మిన్నరాకాసి ములికి యామున్న తేని। పైఁ బిగిడ్చినన దిదర్ధపఱపు మీఱ॥ ౩౭౮. చ॥ ఎలుఁగు మొగంబులక్కజపు టేనుఁగు మోములు బంది మోములుం। జిలువ మొగంబులుం గొదమ సింగపు మోరలు జాగిలంపుమో। ములుపసి దిండి పెన్మెకపు మోములుపుల్గు మొగంబులు న్మొద । ల్గలపలు మోములూని పయిఁ గ్రమ్మినఁ గన్గొని నేలతేఁ డాగిన్॥ ౩౭౯. క॥ చిచ్చఱతూపరి గూరిచి । క్రచ్చఱ రక్కసుని బూటకపుముల్కిగడున్। జెచ్చెర నడఁగఁగ నేసెన్। హెచ్చరికలఁ జదల వేల్పులెల్లం బొగడన్॥ ౩౮౦. తే,గీ॥ మయుఁడు దబ్బఱమీఱ నేమమునఁ జేసి। యిడిన ములికి గడంకనీ రేన్మతలల। తోడి వేలుపుసిమ్మి నతోన వేల్పు। గాణతూపేసి దొరదానిఁ ద్రమ్మఱించె॥ ౩౮౧. క॥ వెండియు మిడుఁగురులుమియుచు । మండెడు వాల్తూపుగముల మానిసి తేఁడున్। దండిపొలదిండి రాయఁడు। నండగొనక పోరుచుండి రక్కజమొదవన్॥ ౩౮౨. ఆ,వె॥ అపుడు పడుకునుండి యరుదెంచు సింగపుఁ। గొదమవోలెఁ జెలఁగి కొమ్మ మెకపు । పాఁజునడుమనుండి పఱతెంచి లక్ష్మణుఁ। డరుదు మీఱ సోఁకు దొరను దాఁకి॥ ౩౮౩. ఆ,వె॥ తేరుగడపు వానిదిగ్గనొకకోలఁ। ద్రెళ్ళనేసి యొంటవిల్లు దునిమి। పడగయొంట నేలఁబడ నేసి యైదుపెన్గోలల తనియెడను గ్రుచ్చియార్చె॥ ౩౮౪. వ॥ విభీషణుండును బెడిదంపు ద్రుడ్డున నందంపుమావుల నుఱుము చేసిన నప్పొలదిండి యొడయఁడు కొండపైనుండి కుప్పించు కొదమసింగంబు తెఱంగునఁ బుడమికుఱికి మిక్కుటంపు ఱికినుకన విభీషణు పై మయుండిచ్చిన సత్తి నిగుడించిన॥ ౩౮౫. తే,గీ॥ అది జగంబుల నేర్చుచు నడరు నగ్గి। కఱిమి మంటలు మిడుఁగురుల్ గడలుకొనఁగ। వచ్చుచో మర్వు సేరిన వానిమనుచు। కొను పెతగవనిలక్ష్మణుఁడను పుమీఱ ॥ ౩౮౬. తే,గీ ॥ తనవెనుకకవ్విభీషణుఁ దలఁగఁదిగిచి। తూఱి యాసత్తిపైఁ బెక్కు తూపులేయ । సరకుగొనక దనిగిడి యబ్బిరుదుమ

గని। తొమ్ముఁగాఁడినఁ గ్రొక్కి వేసొమ్మసిల్లె ॥ ౩౮౭. క ॥ అప్పుడుమారా
వణుఁడెంతయు । నుప్పొంగుచు తేనిమీఁదనురువడిబెరయన్‌। నిప్పులఁగ్రొ
క్కెడుతూపులు । గుప్పించి కలంపమిగులఁగొలకొలనతఁడున్‌ ॥ ౩౮౮.
తే,గీ॥ వేఁడిసూపెడుకఱకుఁగ్రొవ్వాఁడితూపు। గములుదర్దయునెఱఁకులు
గాఁడనేసి। విరులమోదుగుతెఱఁగుఁగావించుటయును। వితిగిరక్కసిదొర
కుఱుల్వ్రీడిచెదర॥ ౩౮౯. క॥ కడలేనివెఱపుమదిలోఁ। గడలుకొనం గ్రాఁత
వేల్పుగములుగలంగన్‌। వడిఁబాఱిలంకఁజొచ్చెన్‌। గడురాముని రూపుఁదలఁ
చికళవళపడుచున్‌॥ ౩౯౦. తే,గీ॥ అంతనచ్చటరాచూలివంతబెరయఁ। దో
డఁబుట్టువుఁగాఁడినతూపువెఱికి। వైచిక్రొవ్వేఁడికన్నీరువఱదవాఱఁ। ప
లుదెఱఁగులనిట్లనిపలువరించె॥ ౩౯౧. క॥ అహహాసయిదోడనీవిటు। రహిఁ సె
డియాలంపుఁబుడమిఁ వ్రాలికడుస్లోఁ। గిహులికిక్కనిదురవోయెదు। తహత
హడెందంబులోనఁదలమయ్యెఁగదే॥ ౩౯౨. క॥ అడవులబడినాక్లేఁడులు।
గొడివెలకొడిగట్టిసాకుకొంటివిమమ్మా। బడలికనిపుడిజ్జగడపు। పుడమింబవ
ళించినిదురవోయితోదంట్రీ॥ ౩౯౩. తే,గీ॥ అప్పపనుపుననడవులకరుగునప్పు
డప్పగించెసుమిత్ర నెయ్యమునమాకుఁ। జెల్లఁబోయిందునినుడించివెల్లియ
రిగి। యప్పడంతుకకిఁక నేమిచెప్పవాఁడ॥ ౩౯౪. క ॥ పేదఱికముడుపునవ
లా। గాదిలిసైదోడుతోడఁగనుఁగొననెపుడున్‌। మాదిరియగునీనెమ్మొగ।
మీదెనసొంపెడలియుంటకెటులోర్వనగున్‌॥ ౩౯౫. ఆ,వె ॥ అబ్బపాటు
గాంచియడవులకరుదెంచి। తెఱవగోలుపోయితిరుగుచున్న। నిట్టికీడు సెందె
కట్టడిదయ్యంబు। నకటయింకనేమియనఁగఁబోలు॥ ౩౯౬. ఆ,వె ॥ నేలయే
లుకొనెడుజోలియడేటికి। నేలచూలిమీఁదనేలయాస । మేల్గొనంబులూని
మెలఁగుముద్దులరాచ। కూనయింకనీవు లేనియెడల॥ ౩౯౭. క॥ అనిపలికియం
తకంతకుఁ। బెనఁగొనునుమ్మలికతోడబిట్టడలుచున। వ్వినురతనపువంగడ
పుఁ। బెనురాయఁడునేలవ్రాలిపెంపెడలంగన్‌॥ ౩౯౮. ఉ ॥ దాయనుగె
ల్పుటింకఁగలదాయనరాచకొలంపుకల్వవిఁదాయనునాడెమైనబిరుదా

సుర్వక్కసికార్పొగుల్లయిఁ। దాయనువీరమూనవలదాయనుఁబిల్పినవాఁ
డేఁపరా। దాయనుబన్నమొందితిగదాయనునీకునుసంగదాయనున్‌॥ ౩౯౯.
ఉ॥ దాయనదేలరావుబెగదాయనునెక్కటిదివ్వగెల్పుకాఁ। దాయనుము
ద్దురాకొమరుఁడాయను మేలిగొనంబులూనుప్రో । దాయనుసోయగంపు
మరుఁడాయనునెన్నికఁగన్ననేలతేఁ। దాయనుమేటిజెట్టిమగఁడాయనుఁ
బల్కురతమ్ముఁడాయనున్‌॥ ౪౦౦. తే,గీ॥ అనుచునెఱలెడుదొరనుగనుఁ
గొనిసుషేణుఁ। డిట్టులనిపల్కెనక్కటాతెవుడునిబ్బ। రంపుగుబ్బలివనఁదగి
పెంపుఁగన్న। నీకునడలంగఁ బాడియె నేలతేఁడ॥ ౪౦౧. ఆ,వె ॥ ఇంతవ్రంతఁ
గుందనేలనీతమ్ముని। యెడలనిప్పుడుసురులున్నవెన్న। గాడ్పుచూలిఁబనిచి
క్రన్ననదెప్పింపు। మదనెఱిఁగిమందు లెదఁజెలంగి॥ ౪౦౨. సీ॥ అనిహనుమం
తుఁగన్గొని మేల్బిరుదనీవు క్రన్ననీయుప్పుకడలిఁదాఁటి । తేసినకడ్లకతో
తెల్లుదీవియుజిడ్డుకడలియుఁగడచిరొక్కపుటొడయని। కడఁజని ద్రోణమ
న్గట్టునుజాబిలిగుబ్బలియునుహత్తికొర్కినందు। సావర్ణ్యకరణియుసంధా
నకరణియుసంజీవకరణివిశల్యకరణి- తే,గీ ॥ యనఁబరఁగిననల్దెఱఁగులనల
ఘమందు। లరసిదొరకించుకొనితమ్మియనుఁగుఁదూర్పు । మలనుబొడముక
తొల్తనెమరలివచ్చి। లక్ష్మణునిమన్పియసమునెల్లముగఁగనుము ॥ ౪౦౩.
తే,గీ॥ అనిసుషేణుఁడుదెల్పిననలరిగాడ్పు। కొమరుఁడక్కర్జమునకియ్యకొ
నెడునెడల । నేలతేఁడుననతనిఁబెన్నెనరుమీఱఁ। బుజ్జగించుచుఁబయనం
బుఁబూన్పిపలికె॥ ౪౦౪. క॥ రమ్మామయ్యరకుట్టఁడ। పొమ్మా వెసఁదూము పే
రఁబోలుపగుమలకున్‌। దెమ్మామందులలక్ష్మణు । నిమ్మాక్రమ్మఱజగంబు వె
న్నఁగ్గమానన్‌॥ ౪౦౫. క॥ వినుమనుమఁడవినుమనుమఁడ। వనఁదనరిననీకునెం
దునడ్డముగల్గదే। యనికౌఁగిటనిడుకొనిదీ। వెనలెన్నేనియునొసఁగివీడ్కొలు
పుటయున్‌॥ ౪౦౬. తే,గీ॥ పలికకుమ్మొక్కిగాడుపునెదఁదలంచి। కడిమినా
తండువడినుప్పుకడలిఁదాఁటి। కోనలేఱులుదీవులుగుబ్బలులును। వరుసఁగడ
చుచుఁవ్రేల్మిడినరుగునెడల॥ ౪౦౭. ఆ,వె॥ త్రోవనొండుచోటరావణుపంపు

సఁగాలనేమియ నెదుకడిఁది పక్కి । సుందునుక్కి మీఱఁ జోగి రూపున్దాని
పె। న్వసపుఁదోఁట యొకటి నిలిపియుందు॥౪౦౮. తే,గీ॥ జడలురిదురక్కసీ
రులుఁ జాలఁ బూని। బూదిమెయిఁ బూసి పులితోలు మీఁదఁ గూరు । చుండి మూ
క్కు నుగన్నులు నొనరమూసి। కొనియు లిక్కగ నేమే మొగొడగుచుండె॥౪౦౯
క॥ అటులున్న తవలి కానికి। దటుకున బాడఁగాంచి సోఁకుదయ్యము కందిచ్చ
టదోఁటయుఁ దపసియునుం । డుటమును గన్గొనము నేఁ డెటుల్పాదవెను
కో॥౪౧౦. ఆ,వె॥ తెరువు దప్పె నేము వెరవునఁ జిడ । దారి తేనివలనదారిఁ
దెలిసి। యరుగవలయునంచు నతని పజ్జకుఁ జని। యెలమిఁ గేలుదామరలు మోగి
డ్చి॥౪౧౧. క॥ తనయిరవుఁ బేరునరిగెడు । పనియు నెఱింగించి డప్పివాయనీ
ర్వే। డినవాటక్కరి జోగియుఁ। దనజారీలోని నీళ్లు ద్రావుమటన్నన్॥౪౧౨.
తే,గీ॥ అలఁతి నీళ్ల విసాలవియ్యండనిపుడు। గొలనుగిలనుండె నేనికన్గొనఁగఁ
జేసి। సేదఁదీఱిన తఱిఁ ద్రోవ సెప్పమయ్య। పుడమివేలుప నెయ్యంబు వొదల
ననుడు॥౪౧౩. ఉ॥ దబ్బఱజోగి డెందమునఁ దద్దయు నుబ్బుచుఁ బల్కె కోఁతిరా।
బొబ్బమెకంబరాగవుఁడు పూనినకర్జము మాకువాలెము। న్నిబ్బర మొప్పఁ
జేయనగు నీకిపుడిచ్చెద నెల్లమంములుం। గొబ్బునఁ గొమ్మువేసరుచుఁ గొం
డలవెంబడినేగ నేటికిన్॥౪౧౪. క॥ అదె కొలను తూర్పు దెసఁ జె। న్నొందవెడు
నట కేగిదూపయుడుగఁగఁ దెలిసి। రుదగం ద్రోలిటు రమ్మా। పదపడి కర్జంబులె
ల్లఁ బాగగు ననుడున్॥౪౧౫. తే,గీ॥ సంతసంబందియ కోఁతిచందమామ।
వైళమే తెంచి యాచెలువంపుఁ గొలను । సొచ్చి నీరానుచోఁ దమి హెచ్చనొ
క్క। మొసలి పఱతెంచి యతనిఁ బొంపెసఁగఁ బట్టె॥౪౧౬. తే,గీ॥ హట్టుటయు
జంకులేక యాజెట్టి మగఁడు। నఱుజుఱాపూనికుత్తుక బాఱియఁ జొచ్చి। లో
నఁ దద్దయు మెయి వెంచి దానిపొట్ట । పఱియలొనరించి దిగ్గన బయలువెడ
లె॥౪౧౭. ఆ,వె॥ అపుడు మొసలి వేల్పుటతివయై తనతొంటి। కతయు నచట ను
న్నకల్లతపసి। తెఱఁగు నతనితోడ నెఱిఁగించి వసిఁడి తే। రెక్కి వేల్పుప్రోలికే
గెనంత॥౪౧౮. క॥ కరువలికొమరుఁడు మదిన। బ్బురమందుచుఁ గ్గల తపసిప

జ్జకుఁ జనినన్। గరమరుదందుచు వాఁడు। న్వేరవొప్పఁగ గొమ్మమెకపు నెలకి
ట్లనియెన్॥౪౧౯. ఆ,వె॥ బ్రదుకు మందులెల్లఁ గొదుగక యొసఁగెద । నిప్పు
డొజ్జపూజయిమ్ము మాకు। కోఁతి తేఁడ యనినఁ గొఱకొఱ నతఁడిదె । కొమ్ము
పూజ యనుచు గొమ్ము గ్రుద్దె॥౪౨౦. తే,గీ॥ గ్రుద్దుటయు వాఁడు వాల్గొని త
ద్దగినుకఁ। దన్నుఁ ద్రేసిన నక్కోఁతి మిన్నసోఁకు। విరుదుఁ బడఁ దన్నియటు చే
తఁ బిట్టుగుఱిచి। ప్రుక్కఁ జేసిన వాఁడొక పక్కియగుచు॥౪౨౧. క॥ ముక్కు
నఁ జీఱియు గోళ్ల। న్రక్కియు నొప్పింపనడవినట్టువ జీరుం । డక్కొఱఁ గ్రద్ద
గ్రుద్దియు। ఱెక్కలు దునుమాడియు న్నెఱనిఁ గుందించెన్॥౪౨౨. ఆ,వె॥ అం
త వాఁడు సింగమై యార్చి కోఱల। గ్రుచ్చి గోళ్ల వ్రచ్చి కోఁతి తేని। బిట్టునొం
పనతఁడు పిడికిటఁ బొడిచిపె । ల్లుకుమన చ్చెనంటి యుక్కదక్కి॥౪౨౩.
తే,గీ॥ వేఁడి వేలుపు కుఱ్ఱఁడై వేగ వచ్చి। గాడ్పుకొమరుఁడయిపుడు లక్ష్మణుఁ
డు బ్రతికె। మందులకుఁ బోవవలవదు మరలి రమ్ము। తేనియానతి యిద్దియని
పూని పలికె॥౪౨౪. సీ॥ పలికిన వినిజడల్గల కోఁతి మిన్న మేపుట్టు విచ్చటికిపడ్డప్రొ
ద్దుకొమరుఁ । డేటికి వచ్చునంచెద నెంచి కాకుండఁ దెలిసియు కడరనప్పా
లసుదిండి । బోరబల్పిడికిటఁ బొడిచిన నెత్తురుల్ గ్రక్కుచుఁ గూలి వాఁడు క్క
జంబు। గాళతశ్శంగుఁడై కలుకుటమ్ములు పెక్కు నిగుడింపఁ దోఁక నన్నియు
నడంచి- తే,గీ॥ కోఁతిరాయఁడు సఱచియు గ్రుద్దికఱచి। తాఁచి చీఱియుఁ బు
డమి పైపై చిత్రొక్కి। పొగరు లేనుఁగు నెత్తమ్మి పువ్వు ద్రెంచు। చందమున
వాని తల ద్రుంచి నగరఁ జనియె॥౪౨౫. క॥ చని ద్రోణము గన్గొనిచ । య్యన
మందులు వేదుకొనిన నదియించుకయుం। దనుసరకుగొనక యుండిన। గినుకన
తఁడు మలరూ పెల్లగించెఁ గడిమిన్॥౪౨౬. ఆ,వె॥ పెల్లగించి గట్టు పెంపా
రఁ దెచ్చుచు। నున్నయెడల నచటమున్న గాచి। యున్నవారు వంపుటొడలి జే
జేలు పె। క్కం ద్రుదాఁకుటయును వాండ్రు జిదిమి॥౪౨౭. క॥ తెమ్మెర వడిని
బ్బలియుఁడు। గ్రమ్మఱి వచ్చు నెడను వ్వకడలికడ నుబీ । రమ్మొదవ మాల్యవం
తుఁడు। నెమ్మదిఁ దార్కొనినలావునిగుడనతండున్॥౪౨౮. ఆ,వె॥ ఒడలు వెం

చిఱుఁగమడువుసొచ్చి కలంచు। నాము కేస్తుపోల్కి నడరి మాఁకఁ। జిదిమివై
చివానిఁ జిలువజగంబున । కని చికడలి దాఁటి యలవు మెఱయ ॥ ౪౨౯.
ఆ,వె॥ ఆకసమున వచ్చు నప్పుడమ్మందుల। మల వెలుంగు ప్రొద్దు వెలుఁగటంచు।
నుదరి చూచి రాముఁడొ ఱలుచు సింగిణిఁ। దూపు గూర్చి యేయఁదొడరుటయు
ను॥ ౪౩౦. తే,గీ॥ ప్రొద్దుకొమరుఁడెలుంగుల పెద్దసోఁకు। మిన్నయును వచ్చి
తేఁడ విన్విన్నమనుమఁ। డెలమిఁ గొనివచ్చు మందుల వెలుఁగుఁగాని। యది జ
గమువిందు వెలుఁగు గాదనుచుఁ దెలిపి॥ ౪౩౧. ఆ,వె॥ క్రమ్మఱించి రంత గ్ర
న్ననమందుల। గట్టు దెచ్చి నిలిపి గాలిచూలి। గెలుమోడ్చియున్న నేలతాలు
పు మిన్న। గారవమున నతనిఁ గౌఁగిలించె॥ ౪౩౨. సీ॥ అప్పుడా రాచూలి యాన
తిఁగాంచి సుషేణుఁడమ్మెట్టుపైఁ జేరి మందు। లారసి కొని తెచ్చి నేరుపుతోఁ
బఱగింప లక్ష్మణుఁ డబ్బురంపు దేజు। గదురగొబ్బున లేచె గాడుపుపట్టియుఁ గ్ర
మ్మఱ నబ్బలుగట్టు మొదలి। పట్టున నిడివచ్చి పంటవలంతి తేనికి మ్రొక్కలిడిన
మన్నించి యతఁడు- తే,గీ॥ దమ్ముఁడునుఁ దాను నెమ్మితోఁ గొమ్మ మెకపు। మొ
త్తములఁగూడి పోరికి మొనయుచుండె। నంతన త్రైజఁగంతయు నాలకించి। దీ
విరాయఁడు దద్దయు దిసులువూని॥ ౪౩౩. క॥ మగఁటిమి దిగఁద్రోచి కడుఁ।
వగచుచు వెస నెజ్జ చేరువకుఁ జని చేతు। ల్మోగిచి తన గొడవలన్ని యు। నగపతి
చిన నాతఁ డిట్టులని వాక్రుచ్చెన్॥ ౪౩౪. తే,గీ ॥ రక్కసుల తేఁడనీకిటుల్
ప్రుక్కనేల। దురములోపల మార్తురఁ దొడరి గెలుచు। జాడ లెన్నేనిగల వెద
జంకుమాలి। చెఱుపు దొరలని వ్రేలిమి సేయ మొకటి॥ ౪౩౫. క ॥ అదినిండె
నేనినిన్ననిఁ। గదియంగా వెఱచు బేసి కన్నులదొరయుం। గొమగనీ వాప్రే
లిమి। పదిలముగ నొనర్పు మెల్ల పనులుం జాగున్॥ ౪౩౬. ఆ,వె॥ అనుచుదాని
చందమంతయు నెఱిఁగించి। సుక్కురుండు పనుపసోఁకు తేఁడు। మరలదీవిక
రిగి మరిమరి కోటలు। గట్టి సేసి మాఁకఁగాపు పెట్టె॥ ౪౩౭. సీ॥ అపుడె మేటివ
జీరుఁడగు మించు నాల్కరక్కసునిఁ బిల్చి కరంబు గారవించి। బలియుండ నీవు
నీపాఁజులఁ దరలక నగరు గాపు మటంచు దగులుపఱిచి। నీటఁద్రుంకులు పెట్టి నే

మంబుతోఁ గాపికొకలుగందంబుఁ గ్రొవ్విరుల్లును। బూని పాఁపజగంబు బా
ఱియుసొచ్చి వైడంవతీనియయలరించి దానియందు- తే,గీ॥ నగ్ని రవులించి యా
వాలుగుగ్గిలంబు। జీడిపుడకలు కానుగు చిదుగులగరు। నేయి తేనియఁ గల్లుప్రా
ల్నెత్తురులును। గరిక పోఁచలు పూలెవ్వం ద్రుకలును మఱియు॥ ౪౩౮. క॥ ఎలుఁ
గులు కాకులు గ్రద్దలు। చిలువలు తాఁబేళ్లు మీలు జింకలు రావు। ల్గులు గొఱియ
లు మొసళులు మే। కలు పందులు తేళ్లు మొదలుఁగా వేల్పనెడన్ ॥ ౪౩౯.
క ॥ అప్పొగ జగముల నెల్లం। గప్పినఁ గనికడవ చెవుల గామిడి సైదో । డ
ప్పుడె రామునికత్తెఱఁ। గొప్పఁగ విన్నపమొనర్పనొడయఁడు వేగన్॥ ౪౪౦.
క॥ అక్కజపు కోఁతిజోదులఁ। బెక్కండ్రం బిలిచి మీరు బిఱబిఱఁ జనియా। ర
క్కసుని వ్రేల్మి మానిచి। గ్రక్కున రండనుచు సెలవు గావించుటయున్॥ ౪౪౧.
క॥ అవ్వాఁడిమగలుఁ దద్దయు। నెవ్వడిఁ గొని లంకఁజొచ్చి నెమ్మి నలరుచుం।
గ్రొవ్వఱ రక్కసిమూఁకల। దవ్వుగఁ బోదఱిమి చంపి తరలనికడిమిన్॥ ౪౪౨.
చ॥ తలుపులుఁ గీములు వ్రెఱుగఁదన్ని కొటారులు నుగ్గుచేసి మే। డలు పడద్రో
చి గేస్తులనడంచి వెలంమ కలమ్ము సల్లఁగం। దుల వెతలంగలంచి పువుదోఁటలు
గాళ్లొనరించి యెంతయుం । జలము దలిర్ప ప్రోలు పలు చందములం జెడఁ గొ
ట్టువట్టులన్॥ ౪౪౩. తే,గీ॥ ఎలమితో డవిభీషణు నింతి యైన। సరమ దొలి వే
ల్పుతేఁడున్న జాడ వారి। కలరఁ జేసన్న నెఱిఁగింపనం గదుండు। సరగఁ బఱ
తెంచి వాఁడున్న యిరవు గాంచి॥ ౪౪౪. క॥ తమవారిఁ బిలిచి దనవై। శమ
చని వారందఱుం బొలసు మేపరిక। ల్గు మొగం డాపిన పెనుతా। యు మొగింబ
ఢఁదన్ని లోని కేగి కడంకన్॥ ౪౪౫. తే,గీ॥ వేలుపుల గొంగయును చిన వ్రేల్మి స
రకు। లెల్ల రెఱ్ఱికపారెయగ్గిలోఁ జల్లి వైచి। వానిబోడిచి యునడిచి యుఁబూ
నిమీస। లూడఁ బెఱికి యుఁగదలకయున్నఁ గినిసి॥ ౪౪౬. క॥ తడయక యంగ
దుఁడపుడా । గడుసరి తొలి వేల్పులోన గరుదూఱి చలం। బడరఁగ మందోదరి
క్రొ। మ్ముడి పట్టుక తెచ్చి వానిముందఱ నిలిపెన్॥ ౪౪౭. చ ॥ నిలిపిన నప్పొ
లంతిమగనిం దగఁ గన్గొని నానయల్క యు। మ్మలికమః చీతునుల్లమున మాటికిఁ

ఱేఁగ్రొనఁబలెక్కె నయ్యయో। సాలగవణంపు వంగడపుఁ బున్నమవెన్నెలతోఁ డనిచెలిం। బలువలు కొప్పపట్టి పలుబాములఁ బెట్టఁగఁ జూడబాడియే॥ ౪౪౮. క॥ అలమునఁబగరఁ గెలువఁగఁ। జాలక మగతనముఁ దూలి చయ్యన నెంతో। దాలిమిఁ గైకొని యహహా। వ్రేలిమిఁ గావింపనెట్టి వెరవో దవెన్నో కో॥ ౪౪౯. క॥ నాకొమరుఁ డింద్రజిత్తుఁడు। లేకుండుటఁ జేటు వాటిలెం గాక యతం। డీకరణిఁ జూచుచుండునె। డాకొని పగతుల్లలం పఁడక్కరియగుచున్॥ ౪౫౦. తే,గీ॥ అడవినాడయని గికురించి పుడమికాన్పుఁ। దెచ్చుటకు మాఱుగాఁ గోన త్రిమ్మరులు నె। లంగియిటు లేపుచున్నఁ దలంకవకట। సిగ్గు బీరంబు మాలి నచెనఁటివీవు॥ ౪౫౧. తే,గీ॥ కుడిచికూర్చుండి క్రొవ్వునఁ బుడమితేని। పడఁతిఁ దెచ్చుట నిట్టిచేడ్పాటువొదవె। నింక నీవ్రేల్మలన్నియు నింకఁ బెట్టి। యతని బైడితంపు బలుతూపుటగ్గిఁ బడుము॥ ౪౫౨. క॥ అనవుడు వానయుఁగినక్కయుఁ। బెనఁగొనఁగా లేదిసోఁకు పెద్దవెసన్ వా। ల్గొనియంగము వ్రేసి నెలం। తను విడిపించుకొని నగరునకుఁ బోఁబనిచెన్॥ ౪౫౩. తే,గీ॥ అప్పుడా వ్రేటు చేఁ దారయనుఁగుకొడుకు। సొమ్మగొని నేల వ్రాలినఁ జూచి గాడ్పు। నిసుఁగు రావణు తలలఁ గ్రొన్నెత్తురురులఁ బోర। బెడితంపుఁ బిడికిటఁ బూనిపొడిచె॥ ౪౫౪. తే,గీ॥ అంతలోపలఁ దెప్పిరియంగదుండు। రక్కసుని గేలనడచిన ప్రుక్కవాఁడు। నిడుదమ్రుడ్డున తని గుందించివాఁడి। యడిదమునసోఁకుదయ్యముకొడుకు వ్రేసి॥ ౪౫౫. తే,గీ॥ ఇనుపఁబడియను నలునిఁ జేయీతెద్దు విదు। సత్తిశతవలి నేసియాఁ గత్తిగజునిఁ। గుఱుచరోఁకట నీలుని మఱియుఁ బెక్కు। కైదువుల నెల్ల నెఱమొనగాండ్ర నెంచె॥ ౪౫౬. తే,గీ॥ వారు డాఁచియు గ్రుద్దియుఁ జీరియడిచి। కఱచి మోఁదియు వానిఁ బొంపఱఁగఁ జేసి। మరలి బ్బలు వెట్టుచు మాఱు లేని। బీరమొప్పారఁ దమవీడు సేరిరపుడు॥ ౪౫౭. క॥ గాలినిసుఁ గెలమితోరా। చూలింబోడఁ గాంచి మిగుల జోతలొసఁగి తా। ల్పేలుపు వ్రేలిమి సెఱచిన। జోలిఘొఱంగించి మదిని జొక్కె నసెన్॥ ౪౫౮. క॥ రక్కసితేఁ డుందద్దయు। ప్రుక్కుచు లోనగరు సొచ్చి సొలయుచు వగలన్। బొక్కెడు తన

చెలిఁగనుఁగొని। యొక్కడు చేడ్పాటు దోఁపన్నిల్లనిపలికెన్॥ ౪౫౯. తే,గీ॥ మసుఁవనీకిట్టువగల చేఁబోగలఁదగునె। జమిలినాల్కలతోడవుల సామియుపుడు। కనికరము దప్పఁగాఁ బోలుఁగాక కోఁతు। లెఱచి దిండులఁ గెలుచుట యెందుఁ గలదె॥ ౪౬౦. తే,గీ॥ అలమున నేఁడు గట్టిగా నేలతేనిఁ। గూల్చి పగయెల్లను దుపుడుఁ గొంకులేక। గాక యాతని చేఁ గీడు గలిగె నేని। చిచ్చుఁ జొరుమీపు సెచ్చెరసీతఁ జంపి॥ ౪౬౧. క॥ అనుటయు మందోదరి తన। పెనిమిటికిట్లనియె తేఁడ పెనుకువలోరా। ముని గెలుతు ననెదు తలఁపులు। సనఁబోవిఁక నొండు మంచిజాడ వెదకుమా॥ ౪౬౨. క॥ పరికింపనట్ల జేజే। దొరలం గెలిచి నక్కడంకతోఁ దివిరెదుహా। దురమున నీశారాచూ। లురతోడన్నాఱుకొని గెలువ రామనుమీ॥ ౪౬౩. ఆ,వె॥ వినుము తెలియ మొదట వెన్నుఁడిజ్జగమెల్లఁ। బ్రోచుకొఱకుఁ బెక్కు రూపులూని। తిరుగుచుండు నట్టి దేవరయీ రాఘ। మానికంబు గాఁడె మదిఁదలంప॥ ౪౬౪. సీ॥ మీనుమేనూని ప్రామిన్కతెక్కలికానిఁ జెండిన బలియుఁడితండె కాఁడె। తాఁబేటి మేయెత్తి తరిగొండవీఁపునఁ దాల్చిన మేటి యాతండె కాఁడె। బలుకొమ్ము పందియై పసిఁడికన్నుల పొలదిండిఁ జీరిన వేల్పితండె కాఁడె। మానిసిసింగమై పూనిబత్తుని వెత్తలఁ గఁద్రోచిన వాఁడితండె కాఁడె – తే,గీ॥ వడుగగుచు నేలమూఁడడుగ్జల డిగిబలిని। దఱిమివైచిన దిట్టయీతండె కాఁడె। గండగొడ్డలి తాలిచి కడఁగి రాచ। పిండు నడచిన ప్రోడయీతండె కాఁడె॥ ౪౬౫. క॥ వినుమిపుడున్నుఁ దమను। మగఁ బనివడియార్తెదుతేర్ల బల్లిదునకులా। వెనయంగరాముఁడై యే। పునఁ బొడమిన వాఁడితండు పొలదిండిదొరా॥ ౪౬౬. క॥ కావునఁ గొంకక నీవా। ధ్వేవరటే చేరి నెనఁగి తెలివిన డవికెన్। వేవెలువడుము సురులతోఁ। జేవదిగం ద్రోచితపసి సింగము వగుచున్॥ ౪౬౭. ఆ,వె॥ మొదలిసిరి యెపంటము గుదగాదిలి పట్టి। యగుచుఁ బోడ మెనట్టి జగము తాయి। దెచ్చియింతకీడు దెచ్చితఱింకన। మ్మగువ నడుగు కొనుము మనుపు మనుచు॥ ౪౬౮. ఉ॥ కాలికిఁ గేలు సాఁచియుడిగంబున మ్రొక్కుము రాచమిన్న యి। ల్లాలికి నాడె మైనజవ

ఱాలికివో సపునీరుతాల్పువెఱ్ఱ। గాలికిజోగికూటువని గారపుడెందపుదమ్మి
జంటము । కాఱలికిమేఱమీఱుజగంబులమేలికి నేలచూలికిన్ ॥ ౪౫౯
ఆ,వె॥ దీవిఱేఁడమయుఁడు సావును ముదిమియుఁ। గలుగకుండ నట్లుగా నెన
ర్చె। నట్టులగుటఁ జేసి యకటనీతో సాదు। సేరఁబోల దేమి సేయదాన॥ ౪౬౦.
తే,గీ॥ అనుచుగారాబురాణి నూరార్చుకొనుచు। రావణుఁడువఱ్ఱగటక
టా పూవుబోఁడి। తోడఁబుట్టులఁ గొడుకుల దొరలఁ బంట్లఁ। బోరిలోఁ ద్రోచి
యుఁక నెమ్మిఁ గోరజను నె॥ ౪౬౧ క॥ మలగొంగ మొదలుగల వేల్పులనంద
ఱఁబాఱఁదఱిమిలోఁగని కడిమిన్ । దలరుకొడుకింద్రజిత్తుఁడు । వ్రాలి
సినవోరాచఱివిషాలు పేమిటికిన్ ॥ ౪౬౨. క ॥ విడువక తపసుల నెల్లం।
గడుగలఁచితిమున్ను చలము గదురఁగనిపుడా । జడదారులలోఁ దూఱితినఁ।
బడతికనుఁగొన్న వారు పకపకనగరే ॥ ౪౬౩. సీ ॥ జముదాడినుడుగక జ
ముదాడియుడు పెంచి సుదియ నేఱులఱునిఁ గుదియఁబెట్టి । వింటఁగాడుపు
ఘాంపువింటనంటఁగఁ జేసి గండగొడ్డటనగ్గి గండడంచి । మొనలపై దువఁ
బూచి మొనలవానిఁ గలంచితులువకత్తి నిసోఁకుదులు వనొంచి । వంకిలిబ్బి
దొరలావంకిలి నొందించి కొంగవాలు నగట్లఁ గొంగఁ గెలిచి – తే,గీ॥ యెం
దునెనలేని కడిమిఁ జెన్నొందిజగము । లెల్లబలితంపు రీవుల నేలుచుండు। నట్టి
యేనెకమానిసినకటతొట్లు। గావుమని వేడుకొను వాఁడతీవబోఁడి॥ ౪౬౪.
ఆ,వె॥ ఇంతచెప్ప నేల యెఱుఁగుదు రాముఁడు । మొదలివెన్నుఁడగుట ము
గుదయొపుడుఁ । జెడనిమేలుగోరి కడఁగితినతనితో । జగడమునకునింక వగ
పవలదు॥ ౪౬౫. తే,గీ॥ ఇంతియామీఁద మేల్పినెన్నెడలి నీవు । దమ్మిచెలి
కాఁడులేని నెత్తమ్మివోలె। కలువరాయనిఁ బాసిన కలువవోలె। నుండుమ
నుటయు సిబ్బితినూరకుండె॥ ౪౬౬. సీ॥ అంతట సోఁకుఱేఁడ సముననోవ
లకే తెంచిజోదుల నెల్లఁ బిలిచి। పదిదెసలద్రువంగఁ బయనంపుభేరి వ్రేయిం
చి మేల్రవణంబు లెలమిఁ దాల్చి । కరవాలు మొదలగు కైదువల్గొని పవియా
లుపెండలుజంటనూటువేల। నూఱులగంటలునూటుపదుమ్మేలితత్తడులెల్ల

తోల్కత్తళంబు– తే,గీ॥ తిగసి డంబులుగల పైఁడితేరుగడఁక । నెక్కెదొల్లుటు
జల్లులెల్లెడల నొఱయ। నరదముల్మావులేనుఁగుల్బిరుదుమగలు। గ్రమ్ముకొని
రాఁగఁ బోరికిఁ గదలిచనియె॥ ౪౬౭. ఆ,వె॥ అపుడు ఖడ్గరోముఁడగ్నివర్ణుఁ
డు సర్పరోముఁడును గడిందియామతోడ। వెలుఁగుచున్న యట్టి వృశ్చికరో
ముఁడు। దరలిరతని గూడి కఱకుమీఱ ॥ ౪౬౮. క॥ అటు లేగిన తొలి వేలుపు।
ఱుటుములఁ బోఁడఁగాంచి కోఁతిదొరలందఱుమి। కుటమగు బీరముతో నె।
కొటఁదొడరిరి చెట్లు జట్లుగొండలుగొనుచున్ ॥ ౪౬౯. సీ॥ మొదలిజేజేబం
టులు దుటుమీఱఁగవారిఁ బొదివి చేయాఱలఁ బొడిచిద్రుష్ట్ల। మోఁదివంకుల
గ్రుమ్మి ములుకుల నొంచి బల్లెములఁ గూలిచి యడిదముల నఱికి। గుదియల సురి
యల గొడ్డండ్ల సబిడీల సుడికైదువులఁ జెంపు సడలఁ జేసి। మావులఁ దోలి నెమ్మ
దిఁ జెండు వెండాడి బలుహజ్జ మెకములఁ బఱపి తఱిమి– తే,గీ॥ నెత్తురుల హత్తు
కొల్పిన నెరయఁగినిసి। కోస ద్రిమ్మరి బిరుదుల కూఱ్ఱశరేయి। ద్రిమ్మరుల చుట్టు
ముట్టి చలమ్ము మెఱయ। మలలు మ్రాఁకులుఁ బడుకులుఁ జెలఁగివైచి॥ ౪౭౦.
క॥ చఱదియు గ్రుద్దియుఁ దాఁచియుఁ। గఱచియుఁ జీఱియుఁ గడిందిగాఁ దోఁ
కలను । కఱఱమోఁదియు మట్టియునం । దఱఁబుడమిం గూల్చి రంపుదళుకొ
త్తంగన్ ॥ ౪౭౧. సీ॥ తలలు తాఁబేళ్లు చేతులు గాడ్పుమేపరులెముకలు మీలు
గుజ్జుములు తరగ। లరదముల్కలములు నరములెజ్జలు వెండ్రుకలు నాచు దీవ
ప్రేవులు నెగళ్లు। మొండెముల్మొసళులు కండలు కప్పలు మెదడు సలేనుంగుప
దువుదీవు। లెల్లులు నురువులు నల్లనీళ్లుగయాలి బూచులయార్పులబ్బురపురొ
దలు– తే,గీ॥ గాఁగమున్నీటి కుద్దియై కలనుబుడమి। దద్దఁగన్పట్టెనపుడడిదంబు
వెండ్రుకలపోల సుదిండితలకట్టుగాలిచూలి । పైఁగడంగిన నజ్జగబంటుఁగి
నిసి॥ ౪౭౨. తే,గీ॥ వానిపైఁ బోర్మినుఱికిన వాఁడియలుఁగు। వెండ్రుకలు గాఁ
డుటయు నల్ల వెల్లివిరియ। సొమ్ముగొని కొంత సేపునకుమ్మలికదు। నర్పఁ జెప్పి
యతఁడు పెన్లావు మెఱయ॥ ౪౭౩. ఆ,వె॥ కొండఱొకటి వెఱికి గొబ్బున వా
ని పై। వ్రేయ నదికడింది వెలయఁ బెకలి । తునియలగుచు రాలెఁ దులువతోఁక

వేలుపు। మేలుబంతికలుఁకు మేఁటుసోఁకి॥ ౮౮౪. క॥ అమ్మలవమ్మయిచమటది।
రమ్మగఁబోఁడఁగాంచకోఁతిరాయఁడుగడిమిం। గ్రమ్మఱనొకగట్టారే। ద్రి
మ్మరి పైనేసెజముని తెంకికిఁబనిచెన్॥ ౮౮౫. క॥ విసదారి వెంద్రుకలర। క్రొ
సుఁడసమెలయంగఁగోఁతిగములఁదఱుమఁగా। వెసఁగాంచివాలిగాదిలి।
నిసుఁగాతనిఁదాఁకికేల నెవ్వడినడిచెన్॥ ౮౮౬. తే,గీ॥ అడుచుటయువాఁడు
వెంద్రుకపడగదాల్పు। చాల్పు నెమ్మోముబోఁతెయవిసపుగడిందియింగలపు
మంటలాకసంబెల్లఁబొదవ। నడరికడునార్పియతనిబిట్టడలనేసె॥ ౮౮౭.
క॥ అదిసైరింపక యంగదుఁ। డెదఁగొఱకొఱనిగుడవాని నేదనబలిమిన్। బొ
దివి నడునెత్తిపిడికిట। నొదుగకపఱియలుగఁబొడిచి యసురులఁబా
పెన్॥ ౮౮౮. ఆ,వె॥ నీలుఁడంతఁగలుఁకు తేలువెంద్రుకలరా। కాసిబంటుఁ
బొడివికడిమినొక్క। కడిమివెఱికివై చిమడిపెజేజేలుమి। న్నునఁజెలంగిక
న్గొను ఘనుబొగడ॥ ౮౮౯. క॥ అపుడగ్గి వన్నెతొలివేలుపుదననెమ్మెనిమంట
లుగడిందిగఁగా। డుపుతంత్రిఁబొదువఁగోఁతిప। దుపుపైనరదంబు నెమ్మితోఁ
బఱపుటయున్॥ ౮౯౦. తే,గీ॥ కొదమపసిదిండి మెకముగన్గొన్నఁబుడుత। తే
డిగమివోలెఁబికపికలాడుకొనుచు। విఱిగియమ్మోఁక రాముని వెనుకఁజేరు।
కొనినఁగన్గొనియాతఁడచ్చెనఁటి నెదిరె॥ ౮౯౧. క॥ ఎదిరినవాఁడరదముఁవ
డిఁ। గదియంగాఁదోలితూపుగములద్దొరపై। గుదులుకొననేసి వేఁడిమి। వెద
చల్లిననల్లిరాచవెన్నెలకృఁడున్॥ ౮౯౨. మ॥ ఒకక్రొవ్వాఁడిలకోరిసింగి
ణినసంబొప్పారఁగిల్గొల్పివా। నికయింగ్రాలెడుపిల్లుద్రుంచికడిమిన్వే
ల్పాలుసేకొన్నవే। ఱొకబల్లెంబునఁజెండిద్రుడ్డుగొనిపైనుంకించియేతెం
చుచో। సెకలీన్మల్కయొకండుద్రేసి తలఁద్రుంచెన్వేల్పు లగ్గింపఁ
గాన్॥ ౮౯౩. ఉ॥ ఆతఱిదీవితేఁడుజగమంతయుఁగాల్పఁ గడంగుచు
న్నచిం। బోతుహుమాయిజోదునెనఁ బోలుచుఁగన్నుల నిప్పులొల్కఁ
గా। వేతనతేరురాచననవిల్తునిపజ్జకు డాయఁదోలియా। గాతికుస
గ్గొనంగినదొరంగనిబింక మెలర్పనిట్లనున్॥ ౮౯౪. ఆ,వె॥ మన్నుతే

సకొండఱన్నవనంజుడు। దిండిబంట్లఁబోరఁజెండినాఁడ। నంచునిక్క
విఱుడాకించుకొవాలావె। ఉంగనేరవెట్టి వెంగలివొకొ॥ ౮౯౫. ఉ॥ క
లఁచతివేల్పుతేనినుడిగంబులఁబూన్పితినగ్గినజ్జమున్। గెలిచితిసోఁకుపె
ద్దనడఁగించితివల్లియత్రాడుఁదాల్పుఁజి। కుక్కఁబెరయించితింజదలుకు
జ్జనిఁగొట్టితిఁజాగకానబూ। చులదొరఁదోలితిన్మిగులసొంపున నేలితిముజ్జ
గంబులున్॥ ౮౯౬. తే,గీ॥ ఎల్లజేజేలఁగూడిజాబిల్లితాల్పు। గొలువుగూ
ర్చుండునవ్వెండికొండఁగేలఁ। బూలచెండు తెఱంగునఁబూనిచాల। మెప్పు
లరదితినిఁక నెందుసెప్పనేల॥ ౮౯౭. తే,గీ॥ ఆలమున నేఁడు నిన్నుఁజక్క
డిబూది। గములకామెంతఁబెట్టెదఁగాకజుడిగి। పోవనిత్తునెయనుడునప్పొల
సుదిండిఁ। జూచియసదుగనవ్వి రాచూలిపలికె॥ ౮౯౮. ఆ,వె॥ పెక్కునోళ్ల
నుఱికపెక్కుదెఱంగుల। నఱచెదిట్టివట్టికలుఁకులేల। మగతనంబు నెఱపిజగ
డంబొనర్పుము। సోఁకుతేఁడయెందుఁద్రుక్కుచనక॥ ౮౯౯. ఆ,వె॥ స్రీకడింది
లావునేనెఱుంగనెవాలి। తోఁకఁజుట్టికడలిఁద్రోయుటయును। జెఱనుబె
ట్టివేయిచేతులయెకిమీఁడు। విడుచుటయునుజగమువెల్లివిరిసె॥ ౯౦౦.
క॥ అబ్బటువువాలుతాల్పును। గుబ్బలివిలుకాఁడునంచగుజ్జపుజోదుం। గొ
బ్బునసడ్డమువచ్చిన। నిబ్బరముగఁబోరనేఁడునినుఁదెగటార్తున్॥ ౯౦౧.
ఆ,వె॥ అనుచుఁగలుకుతూపులదరంటనేసిన। నులికివాఁడువాఁడిములికిగ
ములు। మన్నుతేనిమీఁదనెన్నేనిఁబఱపియా। రైదుకడలునద్రువనార్చిమ
తియు॥ ౯౦౨. శా॥ జేజేగొంగపసిండిపింజలపసంజెన్నొందువాల్తూపులా।
రాజాబిల్లిపయిన్నిగుడ్పనతఁడున్రాకాసిమేల్బంతిపైఁ। దేజారంజెడివం
పునార్పసమతెంతేనిన్వడిన్వైచిమే। న్గాజుంబూసకుసందులేకకదియన్గా
యంబులంజేసినన్॥ ౯౦౩. క॥ మదిఁగొఱకొఱనిగుడఁగన। ప్పదిమొగముల
జోదుతేనిపైనమ్ములుకు। ల్పదలద్రువనేసినిరివా। రిదము తెఱంగొందఁజే
సిద్రేల్మిడినెంచెన్॥ ౯౦౪. తే,గీ॥ అందులకునుల్కయారాచచందమా
మ। నారిమొఱయించిబల్మియొప్పారనంప। వానలారేయిద్రిమ్మరితేనిమీఁ

దఁ గురిసి నెఱఁకులు నొప్పించకొంకఁ జేసె॥ ౨౦౫. క॥ పొలదిండి తేఁకుఁ ది
మ్మెడు చిలుకులు రాగవుఁడు నడుమఁ జెండాడు న్రా। నెలమఱి పెను బెబ్బ
పులులు వెంట నెరకకుఁ సుండు పొలుపఱఁ జేయుఁ॥ ౨౦౬. తే,గీ॥ నల్ల
త్రాపుడు జోడే యు నారసములు। చిలువ రూపుల విసపుటగ్గులు నిగిడ్చి। కొను
చుఁ బఱతెంచి తేని మిక్కుటపుఁ బుల్లు। రాచతూపుల చేఁ దూలి వ్రాలుచుం
డు॥ ౨౦౭. క॥ బలుములు గెలుపు తలంపులు। నలుకలు బంతములు దలఁ పనం
తంతకుమి। క్కిలి గాఁ బోరఁ దొడంగిరి। తొలి వేలుపు తేఁడు రాచతొగ నెచ్చె
లియుఁ॥ ౨౦౮. తే,గీ॥ అపుడు జన్నపుదిండి రాయని పనుపునఁ। దేరు గొని
వచ్చి మాతలి దివి తేని। డాయదరి నిల్పనా తండు దానిమీఁదఁ। బ్రొద్దుతూపుల
పుమల మొక్కి పోల్కి నెక్కి॥ ౨౦౯. తే,గీ॥ అందు వెలుగొండు విల్లును బూం
దలయుఁ। దరకసంబులుఁ గైదువుల్ డాల్పి యరిది। తేజు వెలయంగ సోఁకుకుం
డేటి త్రాల్పు। నెదురుకొనె వేల్పుమూఁకలు చదలఁ బొగడ॥ ౨౧౦. క॥ గుబ్బ
లి గుబ్బలియుం బలు। బొబ్బ మెకము బొబ్బ మెకము పులియున్ బులియుం। గిబ్బ
యు గిబ్బయుఁ దగ్గియు। నబ్బురముగఁ దొడరు కరణి నడరిరిరువురుఁ॥ ౨౧౧.
తే,గీ॥ అరదముల మ్రోఁతల దలుపుటార్పులరుల। చప్పుడులు నొక్కయుమ్మ
డిఁ జదలఁ బొదలఁ। గఱకుమొనవాఁడి చిలుకులు వఱపి నెఱకు। లుచ్చిపోనే
యుచుండిరి పెచ్చు పెరిగి॥ ౨౧౨. క॥ గుఱివప్పక కడు దవ్వుగఁ। బఱచుచుఁ
జప్పుడులఁ జదలు వగిలించి మిడుం। గురులు మియుచుఁ బడు మిడుతల। తఱచూ
నెన్వారి బల్లిదపుటంపగములు॥ ౨౧౩. తే,గీ॥ దొనలఁ దూపులు గొనుటయుం
దొడరి నారి। లాగుటయు నేయుటయు గుఱులన్నఁటుటయును। గనఁబడక
యుండునట్లుగా బెనఁగి రెఱచి। దిండి రాయఁడు నెకిమీఁడు గండడనంగ॥ ౨౧౪
క॥ కుడి యెడమల సింగిణులిం। పడరఁగఁ గైకొనుచు వెరపులారఁగ నపము। ల్గడ
లు కొనఁ బోరొనర్చిరి। సడలని బింకములనక్కజం బెలయంగఁ॥ ౨౧౫.
ఆ,వె॥ పదియు నూఱు వేయుఁ బది వేలు నూఱు వే। ల్మొదలుగాఁగఁ బెక్కుము
లుకలేసి। తొడలు మెడలు కాళ్లు నడుములు బోరలు। నలియ వ్రేటులాడిరలు

కుమారి॥ ౨౧౬. తే,గీ॥ గాటముగఁ బింజపింఛముఁ గాఁడి పాఱఁ। దొడరి యు
రువురు నడరించు తూపుగములు। కడలు పదియును సంద్రము లెడము లేక। క
ప్పుకొనియుండె నింకేమి సెప్పవలయు॥ ౨౧౭. తే,గీ॥ విల్లు దెఱగంటి విల్లాఁ
గవింట్రి మ్రోఁత। లుఱుములుగఁ గల్లు మెఱుఁగులు మెఱుఁగుదీవి। యలుగ నెఱ
రాచతొలిమబ్బు పొలసు దిండి। కొండపైనం బజడి వానగురియుచుండె॥ ౨౧౮
తే,గీ॥ వేలుపుల సూడు వేలుపుగోలయేయ। నడుమఁ బొడిపొడి యొనరించెఁ
బుడమి తాల్పు। మరలఁ దొలి వేల్పు మన్నీఁడు మావు మేని। వేల్పుటమ్మెయ నది
యుఁ బోవ్రేసె తేఁడు॥ ౨౧౯. క॥ రక్కసి మొనగాఁ డేపున। రక్కసిచిలుక
ఘరఁ జేయ రాముఁడు దానిఁ। గ్రక్కున వెన్నుని తూపున। నుక్కడఁచెఁ
మింటవేల్పులుబ్బుచు నార్వఁ॥ ౨౨౦. సీ॥ తొలి వేల్పు తలకట్టు చిలువ చిల్క
ఘరింపఁ బులుఁగు రాతూపేసి మలఁపె తేఁడు। పొలదిండిమిన్నయింగలపు
టమ్మెయ రాముఁడు మొగుల్మొలికి నుక్కడఁచెఁ దాని। జగముల గొంగయే
నుఁగు కోలఁ బఱపరాయండు సింగపు గిట్టఁ జెండిపైచె। మొఱకు రక్కసుఁడు
ము మ్మొనవాలు నిగిడింప దొరసత్తి చే దానిఁ దుమురుఁ జేసె- తే,గీ॥ బంతి మొ
గముల సోఁకు మేల్బంతి పెక్కు। కఱకు నారసముల తేని నెఱకుల గల। నేసి
పెక్కుంబుఁ గూల్చిన నీరసమున। నేల తాలుపు నెల వానిఁ దూలనేసె॥ ౨౨౧.
క॥ పదిగడల ద్రువఁగ నార్చుచుఁ। బదిమోముల జోదు గలనఁ బదిలుండగుచుఁ।
బదివిండులు గైకొనియ। ప్పదితేరుల తేని కొడుకు బడలఁగ నేసెఁ॥ ౨౨౨.
క॥ ఒక సింగాణి యొకొనికి। నక్కడు మ్మిఱ్ఱంగఁ దూపుగము లేయుచుఁ బా। యక
పెనఁగి వానిమానిసి। యొకిమీఁ డెంతయుఁ గలంచియే త్తెఱసూపెఁ॥ ౨౨౩
తే,గీ॥ మిడుగురులు తీఁగ మంటలు మెఱుఁగులడరు। వెలుఁగుకోలలు వఱపియ
వ్వేల్పుసూడు। తేరు పెక్కుంబు మాతలి వారువములు। గనఁబడక యుండున
ట్లుగాఁ గప్పి మఱియు॥ ౨౨౪. ఆ,వె॥ కడిఁది వాఁడి తూపులొడయని మేను
నాయుదుఁ గ్రుచ్చి తద్దగుండఁ జేసె। నపుడగస్త్యుఁ డచటికరుదెంచి తేనిదీ
వించి యిట్టులనియె వెరపుమీఱ॥ ౨౨౫. క॥ కడిఁది మొనగాఁడ మానిసి। యొ

తలఁపున నీకుఁ దెల్వి యొదవ భుజగముల్ । పాదమం జేయఁగఁ బ్రోఁకఁ గప్ప
డిగింపఁగ నేపుడు నీవె యొడయఁడవు గదా॥ ౨౨౬. క॥ నీ తెఱఁగెఱయఁగఁ
దెమ్మెర । మేతరి వంగడపు తేఁడు మిను సికవాఁడుం । దాతయు నాతని వాతి
యు నేతు రెఱుకెక్కించు కైననిక్క వము దవర॥ ౨౨౭. తే,గీ॥ ఇపుడు నీదొ
డ్డతనమీ వెఱఁగికొనుచు । నడరి మీ వంగడంబున కొడయఁడైన । వేయుచే
తుల సామిని వేడుకొనుము । తలఁపు లీడేరునని తెల్పి తపసి చనిన ॥ ౨౨౮.
తే,గీ॥ అంత రాచూలి దమ్మిఁ బ్రోయాలి మగనిఁ । బూజలొనరించి యెనలేని తే
జుఁ గాంచి । మరలఁ బోరికి మొనసి విల్మొఱయఁ జేయఁ । దడవయా రేఁడు జగ
ములు వడఁకఁ దొడఁగె॥ ౨౨౯. ఆ,వె॥ రాచ పెద్దయైన రాగవుఁ డప్పుడు । మ్మే
టిసోఁకుజోదు మీఁద మూఁడు । తూపులేసి నెన్నుదురు మూఁడుములుకుల । న
ల్ల ద్వారుఁగ నేసి పెల్లడంచె॥ ౨౩౦. క॥ ఇరు నెమ్మొగముల దేవర । కరణిన్ము
డివడిన పది మొగంబుల జోదు । ద్దొరఱొమ్ము వేయి ములుకుల । గరము రుదగ వ్ర
చ్చి నల్ల గారఁగఁ జేసెన్॥ ౨౩౧. మ॥ విలు నేర్పున్గయి బల్మియున్మెఱయ
చే వేంద్రుంపు క్రొవ్వాఁడి ములుకులు నారి న్బెనయించి రాగవుఁడు సోఁకుం
బెద్దమే నెంతయు । న్నలియన్వ్రేసికడిం దిబొందళము క్కిన్నంజించి పెక్కమ్ము
లం । జలమొప్పారఁగ నెన్నొసల్లు వగిలించం దూలె వాఁడంతయున్॥ ౨౩౨.
ఆ,వె॥ తూలి పెద్దకొండ పోలిక దేరిపై । సోలియున్నఁ జూచి కాలకేతుఁ । డర
దమపుడు సరగ దురమున కెడముగాఁ । దోలుకొనిక డంక తోడఁ జనియె॥ ౨౩౩.
తే,గీ॥ అంతఁ దెలివొంది రావణుఁ డతనిఁ జూచి । యకటపగతురు నగఁగ నిట్లర
దమేల । తోలఁగఁ దెచ్చితివీ వెల్లదురములందుఁ । జూడవై తి వెనాలావుఁ జొప్పు
ముందు॥ ౨౩౪. క॥ అని పలికి మరల నరదం । బనికిం దోలించి చీఁమల శారఁ
గరా । మునిఁ దొడరి మెఱుఁగు టమ్ముల । వినుద్రిమ్మరులడలఁ జెక్కవేలుని దు
ద్బన్॥ ౨౩౫. క॥ వేలుపు టరదము పైఁ దే । జీలపయి న్మఱియు రాచసింగ
ము పైమే । ల్లాలు పయి న్మాతలి పై । వాలారుం దూపుగములు వావిరిఁ జొని
పెన్॥ ౨౩౬. క॥ పొంగిం డితోని బలు తూపులుఁ దద్దయుఁ గప్పకొనినఁ బొ

ల్పుగ నైకిమిఁ । డలరెఁ దోలి మొగులన డువఁ । న్వెలుఁగొందు చనుందు పేఁడి వే
లుపు పగిదిన్॥ ౨౩౭. క॥ వలకాలి ముందటికి దా । పలి కాల్సాచుకొని నిలి
చి బలిమి నపుడని । ప్పులు గ్రక్కు ములుకులారా । నెలరక్కసు మీఁదఁ బఱపి నె
ఱఁకులు సించెన్॥ ౨౩౮. క॥ అప్పగిది గెలుపు తలఁపులు । డెప్పరమై పెనఁ
గొనం గడిందిగ సతనా । ల్లొప్పఁగఁ బోరిరి నిదురయు । దప్పియుఁ గానక గడుం
గడంకల నంతన్॥ ౨౩౯. చ॥ వఱదులుగా సెఁ దేరిపయి వావిరి గ్రద్దలు వ్రా
లెఁ గుట్టము । ల్నెఱి సెడి కన్గెలంకులను నీళ్లు పొరింబొరిఁ గ్రుమ్మరించె వే । ము
ఱుఁబయి నెత్తురుల్గురిసె మబ్బులు రక్కసిమన్నె గానికి । న్దలుచుగఁ గీడ్తెఱం
గులు గనంబడెనత్తెఱ వేల్పులుబ్బఁగన్॥ ౨౪౦. క॥ అవి సూచియు నాతఁడు
పిఱు । తివియక డెందంబు లోన దిట మూనుకరా । గవుఁ దొడరి పెక్కులా సుల ।
బవరంబొనరింపుచుండెఁ బదిలుండగుచున్॥ ౨౪౧. వ॥ అప్పుడు ॥ సీ॥ కప్పుకు
త్తుక సామికంటి మంటలఁ బోలు తూపులు బుజములఁ దూఱ్చి తూఱ్చి । మిత్తి
కోఱల తోడ మేలమాడు మెఱుంగు గోలలుఁ బొమ్మున గ్రుచ్చి గ్రుచ్చి । పిడు
గుల కెనయగు బెడిదంపు ములుకులు ప్రక్కలన జిముఁ బఱపి వఱపి । విసముఁ
గ్రక్కిన మేటి వీనుల కంటి వాల్జెనయుగిట్టలు మేనఁ జొనిపి చొనిపి — తే,గీ॥ మ
గతనంబులఁ గనియనఁ దగిన బంతి । మెడల పొలదిండి నెంతయుఁ బడలుపఱి
చి । పారువంబుల గుందించి తేరు గడపు । ప్రోడఁ దూలించి మఱియు నప్ప
డిమి తేఁడు॥ ౨౪౨. క॥ అఱ క్రొన్నెల తూపొక్కటి । పఱపి వెసన్వాని తేరి
పడగలు గూల్చె । న్నెఱఱంపపు బల్లెంబుల । గుఱి మీఱఁగఁ దలలుఁ జేయిఁ గొమ్ము
లుదునిసెన్॥ ౨౪౩. క॥ తునిమిన తలలుం జేతులు । మునుపున్న తెఱఁగున
మరల మొలచె మొలచినన్ । గని రెండలుగులు దాఁకక । చనెనో తాఁకియు
నుద్రెంపఁజాలక చనెనో॥ ౨౪౪. ఆ,వె ॥ అనుచు సందియంబు పెనఁగొన
సించుక । దడవు నిలిచి చూచి కడఁకకలుకు । చిలుకు లేసి తలలు చేతులుఁ ద్రుంచి
న । నపుడె మరలి మొలచె నబ్బరముగ॥ ౨౪౫. క॥ మొలచినఁ గడు వెఱఁగందు
చుఁ । దొలుత టిచందమున నుఱియతుని మెఁచ నిమినన్ । దలకీలు మల చినట్టు

లావలమునఁ జేతులును దలలు దైళమ మొలచెన్॥ ౫౪౬. క॥ ఎడపక సెరంగులఁ
దూపులు। దొడిగి తలలుఁ జేయిగములు దునుమ నొడయఁడ। ప్పుడెకడు కడిఁది
గ వేండియుఁ। బోడము నవిజగంబు బీతు ప్రూనివడంకన్॥ ౫౪౭. క॥ తెగుత
లలు మొలచు తలలుం। దిగువం బడు తలలు మొగిలు తెరువునకు వడి। న్నెగయు
తలలప్పుడబ్బుర। ముసుచున్ జగమంత్ర గానియాటయ పోలెన్॥ ౫౪౮. క॥ ప
డియెడు తలలుం జేతులు। నడరించు లకోరిగములు నన్నన్నెనెఱి। న్నొడువుల
పడఁతుక కైనన్। దడవుల నిడుపనికి నైనఁ దరమే యెన్నన్॥ ౫౪౯. ఆ,వె॥ తు
నిఁగి యెగయు తలలుఁ దోరసిమ్ము ములు కులు। గేరియాడు కాకి గ్రద్దగముల।
జదలఁ గప్పుకోని నజగము చీఁకటిఁ గ్రమ్మి। పవలు రేయుఁ దెలియఁబడక యుం
డె॥ ౫౫౦. ఆ,వె॥ అట్టులేసి యేసి యలపును విసుకును। వెఱఁగుఁ బొడమి రా
చవేల్పు లేఁడు। సేయునది దెలియక చిన్నఁ బోవుచు విగి। యుడిగి మోమువం
చియూరకుండె॥ ౫౫౧. సీ॥ అపుడు విభీషణుం డద్దొరఁ జూచి యిట్లని పల్కె
నెకిమీఁడ వినుము వీని। బొడ్డున వెన్నునిబొడ్డు బిడ్డని మెప్పువలన వేల్పుల బువ్వ
గలిగియుండు। నది యింకి పోవఁ జేయక యున్న నీకూర్క వాలి యెఁడు వాఁగ
నప్పుడమి లేఁడు। నిచ్చు లబల్లెంబు చేనది యింకించి మఱి నాటత్రొమ్మిదిమా
ఱ్లుతలలుఁ - తే,గీ॥ జేయిగొమ్ములుఁ దునిమి వైచినఁ జెనంటి। పొలసుమేప
రిజోవొక తలయు రెండు। చేతులును గల్గి నిలిచె జేజేలు మింట। మిగుల నలరు
చు రాముని బొగడిరంత॥ ౫౫౨. క॥ తనగుట్టు పగతునకుఁ దెల్పెను మీఁదని
కినిసి యవ్విభీషణు పైన। త్తినిగుడ్పె రావణుం డది। దునియలుగా నొడయఁ
డొక్క తూపున నేసెన్॥ ౫౫౩. క॥ తలయొండు రెండు చేతులుఁ। గలిగియు
రక్కసుఁడు దొంటి కంటెను సంబ। గ్గలమై పెనఁగొన రాముని। ఘనసి పెనఁ
గుచు లకోరులేయుచునుండెన్॥ ౫౫౪. తే,గీ॥ అపుడు మాతలి భరతుని యం
న్నఁ జూచి। నేలతాలుపయింకఁ జాగేలవీనిఁ। దునుము మని తెల్పుట యాహ
శాచతోఁగలతేఁడు। బొమ్మయస్త్రమ్ము ర్పియరిఁగూర్చి నెమ్మినేసె॥ ౫౫౫.
సీ॥ ఏసిననకోలయే డైఁబది వేలవేండి వెలుంగుల వెలుఁగు గలిగి। జగము

లు స్రుకుతఁటి నెగడెడు నగ్గి చందానఁ దద్దయు మంటలీనుకొనుచు। సతసయ్య
రలును వేగత్రాడంగి యడరు కై వడి నబ్బురంపు నెవ్వడి నెసంగి। కఱివేల్పుస
తి వాలు కంటె ముక్కంటి ముమ్మొనల వాల్కంటెను ముఱుపుమీఱి- తే,గీ॥ కొ
ల్లపజల్లకుఁ బలితంపు టెడరుదోఁప। నుద్దవిడి నేగి రాకాసి పెద్దకొమ్ము। గాఁ
డి యసురులు దొలఁగించి గాడ్పు దిండి। ప్రోలు గన్గొని క్రమ్మఱఁ బొదినిఁ జొ
చ్చె॥ ౫౫౬. తే,గీ॥ నెత్తురులఁ దోఁగి బవరంపు నేలఁ ద్రెళ్లి। సోఁకు దొర యొ
ప్పెఁ గట్టుల నూడు తాతి। వాలు చేఁబడ్డ జేవురు వాఁగు గముల। తోనెనయు మే
టిగుబ్బలితో దొరయుచు॥ ౫౫౭. తే,గీ॥ అపుడు జేజేలు తేఁ పైనలరు వాన।
గురిసి వేలుపు బేరులు మొఱయఁ జేసి। రెలమి నచ్చరలాడిరి చలువతావి। తె
మ్మెరలు వీచె జగములు తెలివి నెసఁగె॥ ౫౫౮. సీ॥ అంత విభీషణుఁ డాలంపుఁ
బుడమిలోఁ బడియున్న తనయన్న కడకుఁ జేరి। పలుచందముల వెతఁ బడుచుఁ
దద్దయు నేడ్చి పిదప నందొరరి మొదలుగలుగు। నల్ల ద్రావుడు తేనిన గ్గరి పడం
తుక లచటికిఁ బఱతెంచి యార్పులెసఁగఁ। దమ సామి పైఁ బడి తలఁగని వ్రంత
లనొఱలుచుండఁగ వారి నూఱడించి- తే,గీ॥ మరలఁ బ్రోలికిఁ బోఁబంచి యెర
చితిండి। మిన్న రాముని యానతి నన్న కగ్గి। పనులు లోనగు వెనుకటి పనులు
ప్రాఁత। పలుకు జాడల నొనరించి యలరు నెడల॥ ౫౫౯. ఆ,వె॥ పుడమి తేఁ
ము తోడఁబుట్టువుఁ జూచి యీ। ప్రాఁత వేల్పు మేలుబంతిఁ దోడు। కొనుచు న
రిగి యచట గొబ్బున లంకకు। నెమ్మిఁ దొరను జేసి నిలిపి రమ్ము॥ ౫౬౦. ఆ,వె॥ అ
నుచు నానతిడిన నాతఁడా తనిఁ దోడు। కొనుచు దివికేగి కోఁతిబంట్ల। నపుడె పని
చి పున్నె యపు టేట్ల నీరు దెప్పించి యొజ్జ పిండు పిలువఁబంచి॥ ౫౬౧. తే,గీ॥ మే
లియూపరంజపసికొల్వు మేడలోనఁ। బెద్దరతనాల సింగపుపీటమీఁదఁ। బొల
సుమేపరి యొక్కిమీని నిలిపి పిసీరు। పైనఁ జిలికించి నొసల ప్పాలు న్వట్టగట్టి॥ ౫౬౨.
కలి వెలుఁగు ప్రొద్దు రిక్కలు। చిలువల రొక్కి మీఁదు పంట చెలి రాముకత।
ల్గలయన్ని నాళ్లు దొరవై। యలరుచు నద్దీవియేలు మని దీవించెన్॥ ౫౬౩.
తే,గీ॥ అట్లు దొరయై విభీషణుఁడపుడె మాని। కంపుఁ దొడవులుఁ బసిఁడి పుట్టంపు

గములున్నింబు గాఁగొనిలక్ష్మణు వెంబడిఁజని । కడఁకరాసింగము నడుమనర
లాసంగె॥౫౬౪. క॥ ఒసఁగిన నెకిమీఁడవి నెన। కొసఁగఁగ మ్మాతలికినిచ్చియు
మ్మగ వేల్పుం। బసకుంబని చిననాతఁడు । వెసఁజనె రాతొగల తోనవీడ్కొని
యెలమిన్॥౫౬౫. క॥ అంతటదొరరక్కసిమే । ల్బంతిం గనిదీవికీవు ప్రధవిని
మాలా । గంతయును దెలిపి పంటవ । డంతినిసుఁగుఁదోడుకొనిక డంక న్ర
మ్మా॥౫౬౬. క॥ అనిపనుపనతఁడు గొబ్బునఁ। జనికొందలు ప్రాఁత వేల్పుచాన
ల నారా। మునిచెలినలరించుటకుం। బనిగొల్పినవారలేగి బత్తిదలిర్పన్॥౫౬౭
తే,గీ॥ పుడమి చూలికిఁదలయంటి యొడలు నలిచి। వలపుగొజ్జంగిపూనీట జలక
మార్చి। ముడుఁగు పుట్టంబుఁ గట్టి బల్మానికంపు। రవణములు వెట్టి యలరుసరము
లువైచి॥౫౬౮. తే,గీ॥ కుందనపుటందలంబునఁ గొమ్మనునిచి। తెచ్చుటయు
నాతఁడా రాచమచ్చెకంటిఁ। దోడుకొనితద్దవేడుకతోడనేగి। నేలతాలుపు
తలమిన్న మ్రోలనిలిపె॥౫౬౯. క॥ నిలిపిన రాగవుఁడన్నెలఁ। తలతలమాని
కముఁజూచి తలవంచి మదిన్। దలముగ వగపును నానయు । నలుకయుఁబొడ
మంగ నిట్టులని వాక్రుచ్చెన్॥౫౭౦. క॥ సకియ మగపాడి కొలికె। న్నిక గాఁ
బగతు నినడంచి నినుఁజెఱలోఁజి। కక్కయుండు నట్లా నర్పితి । నిఁక నీమది వ
చ్చుచోటికేగుము నెమ్మిన్॥౫౭౧. మ॥ ఒరునింటం జెఱనున్న చేడియను
లోనాకి - అతయువ్వాన లే। కరహింజేకొనువాని నొల్ల రరయంగా బల్లిదు
ల్బీరము। ల్నెరపం జాలెదు రాచమానిసిమదిన్నెర్పేదియిచ్చేఁ త కే। కరణి
జొచ్చునకొటనెప్పుదు నినుం గైకొంట మాకుగ్గ్మలీ॥౫౭౨, ఆ,వె॥ అనినఁద
ద్దయొఱలియమ్ముద్దరాలిట్టు। లనియెనిట్టికలుకులాడనేల। తేఁడనిన్నె మదిని
తేపును మాపును। దలఁపుచుందునొండు తలఁపు మాని॥౫౭౩. క॥ పలువతొ
లి వేల్పుచేఁబడి। పలువంతలఁ గుందికుంది బడలిన దానిన్ । గలఁచుట పాడియె
యిపుడు। గ్గలముగ నోపున్నియంపుగని తగనీకున్॥౫౭౪. ఆ,వె॥ వేయునేలవి
నుము రాయఁడ నీవెద। నమ్మకుంటివేని నమ్మనగ్గి। సొచ్చి వెడలుదానఁ బెచ్చర
నానతి। సేయుమింక జాగు సేయవలదు॥౫౭౫. ఆ,వె॥ అనిన రాముఁడట్లు

కొనరింపుమనుచు లక్ష్మణునిబలుక నతఁడు గట్టెలెన్ని । యైన వామి
యగ్గిరవుల్గొనఁ। జేయమిన్నుముట్టి చిచ్చువెరిగె॥౫౭౬. తే,గీ॥ అప్పుడప్పం
టవాల్గంటియనుఁగుఁబట్టి। దంటమోముల సామికి దండ మొసఁగి । తేనియ
దుగుల్గు చెందమ్ములోన నిలిపి। బెగడు పూనక సొడఁజొచ్చె జగములదర॥౫౭౭
ఆ,వె॥ చొచ్చుటయును గాడ్పునెచ్చెలి దనవెచ్చఁ। దనము మాని చల్లఁదనము
పూనెఁ। గెంపుఁ దాలనడుమ సొంపారు పసిఁడిస। లాకపోలె సీతలలిఁదనర్చె॥
వ॥ అట్టియెడ॥ ౫౭౮. సీ॥ పసుంగు మేకపోతెను బోతుమానిసి మొసలి తత్తిగు
జ్జు మృగపసుల తేఁడు। తీవియుఁ దేజుఁబాడియు మగంటిమి తాల్మి వడి కల్మియుడి
పోనికడిఁది మేలు। మగజాతి వాలు సత్తిగుది యబల్లెము త్రాడు బెక్కె ముక
త్తిదండి విల్లు। వేల్పులు మినుకులు పెతరులు రక్కసులేల్లు తావులు జక్కులుత
పసిబూది - తే,గీ॥ గములు నెక్కి ల్లునోజలు గైదువులును। గొలువులుగ నొప్పగ
ట్టులగొంగ యగ్గి। జముఁడు తొలి వేల్పు పడమటిసామి గాలి। చాగకాఁడును నె
లతాల్పు మూఁగి కొలువ॥౫౭౯. క॥ నలుమొగముల వేల్పును గ్రొ। న్నెలతా
ల్పును వచ్చియచట నిలిచి పుడమిపై। దలియల్లునిగనుఁగొని నెన । రలరఁగఁగ
డుఁ బొగడి యిట్టులని పలికిరొగిన్ ॥ ౫౮౦. క॥ ఒడయఁడ వేల్పులకొలకె।
య్యొడలూని చెనంటిసోఁకుటాడయనినను। కడఁచితివి నీవువెన్నుఁడ। వ
డరఁగ నీయింతిసిరులయన్నరయంగన్॥౫౮౧. క॥ కావున గరితలర తనఁ।
బై వెలసిన యవ్వెలందియందలవిందున్। గావింపఁగఁ గైకొనినీ। తావునకుం
జను మెడంగడంకదలిర్పన్॥౫౮౨. సీ॥ అని తెల్పవేలుపులందఱుఁదమతమ
నెలవులకరిగిన నేలతేఁడు । గడుకూర్మినమ్మున్న కానుపుఁగైకొనిసోఁకురా
యఁడు ప్రొద్దుచూలి గాలి। కొడుకంగదుఁడు నల్వకొమరుఁడు మొదలగు దొ
రలునుఁదమ్ముఁడు బెరసికొల్వ । నలరొందఁబుష్పకంబని యెడు తేరెక్కి కొ
లఁకు లేఁబులు బల్లియలు నడవులుఁ- తే,గీ॥ బూవుబోఁడికిఁజూపుచుఁ బ్రోవ
లందుఁ। బొసఁగ జడదారులొసఁగెడు పూజలెల్లఁ। గొనుచు సరగన యోధ్య
కుఁజనితిరంబె। సఁగఁబజలఁదన్పుచును దమనగయుసొచ్చె॥౫౮౩. తే,గీ॥ సొచ్చి

ల్లిలుమ్మువురికిఁ జోతలొసఁగి. తొజ్జలకు మ్రొక్కి దీవనలొనరఁగొరిచి । తమ్ములిరువురు నెరఁగిన నెమ్మిఁగొఁగి । లించి చుట్టలఁ జెలుల మన్నించె వీరు లు॥ ౫౮౪. తే,గీ॥ పుడమిబొట్టియ యత్తలకడర మ్రొక్కి । తోడికోడం డ్ర సంగడి చేడియలను। నెనరు దై వారఁ గొఁగిటఁ బెన చిజన్ని। గట్టుముత్తైదువులఁ దద్ద గారవించె॥ ౫౮౫. సీ॥ అంతట రాగవుఁ డెంతయు నెలమితో నొక్కమంచి ప్రొద్దున నొజ్జయగువ। సిష్టుండు ప్రెగడలుఁ జెలఁగి వసిండి పట్టియ నెవ్వొసలఁ గట్టెరీవి మెఱయఁ। దెల్లడొత్మ్మైకపు గద్దియం గూర్పుండఁ బెట్టిననిచ్చలపు దొరతనము పూని। పుడమి వేల్పుల కెల్లఁ దొడుకులు నేలయు రొక్కంబు దొడవులు జక్కగములుఁ - తే,గీ॥ బుట్టములు దె బ్బెలుగ నిచ్చి చుట్టములకు। బట్టులకుఁ బేదలకుఁ గోరినట్టులొసఁగి। యింపుసొంపుల వెలయంగ నెల్ల రకుమ। బోనములువెట్టి వేడ్కలఁ బొదలఁ జేసి॥ ౫౮౬. తే,గీ॥ మఱియు సుగ్రీవుఁడును దీవి మన్నెగాఁడు। గాలిచూలియు నీలుండు వాలికొడుకు। వెనుక చూపుల మొకపుతేఁడును మొదలగు। బల్లిదుల నెల్లఁ గూర్మి దై వారఁ బిలిచి॥ ౫౮౭. ఆ,వె॥ దొడ్డమానికంబు దొడవులుఁ జీరలుఁ। గలపములును మంచిగంధవొడులుఁ। దమ్మలములు నొసఁగి యిమ్ములకనిచినఁ। జనిరి వారు సంతసమున మరలి ॥ ౫౮౮. తే,గీ॥ అంత రాముఁడు వేడుకలలర నేల । చూలితోఁ గూడి నెమ్మది చొక్కి చొక్కి। జన్నములుఁ జేసి పజలనిచ్చలును బాడి । యొసఁగఁ బ్రోచుచు జగమెల్ల నేలుచుండె॥ ౫౮౯.

సీ ॥ అనిదంటిజడదారి చినుకుపూసల క్రొవ్వ మగఱాలు వెన్నెలల్తాగలతేఁడు। గిబ్బడాల్గొర గుండు కబ్బంపు ప్రొయాలు లిబ్బిగు బ్బెతయబ్బ బొబ్బమొకము । విన్నుకేళాకూళి వేల్పులబోనము తడవులనిడు పడుపుడుకు దొడుకు। తూఁడు మేపు డుపుల్గు దూర్పు రాయని జక్కి మొల్ల క్రొవ్విరిమొత్తు తేల్లుపువ్వు - తే,గీ॥ నురువులద్దంబు పాలుకప్పురపు బూది। సంకు రిక్కలు మంచు నీరింపు మొగిలు। దనయ సంబున కెన గాక పెనుపుడింప । వెల సెనమ్మను తాలుపు వేల్పు తేఁడు॥ ౫౯౦.

తే,గీ॥ అనుమఁ దెలఁగంటి తపసి రామాయణంబు । నీళ్ల రాయని గాదిలిని తోఁగు తోఁగఁ । దెలిపెనిది విన్న వ్రాసిన లలిఁ జదివిన । సిరులుఁ గోర్కులుఁ బున్నెంబుఁ జెందుఁ బజల॥ ౫౯౧.

తే,గీ॥ తెనుఁగు చదువునఁ బున్నియం బెనయదనుచుఁ । గొందఱాడు దురాడినఁ గొఱంతయేమి । మనుమరాయంచు నుడివిన చెనఁటిబోయ ।
దారియగుటరయగులుతు గాదె॥ ౧౯౨.

పొత్తములఁ దొంటి పెద్దలు హత్తుకొలిపి । నట్టి తెలుఁగుననుడువుడల । గుఱియరసి చూచి నెమ్మదిఁ గూర్చినాఁడ । సందియంబె ఱజాణలెల్ల॥ ౫౯౩.

। పుడమినీపొత్తమెప్పుడు ప్రొద్దు నెలయుఁ । జుక్కలును రిధిప్రోడ । లిఁడ్లకోరిన కోరిక లిడుచు నిడుమ । లుడుగఁ జెయుయుండుఁ గాత ॥ వ ॥ అనిపలికి ॥ ౧

ప్రలికళాసము పొఁప ప్రోగులు క్రొన్నెలపూవు విన్నో ద్రిమ్మ డిపును వెలిబూదిపూఁత ప్రాఁబలుకు టందియలు నొసగ్గబ్బలి సింగాపు । కప్పుకుత్తుక వెట్టకన్నుము మ్మొనవాలు కంకటికోడు లేడింక రకీల్జడ చౌవంచ మోములు పులికబోనమ్ముబ ల్బాడిదండు - రూపులుకొండ ప్రోల్నిచ్చపంట। వలఁతియరదంబు సంద్రముజ । వన్నియఁగ మేనగట్టురా కన్నియయును । గలుగు జగముల కవేల్ప॥ ౫౯౫

క ॥ కొమ్మనునట్టు వపక్కియు । నెక్కుడులుగ నమరు కొమరులిరువురు మ్రోలక । విక్కుచునాడఁగ నెలమిక । జొక్కెడు వేలుపుల రాయసోఁకుడు రాయా॥ ౫౯౬.

పణవవృత్తము ॥ ఖేజేరాయఁడు సిరిగే స్తుండుం । దేజుల్ మీఱఁగ దిటమాబత్తిక । వేజోహారులు నెఱిఁ గావింపక । బూజం జెందుచుఁ బోన రాక్ష్మేటీ॥ ౫౯౭.

గద్యము.

ఇది శ్రీమదుమారమణ కరుణాకటాక్షు నిరీక్షణ సంలబ్ధ సరస కవితాసామ్రాజ్యధురంధర ఘనయశోబంధుర కౌండిన్యసగోత్ర పవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్ర బుధజనవిధేయ తిమ్మ యనామధేయ ప్రణీతంబయిన - యచ్చ తెలుఁగు రామాయణ మహాకావ్యంబునందు యుద్ధకాండము సర్వమేకాశ్వా

అచ్చ తెలుఁగు రామాయణము



END OF
TITLE